

'రాష్ట్రాన్ని దేశానికే అన్నం పెట్టే అన్నపూర్ణగా తీర్చిదిద్దాలనేది నా స్వప్నం'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+8 వెల: ₹ 5.50

సంపుటి: 17
సంచిక: 51

సోమవారం 13-5-2024

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

మేం నమ్ముతాం... నిన్నే జగన్!



అవ్వాతాతల ఆత్మీయ మనవడు

ఒకటో తేదీనే ఇంటి దగ్గరే ఠంచనుగా
పింఛను ఇచ్చి మమ్మల్ని ఆదుకున్నాడు,
ఇక పైనా మా మనవడే మాకు దిక్కు

మేం నమ్ముతాం నిన్నే జగన్

రైతన్నలకు అన్నీ తానై...

రైతు భరోసా ఇచ్చి, ఆర్బీకేలు పెట్టి, ధాన్యం కొనుగోలుతో
కష్టాలు లేకుండా చేసి, ఇన్‌పుట్ సబ్సిడీ,
ఉచిత పంట బీమా, పంట రుణాలు... ఇలా మాకేం
కావాలన్నా అన్నీ ఇచ్చి వ్యవసాయాన్ని పండగ చేశాడు.

మేం నమ్ముతాం నిన్నే జగన్

మైనార్టీల హితైషి

మా మైనార్టీలకు వెన్నుగా దన్నుగా నిలిచి, షాదీతోఫా
అందించి మా బిడ్డల జీవితాల్లో వెలుగులు నింపి, హజ్
యాత్రకు తోడ్పాటునిచ్చాడు. ముస్లిం రిజర్వేషన్ల రక్షణ
కోసం నడుం బిగించిన ఏకైక నేత మా జగన్..

మేం నమ్ముతాం నిన్నే జగన్

విద్యార్థులకు ప్రియమైన మేనమామ

మా జగన్ మామయ్య విద్యాదీవెన, విద్యా కానుక, వసతి దీవెన, విదేశీ
విద్యాదీవెనలిచ్చి, నాడు-నేడుతో మా బడి బాగు చేసి, ఇంగ్లీషు మీడియం
చదువులు చెప్పించి, ట్యాబులిచ్చి, IFPలతో డిజిటల్ బోధన చేసి,
గోరుముద్దతో మా కడుపు నింపినాడు. ఇక పైనా మాకు అన్నీ ఇస్తాడు.

మేం నమ్ముతాం నిన్నే జగన్

వాలంటీర్లతో పాలన విప్లవం

ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా మమ్మల్ని
తీర్చిదిద్ది, ఉన్న ఊర్లో మా గౌరవాన్ని పెంచి,
మా ఊరి ప్రజలకు సేవచేసే భాగ్యం కల్పించిన
మా జగనన్న.

మేం నమ్ముతాం నిన్నే జగన్

అక్కచెల్లెమ్మలకు సోదరుడిగా...

అక్కచెల్లెమ్మలను అక్కున చేర్చుకున్న సోదరుడై... అమ్మ ఒడి, ఆసరా,
చేయూత, ఈబీసీ నేస్తం, కాపునేస్తం, సున్నావడ్డీ, ఇళ్ల పట్టాలు, ఇళ్లు,
నామినేటెడ్ పదవుల్లో 50% ఇలా ఎన్నో ఇచ్చి మా కాళ్ల పై మేం
నిలబడేలా చేసిన మా అన్న జగనన్న

మేం నమ్ముతాం నిన్నే జగన్

బీసీలకు వెన్నుగా...

తోకలు కత్తిరిస్తామన్న పెత్తందారుల పీచమణిచి, వెనకబడిన
కులాలకు దన్నుగా నిలిచి, అధికారంలో సగభాగమిచ్చి
సమాజంలో మమ్మల్ని తలెత్తుకు తిరిగేలా మార్చిన
మా ఆత్మబంధువు మా జగన్.

మేం నమ్ముతాం నిన్నే జగన్

దళితులకు దన్నుగా...

మాకు ఉపముఖ్యమంత్రి పదవులిచ్చి, మా ఆత్మ
గౌరవాన్ని ఘనంగా నిలిపి, విజయవాడ నడిబొడ్డున
అంబేద్కర్ ఆశయాన్ని ఆకాశమెత్తు నిలబెట్టి,
మా జీవితాలను మార్చిన మా బిడ్డ జగన్.

మేం నమ్ముతాం నిన్నే జగన్

యువతకు ఆశాదీపం

స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఎన్నడూ జరగని విధంగా
59 నెలల కాలంలోనే ఏకంగా 2.31 లక్షల ప్రభుత్వ
ఉద్యోగాలిచ్చి మా ఆశలకు ఊపిరిలూదినోడు..
మా ఉపాధికి ఆశాదీపకుడైనోడు.. మా జగనన్న.

మేం నమ్ముతాం నిన్నే జగన్

కులవృత్తులకు వెన్నెముకగా...

నేతన్నలకు అండగా, మత్స్యకారులకు భరోసాగా, నాయీ
బ్రాహ్మణులకు చేయూతగా, రజకులకు వెన్నుదన్నుగా; కుమ్మరి,
కంసాలి, వడ్డెర, వడ్రంగి, గీత కార్మికులు వంటి సకల వృత్తులు,
సమస్త కులాలకు పెద్దదిక్కుగా నిలిచాడు మా జగన్

మేం నమ్ముతాం నిన్నే జగన్

సంస్కరణల సారథి... సామాన్యుల పెన్నిధి

మన జగనన్నను గెలిపించుకుందాం...

ఫ్యాను గుర్తుకే మన ఓటు

ADVT ISSUED BY YSR CONGRESS PARTY

NO.1712/ELEC. A/A2/2024-76


'సంక్షేమ పథకాల అమలే సర్కారు పని తీరుకు కొలమానం'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+8 వెల: ₹ 5.50

సంపుటి: 17 సంచిక: 51

సోమవారం 13-5-2024


భళా బెంగళూరు

47 పరుగుల తేడాతో ఢిల్లీపై విజయం.. ప్లేఆఫ్స్ ఆశలు సజీవం - 11లో


పెట్టుబడంతా ఈక్విటీలకేనా?

స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడుల కేటాయింపుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు - VIIIలో

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

పోటెత్తాలి మన ఓటు!

మాన్యవరుల కంటే సామాన్య ప్రజలే చైతన్యవంతులని పలు ఎన్నికల్లో ఇప్పటికే రుజువైంది. మరికొన్ని గంటల్లో ప్రారంభం కాబోయే ఓటింగ్ కోసం ముందువరసల్లో నిలబడబోయేది కూడా సామాన్యులే. అభిప్రాయాలను బహిరంగంగా దండోరా వేసే అలవాటు సామాన్యుల్లో బాగా తక్కువ.

సోషల్ మీడియా రావిచెట్టు అరుగు మీద కూర్చొని విశ్లేషణలు చేసే వెసులుబాటు కూడా సామాన్యులకు ఉండదు. ఫేస్‌బుక్కుల్లో ముఖం చూసుకుని తల దువ్వుకోవడం వారికి చేతకాదు. ఇన్‌స్టాగ్రాముల్లో తమ భావాలను తూకం వేయడం కూడా వారికి రాదు. వాట్సాప్ చాట్స్‌ల్లో డిబేట్ చేసే సామర్థ్యం అసలే ఉండదు.

జీవితానుభవాల వల్ల రాయేదో రత్నమేదో గుర్తించగలిగిన నేర్పరితనం మాత్రం సామాన్యులకు ఏర్పడుతుంది. తమకు మంచి చేసే వారెవరో, తమను మాయ చేసే వారెవరో గుర్తించగలిగిన తెలివిడి ఉంటుంది. ఎన్నికల సందర్భంగా ఏర్పాటవుతున్న రాజకీయ తిరునాళ్లను వారు గమనిస్తూనే ఉన్నారు. పులివేషగాళ్ల వీరంగాలను పరికిస్తూనే ఉన్నారు.

బూతు కూతలనే బాణాలుగా మార్చుకున్న నాయకమ్మన్యుల నోటికంపును కూడా సామాన్యులు భరించారు. అల్పాచమానాన్ని అమృతంగా, అశుద్ధాన్ని దద్దోజనంగా ప్రచారం చేస్తున్న ఈనాటి రోత పత్రికల రంకు బాగోతాన్ని కూడా వారు మౌనంగా గమనిస్తున్నారు. నూరు గొడ్లనుతిన్న రాబందులు ఒక్కొక్కటిగా వచ్చి వేదికలపై వాలుతుంటే... హరికథలు చెబుతుంటే సామాన్యుడు విని భరించాడు.

సామాన్య ప్రజల స్వభావం సాదాసీదాగా ఉంటుంది. సూటిగా సుత్తి లేకుండా ఉండే సందేశాలనే వారు అందుకుంటారు. సందేశం లేని హంగూ ఆర్భాటాలు వారిని కదిలించలేవు. సినిమా వేషగాళ్లు, టీవీ హాస్యగాళ్లు వేసే పిల్లిమొగ్గల వినోదం వారిని ప్రభావితం చేయలేదు.

ఈ ప్రచార పర్వంలో ఒకే ఒక సూటి సందేశం జనం మెదళ్లలో బలంగా నాటుకున్నట్లు కనిపించింది. మీ ఇంటికి మంచి జరిగితే ఓటేయండని ఇచ్చిన పిలుపు ప్రభంజనమై వ్యాపించింది.

మన ఓటు వల్ల మన కుటుంబాలకు మంచి జరుగుతున్నప్పుడు మన ఓటు మరింత చైతన్యవంతం కావాలి. ఆ మంచిని కొనసాగించుకోవాలి. జనసముద్రం పోటెత్తినట్లుగా ఓటేయాలి. మన ఇల్లూ మన పిల్లలూ బాగుండాలి. మన పాడిపంట వృద్ధి కావాలి. అమ్మల ఆత్మగౌరవం ఇనుమడించాలి.

మధ్య దళారీలు, పెత్తందార్లు మన పురోగతికి అడ్డుపడని వ్యవస్థ కొనసాగాలి. మన బతుకులు ఒక్కో మెట్టును అధిరోహించాలి. మన తలరాతలు శుభఫలకాలి. ఈ పరిణామాలకు మనం వేసే ఓటు దోహద పడుతుంటే మనం ఎందుకు బద్ధకించాలి? రండి ఓటేద్దాం, పోలింగ్ సెంటర్‌ను పోటెత్తిద్దాం. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేద్దాం.

మంచిని గెలిపిద్దాం....వంచనను తరిమేద్దాం!

వన్స్ మోర్

ఇంటింటి ప్రగతి.. సమ్మిళిత అభివృద్ధి దిశగా రాష్ట్రాన్ని నడిపిస్తున్న సీఎం జగన్



- మళ్లీ జగన్ వస్తేనే భవిష్యత్తు మరింత గొప్పగా మారుతుందని బలంగా నమ్ముతున్న ప్రజలు
- సమగ్రాభివృద్ధి దిశగా ఏపీ దూసుకెళ్లాలంటే మళ్లీ జగన్ రావాల్సిందేనని అన్ని చోట్లా బలమైన ఆకాంక్ష
- సిద్ధం సభలు.. బస్సు యాత్ర.. ఎన్నికల ప్రచార సభల్లో అది ప్రస్ఫుటితమైందంటున్న పరిశీలకులు
- మరోసారి 'ఫ్యాన్'కు పట్టం ఖాయమని జాతీయ మీడియా సంస్థలు నిర్వహించిన 22 సర్వేల్లోనూ వెల్లడి

2లో

కూటమి మాట.. రిజర్వేషన్లు రద్దు..

ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు ఇచ్చినా బాగుపడలేదన్న చంద్రబాబు

- రిజర్వేషన్లతో సాధించేదేమీ లేదని వ్యాఖ్యలు
- అందరికీ ఇవ్వలేం.. కాపు రిజర్వేషన్లు సాధ్యం కాదన్న జనసేనాని
- సోషల్ మీడియాలో ఇద్దరి వీడియోలు వైరల్



సాక్షి, అమరావతి: మైనారిటీలు, ఎస్సీలు, ఎస్టీలు, పేద వర్గాలకు రిజర్వేషన్లు అవసరం లేదని టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు కుండబద్దలు కొట్టారు! జాతీయ న్యూస్ ఏజెన్సీ ఏఎన్ఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో రిజర్వేషన్లపై తన వ్యతిరేకతను బహిర్గతం చేసిన చంద్రబాబు వాటిని రద్దు చేయాలని అభిప్రాయపడ్డారు! 'ఎస్సీ, ఎస్టీలు, ఇతర కొన్ని వర్గాలకు ఏడు దశాబ్దాలుగా రిజర్వేషన్లు అమలు చేస్తున్నారు. మరి వాళ్లు ఏమైనా బాగుపడ్డారా?' అని చంద్రబాబు ప్రశ్నించారు. వారికి రిజర్వేషన్లు అవసరం లేదన్నట్లుగా మాట్లాడారు. ముస్లింలకు రిజర్వేషన్లు రద్దు చేస్తామని బీజేపీ చెబుతుండగా ఎన్డీఏతో పొత్తులో ఉన్న చంద్రబాబు మాత్రం ఇప్పటివరకు మభ్యపెట్టేలా మాట్లాడారు. పోలింగ్‌కు ముందు చంద్రబాబు తన ముసుగు తొలగించి ముస్లింలకు రిజర్వేషన్లు అవసరం లేదని స్పష్టం చేయడంతో

మిగతా 2వ పేజీలో ▶

విజయవాడలోని ఇందిరాగాంధీ స్టేడియం నుంచి ఎన్నికల సామగ్రితో పోలింగ్ కేంద్రాలకు వెళ్తున్న సిబ్బంది



నేడే పోలింగ్

రాష్ట్రంలో ప్రజాతీర్పునకు సర్వం సిద్ధం

2,841 మంది అభ్యర్థుల భవితవ్యం తేల్చనున్న 4.14 కోట్ల మంది ఓటర్లు

- స్వేచ్ఛగా ప్రశాంతంగా ఓటింగ్ జరిగేలా ఏర్పాట్లు
- పార్టీ పోలింగ్ ఏజెంట్లు ఉ.5.30కే కేంద్రాలకు చేరాలి
- మాక్ పోలింగ్ ఉ.5.30 గంటల నుంచే నిర్వహణ
- ఉ.7 గంటల నుంచి సా.6 గంటల వరకు పోలింగ్
- వికలాంగులు, వృద్ధులకు ఓటింగ్ కోసం ప్రత్యేక ఏర్పాట్లు
- ఓటర్లను ఆకర్షించడానికి పలుచోట్ల మోడల్ పోలింగ్ స్టేషన్లు
- అందరూ ఓటేసి రికార్డు స్థాయి పోలింగ్ శాతం నమోదు చేయండి
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా

2లో

వరుసగా ఐదోసారి 'అమ్మ ఒడి'

జూన్ 12న పాఠశాలలు పునఃప్రారంభం.. అదే నెల నాలుగో వారంలో పంపిణీ



- ఇప్పటికే నాలుగు విడతల్లో రూ.26,067 కోట్లు తల్లుల ఖాతాల్లో జమ
- ఐదో విడతలో రూ.15 వేల చొప్పున 43 లక్షల మందికి అందజేత
- బడి తెరిచిన రోజే విద్యార్థులకు జగనన్న విద్యాకానుక కూడా..
- ప్రతి ఒక్కరికీ రూ.2,400 విలువైన కిట్ అందజేత

- వివరాలు 5లో

తోడు దొంగలు

- కుట్రలు, కుతంత్రాలు, అవినీతే చంద్రబాబు, రామోజీ నీతి
- 40 ఏళ్లుగా ఒకరికొకరు సహకరించుకుంటూ వేల కోట్ల సామ్రాజ్యాల నిర్మాణం
- జీజే రెడ్డి దగ్గర గుమస్తాగా పనిచేసి ఆయన కంపెనీ మార్గదర్శిని కొట్టేసిన రామోజీ
- సొంత మామ ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచి టీడీపీని కబ్జా చేసిన బాబు
- రామోజీ సామ్రాజ్య విస్తరణకు సహకరించిన చంద్రబాబు..
- టీడీపీ కబ్జాలు, అవినీతి, అక్రమాలకు అండదండలందించిన రామోజీ

3లో

అవినీతి సొమ్ముకు హెరిటేజ్ ముసుగు

అఫిడవిట్ల సాక్షిగా చంద్రబాబు, లోకేశ్ అబద్ధాలు

2019లో హెరిటేజ్ షేరు వాస్తవ విలువ రూ.260.81

- కానీ అమాంతం పెంచేసి రూ.511.90గా పేర్కొన్న బాబు
- రూ.267 కోట్ల విలువైన షేర్లను రూ.545 కోట్లుగా పేర్కొన్న వైనం
- అధికారంలో ఉండగా సంపాదించిన డబ్బుకు ఈ రకమైన ముసుగు
- ఆ సమయంలోని అక్రమార్జనపై ఇప్పటికే ఐటీ నోటీసులు జారీ
- నేరుగా బాబు ఖాతాల్లోకే స్కిల్ స్కామ్ డబ్బులొచ్చాయన్న సీఐడీ
- తండ్రి బాటలోనే తనయుడు లోకేశ్.. షేరు విలువ పెంచి అఫిడవిట్
- 2024 అఫిడవిట్లో దాన్ని కవర్ చేయడానికి షేర్ల సంఖ్య పెంపు
- రెట్టింపు చేసిన చంద్రబాబు...



25 రెట్లు పెంచిన చినబాబు

- అప్పటికన్నా తక్కువ మొత్తం చూపిస్తే ఇబ్బంది అని కొత్త ఎత్తుగడ
- అఫిడవిట్లలో అబద్ధాలు చెబితే చట్టప్రకారం విచారణ; చర్యలు
- ఈ తండ్రీకొడుకుల చరిత్ర మొత్తం ఇంతేనంటున్న ఆర్థిక నిపుణులు

3లో

చిత్తూరు జిల్లా రామానాయుడుపల్లిలో ఓటర్లకు టీడీపీ నేతలు పంపిణీ చేసిన టోకెన్



బరితెగించిన టీడీపీ నేతలు

- ఎన్నికల్లో ప్రలోభాల పర్వం
- ఓటర్లకు నగదు, మద్యం, బియ్యం బస్తాలు
- మహిళలకు చీరలు, ముక్కు పుడకలు, వెండి భరిణెలు
- నిర్భీతిగా ఎన్నికల కోడ్ ఉల్లంఘన

5లో

ఈసీ ద్వంద్వ వైఖరి



అల్లు అర్జున్ పర్యటనపై తీవ్ర ఆగ్రహం

- నంద్యాల ఎస్పీ, డీఎస్పీ, సీఐలపై కఠిన చర్యలు
- అదేరోజు పిఠాపురంలో పర్యటించిన రామ్‌చరణ్
- సెక్షన్ 144 నిబంధనల ఉల్లంఘన
- ఏమాత్రం పట్టించుకోని ఎన్నికల సంఘం
- టీడీపీ కుట్ర రాజకీయాలకు తలొగ్గుతోందని సర్వత్రా తీవ్ర విమర్శలు

12లో

'వుయ్ యాప్'పై కఠిన చర్యలు తీసుకోండి

- ఈ యాప్ ద్వారా టీడీపీ ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తోంది
- ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడుతోంది
- డేటా చౌర్యంతో ఓటర్ల భద్రతకు ముప్పు కలిగిస్తోంది
- రాష్ట్రవ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ నేతల ఫిర్యాదులు

12లో

బడుగు, బలహీనవర్గాల అధికారులపైనే పచ్చకుట్ర

ఎన్నికల విధుల్లో లేకుండా దుష్ట పన్నాగం ఈసీ బదిలీ చేసిన అధికారుల్లో 50 శాతం మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లింలే రెడ్డి సామాజికవర్గం అధికారులపైనా అదే పన్నాగం.. వ్యవస్థలను మేనేజ్ చేస్తూ చంద్రబాబు కుతంత్రం

- వివరాలు 12లో

పులివెందులకు చేరుకున్న సీఎం జగన్

నేడు భాకరాపురంలో ఓటు హక్కు వినియోగించుకోనున్న ముఖ్యమంత్రి



పులివెందుల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదివారం సాయంత్రం వైఎస్సార్ జిల్లా పులివెందులకు చేరుకున్నారు. తన సతీమణి వైఎస్ భారతమ్మతో కలిసి సాయంత్రం 6.15 గంటలకు భాకరాపురంలోని స్వగృహానికి ఆయన చేరుకున్నారు. అనంతరం స్థానిక నాయకులతో కొద్దిసేపు ముచ్చటించారు. సోమవారం ఉదయం 7 నుంచి 8 గంటల మధ్య భాకరాపురంలోని 138 పోలింగ్ బూత్‌లో వారు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. అనంతరం సీఎం జగన్ తాడేపల్లికి బయలుదేరుతారు.

బూటకపు బాబును జనం నమ్మే స్థితిలో లేరు

సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది నాగేశ్వరరావు



గుడ్లవల్లేరు: సంక్షేమాభివృద్ధి చేసే వైఎస్ జగన్‌ను వదులుకుని బూటకపు హామీలను ఇచ్చే చంద్రబాబును నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ స్టేట్ మాజీ కన్వీనర్, సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది చిత్తర్వు నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ఆదివారం ఆయన తన స్వగ్రామం కృష్ణా జిల్లా గుడ్లవల్లేరు మండలం మామిడికోళ్లలో విలేకరులతో మాట్లాడారు. సీఎం జగన్ సుపరిపాలనలో సుభిక్షంగా ఉన్న ప్రజలను చూసి బయట ప్రాంతాల నుంచి వైఎస్సార్‌సీపీకి ఓటు వేద్దామని తండోపతండాలుగా వచ్చే ఓటర్లంతా తమ కోసమే వస్తున్నారని టీడీపీ నేతలు భావిస్తున్నారన్నారు. ఏపీ ప్రజలంతా అహర్నిశలు తన సుపరిపాలనతో సంక్షేమాభివృద్ధి చేస్తోన్న సీఎం జగన్ వెంటే ఉన్నారని చెప్పారు. వైఎస్సార్‌సీపీకి ఓట్లు వేసేందుకు వచ్చే జనాన్ని చూసి తమ కోసమే వస్తున్నారనుకుంటున్నారని, ఇది వాపును చూసి...కండ అనుకున్న చందంగా ఉందని అభివర్ణించారు. ఏపీని సంక్షేమాభివృద్ధి వైపు పరుగులు తీయిస్తున్న జగన్ ఘనత ప్రపంచానికి ఇప్పటికే వ్యాపించిందని చెప్పారు. ఈవీఎంల్లో తమ పార్టీకి వచ్చే ఓట్లతో మోత మోగిపోతుందని టీడీపీ నేతలు చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు.

నేడే పోలింగ్

- 2,841 మంది అభ్యర్థుల భవితవ్యం తేల్చనున్న 4.14 కోట్ల మంది ఓటర్లు
- స్వేచ్ఛగా ప్రశాంతంగా ఓటింగ్ జరిగేలా ఏర్పాట్లు



సాక్షి, అమరావతి : రాష్ట్రంలో అసెంబ్లీకి, లోక్‌సభకు పోటీచేస్తున్న 2,841 మంది అభ్యర్థుల భవిష్యత్తు మరికొద్ది గంటల్లో తేలిపోనుంది. అసెంబ్లీకి పోటీచేస్తున్న 2,387 మంది, లోక్‌సభకు పోటీచేస్తున్న 454 మంది భవిష్యత్తును నిర్ణయించడానికి 4.14 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ప్రశాంత వాతావరణంలో ఈ ప్రక్రియను పూర్తిచేయడానికి ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు పూర్తిచేసింది. రాష్ట్రవ్యాప్తంగా 46,389 పోలింగ్ స్టేషన్లలో ఉ.7 గంటల నుంచే పోలింగ్ ప్రారంభం కావాల్సి ఉండడంతో అధికారులంతా ఆదివారం రాత్రికే ఎక్కడికక్కడ చేరుకున్నారు. కానీ, దానికి రెండు గంటల ముందు అంటే ఉ.5 గంటల నుంచే అధికారులు ఏర్పాట్లు మొదలుపెడతారని.. ఏజెంట్లు ఉ.5.30కల్లా పోలింగ్ స్టేషన్లకు చేరుకుంటే 90 నిమిషాల పాటు మాక్ పోలింగ్ నిర్వహించి ఏడు గంటలకు పోలింగ్ ప్రక్రియను ప్రారంభిస్తారని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా ఆదివారం తెలిపారు. సమస్యాత్మకంగా గుర్తించిన 12,438 పోలింగ్ కేంద్రాల్లో మరింత పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామన్నారు. మొత్తం పోలింగ్ కేంద్రాలకుగాను 31,385 చోట్ల అంటే 75 శాతం కేంద్రాలను లోపలా, బయట పూర్తిస్థాయిలో వెబ్కాస్టింగ్ ద్వారా జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో నిరంతరాయంగా పర్యవేక్షించేందుకు అన్ని ఏర్పాట్లు జరిగాయని మీనా చెప్పారు. ఇందుకోసం సచివాలయంలో కమాండ్ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటుచేసినట్లు తెలిపారు. 26 జిల్లాలకు సంబంధించి 26 టీవీ మానిటర్ల ద్వారా ఆయా జిల్లాల్లోని పోలింగ్ కేంద్రాల్లో జరిగే ఓటింగ్ సరళిని పోలింగ్ కేంద్రం లోపల, బయటా కూడా పర్యవేక్షిస్తారని ఆయన చెప్పారు. ఇందుకు దాదాపు 150 మంది అధికారులు, సిబ్బంది నిరంతరాయంగా పనిచేస్తున్నారన్నారు.

ప్రతీ ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోండి..

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఐదేళ్లకొకసారి జరిగే ఓట్ల పండుగలో ప్రతిఒక్క ఓటరూ పాల్గొని రాజ్యాంగం ప్రసాదించిన ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకోవాలని ముఖేష్‌కుమార్ మీనా పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య వ్యవస్థ పరిరక్షణకు, దృఢమైన ప్రజాస్వామ్య వ్యవస్థ ఏర్పాటుకు ప్రశాంత వాతావరణంలో న్యాయంగా, పారదర్శకంగా జరిగే ఎన్నికలు ఎంతో కీలకమని.. అటువంటి ఎన్నికల్లో రాష్ట్రంలోని ఓటర్లంతా పాల్గొని ప్రజాస్వామ్యవ్యవస్థను పరిరక్షించుకోవాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

83శాతం ఓటింగ్ లక్ష్యంగా..

ఇక గత ఎన్నికల్లో రాష్ట్రంలో 79.84 శాతం ఓటింగ్ నమోదైందని, ఈ ఎన్నికల్లో 83 శాతం ఓటింగ్ లక్ష్యంగా విస్తృతస్థాయిలో ఓటర్లను చైతన్యపర్చేలా పలు కార్యక్రమాలను పెద్దఎత్తున నిర్వహించామన్నారు. ఓటర్లను ఆకర్షించడానికి వయో వృద్ధులు, మహిళలు, యువత, పర్యావరణం పేరుతో మోడల్ పోలింగ్‌స్టేషన్లను ఏర్పాటుచేసి సుందరంగా అలంకరించారు. అదే విధంగా అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు అవసరమైన కనీస వసతులైన తాగునీరు, వీల్‌చైర్లు, ర్యాంపులు, ప్రథమ చికిత్స సేవలు అందుబాటులో ఉంచామని ముఖేష్‌కుమార్ మీనా చెప్పారు. పురుషులకు, మహిళలకు వేర్వేరుగా క్యూలైన్లు ఏర్పాటుచేయడమే కాకుండా అవసరాన్ని బట్టి వృద్ధులకు, దివ్యాంగులకు ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటుచేయనున్నట్లు మీనా తెలిపారు.

1.60 లక్షల ఈవీఎంలను ఉపయోగిస్తున్నాం..

రాష్ట్రంలో 46,389 పోలింగ్ కేంద్రాల్లో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో మొత్తం 1.60 లక్షల కొత్త ఈవీఎంలను వినియోగిస్తున్నట్లు ఆయన తెలిపారు. వీటికి అదనంగా మరో 20 శాతం కొత్త ఈవీఎంలను కూడా సిద్ధంగా ఉంచామన్నారు. నిజానికి.. మొదట్లో ప్రతిపాదించినట్లుగా 46,165 పోలింగ్ కేంద్రాలకు 1.45 లక్షల ఈవీఎంలు సరిపోతాయని, అయితే.. అదనంగా ప్రతిపాదించిన 224 ఆగ్జిలరీ పోలింగ్ కేంద్రాలకు మరో 15 వేల ఈవీఎంలు సమకూర్చుకున్నామన్నారు. మొత్తంమీద 46,389 పోలింగ్ కేంద్రాలలో 1.60 లక్షల కొత్త ఈవీఎంలను వినియోగిస్తున్నామని ముఖేష్‌కుమార్ మీనా చెప్పారు.

ప్రశాంత పోలింగ్‌కు పటిష్ట భద్రత

డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా



సాక్షి, అమరావతి: రాష్ట్రంలో పోలింగ్ ప్రశాంతంగా, సక్రమంగా నిర్వహించేందుకు పూర్తి భద్రతా ఏర్పాట్లుచేశామని డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా తెలిపారు. రాష్ట్ర పోలీసు బలగాలకు అదనంగా సీఆర్‌పీఎఫ్, తమిళనాడు, కర్ణాటక పోలీసు బలగాలను మోహరించామన్నారు. వారితోపాటు మాజీ సైనికులు, ఎన్‌సీసీ, ఎన్‌ఎస్‌ఎస్ విభాగాల సేవలను కూడా ఉపయోగించుకుంటున్నామని ఆదివారం ఒక ప్రకటనలో ఆయన చెప్పారు. పోలింగ్ విధుల కోసం వినియోగిస్తున్న బలగాల వివరాలు..

మొత్తం ఓటర్లు	4,14,01,887
పురుషులు	2,03,39,851
మహిళలు	2,10,58,615
ట్రాన్స్‌జెండర్లు	3,421
పోలింగ్ స్టేషన్లు	46,389
పోలీసులు	58,948
సివిల్, ఏఆర్ పోలీసులు	45,960
కర్ణాటక పోలీసులు	3,500
తమిళనాడు పోలీసులు	4,500
హోమ్ గార్డులు	1,622
వివిధ విభాగాల డిప్యుటేషన్ సిబ్బంది	3,366
సాయుధ బలగాలు	387 ప్లటూన్లు
ఏపీఎస్‌పీ	92 ప్లటూన్లు
సీఏపీఎఫ్	295 ప్లటూన్లు
ఇతర బలగాలు	18,609
ఎన్‌సీసీ	3,010
ఎన్‌ఎస్‌ఎస్	13,739
మాజీ సైనికులు	1,614
రిటైర్డ్ పోలీసులు	246



ప్రజాస్వామ్యంలో ఓటే ఆయుధం అని చాటిచెప్పే ఓట్ల పండగ ఇవాళ. ఏపీలోని 26 జిల్లాలు, 175 శాసనసభ నియోజకవర్గాలు, 25 లోక్‌సభ స్థానాల్లో మీకు నచ్చిన నాయకున్ని ఎన్నుకునే గొప్ప సందర్భం ఇది. ఇడుపులపాయ నుంచి ఇచ్ఛాపురం దాకా పల్లెలు, పట్నాలు, నగరాలు అన్న తేడా లేకుండా.. ప్రాంతం ఏదైనా పోలింగ్ విశేషాలు క్షణాల్లో చూపిస్తుంది సాక్షి టీవీ. ఎలక్షన్ సరళిపై నిరంతరాయంగా లైవ్ రిపోర్టింగ్ అందిస్తుంది సాక్షి టీవీ. ఊరూరా ఓటెత్తిన సన్నివేశాలను ఎక్స్‌క్లూజివ్‌గా మీకు చూపిస్తుంది సాక్షి టీవీ. గల్లీ నుంచి ఢిల్లీ దాకా సాక్షి సైన్యం సిద్ధమైంది. సోమవారం ఉదయం 6 గంటల నుంచి ఈవీఎంలు స్ట్రాంగ్ రూమ్‌లకు వెళ్లే దాకా ప్రతి దృశ్యాన్ని, ప్రతి తాజా సమాచారాన్ని మీకు అందిస్తుంది సాక్షి టీవీ వార్ రూం.

పోలింగ్ సందర్భంగా హింసకు టీడీపీ కుట్ర

- భద్రతకు ఎన్నికల కమిషన్ మరిన్ని చర్యలు తీసుకోవాలి
- వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు, ఏజెంట్లు, శ్రేణులు సంయమనంతో వ్యవహరించాలి
- పోలింగ్ ప్రశాంత వాతావరణంలో జరిగేలా సహకరించాలి
- వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణా రెడ్డి

సాక్షి, అమరావతి: రాష్ట్రవ్యాప్తంగా సోమవారం జరిగే పోలింగ్ సందర్భంగా పలు నియోజకవర్గాల్లో హింసకు పాల్పడేందుకు టీడీపీ కుట్ర పన్నిందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నికల్లో భద్రతకు ఎన్నికల సంఘం మరిన్ని పటిష్ట చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యమైన నియోజకవర్గాల్లో టీడీపీ అభ్యర్థులు, ఏజెంట్ల ద్వారా హింసకు ఆ పార్టీ ప్లాన్ చేసిందని తెలిపారు. దీనికి సంబంధించి చంద్రబాబు ఇప్పటికే ఆపార్టీ నాయకులకు డైరెక్షన్ ఇచ్చినట్టుగా తమ వద్ద సమాచారం ఉందన్నారు. హింసకు పాల్పడి, ఆ ఘటనలకు అనుకూల మీడియాలో విస్తృత ప్రచారం కల్పించి, ఆ నెపాన్ని వైఎస్సార్‌సీపీపై నెట్టివేయాలని వ్యూహం పన్నారని తెలిపారు. ఇలా తప్పుడు ప్రచారంతో ఓటర్లను ప్రభావితం చేయడానికి, పోలింగ్ స్టేషన్లలో ఓటర్లను భయభ్రాంతులకు గురిచేసేందుకు యత్నిస్తున్నారన్నారు. ఎన్నికల్లో ఓటమి తప్పదన్న ఫ్రస్టేషన్లో టీడీపీ ఇలాంటి కుట్రలు పన్నుతోందని చెప్పారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ఎన్నికల సంఘం, పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తిచేశారు. ఎలాంటి కవ్వింపు చర్యలకు టీడీపీ పాల్పడినా, హింసను ప్రేరేపించేందుకు యత్నించినా వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు, ఏజెంట్లు, శ్రేణులు పూర్తి సంయమనంతో వ్యవహరించాలని కోరారు. పోలింగ్ అత్యంత ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు సహకరించాలని చెప్పారు.

పులివెందులలో హింసకు టీడీపీ పన్నాగం

కడప ఎంపీ వైఎస్ అవినాశ్‌రెడ్డి

సాక్షి ప్రతినిధి కడప: హింసకు తావు లేకుండా స్వేచ్ఛగా, నిర్భయంగా పోలింగ్ జరిగేలా ఎన్నికల కమిషన్(ఈసీ) చర్యలు తీసుకోవాలని కడప ఎంపీ వైఎస్ అవినాశ్‌రెడ్డి ఓ ప్రకటనలో కోరారు. పోలింగ్‌లో హింసకు టీడీపీ కుట్ర చేస్తోందని తెలిపారు. పోలింగ్ ప్రారంభంలోనే వైఎస్సార్ జిల్లా పులివెందులలో మొదటగా హింస రేపాలన్నది టీడీపీ పన్నాగమన్నారు. ఆ తర్వాత రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి గలాటాలు చేయాలని ప్రణాళిక రూపొందించుకుందన్నారు. ఇప్పటికే చంద్రబాబు దీనికి సంబంధించి డైరెక్షన్ ఇచ్చారని, వారి అనుకూల అభ్యర్థులు, ఏజెంట్లతో హింసకు యత్నిస్తోందని తెలిపారు. అనుకూల మీడియాలో ఆ ఘటనలకు విస్తృత ప్రచారం కల్పించి, వైఎస్సార్‌సీపీనే చేయించినట్లుగా తప్పుడు ప్రచారానికి కుట్ర జరిగిందన్నారు. ఓటర్లను ప్రభావితం చేసేందుకు, వ్యక్తిత్వ హననానికి పాల్పడేందుకు ఈ వ్యూహం రచించారన్నారు. స్వేచ్ఛగా, నిర్భయంగా ఎన్నికలు జరిగితే టీడీపీకి నష్టమని, అందుకే ఇలాంటి కుట్రలకు తెర తీస్తున్నారన్నారు.

కూటమి మాట.. రిజర్వేషన్లు రద్దు..

▶ మొదటి పేజీ తరువాయి

ఆ వర్గాలు ఆవేదనతో రగిలిపోతున్నాయి. టీడీపీ, బీజేపీ, జనసేన కూటమికి అధికారం ఇస్తే ఏపీలో ముస్లింలకు అమలవుతున్న 4 శాతం రిజర్వేషన్లు రద్దు కావడం ఖాయమని చంద్రబాబు వ్యాఖ్యలతో స్పష్టమవుతోంది. చంద్రబాబు ప్రతి సందర్భంలోనూ పేదల పట్ల తన వ్యతిరేకతను చాటుకున్నారు. ఎస్సీలుగా పుట్టాలని ఎవరైనా కోరుకుంటారా అని వారి పుట్టుకనే అవమానించిన వ్యక్తి చంద్రబాబు. బీసీల తోకలు కత్తిరిస్తానని బెదిరించిన చరిత్ర కూడా ఆయనదే. చంద్రబాబు నరనరానా కులోన్మాదం జీర్ణించుకుపోయిందనేందుకు దళితులు, ముస్లింలు, బీసీలకు వ్యతిరేకంగా పలు సందర్భాల్లో ఆయన చేసిన వ్యాఖ్యలే నిదర్శనం. తాజాగా ఎస్సీ, ఎస్టీలు, మైనారిటీలకు రిజర్వేషన్లు అవసరం లేదంటూ వారి పట్ల తన వ్యతిరేకతను చాటుకున్నారు. ఆయన మాట్లాడిన వీడియో వైరల్ కావడంతో అది ఫేక్ అంటూ ఎప్పటి మాదిరిగానే గొంతు సవరించుకున్నారు.

నైపుణ్య శిక్షణ చాలన్న పవన్

చంద్రబాబు పార్ట్‌నర్ పవన్ కళ్యాణ్ కూడా రిజర్వేషన్లపై తన వ్యతిరేకతను చాటుకున్నారు. దేశంలో చాలా కులాలు, ఉప కులాలు ఉన్నాయని, అందరూ రిజర్వేషన్లు అడుగుతారని, కానీ అందరికీ ఇవ్వలేమని ఇటీవల ఎన్డీటీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో పవన్ పేర్కొన్నారు. అర్హతను బట్టి అవకాశాలు రావాలని, అందుకు నైపుణ్య శిక్షణ ఇప్పిస్తే సరిపోతుందన్నారు. రిజర్వేషన్ల ద్వారా అందరికీ అవకాశాలు ఇవ్వలేమని, తన కులం వాళ్లు కూడా రిజర్వేషన్లు అడుగుతున్నారని, కానీ ఇవ్వలేమని స్పష్టం చేశారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ తమ వ్యాఖ్యల ద్వారా పేద వర్గాలకు ఇచ్చే రిజర్వేషన్లకు తాము వ్యతిరేకమని తేల్చి చెప్పారు.

పథకాల్లేవ్.. ఏం లేవ్..

వైరల్ అవుతున్న చంద్రబాబు ఆడియో

సాక్షి, అమరావతి: టీడీపీ అధినేత చంద్రబాబు నిజ స్వరూపం మరోసారి బట్టబయలైంది. గత ఎన్నికల ముందు ఏబీఎన్ రాధాకృష్ణ, చంద్రబాబుల వీడియో సంభాషణ వెలుగులోకి వచ్చి తీవ్ర సంచలనం రేకెత్తించినట్లుగానే ఇప్పుడు టీడీపీ అధినేత ఆడియో ఒకటి తీవ్రంగా వైరల్ అవుతోంది. అందరూ అనుకుంటున్నట్లే సంక్షేమ పథకాల విషయంలో చంద్రబాబు ప్రజలను వంచించడానికి సిద్ధమైనట్లు ఆ ఆడియో ద్వారా స్పష్టమవుతోంది. తాను అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలు అమలుచేసేది లేదని ఆయన చెబుతున్న ఆడియో ఒకటి సోషల్ మీడియాలో ఆదివారం తెగ చక్కర్లు కొడుతోంది. రాష్ట్రంలో ఇప్పుడిదే హాట్ టాపిక్‌గా మారింది. బాబు ఆడియో సారాంశం ఏమిటంటే.. 'రెండు వారాల్లో పోలింగ్ ఉంది. ఎన్నికల్లో ఎలా అయినా గెలుస్తా. పవర్‌లోకి వస్తున్నా. పథకాలు లేవ్.. ఏమీలేవ్. ఏం చేసైనా అమరావతిని డెవలప్ చేస్తా. నువ్వు ఊహించనంత రిటర్న్స్ (డబ్బులు) ఉంటాయి'.. అని ఎవరితోనో చంద్రబాబు ఆ ఆడియోలో స్పష్టంగా చెప్పారు. దీన్నిబట్టి ఒకవేళ టీడీపీ అధికారంలోకి వస్తే ఆయన ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు, ఇతర హామీలన్నీ చెత్తబుట్టలోకి వెళ్లడం ఖాయమని స్పష్టమవుతోంది.



వలంటీర్లు మన ఇంటికి రావాలన్నా..
పేదలకు మంచి కొనసాగాలన్నా..
మళ్లీ మన జగనే రావాలన్నా..

వన్స్ మోర్

ఇంటింటి ప్రగతి.. సమ్మిళిత అభివృద్ధి దిశగా రాష్ట్రాన్ని నడిపిస్తున్న సీఎం వైఎస్ జగన్



సాక్షి, అమరావతి: గత 59 నెలలుగా సుపరిపాలనతో ఇంటింటి ప్రగతి, సమ్మిళిత అభివృద్ధిని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సాక్షాత్కారం చేశారు. సుపరిపాలన.. ఇంటింటి అభివృద్ధి.. సుస్థిరాభివృద్ధి మరింత ఉధృతంగా కొనసాగాలంటే మళ్లీ వైఎస్ జగనే రావాలని ప్రజలు బలంగా కోరుకుంటున్నారు. ఫ్యాన్ గుర్తుపై రెండు బటన్లు నొక్కి ఓట్లేసి వైఎస్సార్‌సీపీకి మరోసారి అఖండ విజయాన్ని అందించేందుకు సిద్ధమయ్యారు. సిద్ధం సభలు, మేమంతా సిద్ధం బస్సు యాత్ర, ఎన్నికల ప్రచార సభల్లో సీఎం జగన్‌కు జనం బ్రహ్మరథం పట్టడం.. టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి సభలకు ప్రజాస్పందన లేకపోవడాన్ని బట్టి వైఎస్సార్‌సీపీ మరోసారి ఘన విజయం సాధించడం తథ్యమని రాజకీయ పరిశీలకులు తేల్చిచెబుతున్నారు. జాతీయ మీడియా సంస్థలు ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 22కుపైగా సర్వేల్లోనూ వైఎస్సార్‌సీపీ తిరిగి అఖండ విజయం సాధిస్తుందని వెల్లడైంది. సీఎం జగన్ సుపరిపాలనపై సానుకూల పవనాలు ప్రచండంగా వీస్తుండడంతో అనుకూల (పాజిటివ్) ఓటుతో వైఎస్సార్‌సీపీ మరోసారి చారిత్రక విజయం సాధించడం ఖాయమని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

ఇంటింటి భవిష్యత్తు మరింత గొప్పగా మారాలంటే..

గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో సీఎం జగన్ 99 శాతం అమలు చేశారు. సంక్షేమ పథకాల ద్వారా పేదల ఖాతాల్లోకి డీబీటీ రూపంలో రూ.2.70 లక్షల కోట్లు నేరుగా జమ చేశారు. నాన్ డీబీటీ రూపంలో మరో రూ.1.79 లక్షల కోట్ల మేర ప్రయోజనాన్ని చేకూర్చారు. వాటిని సద్వినియోగం చేసుకున్న ప్రజలు తమ జీవనోపాధులను మెరుగుపర్చుకున్నారు. బాబు హయాంలో 2018-19లో రాష్ట్రంలో పేదరికం 11.77 శాతం ఉంటే 2022-23 నాటికి సీఎం జగన్ పాలనలో 4.19 శాతానికి తగ్గడమే అందుకు నిదర్శనం. మళ్లీ జగన్ వస్తేనే ఇంటింటి భవిష్యత్తు మరింతగా మారుతుందని ప్రజలు బలంగా నమ్ముతున్నారు.

సాగు మరింత లాభసాటిగా మారాలంటే..

సీఎం జగన్ విప్లవాత్మక సంస్కరణలతో వ్యవసాయ రంగాన్ని చక్కదిద్దారు. గ్రామాల్లో వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాల ద్వారా విత్తు నుంచి విక్రయం వరకూ రైతన్నలను చేయిపట్టుకుని నడిపిస్తున్నారు. రైతు భరోసా ద్వారా పెట్టుబడి సాయం, సున్నా వడ్డీకే పంట రుణాలు, ఉచిత పంటల బీమా అందిస్తున్నారు. పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తూ, విపత్తుల వల్ల పంట నష్టపోతే ఆ సీజన్ ముగిసేలోగా రైతులకు పరిహారం అందిస్తున్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చారు. బాబు హయాంలో వ్యవసాయ రంగంలో రాష్ట్ర వృద్ధి రేటు 2018-19లో 8.3 శాతంతో దేశంలో 12వ స్థానంలో ఉంటే 2023-24 నాటికి 13 శాతానికి వృద్ధి రేటు పెరిగింది. వ్యవసాయ వృద్ధి రేటులో ఏపీ ఆరో స్థానంలో నిలిచింది. మళ్లీ జగన్ వస్తేనే వ్యవసాయం మరింత లాభసాటిగా మారుతుందని రైతన్నలు, కౌలు రైతులు విశ్వసిస్తున్నారు.

విద్యా ప్రమాణాలు మరింత ఉన్నతంగా మారాలంటే..

ప్రభుత్వ పాఠశాలలను నాడు-నేడు ద్వారా కార్పొరేట్ స్థాయికి అభివృద్ధి చేసిన సీఎం జగన్ పేదింటి బిడ్డలకు ఇంగ్లీషు మీడియం బోధన అందుబాటులోకి తెచ్చారు. సీబీఎస్‌ఈ సిలబస్ తీసుకొచ్చారు. అమ్మ ఒడి, విద్యా కానుక, గోరుముద్ద లాంటి పథకాలతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సగటు నమోదు నిష్పత్తి రేటు వంద శాతానికి చేరుకుంది. మూడో తరగతి నుంచే విద్యార్థులకు టోఫెల్ శిక్షణ ఇస్తున్నారు. 2025-26 నుంచి ఐబీ (ఇంటర్నేషనల్ బాకలారియేట్) సిలబస్ ప్రవేశపెట్టనున్నారు. ప్రస్తుతం ఒకటో తరగతి చదువుతున్న విద్యార్థులు 2035 నాటికి పదో తరగతి పరీక్షలు ఐబీ సిలబస్‌తో రాయనున్నారు. హార్వర్డ్, స్టాన్‌ఫర్డ్, కేంబ్రిడ్జి, ఎంఐటీ భాగస్వామ్యంతో ఆన్‌లైన్ సర్టిఫైడ్ కోర్సులను అందిస్తున్నారు. ఉన్నత ప్రమాణాలతో చదువులు పూర్తి చేసుకుని బయటకు వచ్చిన మన విద్యార్థులకు ప్రపంచవ్యాప్తంగా కార్పొరేట్ సంస్థలు ఉద్యోగాలు ఇచ్చేందుకు పోటీపడే వాతావరణాన్ని కల్పిస్తున్నారు. మళ్లీ జగన్ వస్తేనే విద్యా సంస్కరణలు కొనసాగి ఉన్నత విద్యా ప్రమాణాలతో తమ పిల్లల భవిత బాగుంటుందని తల్లితండ్రులు బలంగా భావిస్తున్నారు.

వైద్యరంగంలో సంస్కరణలు కొనసాగాలంటే..

వైద్య రంగంలో విప్లవాత్మక సంస్కరణలు తెచ్చి సీఎం జగన్ వైద్య సేవలను పేదల చెంతకు చేర్చారు. ఆరోగ్యశ్రీ ద్వారా కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉచితంగా చికిత్సలు పేద, మధ్య తరగతికి అందుతున్నాయి. విస్తరించిన ఆరోగ్యశ్రీతో రూ.25 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తూ ప్రజారోగ్యానికి భరోసా కల్పించారు. ఫ్యామిలీ డాక్టర్, జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ఆరోగ్యాంధ్రప్రదేశ్ దిశగా అడుగులు పడ్డాయి. నాడు-నేడు ద్వారా ప్రభుత్వాసుపత్రులను బలోపేతం చేయడంతో పాటు 17 కొత్త మెడికల్ కాలేజీల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఇవన్నీ కొనసాగి నాణ్యమైన వైద్యం ఉచితంగా పేదలకు, మధ్య తరగతికి అందాలంటే మళ్లీ ఇదే ప్రభుత్వం రావాలని కోరుకుంటున్నారు.

సుస్థిరాభివృద్ధి దిశగా రాష్ట్రం దూసుకెళ్లాలంటే..

విభజిత ఆంధ్రప్రదేశ్‌ను 2014-19 మధ్య అవినీతి పాలనతో చంద్రబాబు అధోగతి పాలు చేశారు. సీఎం జగన్ అధికారం చేపట్టాక ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ రాష్ట్రాన్ని సుస్థిరాభివృద్ధి వైపు నడిపించారు. రాష్ట్ర అప్పులు కాంపౌండెడ్ యాన్యువల్ గ్రోత్ రేట్(సీఏజీఆర్) చంద్రబాబు హయాంలో 2014-19 మధ్య 21.87 శాతం ఉంటే.. సీఎం జగన్ హయాంలో 12.13 శాతానికి తగ్గింది. దేశ జీడీపీలో మన వాటా చంద్రబాబు హయాంలో 4.47 శాతం ఉండగా సీఎం జగన్ హయాంలో 4.83 శాతానికి పెరిగింది. దేశ జీడీపీలో రాష్ట్ర జీఎస్‌డీపీ చంద్రబాబు హయాంలో 2018-19లో 11 శాతం ఉంటే.. సీఎం జగన్ హయాంలో 2023-24 నాటికి 16.2 శాతానికి పెరిగింది. దేశ జీడీపీలో అత్యధిక జీఎస్‌డీపీ వాటా ఉన్న రాష్ట్రాల్లో ఏపీది నాలుగో స్థానం కావడం గమనార్హం. బాబు హయాంలో ఏపీ 14వ స్థానంలో ఉండేది. ఇక తలసరి ఆదాయం చంద్రబాబు హయాంలో 2018-19లో రూ.1,54,031 మాత్రమే ఉంటే 2023-24 నాటికి ఏకంగా రూ.2,19,518కి పెరిగింది. మళ్లీ జగన్ వస్తేనే రాష్ట్రం సుస్థిరాభివృద్ధి వైపు దూసుకెళుతుందని ప్రజలు బలంగా నమ్ముతున్నారు.

ఉద్యోగ, ఉపాధి విప్లవం మరింత గొప్పగా కొనసాగాలంటే..

పారదర్శక పారిశ్రామిక విధానంతో సులభతర వాణిజ్యం(ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్)లో సీఎం జగన్ ఏటా రాష్ట్రాన్ని దేశంలో నంబర్ వన్ స్థానంలో నిలిపారు. విశాఖలో 2023 మార్చిలో నిర్వహించిన గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్‌లో రూ.13,08,887 కోట్లతో పెట్టుబడి పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ఒప్పందాలు చేసుకున్నారు. పరిశ్రమలు ఏర్పాటు చేస్తూ 59 నెలల్లో రూ.3,02,085 కోట్ల పెట్టుబడి పెట్టారు. ఎంఎస్‌ఎంఈలకు పోత్సాహకాలు ఇవ్వడంతో వాటి సంఖ్య 1.9 లక్షల నుంచి 7 లక్షలకు పెరిగింది. ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో 58.22 లక్షల మంది ఉపాధి పొందారు. మళ్లీ జగన్ వస్తేనే భారీ పరిశ్రమలు వస్తాయని, ఉపాధి అవకాశాలు భారీగా ఉంటాయని యువత బలంగా విశ్వసిస్తోంది.

మహాస్వప్నం సాకారం కావాలంటే..

విశాఖపట్నం సమీపంలో రూ.5 వేల కోట్లతో భోగాపురం గ్రీన్ ఫీల్డ్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టును సీఎం జగన్ నిర్మిస్తున్నారు. ఒకవైపు విదేశీ వర్సిటీల నుంచి ప్రతిష్టాత్మక కోర్సులు పూర్తి చేసిన రాష్ట్ర యువత.. బలమైన గ్రోత్ ఇంజిన్ లాంటి విశాఖ నగరం.. ఐకానిక్ బిల్డింగ్‌లు.. పెద్ద ఎత్తున వచ్చే ఐటీ, ఇతర పరిశ్రమలు.. కోస్తా తీరమంతటా విరాజిల్లేలా 'బ్లూ' ఎకానమీని ఆవిష్కరించడానికి సీఎం జగన్ నడుం బిగించారు. మళ్లీ జగన్ వస్తేనే ఆ మహాస్వప్నం సాకారమై రాష్ట్రం అన్ని రంగాల్లో దేశంలో అగ్రగామిగా నిలుస్తుందని సామాన్యుల నుంచి మేధావుల వరకూ బలంగా విశ్వసిస్తున్నారు.

రాష్ట్రం రూపురేఖలు సమూలంగా మారాలంటే..

సువిశాలమైన 974 కి.మీ.ల పొడవైన తీర ప్రాంతం రాష్ట్రం సొంతం. తీరం మన బలం అంటూ ప్రగల్భాలు పలికిన చంద్రబాబు దాన్ని ఎన్నడూ ఉపయోగించుకోవాలనే ఆలోచన చేయలేదు. సీఎం జగన్ రూ.16,500 కోట్లతో నాలుగు పోర్టులు(కాకినాడ గేట్‌వే, మూలపేట, రామాయపట్నం, మచిలీపట్నం) నిర్మిస్తున్నారు. పది ఫిషింగ్ హార్బర్లు, ఆరు ఫిష్ ల్యాండింగ్ సెంటర్లను నెలకొల్పుతున్నారు. ఇవన్నీ పూర్తయితే పోర్టు ఆధారిత పరిశ్రమలు స్థాపించేందుకు దిగ్గజాలు క్యూ కట్టడం ఖాయం. రామాయపట్నం పోర్టు వద్ద ఇండోసోల్ పరిశ్రమ అప్పుడే ఉత్పత్తులను ప్రారంభించడమే అందుకు నిదర్శనం. మళ్లీ జగన్ వస్తేనే పోర్టు ఆధారిత పరిశ్రమలు వస్తాయని, రాష్ట్రం రూపురేఖలు సమూలంగా మారుతాయని యువత బలంగా నమ్ముతోంది.


వైఎస్ విజయమ్మ పేరుతో టీడీపీ తప్పుడు లేఖ

- ఎన్నికల్లో ఓడిపోతున్నామనే నిస్పృహతో ఇలాంటి నీచపు పనులు చేస్తున్నారు
- దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తాం
- ఎంపీ వైవీ సుబ్బారెడ్డి

విశాఖపట్నం: ఎన్నికల్లో ఓడిపోతున్నామనే నిస్పృహతో టీడీపీ నీచపు పనులకు పాల్పడుతోందని ఎంపీ వైవీ సుబ్బారెడ్డి ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో మండిపడ్డారు. వైఎస్ విజయమ్మ రాసినట్టుగా టీడీపీ ఒక లేఖను సృష్టించి.. దాన్ని అడ్డుపెట్టుకుని సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేసి బురదజల్లుతోందని తెలిపారు. ఆ లేఖలో ఉపయోగించిన భాషను చూస్తే అది ఫేక్ అన్న సంగతి అందరికీ అర్థం అవుతోందని తెలిపారు. ఓడిపోతున్నామనే ఉక్రోషంతో టీడీపీ ఇలాంటి తప్పుడు పనులు చేస్తోందని విమర్శించారు. టీడీపీ ఫేక్ ప్రచారాలను ప్రజలు తిప్పికొడుతున్నారని తెలిపారు. విజయమ్మ పేరిట లేఖను సృష్టించి సర్క్యులేట్ చేయడంపై పోలీసులకు ఫిర్యాదు చేస్తామని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరతామని ఆయన తెలిపారు.

మూడు రోజులు వానలే

ఉపరితల ఆవర్తన ప్రభావం




సాక్షి, విశాఖపట్నం: దక్షిణ అంతర్గత కర్ణాటక, దాని పరిసర ప్రాంతాలపై సముద్ర మట్టానికి 1.5 కి.మీ. ఎత్తులో ఉపరితల ఆవర్తనం ఆవరించి ఉంది. మరోవైపు రాష్ట్రంపైకి దక్షిణ, నైరుతి దిశ నుంచి గాలులు వీస్తున్నాయి. వీటి ఫలితంగా ఇప్పటికే రాష్ట్రంలో వర్షాలు కురుస్తున్నాయి. ఇవి రానున్న 3 రోజులపాటు కొనసాగనున్నాయి. ఉత్తర, దక్షిణ కోస్తాంధ్ర, రాయలసీమల్లో అక్కడక్కడా వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) ఆదివారం తెలిపింది. అదే సమయంలో పిడుగులు సంభవించే అవకాశం ఉందని పేర్కొంది. గంటకు 30-40 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది. కాగా ఆదివారం ఉదయం నుంచి రాత్రి వరకు అనపర్తి (తూర్పు గోదావరి)లో 3.1, ఆలమూరు (కోనసీమ) 3, పరవాడ (అనకాపల్లి) 2.6, మంగళగిరి (గుంటూరు)లో 2 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది.

తోడు దొంగలు

కుట్రలు, కుతంత్రాలు, అవినీతే చంద్రబాబు, రామోజీ నీతి

సాక్షి, అమరావతి: నారా చంద్రబాబునాయుడు, చెరుకూరి రామోజీరావు.. అందరికీ చిరపరిచితమైన ఈ తోడు దొంగలు పైకి అత్యంత సత్యవంతులుగా, నీతీ నిజాయితీల గురించి ఒకరు మాటల్లో, మరొకరు రాతల్లో లెక్కలేనన్ని పాఠాలు చెబుతూ సమాజ నిర్దేశకులుగా కనిపిస్తారు. వారి చరిత్ర చూస్తే అంతా అవినీతి, అక్రమాలే. కుట్రలు, కుతంత్రాలు, మోసాలు, నయవంచనలే పరమపద సోపానాలుగా ఎదిగిన వారు. రాజకీయ నాయకుడిగా చంద్రబాబు, మీడియా అధిపతిగా రామోజీరావు 40 ఏళ్లుగా ఒకరికొకరు సహకరించుకుంటూ రెండు తెలుగు రాష్ట్రాల్లో వేల కోట్ల సామ్రాజ్యాలు నిర్మించుకున్నారు. రాజకీయంగా చంద్రబాబును ఉన్నత స్థాయిలో నిలబెట్టడానికి రామోజీరావు అన్ని రకాలుగా అండదండలు అందించారు. రామోజీ వ్యాపార సామ్రాజ్య విస్తరణకు చంద్రబాబు బరితెగించి సహకరించారు. చంద్రబాబు కోసం రామోజీ తన మీడియాను విశృంఖలంగా ఉపయోగించారు. ఈ ఎన్నికల్లోనూ సిగ్గు విడిచి, బట్టలూడదీసుకుని మరీ అబద్ధాల యుద్ధం చేశారు.

జీజే రెడ్డి అనే ప్రముఖుడి దగ్గర గుమస్తాగా చేరి ఆయన ఆస్తులన్నింటినీ కొట్టేసిన ఘరానా దొంగ రామోజీ. మార్గదర్శి చిట్‌ఫండ్స్, ఈనాడు కూడా జీజే రెడ్డి ఆలోచనలే. జీజే రెడ్డిపై దేశద్రోహం కేసు నమోదవడంతో ఆయన దేశం విడిచి పారిపోయారు. దీంతో ఆయన ఆస్తులన్నింటినీ రామోజీరావు సొంతం చేసుకున్నారు. మార్గదర్శిలో రామోజీ వాటా కేవలం రూ.10 మాత్రమే. మిగిలిన పెట్టుబడి అంతా జీజే రెడ్డిదే. దీనిపై ఇటీవల ఆయన కుమారుడు యూరీ రెడ్డి కోర్టు కెక్కిన విషయం తెలిసిందే. జీజే రెడ్డే కాదు.. సొంత బంధువులను కూడా మోసం చేసి విజయవాడ, విశాఖలో వారి ఆస్తులు కొల్లగొట్టారు రామోజీ. ఇలా దోపిడీ మార్గాల్లో సమకూర్చుకున్న ఆస్తులను రక్షించుకునేందుకు రాజకీయాలను ఉపయోగించుకున్నారు.



ఆ క్రమంలోనే తెలుగు దేశం పార్టీని గుప్పిట్లో పెట్టుకున్నారు. దీనికి ఎన్టీఆర్ అంగీకరించకపోవడంతో అధికారం కోసం గుంట నక్కలా వేచి చూస్తున్న చంద్రబాబును చేరదీశారు. ఎన్టీఆర్‌ను గద్దె దించడానికి చంద్రబాబుతో కలిసి కుట్ర పన్నారు. రామోజీ అండదండలతో చంద్రబాబు సొంత మామ ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచి, తెలుగుదేశం పార్టీని చేజిక్కించుకున్నారు. చంద్రబాబు సీఎం అయ్యాక రామోజీరావు వ్యాపారాలకు అన్ని రకాలుగా సహకరించారు. చంద్రబాబు అవినీతికి రామోజీ సహకరించారు. ఈనాడు విస్తరణ, మార్గదర్శి ద్వారా వేల కోట్లు దోచుకోవడానికి, ఫిలిం సిటీకి వేలాది ఎకరాల పేదల భూములు కొట్టేయడానికి సహకరించారు. చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడే రామోజీ సంస్థలు వేల కోట్లకు ఎదిగాయి.

చంద్రబాబు ఏలేరు, ఐఎంజీ భారత్ కుంభకోణాలకు రామోజీ మద్దతు

చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు చేసిన కుంభకోణాలు, అక్రమాలకు రామోజీ కప్పెట్టేశారు. బాబు ఎంత భయంకరమైన స్కాములు చేసినా ఈనాడులో ఒక్క అక్షరం రాయలేదు సరికదా, ఆయన్నో గొప్ప విజనరీగా చిత్రీకరించారు. ఐఎంజీ భారత్, ఏలేరు భూముల కుంభకోణాలు బయటకు రాకుండా తొక్కిపెట్టారు. హైదరాబాద్‌లో స్టేడియంలు నిర్మించి, ఒలింపిక్ క్రీడాకారులను తయారు చేసే పేరుతో ఐఎంజీ భారత్‌కి 2004లో ఆపద్ధర్మ సీఎంగా ఉండగా చంద్రబాబు 800 ఎకరాలను అక్రమంగా కేటాయించాడు. దీన్ని కోర్టు తప్పు పట్టింది. ఆ భూములు ప్రభుత్వానికే చెందుతాయని ఇటీవల తీర్పు కూడా ఇచ్చింది. ఇలాంటి ఎన్నో అక్రమాలను కప్పి పుచ్చి చంద్రబాబును గొప్ప నేతగా చూపించే ప్రయత్నం చేశారు రామోజీ. 2004లో ఓడిపోయిన తర్వాత కూడా చంద్రబాబుకు రాజకీయంగా సహకారం అందించారు.

రామోజీ బంటుగానే చంద్రబాబు

తన రాజకీయ ఎదుగుదలకు ఉపయోగపడిన రామోజీకి చంద్రబాబు ఎప్పుడూ బంటుగానే ఉన్నారు. ఈనాడు గ్రూపు ఆర్థిక కష్టాల్లో చిక్కుకుని దివాలా తీసే పరిస్థితులకు వెళ్లినప్పుడు చంద్రబాబు సహకారం అందించారు. మార్గదర్శి అక్రమాలు బయటపడి రామోజీ జైలుకు వెళ్లే పరిస్థితి వచ్చినప్పుడు ఆయన కోసం నిలబడి తెరవెనుక నుంచి మద్దతు పలికారు. దీనికి ప్రతిగా రాష్ట్ర విభజన తర్వాత చంద్రబాబు 2014లో మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు రామోజీ శాయశక్తులా ప్రయత్నించారు. 2014–19 సంవత్సరాల మధ్య ప్రపంచమే నివ్వెరపోయేలా జరిగిన అమరావతి భూముల కుంభకోణం సహా ఆయన చేసిన అరాచకాలన్నింటినీ రామోజీ కప్పిపుచ్చారు. ఈ ఎన్నికల్లో మళ్లీ చంద్రబాబును గెలిపించేందుకు సిగ్గు ఎగ్గు వదిలేసి ప్రజల మెదళ్లలో విషం ఎక్కించేందుకు సర్వశక్తులూ ఒడ్డారు. ఇలా ఆది నుంచి తోడు దొంగల్లా బాబు, రామోజీ ఒకరికొకరు ఆలంబనగా నిలబడి మోసాలు, కుట్రలతో ప్రజలను వంచిస్తూనే ఎదిగారు. ఇప్పుడు కూడా వాటినే అస్త్రాలుగా ఉపయోగించుకుని ఈ దొంగలిద్దరూ మళ్లీ అధికారంలోకి వచ్చి దోపిడీని కొనసాగించాలని తహతహలాడుతున్నారు. కానీ నమ్మకం, నయవంచనలకు నిలువెత్తురూపాలైన ఈ ఇద్దరు రాక్షసుల ఆటలు సాగే పరిస్థితులు కనిపించట్లేదు.



స్టీల్ ప్లాంట్ కార్మికులకు

వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలి

- ఎన్నికల కమిషన్‌కు సీపీఎం విజ్ఞప్తి

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో పోలింగ్ తేదీ అయిన ఈ నెల 13న విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు క్లోజింగ్ హాలిడే (వేతనంతో కూడిన సెలవుగా) ప్రకటించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ప్రధాన ఎన్నికల అధికారికి సీపీఎం రాష్ట్ర నేతలు వై.వెంకటేశ్వరరావు, జె.జయరాం ఆదివారం వినతిపత్రం సమర్పించారు. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌లో 16 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులు పనిచేస్తున్నారని, వారు ఓటు హక్కు వినియోగించుకునేలా ఆర్ఐఎన్ఎల్, విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ మేనేజ్‌మెంట్, కాంట్రాక్టు ఏజెన్సీలకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. దీనిపై స్పందించిన ఎన్నికల ప్రధాన అధికారి ముకేష్ కుమార్ మీనా విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలని విశాఖ జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేశారు.

మంత్రి బొత్సపై చంద్రబాబు కొత్త కుట్ర

- వైఎస్సార్‌సీపీకి బొత్స రాజీనామా చేస్తున్నట్లు నకిలీ లేఖ సృష్టి
- సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్న టీడీపీ నేతలు
- నగర పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసిన బొత్స
- తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి
- ఓటమి భయంతో చంద్రబాబు దిగజారుడు రాజకీయాలంటూ మండిపాటు

విశాఖ సిటీ: టీడీపీ, బీజేపీ, జనసేన కూటమికి ఓటమి ఖాయమని తేలిపోవడంతో పోలింగ్‌కు ముందు రోజు చంద్రబాబు కొత్త కుట్రకు తెరతీశారు. రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ వైఎస్సార్‌సీపీకి



రాజీనామా చేస్తున్నట్లు నకిలీ లేఖ సృష్టించారు. బొత్స లెటర్ హెడ్‌పైనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రాస్తున్నట్లుగా లేఖను తయారు చేశారు. దాన్ని సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేస్తూ అధికార పార్టీపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారు. వైఎస్సార్‌సీపీ నేతల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసే కుట్రకు తెరలేపారు. ఈ కుతంత్రంపై మంత్రి బొత్స సత్యనారాయణ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. ఓటమి భయంతో చంద్రబాబు ఇంతటి దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇటువంటి నీచ రాజకీయాలు చంద్రబాబుకు అలవాటే అని మండిపడ్డారు. ఆదివారం సాయంత్రం విశాఖ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎ.రవిశంకర్‌కు ఫిర్యాదు చేశారు. నకిలీ లేఖను సృష్టించి తప్పుడు ప్రచారం చేస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులను వెంటనే అరెస్టు చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

రోజుకో కుట్ర..

ఓటమి ముంగిట నిలిచిన చంద్రబాబు రోజుకో కుట్రతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారు. ప్రభుత్వం చేసిన ప్రతి సంస్కరణ, నిర్ణయంలో లేని వివాదాలు సృష్టిస్తూ రాజకీయంగా లబ్ధి పొందాలని చూస్తున్నారు. భూ యజమానులకు మేలు చేసే ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌పై తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రజల్లో గందరగోళం సృష్టించాలని చూశారు. అయినా ప్రజల నుంచి స్పందన రాకపోవడంతో ఇప్పుడు మంత్రి బొత్స సత్యనారాయణను టార్గెట్ చేశారు. ఆయన వైఎస్సార్‌సీపీకి రాజీనామా చేస్తున్నట్లు నకిలీ లేఖను సృష్టించారు.

బాబుకు మద్దతు తెలిపిన ముస్లిం పర్సనల్ లా బోర్డు నకిలీది

ముస్లింలు మోసపోవద్దు.. ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు ప్రకటన


సాక్షి, అమరావతి: టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబునాయుడుని కలిసి మద్దతు తెలిపిన సౌత్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు అనేది నకిలీ సంస్థ అని, దాని పేరు చూసి ముస్లింలు మోసపోవద్దని ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు స్పష్టం చేసింది. ఈ మేరకు ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు (ఢిల్లీ) ఆఫీస్ సెక్రటరీ మౌలానా వకారుద్దీన్ లతీఫ్ ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. సౌత్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు పేరుతో ఒక ప్రతినిధి బృందం ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబునాయుడిని కలిసి ఎన్నికల్లో మద్దతు తెలిపినట్టు తమ దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు. దీనికి, ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డుకు ఎటువంటి సంబంధంలేదని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ ముస్లింలు వీరి మాయాజాలంలో పడొద్దని కోరారు. భారతదేశంలో ముస్లిం పర్సనల్ లా బోర్డు ఒక్కటే ఉంటుందని, దీనికి శాఖలు ఉండవని తెలిపారు. దేశంలోని అన్ని ముస్లిం సంస్థలు, ముస్లిం సమూహాల ప్రాతినిధ్య వేదికగా ఆల్ ఇండియా ముస్లిం లా బోర్డు ఉంటుందని, ఇది స్వయం ప్రతిపత్తి సంస్థ అని పేర్కొన్నారు. ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు పార్లమెంటరీ రాజకీయాలకు దూరంగా ఉంటుందని, ఏదైనా రాజకీయ పార్టీకి మద్దతు తెలపడం, వ్యతిరేకించడం జరగదని స్పష్టం చేశారు. దీన్ని ముస్లింలు గమనించాలని, సౌత్ ఇండియా పర్సనల్ లా బోర్డు పేరుతో చెప్పే వారిమాటలు నమ్మి మోసపోవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.



అవినీతి సొమ్ముకు హెరిటేజ్ ముసుగు

అఫిడవిట్ల సాక్షిగా చంద్రబాబు, లోకేశ్ అబద్ధాలు

సాక్షి ప్రతినిధి, విశాఖపట్నం



2019లో హెరిటేజ్ షేరు విలువ చార్ట్



అఫిడవిట్లో చూపించిన షేర్ల వివరాలు

ఎందుకిన్ని మోసాలు? బతుకంతా అబద్ధాలేనా? మేనిఫెస్టో సరే.. అఫిడవిట్లో కూడా అబద్ధాలేనా? తరచి చూస్తే తండ్రీ కొడుకులు చంద్రబాబు నాయుడు... లోకేశ్ నాయుడు ఇద్దరూ ఇప్పుడే కాదు... 2019లోనూ అబద్ధాల అఫిడవిట్లే వేశారు. 2019లో హెరిటేజ్ షేర్ విలువ రూ.260.81 ఉండగా... అఫిడవిట్లో మాత్రం ఏకంగా రూ.511.90 ఉన్నట్టుగా చూపించారు. పైపెచ్చు వీళ్లకు ఉన్నవి ఒకటీరెండూ షేర్లు కాదు. 2019లో చంద్రబాబుకు 1,06,61,652 షేర్లు... లోకేశ్ నాయుడికి 4,73,800 షేర్లు ఉన్నాయి. అప్పట్లో వీటి వాస్తవ విలువ చంద్రబాబుది రూ.278 కోట్ల పైచిలుకు కాగా... లోకేశ్‌ది రూ.12.40 కోట్లు. కానీ చంద్రబాబు తన షేర్ల విలువను ఏకంగా రూ.545 కోట్లుగా చూపించారు. తానేమీ తక్కువ తినలేదన్నట్లు లోకేశ్ కూడా తన షేర్ల విలువను రూ.24.25 కోట్లుగా చూపించారు. అంటే ఇద్దరూ కలిసి తమ హెరిటేజ్ షేర్ల విలువను దాదాపు రూ.279 కోట్లు ఎక్కువగా చూపించారు. ఇదంతా ఎందుకో తెలుసా?

ఐటీ కళ్లు కప్పడానికి ముసుగు...

నిజానికి 2014 నుంచి 2019 వరకూ చంద్రబాబు నాయుడు ఈ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా అధికారంలో ఉన్నారు. ఆ సమయంలో ఆయన స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణం సహా పలు కుంభకోణాలకు తెరతీశారు. ఈ స్కాముల్లో చాలా నిధులు రకరకాల మార్గాల్లో మళ్లీ తన దగ్గరికే రప్పించుకున్నారు. ఈ సొమ్ముతో ఆస్తులు పెంచుకున్నా... అవేవీ రికార్డుల్లో కనపడకుండా జాగ్రత్త పడ్డారు. చాలా ఆస్తుల్ని బినామీల పేరిట పెట్టారు. అయితే షాపూర్జీ పల్లోంజీ సహా కొన్ని కంపెనీల నుంచి తీసుకున్న డబ్బులు నేరుగా చంద్రబాబు ఖాతాల్లోకే రావటంతో దానికి ఐటీ శాఖ నోటీసులు కూడా జారీ చేసింది. ఆ నోటీసులకు జవాబిచ్చేటపుడు కూడా... నాకు నోటీసులిచ్చే అధికారం మీకు లేదంటూ బుకాయించడం... అదే కారణంతో కోర్టులో సవాల్ చేయటం తప్ప ఆదాయానికి సంబంధించిన సమాధానాలేవీ ఇవ్వలేదు. అయితే ఆ డబ్బులు పెరిగిన ఆస్తుల్లో, తన బ్యాంకు ఖాతాల్లో స్పష్టంగా కనిపిస్తూ ఉండటంతో వాటికి ఈ హెరిటేజ్ ముసుగు వేసినట్లుగా నిపుణులు చెబుతున్నారు. అధికారంలో ఉన్న ఐదేళ్లలో అధికారికంగా అన్ని ఆస్తులు ఎలా పెరిగాయనే ప్రశ్న వస్తుంది కాబట్టి... హెరిటేజ్ షేర్లకు అంత విలువ లేకపోయినా వాటి పేరిట చూపిస్తే సరిపోతుందని ఈ పన్నాగం పన్నినట్లు ఆర్థిక నిపుణులు చెబుతున్నారు.

ఈ సారి అఫిడవిట్లో షేర్ల సంఖ్య పెంచేసి మరో అక్రమం...

ఇలాంటి తప్పుల్ని, మోసాల్ని సహించలేమంటూ 2019 ఎన్నికల్లో జనం బాబుకు బుద్ధి చెప్పి ఓడించటం అందరికీ తెలిసిందే. కాకపోతే మళ్లీ ఈ సారి ఎన్నికల్లో మునుపటిలాగే షేరు విలువను ఎక్కువ చేసి చూపిస్తే ఇబ్బందులు ఎదురవుతాయని అనుకున్నారో ఏమో... షేర్ల సంఖ్యను పెంచి చూపించారు. అప్పట్లో ఉన్న షేర్ల సంఖ్య 1,06,61,652 కాగా... ఇపుడా షేర్ల సంఖ్య ఏకంగా 2,26,11,525కు పెరిగినట్లు చంద్రబాబు చూపించారు. అంటే రెట్టింపుకన్నా ఎక్కువన్న మాట. అప్పట్లో వీటి మొత్తం విలువను రూ.545 కోట్లుగా చూపించిన చంద్రబాబు... ఇప్పుడు 2,26,11,525 షేర్లను ఒక్కొక్కటీ రూ.337.85గా చూపిస్తూ... హెరిటేజ్‌లోని తన షేర్ల విలువ రూ.. 767.44 కోట్లుగా పేర్కొన్నారు. లోకేశ్ కూడా తన షేర్లు 4,73,800 నుంచి 1,00,37,453కు పెరిగినట్లుగా... వాటి విలువ రూ.337.85 చొప్పున రూ.339 కోట్లుగా చూపించారు.

బోనస్, స్ప్లిట్.. ఏమీ లేకుండానే

నిజానికి 2019 తరువాత హెరిటేజ్ షేర్ల విభజన జరగలేదు. అంటే ఒక షేరును విభజించి రెండుగా చేయటమో ఏదో జరిగితే తప్ప చంద్రబాబు నాయుడి షేర్లు అలా రెట్టింపయ్యే అవకాశం లేదు. పోనీ బోనస్ షేర్లను జారీ చేశారా అంటే... అది కూడా లేదు. ఈ రెండూ కాకుండా ఈ మధ్యలో చంద్రబాబు ఎవరి వద్దనుంచైనా హెరిటేజ్ షేర్లను కొనుగోలు చేశారా అంటే... అది కూడా లేదు. మరి ఎలా పెరిగాయి? 2019లో హెరిటేజ్ షేర్లకు లేని విలువను ఉన్నట్టుగా చూపించి వాటిని ఏకంగా రూ.545 కోట్లుగా పేర్కొన్న చంద్రబాబు... ఇప్పుడు వాటి విలువ రూ.337 ప్రకారం కోటి షేర్లుగా చూపిస్తే మొత్తం విలువను రూ.337 కోట్లుగా చూపించాలి. అంటే ఐదేళ్లలో హెరిటేజ్ షేర్ల విలువను తగ్గినట్లు చూపించాలి. ఇది కంపెనీకి కూడా ఇబ్బందికరంగా మారవచ్చని, తన 2019 అఫిడవిట్ బాగోతం బయటపడే అవకాశం ఉందని భావించి... ఈ సారి కూడా అబద్ధం చెప్పి ఉండొచ్చనేది ఆర్థిక నిపుణుల అంచనా. తండ్రి బాటలోనే లోకేశ్ కూడా తన షేర్ల సంఖ్యను అమాంతం పెంచేసి... 4 లక్షల షేర్లను కోటి షేర్లుగా చూపించారని, ఇదంతా అవినీతి సొమ్ముకు అధికారిక ముసుగు వేయటానికేనని నిపుణులు వ్యాఖ్యానిస్తున్నారు. ఎందుకంటే కంపెనీలో ప్రమోటర్ల వాటా అప్పుడు ఎంత ఉందో ఇప్పుడూ అంతే ఉంది. మరి వాటా పెరగకుండా షేర్ల సంఖ్య పెరగటం ఎలా సాధ్యం? నిజానికి ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు తప్పుడు అఫిడవిట్లను సమర్పించడం చట్టరీత్యా నేరం. ఉద్దేశ్యపూర్వకంగా తప్పుడు అఫిడవిట్లు సమర్పిస్తే.... సెక్షన్ 125 ఏ ప్రకారం... అభ్యర్థిపై విచారణ జరపవచ్చని కొన్ని కేసుల్లో కోర్టులు స్పష్టంగా తీర్పునిచ్చాయి కూడా.



ఆలోచించేలా, సందేహించేలా, ప్రశ్నించేలా మీ మనసుకు శిక్షణనివ్వండి.
మీ గురించి ఇతరులు ఏం అనుకుంటారోనని పట్టించుకోకండి.
– రిచర్డ్ ఫెయిన్‌మాన్

సాక్షి
సోమవారం, 13 మే 2024

జనస్వామ్యమా! జయీభవ!!

ఏటా వచ్చే వేసవికి అదనంగా ఈసారి ఎన్నికల వేసవిని చవిచూస్తున్నాం. కాకపోతే రెంటి మధ్యా ఒక తేడా ఉంది. సూర్యతాపం ద్విగుణీకృతమవుతున్నకొద్దీ, వోటర్లలోనూ ఎన్నికల సమరోత్సాహం త్రిగుణీకృతమవుతుంది. అదే ప్రజాస్వామ్యంలోని అందమూ, చందమూ, ఆకర్షణా. ప్రజాస్వామ్యం అత్యుత్తమం కాకపోవచ్చుకానీ, ఇప్పటివరకూ అనుభవంలోకి వచ్చిన అన్ని వ్యవస్థల్లో అదే ఉత్తమమని పండితులెందరో తేల్చారు. ప్రజాస్వామ్యానికి ఎన్నికలే వెన్నెముక. తమ కలలు, కాంక్షలతో ముడిపడినవి కనుకే ఎన్నికలు జనానికి మండు వేసవిలోనూ మంచు లేపనమవుతాయి.

రాచరికం, సైనిక నియంతృత్వం లాంటి చేదు అనుభవాల దరిమిలా ప్రజాస్వామ్యాన్ని తెచ్చుకున్నామని పొరబడేవారున్నారు. రాజ్యమూ, సామ్రాజ్యమూ ఉనికిలోకి రాకముందే, మనుషులు గుంపు కట్టడం నేర్చిన తొలి దశలోనే అంకురించిన తాత్వికత– ప్రజాస్వామ్యం. కాలిక్రమైన అంతరాలను, అడ్డంకులను దాటుకుని నేటికీ పురివిప్పుతున్న రాజకీయ తాత్వికత అదే. వేట– ఆహార సేకరణ దశలో మనిషి ప్రకృతి శక్తులతో పోరాడుతున్నప్పుడే తోటి మనుషుల తోడు, తోడ్పాటుల విలువ గుర్తించాడు; అభిప్రాయాల కలబోతనూ, ఐక్య కార్యాచరణనూ అలవరచుకున్నాడు. అందరినీ కలుపుకొనిపోయే నాయకత్వాన్నీ ఆనాడే ప్రతిష్ఠించుకున్నాడు. గణతంత్రం పేరిట సాముదాయికంగా అభివృద్ధి చేసుకున్న సమాజాలతోనే రాజకీయ చరిత్ర ప్రారంభమైందని విజ్ఞులంటారు.

గణతంత్రంలో నాయకుడు సమానులలో మొదటివాడే తప్ప అసామాన్యుడూ కాదు, అడ్డు అదుపుల్లేని అధికార శ్రీమంతుడూ కాదు. నేడు ప్రతి వోటుకూ ఒకే విలువ ఉన్నట్టే, నాడు ప్రతి ఒకరికీ ఒకే విలువ. పురాణేతిహాసాల్లో ఇందుకు సాక్ష్యాలు కనిపిస్తాయి. రామాయణంలో దశరథుడు తన పెద్దకొడుకు రాముడికి పట్టాభిషేకం చేయడానికైనా; మహాభారతంలో యయాతి తన చిన్న కొడుకు పూరునికి రాజ్యం కట్టబెట్టడానికైనా పౌర, జానపదుల ఆమోదం తప్పనిసరి. సమష్టి స్థానంలో వ్యక్తి ప్రాధాన్యం పుంజుకున్న దశలోనూ మంత్రి పరిషత్తులో చర్చించే నిర్ణయాలు తీసుకునేవారు. విభీషణ శరణాగతి ఘట్టంలో రాముడు వానరవీరుల అభిప్రాయాన్ని అడుగుతాడు.

ప్రజాస్వామ్య చరిత్రలో ఎన్నో మలుపులూ, మరకలతోపాటు మెరుపులూ మన చూపుల్ని జిగేలుమనిపిస్తాయి. గణాలు వ్రాతాలుగా, వ్రాతాలు జనాలుగా, జనాలు మహాజనాలుగా మారే క్రమంలోనే సామ్రాజ్యాలు ఉనికిలోకి వచ్చాయి. మనదేశంలో మగధ సామ్రాజ్యావతరణకు ముందున్నది గణతంత్రమే. ఆనాడు దేశం పదహారు జనపదాలుగా ఉండేది. గ్రీస్, మెసపోటేమియాలలో గణతంత్ర రాజ్యాలు ఉండేవి. నాటి గ్రీస్‌లోని ఏథెన్స్ అధినేత పెరిక్లీస్ ప్రజాస్వామిక అనుభవాన్ని కొత్త పుంతలు తొక్కించి జనతంత్రానికే ఘన చిహ్నమయ్యాడు; సంపన్నుల ప్రతిఘటనకు ఎదురొడ్డుతూ పేదలవైపు నిలబడి కలబడడంలోనూ ప్రజానాయకులకు తొలిమూసై మణిపూస అయ్యాడు. బలవత్తరులైన పర్షియన్ల దాడిని దీటుగా తిప్పికొట్టినా, సాటి గ్రీసు రాజ్యమైన స్పార్టాతో యుద్ధమొచ్చిన దశలో ప్లేగు వాతబడి అతను కన్నుమూయడం ఏథెన్స్ స్వాతంత్ర్యానికీ; ప్రజాస్వామ్యానికీ చితిపేర్చింది. ఆ తర్వాత, స్పార్టా సహా గ్రీస్ అలెగ్జాండర్ సామ్రాజ్యంలో, ఆ తర్వాత రోమన్ సామ్రాజ్యంలో చిన్న వలసగా మసకబారిపోయింది. అలా కొడిగట్టిన ప్రజాస్వామ్యం తిరిగి కాంతినీ, క్రాంతినీ తెచ్చుకోవడానికి రెండువేల సంవత్సరాలు పట్టింది.

ఏథెన్స్ ప్రభవించిన తాత్విక శిఖరాలే సోక్రటీస్, ప్లేటో, అరిస్టాటిల్! సోక్రటీస్ ప్రజాస్వామ్యాన్ని వ్యతిరేకించినా; ప్లేటో అన్ని అధికారాలనూ రాజ్యం చేతుల్లో పెట్టి, ఉదారవాద నియంతృత్వమనే ఊహాస్వర్గానికి నిచ్చెన వేసినా; అరిస్టాటిల్ మధ్యేమార్గంగా రాజ్యాంగబద్ధ ఆదర్శ రాజ్యాన్ని నొక్కి చెప్పినా– ముగ్గురూ పశ్చిమ దేశాల రాజకీయ తాత్విక చింతనను ఉద్దీపింపజేసిన వారే. ప్రత్యేకించి అరిస్టాటిల్ ఆధునిక కాలంలో జాన్ లాక్, మాంటెస్క్యూ వంటి ప్రజాస్వామ్య దిశానిర్దేశకులకు ఒరవడి అయ్యాడు. గ్రీకుల బహుళ దేవతారాధనను వ్యతిరేకించినందుకు సోక్రటీస్‌ను ఉరితీయడం ఏథెన్స్ ప్రజాస్వామ్య పరిమితిని, అపరిణతిని నొక్కిచెప్పి; భావప్రకటనా స్వేచ్ఛలేనిది ప్రజాస్వామ్యమే కాదన్న నీతినీ బోధించింది. పౌర ప్రాతినిధ్యం నుంచి రాచరిక నియంతృత్వంలోకి జారిపోయిన రోమ్ అనుభవమూ ఇలాంటిదే. వ్యక్తులు ఉత్తములూ, ఉన్నత సంకల్పవంతులూ అయితే చాలదు; వ్యవస్థలను బలోపేతం చేస్తేనే ప్రజాస్వామ్యానికి ఉనికీ, మనికీ అన్నది రోమ్ నేర్పిన గుణపాఠం. యూరప్ అంతటా ప్రజాస్వామ్య వ్యవస్థల సంపూర్ణ పతనం; ప్రజాస్వామ్య పునరుజ్జీవనానికి ఇంగ్లండ్ వేగుచుక్క కావడం; ఫ్రెంచి విప్లవం తిప్పిన మలుపులు; ప్రజాస్వామ్య మార్గంలో అమెరికా వేసిన ముందడుగు– ఇదంతా మరో చరిత్ర. వోటుహక్కు చరిత్రనే తిరగేస్తే, ఏథెన్స్ ప్రజాస్వామ్యంలోనూ బానిసలకు వోటు హక్కు లేదు. ఆ తర్వాతా శ్రామికులకు, స్త్రీలకు వోటు హక్కు లభించడానికి పెద్ద పోరాటాలే జరిగాయి. యూరప్ దేశాలు అనేకం ప్రజాస్వామ్యంలోకి రావడానికి ఇరవయ్యో శతాబ్ది చివరి వరకూ ఎదురుచూశాయి.

ఇలాంటి చీకటి వెలుగుల చిత్రపటంలో భారత్ ఉనికే ఉజ్వలమూ, ఉత్తేజవంతమూ! వోటు హక్కును సార్వత్రికం చేసిన తొలి ఘనత మనదే. భారత్ ఒక దేశంగా మారడాన్నే అనుమానించి అవహేళన చేసిన నాటి బ్రిటిష్ ప్రధాని విన్‌స్టన్ చర్చిల్ సహా అందరి అంచనాలను తలకిందులు చేస్తూ ప్రజాస్వామిక ప్రస్థానంలో ముందడుగు వేస్తూనే ఉన్నాం. బహుళ మతాలూ, భాషల వైవిధ్యం వైరుధ్యం కాదనీ, ప్రజాస్వామ్యానికి ప్రాణవాయువనీ ప్రపంచానికి చాటి చెప్పాం.

భారత ప్రజాస్వామ్యమా! జయతు జయతు!

పేదల ఊసు పెద్దలకు పట్టదా?

విశ్లేషణ



డా॥ కత్తి పద్మారావు

భారతదేశంలో తీవ్రమైన ఆహార సంక్షోభం నెలకొని ఉంది. పౌష్టికాహార లోపంతో పిల్లలు, స్త్రీలు, బాలింతలు బాధపడుతున్నారు. కోట్లాది కార్మికులకు పనిలేదు. ఉద్యోగాలు లేక యువతకు పెళ్లిళ్ళు కూడా జరగడం లేదు. ఇదొక సామాజిక సమస్యగా రూపుదిద్దుకుంటోంది. బీజేపీ ఇచ్చిన ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాల హామీ అడ్రస్ గల్లంతైంది. మతం మనిషికి తిండి పెట్టదు అని ప్రజలు తెలుసుకుంటున్నారు. అలాంటి పార్టీతో చంద్రబాబు అంటకాగుతున్నారు. దేశంలో తమ పేరు మీద సాగుభూమి లేనివారు ఎందరో! ఊరు పేరేగాని ఊరిలో సెంటు భూమి లేదు. 'ఇండియా' కూటమి కూడా తన ప్రణాళికలో భూమి పంపకాన్ని గురించి మాట్లాడకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. భూమి పంపకాన్ని నిరాకరించటం అంటే సామ్యవాదాన్ని నిరాకరించటమే!

18వ సార్వత్రిక ఎన్నికలు ఏప్రిల్ 19 నుండి జూన్ 1 వరకు ఏడు విడతలుగా జరుగుతున్నాయి. తిరిగి మళ్లీ మూడోసారి అధికారంలోనికి రావడానికి మోదీ విశ్వ ప్రయత్నం చేస్తున్నారు. ఏ ఉత్తరప్రదేశ్ మీద అయితే వాళ్లు ఎక్కువ ఆధారపడి ఉన్నారో అక్కడ సామాజిక రాజకీయ చైతన్యం పెల్లుబికింది. ముఖ్యంగా ముస్లింలలో ఎంతో మార్పు రావడం వల్లే రాయబరేలీలో రాహుల్ గాంధీ నిలబడటానికి పూనుకున్నారు. మతోన్మాద దాడులు, మహిళా సాధికారతను పునాదులతో తొలిచే భావజాలం, కార్పొరేట్ శక్తులకు దేశాన్ని తాకట్టు పెడుతున్న బీజేపీ విధానాలు లౌకికవాదులను, ఓబీసీలను, దళితులను, స్త్రీలను ఆలోచింపజేస్తున్నాయని చెప్పక తప్పదు. ముఖ్యంగా 370 ఆర్టికల్ రద్దు ద్వారా జమ్మూ కశ్మీర్ శాసనసభను రద్దుచేసి, ఆ రాష్ట్రాన్ని మూడు ప్రాంతాలుగా విడగొట్టిన ఉదంతాన్ని ప్రజాస్వామిక వాదులు అర్థం చేసుకుంటున్నారు. రాష్ట్రాల ఆదాయాన్ని తగ్గించి, జీఎస్టీ ద్వారా కేంద్రీకృత ఆర్థిక పెత్తనాన్ని పెంచి, రాష్ట్రాల ఉనికిని నామమాత్రం చేయాలని చేస్తున్న ప్రయత్నాలను కూడా ప్రజలు అర్థం చేసుకుంటున్నారు. ముఖ్యంగా రాష్ట్రాలకు ప్రత్యేక హక్కులు కలిగిన భాష, సంస్కృతి, విద్య, విద్యుత్, మానవ వనరులపై కూడా కేంద్ర ప్రభుత్వమే పెత్తనం చేయాలనే చర్యలపై రాష్ట్ర ప్రభుత్వాలు చైతన్యవంతంగా ఆలోచిస్తున్నాయి. ప్రజాస్వామ్యానికి మూల స్తంభాలైన పత్రికల మీద చేస్తున్న దాడి బ్రిటిష్ వాళ్ళ కాలంలో కూడా జరగలేదని జర్నలిస్టు మేధావులు వాపోతున్నారు.

ఏప్రిల్ చివరి వారంలో వచ్చిన 'గ్లోబల్ రిపోర్ట్ ఆన్ ఫుడ్ క్రైసిస్' ప్రకారం, భారతదేశంలో తీవ్రమైన ఆహార సంక్షోభం నెలకొని ఉంది. పౌష్టికాహార లోపంతో పిల్లలు, స్త్రీలు, బాలింతలు బాధపడుతున్నారు. అత్యధిక స్త్రీలు రక్తలేమితో ఇబ్బంది పడుతున్నారు. కోట్లాది మంది కార్మికులకు పనిలేదు. భారతదేశం మొత్తం వలసలతో అన్నార్తులై పొట్ట చేత పట్టుకుని నగర శివారుల్లోని మురికివాడలలో జీవిస్తున్నారు. నిజానికి పంజాబ్ రైతులు చేసిన రైతు ఉద్యమ ప్రభావం భారతదేశం మొత్తం మీద ఉంది. సంయుక్త కిసాన్ మోర్చా హోరాహోరీ రైతు ఉద్యమాన్ని నడిపింది. కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలనే డిమాండ్‌పై రాజీలేని పోరాటం చేసింది.

ముఖ్యంగా అడవుల నరికివేత వల్ల, నీటిపారుదల ప్రాజెక్టులకు ప్రోత్సాహం ఇవ్వకపోవడం వల్ల దేశంలో తీవ్రంగా ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. మండుటెండల్లో ప్రజలు ఆహారం కోసం పని చేయాల్సిన పరిస్థితులు వచ్చాయి. మతం మనిషికి అన్నం పెట్టదు అని ప్రజలు తెలుసుకుంటున్నారు. మరీ ముఖ్యంగా భారతదేశంలో 75 సంవత్సరాల స్వాతంత్ర్యం తరువాత కూడా గ్రామాలలో మంచి నీళ్ళు దొరకడం లేదు. మద్యాన్ని అందించటంలో సఫలమైన ప్రభుత్వాలు, మంచినీళ్ల అందించడంలో విఫలమయ్యాయి.



ఇకపోతే దేశంలో నిరుద్యోగం విలయ తాండవం చేస్తోంది. ఉద్యోగాలు లేక యువతకు పెళ్లిళ్ళు కూడా జరగడం లేదు. ఇదొక సామాజిక సమస్యగా రూపుదిద్దుకుంటోంది. కాగా ఎన్నికల నేపథ్యంలో నిరుద్యోగం ప్రధాన అంశంగా చర్చకొస్తోంది. ప్రతిపక్ష నేతలు నిరుద్యోగ సమస్యపై నిలదీస్తుండగా అధికార బీజేపీ నేతలు సమస్యను పూర్తిగా పక్కన పెట్టేశారు. ప్రధాని మోదీ ప్రసంగాలు, బీజేపీ మేనిఫెస్టో యువతకు భరోసా కల్పించలేదు. పైగా ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాల హామీ అడ్రస్ గల్లంతైంది. నిరుద్యోగ రేటు పెరగడం ఆందోళన కలిగించే విషయం.

ఇకపోతే 'ఇండియా' కూటమి కూడా తన ప్రణాళికలో భూమి పంపకాన్ని గురించి మాట్లాడకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. ఎందుకంటే భారతదేశంలో కోట్లాది మందికి సాగుభూమి సెంటు కూడా లేదు. ఊరు పేరేగాని ఊరిలో సెంటు భూమి లేదు. ఇంటి స్థలం లేదు. మంచినీళ్ల వసతి లేదు. చనిపోతే పాతిపెట్టడానికి శ్మశానం లేదు. దేశంలోని సుమారు 7 లక్షల గ్రామాల్లో అంటరానితనం కొనసాగు తూనే వుంది. భారతదేశంలో దళితులు ఆర్థిక సామాజిక రాజకీయ న్యాయం లేక పేదరికంలో, అస్పృశ్యతలో, అవిద్యలో మగ్గిపోతున్నారు. బీటెక్‌లు, ఎంటెక్‌లు, బీఏలు, ఎంఏలు చదివినా నిరుద్యోగు లుగా, ఉపాధి హామీ కూలీలుగా జీవిస్తున్నారు. ఈ రోజున దళిత వాడల్లో విద్యార్థులు, స్త్రీలు నిరాశా నిస్పృహలలో జీవిస్తున్నారు. వారి కుటుంబానికి తలా రెండెకరాల భూమి ఇవ్వటం ద్వారా ఆర్థిక సాధికారతను కల్గిస్తాం అని ఏ ప్రభుత్వమూ చెప్పటం లేదు. రాజకీయ పార్టీల మేనిఫెస్టోలు అంబేడ్కర్ ఆలోచనకు భిన్నంగా ఉన్నాయి.

భూమి పంపకాన్ని నిరాకరించటం అంటే సామ్యవాదాన్ని నిరాకరించటమే. ఇప్పుడు ఎన్నికల్లో ప్రకటించిన ఏ మేనిఫెస్టోలో కూడా భూమి పంపకం గురించి రాయక పోవటం, అస్పృశ్యతా నివారణ ఒక ఎన్నికల ఎజెండాగా లేకపోవటం, కుల నిర్మూలన కార్యక్రమం ఎవరి లక్ష్యంగా లేకపోవటాన్ని దళిత మేధావులు, ఆలోచనాపరులు అర్థం చేసుకుంటున్నారు. రాజ్యాధికారమే వీటన్నిటికీ పరిష్కారం అని ఆలోచిస్తున్నారు. నిజానికి ప్రసిద్ధమైన కేంద్రీయ విశ్వవిద్యాలయాల్లో, ఐఐటీల్లో, వైద్య విశ్వవిద్యాలయాల్లో, అన్ని కళాశాలల్లో దళిత విద్యార్థులు ఎంతో వివక్షకు గురి అవుతున్నారు.

మోదీ ఇంత తిరోగమన చర్యలతో ముందుకు వెళ్తుంటే, నారా చంద్రబాబు నాయుడు ఎన్డీయే కూటమిలో చేరటం ఆయనకున్న దళిత వ్యతిరేకతనూ, హిందూ మతోన్మాద భావజాలాన్నీ, కులాధిపత్య వైఖరినీ, మైనారిటీల పట్ల ద్వేషాన్నీ తెలియజేస్తున్నాయి. చంద్రబాబు నాయుడుకూ, మోదీకీ మధ్య భావజాలంలో, దళితులు, స్త్రీల పట్ల వ్యతిరేకతలో ఏ విధమైన తేడాలేదు అని అర్థం అవుతోంది. ముఖ్యంగా మోదీ యూనివర్సిటీల్లో జీవపరిణామ, మానవ పరిణామ చారిత్రక సిద్ధాంతాల బోధనకు భిన్నంగా మతవాద భావజాలాన్ని ప్రోత్సహించటం లౌకిక భావజాల వ్యాప్తికి గొడ్డలి పెట్టు అవుతుంది.

ఇకపోతే అంబేడ్కర్ భావజాల ప్రచారంలో తమిళనాడు ముందుంది. తమిళనాడులోని అన్ని థియేటర్లలో సినిమా ప్రారంభంలో అంబేడ్కర్ జీవిత పోరాటం గురించి ఐదు నిమిషాల నిడివిగల డాక్యుమెంటరీ ప్రదర్శించాలని అక్కడి ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ ఆదేశించారు. అంబేడ్కర్ ఆ రాజ్యాంగం ద్వారానే బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు ముఖ్యమంత్రులు ప్రధానులు, రాష్ట్రపతులు అవుతున్నారని గ్రహించాలి.

అంబేడ్కర్ రాజ్యాంగం భారతదేశ పునర్ నిర్మాణానికి ఆయువు పోసింది. ఏ దేశంలో స్త్రీ వ్యక్తిత్వంతో జీవిస్తుందో, ఏ దేశంలో కుటుంబ వ్యవస్థ బలంగా నిలబడుతుందో, ఏ దేశంలో స్త్రీ ఉత్పత్తి శక్తి దేశ సౌభాగ్యానికి ఊపిరి పోస్తుందో ఆ దేశం ఆర్థిక సంపదవున్న ప్రపంచ పంక్తిలో నిలబడగలుగుతుంది. నిజానికి అంబేడ్కర్ అడుగు అడుగులో స్త్రీ సమానత్వం కోసం పోరాడారు. వారి అభ్యున్నతి కోసం, వారి విద్యాభ్యాసం కోసం, వారి సాధికారిత కోసం, వారి భావ చైతన్యం కోసం, వారి రాజకీయ హక్కుల కోసం పోరాడారు. హిందూ కోడ్ బిల్లు విషయంలో మొదటిసారిగా కేంద్ర ప్రభుత్వంలో న్యాయ శాఖ మంత్రిగా రాజీనామా చేసి ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చి హిందూ కోడ్ బిల్లును సాధించారు. ఈనాడు ప్రభుత్వాలు స్త్రీ సాధికారితను నిలబెట్టాలి అంటే నిరుద్యోగులయిన స్త్రీలకు ఉద్యోగ వసతి కల్పించాలి. విధవరాండ్రకు నెలకు పది వేల రూపాయల పింఛన్ ఇవ్వగలిగిన స్థాయికి రావాలి. ప్రతి దళిత స్త్రీకి రెండు ఎకరాల భూమి ఇచ్చి భారతదేశంలో వ్యవసాయ విస్తృతికి కృషి చేయాలి. ఇంటింటికీ మంచినీటి వసతి, విద్యుత్ వసతి కల్పించి, ఆరోగ్య సంరక్షణ కోసం పౌష్టికాహారాన్ని అందించి స్త్రీ శారీరక మానసిక శక్తిని పెంచి దేశ సౌభాగ్యానికి బాటలు వేయాలి.

వ్యాసకర్త దళితోద్యమ నాయకులు । 98497 41695

సోషల్ మీడియా

సోషల్ నెట్ వర్కింగ్ వెబ్‌సైట్లు ఫేస్‌బుక్, ట్విట్టర్‌లలో సెలబ్రిటీల 'మనసులోని మాట'లు తాజాగా ఇలా...!

కొత్త సమీకరణం



అన్నట్టు, 'నియంతృత్వంలోకి జారుతోంది' అనేది, 'ఇప్పటికే నియంతృత్వం' అనేదానికి భిన్నం. అంటే, మనం ఇంకా నియంతృత్వం కాదని రుజువు చేసే ఘటనలు మనం నియంతృత్వంలోకి జారడం లేదనేదాన్ని మాత్రం రుజువు చేయవు.

– రమేశ్ శ్రీవత్స్, వ్యంగ్య వ్యాఖ్యాత

ఇదో కోణం



ఓటు వేయడానికి కశ్మీరీ జనాలు చూపే ఉత్సాహం సందేహాస్పదమైనది. అత్యంత కఠిన సమయాల్లో కూడా, మహిళలు, ముఖ్యంగా గ్రామీణ కశ్మీర్‌లో గంటల తరబడి వేచివుండేవారు, బారులు తీరేవారు. ఒకరినొకరు తోసుకునేవారు. బహుశా వారికది వినోదం కావొచ్చు. బయటికి వెళ్లడానికీ, మాట్లాడుకోవడానికీ, గాలి కబుర్లు పంచుకోవడానికీ అదొక అవకాశం.

– గజాలా వహాబ్, సంపాదకురాలు

రోగాలు ఇలా వస్తాయి!



1960ల్లో (యూఎస్) ప్రభుత్వ బయో ఆయుధాల ల్యాబులు 'టిక్'లకు (ఒక రకం పేను) అసాధారణ వ్యాధుల ఇంజెక్షన్లు ఇచ్చేవి. వెంటనే, ఆ ప్రాంత ప్రజలకు ఆ వ్యాధులు వచ్చేవి. ఇప్పుడు టిక్కుల వల్ల వచ్చే లైమ్ వ్యాధి 'ఎండెమిక్' అయిపోయింది. సహజంగానే ప్రభుత్వం దీన్ని అంగీకరించలేదు.

– టకర్ కార్ల్‌సన్, జర్నలిస్ట్

ఆట మొదలు



పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ముజఫరాబాద్‌లో నిరసనకారులు, పాకిస్తానీ భద్రతా దళాలతో ముఖాముఖి తలపడుతున్నారు. అన్ని వచ్చే పోయే మార్గాలను మూసివేయడంతో స్థానికులు పోలీసు అధికారులను ఘెరావ్ చేసి చితకబాదారు.

– సోనమ్ మహాజన్, వ్యాఖ్యాత

నెమ్మదిగా చేద్దాం!



హైవేల మీద నెమ్మదిగా పోయే ట్రక్కులను ఎడమ లేన్‌లోకి మళ్లమని అడగటమంటే, ప్రభుత్వ కార్యాలయాల్లోని అధికారులను ఫైల్‌ను కదల్చమని అడగటమే! ఇద్దరూ 'తొందరేముంది?' అన్నట్టుగానే చూస్తారు.

– హేపీమాన్ జాకబ్, ప్రొఫెసర్

ఆ దేశం మీద జాలిపడు!

ఆ దేశం మీద జాలిపడు!
ఏ దేశ ప్రజలు గొర్రెల్లా ఉంటారో
ఆ జాతిని చూసి జాలిపడు

ఏ గొర్రెల కాపరులు వారిని తప్పుదారి పట్టిస్తారో
ఆ దేశపు బూటకపు నాయకత్వాన్ని చూసి జాలిపడు
ఏ దేశ మేధావులు నోరు విప్పరో
ఏ సద్గుణ సంపన్నులు గాలి కబుర్లతో
గాలితో యుద్ధాలు చేస్తుంటారో
వారందరినీ చూసి జాలిపడు!

అవసరమైనప్పుడైనా గొంతెత్తలేని
జాతి జనుల చూసి జాలిపడు
దాడులు చేసే వారిని పొగడుతూ ఉండడం
హింసిస్తూ ప్రపంచాన్ని బలవంతంగా
పాలించాలనుకునే ఆంబోతుల్ని– హీరోలనుకుని,
భజనలు చేస్తున్న భక్తుల్ని చూసి జాలిపడు!

తమ భాష తమదే తప్ప, మరో భాష అర్థం చేసుకోలేని
అవివేకులను చూసి జాలిపడు
తమ సంస్కృతీ సంప్రదాయాలు తమవే తప్ప,
ఇంకా వేరేవి కూడా ఉంటాయని
తెలుసుకోలేని మూర్ఖుల్ని చూసి జాలిపడు!

డబ్బే ఊపిరిగా బతికే వారిని చూసి జాలిపడు
బాగా మెక్కి నిద్రిస్తున్న వారిని ఇంకా నిద్రపుచ్చుతున్న
కాపలాదారుల కపటత్వాన్ని చూసి జాలిపడు
హక్కుల్ని, బాధ్యతల్ని గాలికి వదిలేసే దేశ ప్రజల్నీ...
వారి దేశాన్నీ... చూసి జాలిపడు!
తమ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు కొట్టుకుపోతున్నా,
మిన్నకుండే వానపాము మనస్తత్వాన్ని చూసి జాలిపడు!
స్వేచ్ఛాలోచనతో తలెత్తుకు సగర్వంగా బతికిన
ఓ నా ప్రియమైన దేశమా? నువ్విప్పుడు నిరంతరం
కన్నీళ్లెందుకు కారుస్తున్నావ్?

(ఖలీల్ జీబ్రాన్ భావానికి కవితా రూపం ఇచ్చింది,
అమెరికన్ కవి లారెన్స్ ఫెర్‌లిగెట్టి)

తెలుగు అనువాదం: డా॥ దేవరాజు మహారాజు

నూటికి తొంభై మార్కులు

అభిప్రాయం



డా॥ ఇస్మాయిల్ పెనుకొండ

ఆంధ్రప్రదేశ్ ప్రజలకు నా నమస్కారం!

నా పేరు డాక్టర్ ఇస్మాయిల్ పెనుకొండ. నేను పుట్టి పెరిగింది హిందూపురంలో. గత ఇరవై ఏళ్ళుగా అమెరికాలో, గత పదేళ్ళుగా టెక్సాస్‌లోని డాలస్ నగరంలో ఉంటున్నాం. వృత్తి రీత్యా అమెరికా ప్రభుత్వ వైద్యునిగా పని చేస్తున్నాను. నేను పుట్టి బుద్ధెరిగాక పట్టుకున్న మొదటి జెండా అన్నగారి 'తెలుగుదేశం' జెండానే! మా నాన్న హిందూపురంలో తెలుగుదేశం పార్టీ కోసం షామియానా వేసి, మైకుసెట్టు పెట్టి చేసిన ప్రచారం ఇంకా గుర్తుంది. అలాగే నేటికీ నలభై ఏళ్ళుగా గుండెల నిండా నింపుకున్న అభిమానంతో మెగాస్టార్ చిరంజీవి వీరాభిమానిని కూడా!

గత జనవరిలో నేను అనంతపురం వచ్చాను. అంతకు ముందు నేను పనిచేసిన పాతూరు ప్రభుత్వాసుపత్రిని సి.డి. ఆసుపత్రి అనేవారు. నేను పనిచేసినప్పుడు కానీ, గత రెండేళ్ళ వరకూ కానీ అది ఒక పాడుపడిన వందేళ్ళ నాటి పెంకుటిల్లులాంటి భవనంలో ఉండేది. రెండేళ్ళ క్రితం కొన్ని కోట్ల రూపాయల ఖర్చుతో రూపొందించిన ఒక నూతన భవనంలో నడుస్తోంది. ఐదారు మంది డాక్టర్లు, పాతికమంది వరకూ ఇతర ఉద్యోగులతో మంచి వైద్యకేంద్రంగా రూపొందింది. ఆ ఆసుపత్రిని ఇలా చూడడం నాకు చాలా ఆనందాన్నిచ్చింది.

మరో ముఖ్యమైన అంశం ప్రభుత్వ విద్య. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకొని వచ్చినవాళ్ళం... ఏదో కొంత మంది మాత్రమే ఉన్న కొద్ది వనరులను ఉపయోగించుకొని జీవితంలో ఓ స్థాయికి చేరాము. అలా సార్వజనీనమైన అవకాశాలను అందిపుచ్చుకొని అందరూ అదే రకమైన విజయాన్ని అందుకోలేక పోయారు. అలాంటిది, ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు జరుగుతున్న విద్యాబోధన, తెలుగుతో పాటు ఆంగ్లమాధ్యమంలో చదివించడం, చిన్నతనం నుంచే డిజిటల్ మీడియాతో వాళ్ళకు విద్యను బోధించడం చాలాచోట్ల చూసి ఆశ్చర్యపోయాను. అలాగే నీటైన యూనిఫాం, బ్యాగులు, పుస్తకాలు, కాళ్లకు షూస్‌తో సహా వాళ్లకు అందించి పిల్లలలో ఆ వయస్సు నుంచే ఒక ఆత్మ విశ్వాసాన్ని, స్థైర్యాన్ని పెంచి వారి వ్యక్తిత్వానికి మంచి పునాదులు పడేలా చేసింది.

అభివృద్ధి అనేదానికి – పెద్ద నగరాల్లో ఓ పెద్ద ఐకియా స్టోర్, ఎంజాయ్ చేయడానికి పబ్బులు, పెద్ద పెద్ద బిల్డింగులు, విశాలమైన రోడ్లు – ఇవి మాత్రమే సూచికలు కాకూడదు. అభివృద్ధికి ఒక సూచిక ఏమిటంటే దారిద్ర్య రేఖ దిగువన ఉన్న ప్రజలు ఎంతవరకూ బాగుపడ్డారు? అది గత ఐదేళ్ళలో చూసుకుంటే సగటు ఆటోరిక్షా నడిపే కార్మికుడు, అరటికాయలు అమ్మి పొట్టపోసుకునే కార్మికురాలు, రోడ్డుపైడు మెకానిక్కు, ఒక సన్నకారు రైతు – వీళ్ళకు కనీస భరోసా లభిస్తోంది. 'మా పిల్లలకు ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతోంది, మాకు





2019లో : అనంతపురం పాత ఊరు ప్రభుత్వ ఆసుపత్రి : 2024లో

రోగమొస్తే ప్రభుత్వ ప్రాథమిక వైద్యకేంద్రాల్లో కనీస వైద్యం అందుతుంది, నాకు క్యాన్సర్ వచ్చినా ఆరోగ్యశ్రీ పథకం ద్వారా వైద్యం దొరుకుతుంది' అన్న భరోసా గత ఐదేళ్ళలో దొరికింది. మొన్ననే ధర్మవరంలో జిలేబీలు అమ్ముకునే కార్మికురాలి కూతురుకి కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ అవసరం పడింది. దీనిపై నేనొక చిన్న ట్వీట్ పెడితే, సీఎంవోలో డా.హరికృష్ణారెడ్డి గారు స్పందించి రూ.20 లక్షల విలువైన వైద్యాన్ని ఉచితంగా అందించే ఏర్పాటు చేశారు. ఇలాంటి ఎన్నో ఉదాహరణలు నాకు తెలిసే ఉన్నాయి.

2019 మేలో జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికలలో ఘన విజయం సాధించినప్పుడు నేను సామాజిక మాధ్యమాల్లో 'మీ ప్రభుత్వ మొదటి ప్రాధాన్యాలుగా ''విద్య' – 'వైద్యా'లను ఎన్నుకొని, వాటి రూపురేఖల్ని సమూలంగా మారుస్తూ ప్రజలకు అందుబాటు లోనికి తేవాలని' కోరాను. ఈనాడు ప్రభుత్వం ఆ ముఖ్యమైన రెండు విషయాల్లోనూ చాలా సమర్థంగా పనిచేసిందని ప్రత్యక్షంగా గమనించాను. 'పల్లెటూళ్ళే పట్టుగొమ్మలని' మహాత్మా గాంధీ గారన్నారు. పల్లెల్లో అత్యంత దారుణమైన స్థితిలో ఉన్న దరిద్రనారాయణుడికి చేసే సేవే నిజమైన సేవ అని ఆయన భావించారు. అలా ప్రస్తుత ప్రభుత్వంలో సామాన్యుడికి కనీస అవసరాలైనా తీరుతున్నాయని తెలుస్తోంది.

ఆంధ్రప్రదేశ్ ప్రజలకు చెప్పేదేమిటంటే – నేనేదైతే ప్రభుత్వ ప్రాధమ్యాలుగా ఉండాలని, ప్రజలకు మెరుగ్గా సేవ చేయాలని భావించానో అవి నెరవేరాయి. నాకు తెలిసిన కొద్దిమందికి కూడా ఎంతో కొంత మేలు జరిగింది కాబట్టే ఇలా ధైర్యంగా చెప్పగలుగుతున్నాను. ఏతావతా, చెప్పొచ్చేదేమిటంటే – అటూ ఇటూ జరిగిన కొన్ని సంఘటనలు ఉన్నా, విద్య–వైద్య పరంగా స్థూలంగా నేను ఈ ప్రభుత్వానికి వందకు 80–90 మార్కులు వేయగలుగుతాను.

ధన్యవాదాలు, జైహింద్.

వ్యాసకర్త అమెరికాలో వైద్యుడు

విజ్ఞతతో ఓటేద్దాం!

నిరుద్యోగ యువతకు 20 లక్షల ఉపాధి అవకాశాలూ, నెలకు మూడు వేల రూపాయల నిరుద్యోగ భృతీ, ప్రతీ ఏడూ ప్రతీ రైతుకూ 20 వేలూ, స్కూలుకు వెళ్ళే ప్రతీ విద్యార్థికీ 15 వేల రూపాయల ఆర్థిక సహాయమూ; మహిళలకు నెలకు పదిహేను వందల రూపాయల భృతీ, దానితో పాటు ఉచిత బస్ ప్రయాణం, కుటుంబానికి సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లూ... ఇవీ చంద్రబాబు ప్రకటించిన ఆరు వరాలు!

మంచి పథకాలే. ఇందులో ఉచిత బస్ ప్రయాణం తప్ప, మిగిలిన వన్నీ ప్రస్తుతం అధికారంలో ఉన్న జగన్ ప్రభుత్వం కొంచెం అటు ఇటుగా అమలు చేస్తున్నవే. ప్రజలకు అలా ఉచితాలు పందేరం గావించడం ద్వారా రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి అప్పుల ఊబిలోకి నెట్టేస్తున్నారనీ, వీటిని ఇలాగే కొనసాగిస్తూ పోతే, రాష్ట్రం మరో శ్రీలంకగానో, కొలంబియాగానో మారి పోడానికి ఎంతోకాలం పట్టదనీ బాబు నిన్నటివరకూ దుమ్మెత్తిపోశారు.

అటువంటిది, వారిని అధికారపీఠంపై కూర్చోబెట్టిన మరుక్షణం అవే ఎలాంటి అంతరాయమూ లేకుండా కొనసాగిస్తామని బాబు ప్రకటించడమేకాక, మేనిఫెస్టోలో కూడా వాటిని పొందుపరచడాన్ని ఏ విధంగా చూడాలి? ఇంత కాలం చేస్తున్న ఆరోపణలు అబద్ధాలే అనుకోవాలా? అధికారంలోకి వచ్చాక చేసిన బాసలు బుట్ట దాఖలు చెయ్యొచ్చన్న ఎత్తుగడ అనుకోవాలా?

ఇక రెండవ విషయం – బాబు బీజేపీతో పెట్టుకున్న ఎన్నికల పొత్తు గురించి! ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వని బీజేపీతో కలిసి ఉండడం నైతికత కాదని తెగతెంపులు చేసుకున్న టీడీపీ మళ్లీ ఇప్పుడు ఎందుకు ఆ పార్టీతో పొత్తు పెట్టుకున్నట్లు? తాను వ్యతిరేకించిన కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌లతోనూ ఇలాగే ఒకప్పుడు ఆయన పొత్తులు పెట్టుకున్న సంగతీ గమనార్హమే. దీన్నిబట్టి బాబు పొలిటికల్ ఫిలాసఫీలో 'ఎథిక్స్'కూ, 'వాల్యూస్'కూ చీమ తలకాయంత చోటైనా లేదని అర్థమవుతుంది. ఇంత సులువుగా రంగులు మార్చగలిగిన నేత ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలూ, చేసిన వాగ్దానాలూ, అవి మేనిఫెస్టోలో పొందుపరచినవే అయినా, నెరవేరుస్తారన్న గ్యారంటీ ఏమైనా ఉందా? నాలాంటి కామన్ మ్యాన్‌లో తలెత్తుతున్న ప్రశ్నలివి. అందుకే విజ్ఞతతో ఓటు వేద్దాం.

– కామన్ మ్యాన్

గ్రహం అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం, ఉత్తరాయణం, వసంత ఋతువు, వైశాఖ మాసం, **తిథి:** శు.షష్ఠి తె.4.45 వరకు (తెల్లవారితే మంగళవారం), తదుపరి సప్తమి , **నక్షత్రం:** పునర్వసు ప.1.44 వరకు, తదుపరి పుష్యమి, **వర్జ్యం:** రా.10.13 నుండి 11.53 వరకు, **దుర్ముహూర్తం:** ప.12.22 నుండి 1.10 వరకు, తదుపరి ప.2.57 నుండి 3.45 వరకు, **అమృతఘడియలు:** ఉ.11.15 నుండి 12.54 వరకు ; **రాహుకాలం:** ఉ.7.30 నుండి 9.00 వరకు, **యమగండం:** ఉ.10.30 నుండి 12.00 వరకు, **సూర్యోదయం:** 5.32, **సూర్యాస్తమయం:** 6.19.

క్లుప్తంగా...

ఏపీ వైపు వాహనాల పరుగులు

హైవేపై మూడో రోజూ కొనసాగిన రద్దీ



హైదరాబాద్: హైదరాబాద్–విజయవాడ జాతీయ రహదారిపై మూడు రోజులుగా కొనసాగుతున్న వాహనాల రద్దీ ఆదివారం కూడా కొనసాగింది. ఎన్నికల నేపథ్యంలో ఓటు వేసేందుకు ఆంధ్రప్రదేశ్‌కు వెళుతున్న వారితో ఈ రద్దీ ఏర్పడింది. తెలంగాణలో లోక్‌సభ ఎన్నికలు మాత్రమే ఉండగా.. ఆంధ్రప్రదేశ్‌లో లోక్‌సభతోపాటు అసెంబ్లీ ఎన్నికలు సైతం జరుగుతుండటంతో హైదరాబాద్‌తోపాటు తెలంగాణలోని ఇతర ప్రాంతాల్లో నివాసముంటున్న ఆంధ్రా వాసులు పెద్ద సంఖ్యలో స్వగ్రామాలకు పయనమయ్యారు. శుక్రవారం మధ్యాహ్నం ప్రారంభమైన వాహనాల రద్దీ ఆదివారం అర్ధరాత్రి వరకూ కొనసాగింది. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం పంతంగిలోని టోల్‌ప్లాజా వద్ద వాహనాలు బారులు తీరాయి. ఈ రద్దీ సంక్రాంతి సమయాన్ని తలపించింది.

గొడవలు సృష్టించేందుకు టీడీపీ కుట్రలు

ఎస్పీకి ఎమ్మెల్యే బాలినేని ఫిర్యాదు



సాక్షి ప్రతినిధి, ఒంగోలు: ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని టీడీపీ నేతలు గొడవలు సృష్టించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని, సమస్యాత్మక ప్రాంతాల్లో మరింత భద్రత చర్యలు తీసుకోవాలని వైఎస్సార్‌సీపీ ఒంగోలు ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి కోరారు. ఈ మేరకు ఆదివారం ప్రకాశం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ టీడీపీ బయటి నుంచి వ్యక్తులను తెచ్చి గొడవలు సృష్టించేందుకు యత్నాలు చేస్తున్నట్టు సమాచారం ఉందని తెలిపారు. ఒంగోలులో మునుపెన్నడూ లేని భయానక వాతావరణాన్ని సృష్టించేందుకు కుట్రలు చేస్తున్నారని చెప్పారు. ఎలాంటి ఘటననైనా ఎదుర్కొనేందుకు కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. ఒంగోలు నియోజకవర్గంలోని ఓటర్ల వివరాలను సేకరించి వుయ్ యాప్‌ను తయారు చేశారని, ఇందులో మహిళల ఫోన్ నంబర్లతో సహా మొత్తం వివరాలతో కూడిన డేటాను కూడా సేకరించారని తెలిపారు. దీని వల్ల ఓటర్లకు, మహిళల భద్రతకు ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ యాప్ మీద తగిన విచారణ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరినట్లు చెప్పారు. ప్రజలు పెద్ద ఎత్తున పోలింగ్‌లో పాల్గొని ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

రేపటి నుంచి బ్రహ్మంగారి ఆరాధనోత్సవాలు

బ్రహ్మంగారిమఠం: వైఎస్సార్ జిల్లాలోని బ్రహ్మంగారి మఠంలో మంగళవారం నుంచి జగద్గురు శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన గురుపూజ మహోత్సవాలు జరగనున్నాయి. ఆయన క్రీ.శ.1693 శ్రీముఖ నామ సంవత్సర వైశాఖ శుద్ధ దశమినాడు సజీవ సమాధి నిష్ఠ వహించారు. అప్పటి నుంచి ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఏటా ఆరాధనోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది ఈ నెల 14 నుంచి 19 వరకు ఆరు రోజుల పాటు నిర్వహిస్తారు. ఈ నెల 17న వైశాఖ శుద్ధ దశమి నాడు ఆరాధన కార్యక్రమం ఉంటుంది. 18న బ్రహ్మరథోత్సవం, 19న మహాప్రసాద వినియోగం ఉంటాయి. ఉభయ తెలుగు రాష్ట్రాలతోపాటు తమిళనాడు, కర్ణాటక, ఒడిశా, మహారాష్ట్రల నుంచి భారీగా భక్తులు, మాలధారులు తరలిరానున్నారు. వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నామని మఠం ఫిట్‌పర్సన్ సి.శంకరబాలాజి తెలిపారు.

పార్థసారథీ.. నువ్వు ఘోరంగా ఓడిపోతున్నావ్!

సోషల్ మీడియాలో 'కొలుసు'పై పాంప్లెట్ల హల్‌చల్

నూజివీడు : టీడీపీ నూజివీడు అభ్యర్థి కొలుసు పార్థసారథిపై ముద్రించిన పాంప్లెట్లు ఏలూరు జిల్లా నూజివీడు పట్టణంలోని పలు సెంటర్లలో దర్శనమివ్వడంతో నియోజకవర్గ ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది. నిమిషాల్లో ఇవి సోషల్ మీడియాలో, వాట్సాప్ గ్రూపుల్లో వైరల్ కావడంతో వాటిల్లో పేర్కొన్న విషయాలను చూసి ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. భూబకాసురుడు పార్థసారథి అంటూ పెనమలూరు ప్రజానీకం పేరుతో ఈ పాంప్లెట్లను ముద్రించడం గమనార్హం. పాంప్లెట్లపై హలో పార్థసారథీ.. నీ అక్రమాలు పెనమలూరులో పాలుతాగే పిల్లాడిని అడిగినా చెబుతాడు.. సుద్ధపూసనంటూ నూజివీడులో సొల్లు పురాణం చెబుతున్నావు.. అని పేర్కొన్నారు. అవకాశం ఉంటే అంతరిక్షంలో కూడా భూదందా చేసే రకానివి నువ్వు.. పెనమలూరులో నీ గురించి అంతా తెలుసు, నూజివీడు ప్రజలకు కూడా తెలియాలి.. కనీవినీ ఎరుగని రీతిలో నూజివీడులో నువ్వు ఓడిపోబోతున్నావ్.. సిద్ధంగా ఉండు.. అంటూ అందులో పేర్కొన్నారు. నీ అక్రమాల్లో మచ్చుకు కొన్ని చూద్దాం అంటూ.. అందులో ఆయన చేసిన అక్రమాలంటూ పాంప్లెట్లలో ముద్రించారు. కాగా, కూటమి నేతలు నత్తా నాగేశ్వరరావు, మరీదు శివరామకృష్ణ ఈ ఆరోపణలను ఖండించారు.

వరుసగా ఐదోసారి 'అమ్మఒడి'

జూన్ 12న పాఠశాలలు పునఃప్రారంభం.. అదే నెల నాలుగో వారంలో పంపిణీ

సాక్షి, అమరావతి: 'జగనన్న అమ్మఒడి' పథకం నిధులను వచ్చేనెలలో తల్లుల ఖాతాల్లో జమచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లూ చేస్తోంది. గత నాలుగేళ్లుగా విద్యా సంవత్సరం ప్రారంభమైన తర్వాత మొదటి నెలలో ఈ పథకాన్ని అందిస్తున్న సంగతి తెలిసిందే. 2023–24 విద్యా సంవత్సరానికి సంబంధించి సుమారు 43 లక్షల మంది విద్యార్థుల తల్లులకు రాష్ట్ర ప్రభుత్వం ఈ నిధులను అందించనుంది. వచ్చేనెల 12న రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయి. అదేరోజు ప్రభుత్వ బడుల్లో చదువుతున్న సుమారు 43 లక్షల మందికి పైగా విద్యార్థులకు 'జగనన్న విద్యాకానుక' కింద నాణ్యమైన యూనిఫారంతో పాటు పుస్తకాలను అందజేయనున్నారు. మన విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తును అందించాలని, వారు అంతర్జాతీయంగా రాణించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పాఠశాల విద్యకు అత్యధిక ప్రాధాన్యతనిస్తోంది. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పిల్లల అభ్యసన ఫలితాలను మెరుగుపరిచే లక్ష్యంతో సమగ్ర విద్యా, పరిపాలనా సంస్కరణలను అమలుచేసింది. 'మనబడి నాడు–నేడు' కింద డిజిటల్ మౌలిక సదుపాయాలు, అదనపు తరగతి గదులు కల్పించడంతో పాటు జగనన్న అమ్మఒడి, విద్యాకానుక, గోరుముద్ద, పాఠ్యాంశాల సంస్కరణలు, ప్రతి పాఠశాలలోను మరుగుదొడ్లు–వాటి నిర్వహణకు ప్రత్యేక నిధి వంటివి ఏర్పాటు చేసింది. రాష్ట్రంలో మొత్తం 58,950 పాఠశాలలు ఉండగా, 72,20,633 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఇందులో 44,617 ప్రభుత్వ పాఠశాలల్లో 43.10 లక్షల మంది విద్యార్థులున్నారు. వీరందరికీ అత్యున్నత ప్రమాణాలతో విద్యనందించాలని 2019–20 విద్యా సంవత్సరంలోనే ప్రభుత్వం సంస్కరణలకు శ్రీకారం చుట్టింది.

ఐదోసారి రూ.6,400 కోట్ల పంపిణీకి ఏర్పాట్లు..

ఇక నవరత్నాల్లో భాగంగా ఒకటి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థుల తల్లులకు జగనన్న అమ్మఒడి పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం రూ.15 వేలు చొప్పున అందజేస్తోంది. 2019లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం కాగానే 2019–20 విద్యా సంవత్సరంలో తొలిసారి 42,33,098 మంది తల్లుల ఖాతాల్లో రూ.6,349.6 కోట్లు జమచేసి ఇచ్చిన మాట నిలుపుకున్నారు. ప్రభుత్వ బడుల్లో చదువుతున్న విద్యార్థులకే కాక, ప్రైవేటు విద్యా సంస్థల్లో చదువుతున్న వారికీ అమ్మఒడి అమలుచేసి, 2022–23 విద్యా సంవత్సరం వరకు నాలుగు విడతల్లో రూ.26,067 కోట్ల నిధులను తల్లుల ఖాతాల్లో ప్రభుత్వం జమచేసింది. ఇక ఐదోసారి 2023–24 విద్యా సంవత్సరానికి జూన్ నాలుగో వారంలో సుమారు రూ.6,400 కోట్ల నిధులను జమచేయనున్నారు. గత విద్యా సంవత్సరంలో 75 శాతం హాజరున్న ప్రతి విద్యార్థికీ నగదు జమకానుంది.

కార్పొరేట్ స్కూళ్లు ప్రభుత్వ బడులతో పోటీపడేలా..

గత టీడీపీ ప్రభుత్వంలో బడులు తెరిచి 6–7 నెలలు అయినప్పటికీ యూనిఫారం సంగతి దేవుడెరుగు, కనీసం పాఠ్యపుస్తకాలు కూడా అందించలేని దుస్థితి. ఇక ఇతర వస్తువుల ఊసే ఉండేది కాదు. ఆ పరిస్థితిని సమూలంగా మారుస్తూ జగనన్న ప్రభుత్వం పాఠశాలలు తెరిచిన రోజే రూ.2,400 విలువైన జగనన్న విద్యా కానుక కిట్ అందజేస్తోంది. కార్పొరేట్ స్కూళ్లే ప్రభుత్వ బడులతో పోటీపడేలా, మన విద్యార్థులను గ్లోబల్ సిటిజన్లుగా తీర్చిదిద్దేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక రూపొందించి అమలుచేస్తోంది. దీంతో గత నాలుగు విద్యా సంవత్సరాల్లో రెండేళ్లు కోవిడ్ ఇబ్బందులు తలెత్తినా సంస్కరణలు ఆగలేదు. రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న ఇంగ్లిష్ మీడియం బోధన, డిజిటల్ ఎడ్యుకేషన్, టోఫెల్, సీబీఎస్‌ఈ సిలబస్ అమలుతో మన విద్యార్థులు అంతర్జాతీయ ప్రమాణాలను అందుకుంటున్నారు.



ప్రతిభావంతులకు 'జగనన్న ఆణిముత్యాలు' సత్కారం..

ఇదిలా ఉంటే.. విద్యా రంగంలో సంస్కరణల కొనసాగింపుగా, విద్యలో నాణ్యత, నైపుణ్యాన్ని పెంపొందించడంతో పాటు.. విద్యార్థుల కృషిని అభినందించి ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం గడిచిన విద్యా సంవత్సరంలో గొప్ప ముందడుగు వేసింది. ప్రభుత్వ స్కూళ్లు, ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదువుకుని ప్రతిభ చాటిన విద్యార్థులను 'జగనన్న ఆణిముత్యాలు' పేరుతో సత్కరించింది. 2023 మార్చిలో ఇంటర్, టెన్త్ పరీక్షల్లో వివిధ ప్రభుత్వ మేనేజ్‌మెంట్లలోని విద్యార్థులు కార్పొరేట్ స్కూళ్లను తలదన్ని అత్యధిక మార్కులు సాధించారు. వీరిలో మొదటిస్థానంలో నిలిచిన 22,768 మందికి 'జగనన్న ఆణిముత్యాలు బ్రిలియన్స్ అవార్డు'లను ప్రదానం చేశారు. రాష్ట్రస్థాయి విజేతలకు ప్రథమ స్థానంలో ఉన్న వారికి రూ.లక్ష, ద్వితీయ స్థానంలో ఉన్నవారికి రూ.75 వేలు, తృతీయ బహుమతిగా రూ.50 వేలు నగదు బహుమతిగా అందజేశారు. అలాగే, జిల్లా స్థాయి ప్రథమస్థానంలో నిలిచిన వారికి రూ.50 వేలు, ద్వితీయ బహుమతిగా రూ.30 వేలు, తృతీయ స్థానంలో ఉన్నవారికి రూ.15 వేలు ప్రదానం చేశారు. ఇక నియోజకవర్గ స్థాయిలో మొదటి మూడుస్థానాల్లో నిలిచిన వారికి రూ.15 వేలు, రూ.10 వేలు, రూ.5 వేలు చొప్పున ఇవ్వగా, పాఠశాల స్థాయిలో రూ.3 వేలు, రూ.2 వేలు, రూ.వెయ్యి చొప్పున ప్రదానం చేశారు. 2023–24 విద్యా సంవత్సరంలోనూ ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కాలేజీల్లోను విద్యార్థులు భారీ సంఖ్యలో రాష్ట్ర స్థాయిలో అత్యధిక మార్కులు సాధించారు. స్కూళ్లు తెరిచిన అనంతరం వీరిని కూడా సత్కరించేందుకు అధికారులు ఏర్పాట్లుచేస్తున్నారు.

గత విద్యా సంవత్సరాల్లో అమ్మఒడి, విద్యాకానుక పంపిణీ ఇలా..

జగనన్న అమ్మ ఒడి..

సంవత్సరం	లబ్ధిదారులు	నగదు (రూ.కోట్లలో)
2019-20	42,33,098	రూ.6,349.6
2020-21	44,48,865	రూ.6,673.4
2021-22	42,62,419	రూ.6,393.6
2022-23	42,61,965	రూ.6,392.9

జగనన్న విద్యాకానుక ఇలా..

విద్యా సం.	లబ్ధిదారులు	నిధులు (రూ.కోట్లలో)
2020-21	42,34,322	రూ.648.10
2021-22	47,32,064	రూ.789.21
2022-23	45,14,687	రూ.886.69
2023-24	43,10,165	రూ.1,042.53

బడి తెరిచిన తొలిరోజే 'జగనన్న విద్యాకానుక'

మరోవైపు.. ప్రభుత్వ, ఎయిడ్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు బడి తెరిచిన తొలిరోజు జూన్ 12న జగనన్న విద్యా కానుక కిట్లను అందించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లుచేసింది. ప్రతి విద్యార్థికీ రూ.2,400 విలువైన కిట్‌లో బైలింగువల్ పాఠ్య పుస్తకాలు (ఇంగ్లిష్–తెలుగు), నోట్‌బుక్స్, వర్క్‌బుక్స్, కుట్టు కూలితో మూడు జతల యూనిఫామ్ క్లాత్, జత బూట్లు, రెండు జతల సాక్సులు, బెల్టు, స్కూలు బ్యాగుతో పాటు 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు ఆక్స్‌ఫర్డ్ ఇంగ్లీషు–తెలుగు డిక్షనరీ, ఒకటి నుంచి ఐదో తరగతి పిల్లలకు పిక్టోరియల్ డిక్షనరీ గల కిట్‌ను మొదటిరోజే అందజేయనుంది. ఇప్పటివరకు ఇలా నాలుగు సార్లు అందజేయగా, గతేడాది రూ.1,042.53 కోట్ల ఖర్చుతో 43,10,165 మంది విద్యార్థులకు విద్యాకానుకను అందించారు. 2024–25 విద్యా సంవత్సరానికి కూడా అంతే సంఖ్యలో కిట్లను సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే పుస్తకాల ముద్రణ దాదాపు పూర్తయింది. ఎన్నికల నేపథ్యంలో రవాణా నిలిపివేశారు. పోలింగ్ ముగిసిన అనంతరం విద్యాకానుక కిట్లు స్టాక్ పాయింట్లకు చేరుస్తారు.

వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై టీడీపీ దాడి

- పల్నాడు జిల్లా రెంటచింతలలో ఘటన
- జేసీఎస్ జిల్లా కన్వీనర్ సహా ముగ్గురికి గాయాలు

రెంటచింతల/దాచేపల్లి: పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం రెంటచింతలలో ఆదివారం టీడీపీ మూకలు రెచ్చిపోయాయి. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై కర్రలు, ఇనుపరాడ్లతో దాడిచేశాయి. ఈ దాడిలో ముగ్గురు గాయపడ్డారు. వైఎస్సార్‌సీపీకి చెందిన మాజీ సర్పంచి పూజల పుష్పావతి రామయ్య ఇంటి సమీపంలో పార్టీ జేసీఎస్ జిల్లా కన్వీనర్ మోర్తల ఉమామహేశ్వరరెడ్డి పార్టీ కార్యకర్తలతో కలిసి పోలింగ్ ఏజెంట్ ఫారాలు పూర్తి చేస్తుండగా 60 నుంచి 70 మంది టీడీపీ వర్గీయులు ఒక్కసారిగా దాడిచేశారు. ఈ దాడిలో ఉమామహేశ్వరరెడ్డి, పుట్లూరి వెంకటరెడ్డి, పేరం బ్రహ్మరెడ్డి గాయపడ్డారు. వీరిలో ఉమామహేశ్వరరెడ్డికి తీవ్రగాయాలయ్యాయి. టీడీపీ వర్గీయులు రెండు వాహనాలను ధ్వంసం చేశారు. దాడి సమాచారం అందుకున్న కారెంపూడి సీఐ వెంకటనారాయణ స్వామి ఘటనాస్థలానికి చేరుకుని లాఠీచార్జి చేశారు. ప్రభుత్వ విప్, వైఎస్సార్‌సీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి వెంటనే రెంటచింతలకు చేరుకుని వివరాలు తెలుసుకున్నారు. గాయపడినవారికి మెరుగైన వైద్యం కోసం గురజాల ప్రభుత్వాస్పత్రికి పంపించారు. బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.




టీడీపీ దాడిలో తీవ్రంగా గాయపడిన ఉమామహేశ్వరరెడ్డి, పుట్లూరి వెంకటరెడ్డి

మాదినపాడులో టీడీపీ దాష్టీకం

దాచేపల్లి మండలం మాదినపాడులో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై టీడీపీ నేతలు కర్రలు, రాళ్లతో శనివారం అర్ధరాత్రి దాడి చేశారు. ఈ ఘటనలో నలుగురు తీవ్రంగా గాయపడగా ఐదుగురికి స్వల్ప గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే.. మాదినపాడు ఎస్సీ కాలనీలో వైఎస్సార్‌సీపీ సానుభూతిపరుల వద్దకు టీడీపీ నేతలు వెళ్లి బెదిరింపులకు పాల్పడ్డారు. విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ నేతలు ఎస్సీ కాలనీకి వెళ్తుండగా పక్కా ప్లాన్‌తో అక్కడ మరికొందరు టీడీపీ నేతలు దాడి చేశారు. గుంపులుగా టీడీపీ నేతలు, కార్యకర్తలు కర్రలు, ఇనుపరాడ్లను చేతబట్టి దాడికి తెగబడ్డారు. ఈ దాడిలో నర్సిరెడ్డి, సైదారెడ్డి, రామిరెడ్డి, నాగిరెడ్డి, వెంకటరావమ్మ తీవ్రంగా గాయపడ్డారు. సీఐ సురేంద్రబాబు ప్రత్యేక బలగాలతో మాదినపాడు చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ఈ దాడిని గురజాల వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కాసు మహేశ్ రెడ్డి ఖండించారు.

లోకేశ్‌కు పవన్ ఓటేస్తాడా?

- జనసేనకు పవర్ షేరింగ్‌పై గతంలో లోకేశ్ వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో హల్‌చల్
- వంగా గీతకు డిప్యూటీ సీఎం పదవి ఇస్తామంటూ సీఎం జగన్ హామీ
- ఆ వెంటనే లోకేశ్ వ్యాఖ్యలున్న వీడియోలు సోషల్ మీడియాలో ప్రత్యక్షం
- నేడు మంగళగిరిలో ఓటు వేయనున్న జనసేన అధినేత పవన్

సాక్షి, అమరావతి: పొత్తులో పవన్ స్థానమేంటో గతంలో లోకేశ్ చేసిన వ్యాఖ్యలు స్పష్టం చేస్తున్నాయి. ఆయనకు పదవులు ఇచ్చేది ఉంటే చంద్రబాబు నిర్ణయిస్తారంటూ అప్పట్లో చినబాబు చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. శనివారం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పిఠాపురంలో మాట్లాడుతూ.. వంగా గీత గెలిస్తే ఆమెను ఉప ముఖ్యమంత్రిని చేస్తామంటూ హామీ ఇచ్చిన నేపథ్యంలో గతంలో పవన్‌పై లోకేశ్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు హల్‌చల్ చేస్తున్నాయి. వంగా గీతకు సీఎం జగన్ ఇచ్చిన హామీ, లోకేశ్ చేసిన వ్యాఖ్యల వీడియోను పక్కపక్కనబెట్టి ట్రోల్ చేస్తున్నారు. గీతకు డిప్యూటీ గ్యారంటీ, మరి పవన్ పరిస్థితేమిటి అని ప్రశ్నిస్తున్నారు. మరోవైపు.. పవన్‌కళ్యాణ్ సోమవారం తన ఓటును మంగళగిరి నియోజకవర్గంలో వినియోగించుకుంటున్నారు. అయితే, అప్పట్లో తనపై లోకేశ్ చేసిన వ్యాఖ్యలు గుర్తుంచుకుని అతనికే ఓటు వేస్తారా లేదా అంటూ కూడా నెటిజన్లు ట్రోల్స్ చేస్తున్నారు.

లోకేశ్ వ్యాఖ్యల్లో ఏముందంటే..

"చాలా స్పష్టంగా చెప్తున్నాం. చంద్రబాబు నాయుడే ముఖ్యమంత్రి. రెండో మాటే లేదు. సమర్థవంతమైన నాయకత్వం, అనుభవం ఉన్న నాయకుడు కావాలని పవన్‌కళ్యాణ్ కూడా అనేకసార్లు చెప్పారు. ఈ విషయంలో ఎలాంటి సందేహాలు లేవు. పవన్‌కు డిప్యూటీ సీఎం పదవి విషయంలో అది పూర్తిగా చంద్రబాబు, టీడీపీ పొలిట్ బ్యూరో, అదే విధంగా పవన్ అందరూ కలసి నిర్ణయిస్తారు" అని లోకేశ్ పేర్కొన్నారు.

కంటైనర్ టెర్మినల్‌కు మరో బాహుబలి

సాక్షి, విశాఖపట్నం: తూర్పు తీరంలో ఏ పోర్టుకూ సాధ్యం కాని భారీ కంటైనర్ షిప్‌ల హ్యాండ్లింగ్‌తో విశాఖపట్నం పోర్టు రికార్డుల్ని తిరగరాస్తోంది. ఇటీవలే.. పోర్టు చరిత్రలో అతిపెద్ద కంటైనర్ షిప్‌కు బెర్తింగ్ చేసిన విశాఖపట్నం కంటైనర్ టెర్మినల్‌కు మరో భారీ షిప్ వచ్చింది. 15,264 టీఈయూ (20 అడుగుల కంటైనర్లు)తో యూరప్ నుంచి ఎంఎస్‌సీ మోనికా క్రిస్టినా కంటైనర్ కార్గో వెసల్‌ను బెర్తింగ్ చేసినట్లు కంటైనర్ టెర్మినల్ అధికారులు తెలిపారు. 366 మీటర్ల పొడవు, 51 మీటర్ల బీమ్‌తో 2023లో ఈ భారీ బాహుబలి కంటైనర్ వెసల్‌ను నిర్మించారు. కొలంబో నుంచి ఇక్కడికి చేరుకున్న షిప్ నుంచి 200కిపైగా కంటైనర్లు అన్‌లోడ్ చేసినట్లు పోర్టు వర్గాలు వెల్లడించాయి.

శ్రీవారి సేవలో హైకోర్టు న్యాయమూర్తులు

తిరుమల: తిరుమల శ్రీవారిని హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ నరేంద్ర, జస్టిస్ మన్మథరావు, మధ్యప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డి.వెంకటరమణ, కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఇంద్రేష్ దర్శించుకున్నారు. వీరికి ఆలయ అధికారులు ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేశారు. శ్రీవారి దర్శనం అనంతరం ఆలయ రంగ నాయకుల మండపంలో పండితులు వేద ఆశీర్వచనాలు పలుకగా.. టీటీడీ అధికారులు లడ్డూ ప్రసాదాలతో సత్కరించారు. శ్రీవారిని దర్శించుకున్న వారిలో కర్ణాటక రాష్ట్ర మంత్రి బైరతి సురేష్, సినీ నటులు కస్తూరి, రఘు, విశ్వ హిందీ భాష అకాడమీ చైర్మన్ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ ఉన్నారు.




ఆలయం వెలుపల జస్టిస్ నరేంద్ర, జస్టిస్ మన్మథరావు



జస్టిస్ డి.వెంకటరమణ



జస్టిస్ ఇంద్రేష్

మల్లన్న సేవలో జస్టిస్ మల్లికార్జునరావు

శ్రీశైలం: శ్రీభ్రమరాంబా సమేత మల్లికార్జున స్వామిని హైకోర్టు న్యాయమూర్తి టి.మల్లికార్జునరావు దంపతులు ఆదివారం ఉదయం దర్శించుకున్నారు. వీరికి అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. న్యాయమూర్తి స్వామివార్లకు రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించారు. అమ్మవారి ఆశీర్వచన మండపంలో వేద పండితులు ఆశీర్వచనాలు పలుకగా, దేవస్థానం ఏఈవో మోహన్ స్వామి, అమ్మవార్ల జ్ఞాపికను అందజేశారు.



జస్టిస్ మల్లికార్జునరావు దంపతులకు స్వామివార్ల జ్ఞాపికను అందజేస్తున్న అధికారి

బరితెగించిన టీడీపీ నేతలు

- ఎన్నికల్లో ప్రలోభాల పర్వం
- ఓటర్లకు నగదు, మద్యం, బియ్యం బస్తాలు
- నిర్భీతిగా ఎన్నికల కోడ్ ఉల్లంఘన

కొలిమిగుండ్ల/వీరపునాయునిపల్లె/చింతకొమ్మదిన్నె/పాడేరు (అల్లూరి సీతారామరాజు జిల్లా)/చిల్లకూరు (తిరుపతి జిల్లా)/గంగాధర నెల్లూరు (చిత్తూరు జిల్లా): ఎన్నికల ముంగిట టీడీపీ నాయకులు బరితెగించారు. ఓడిపోవడం ఖాయమని తేలిపోవడంతో దింపుడుకళ్లెం ఆశతో ప్రలోభాలకు పాల్పడుతున్నారు. కనీసం పరువైనా దక్కించుకోవడానికి అడ్డదారులు తొక్కుతున్నారు. ఓటర్లకు భారీ ఎత్తున నగదు, మద్యం, బియ్యం బస్తాలను ఎరవేస్తున్నారు. మహిళా ఓటర్లకు చీరలు, ముక్కుపుడకలు, వెండి భరిణెలు పంపిణీ చేస్తూ ప్రలోభపెడుతున్నారు. మరికొన్ని గంటల్లో పోలింగ్ జరగనున్న నేపథ్యంలో పలు రకాల తాయిళాలు ఎరవేస్తూ ఓటర్లను ఆకట్టుకునే పనిలో టీడీపీ నేతలు నిమగ్నమయ్యారు. తద్వారా నిర్భీతిగా ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తున్నారు.

300 మందికిపైగా ముక్కుపుడకలు..

నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల మండలంలో వైఎస్సార్‌సీపీ బలంగా ఉండటంతో ఓటమి ఖాయం అని భావించిన టీడీపీ నేతలు నగదు పంచారు. అయినా ఫలితం లేకపోవడంతో కల్వటాలలో ఆదివారం మహిళా ఓటర్లకు 300 మందికిపైగా ముక్కుపుడకలను పంపిణీ చేశారు. మరికొన్ని గ్రామాల్లో చీరలు అందజేశారు. వైఎస్సార్ జిల్లా వీరపునాయునిపల్లె మండలం యు.రాజుపాలెం, తాటిమాకులపల్లె సమీపంలోని అరటి తోటలో నాలుగు వందల చీరల బస్తాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బస్తాలపై టీడీపీ నేతలు ఎస్.వేణుగోపాల్, ఎం.నాగరాజు పేర్లు ఉన్నాయి. వీరిద్దరూ ఓటర్లకు పంపిణీ చేసేందుకు అరటితోటలో చీరలు దాచి ఉంచారని తెలిసింది. దీంతో పోలీసులు కేసు నమోదు చేశారు. అలాగే కడప సమీపంలోని ఊటుకూరు వద్ద 250 బియ్యం బస్తాలతో వెళుతున్న ఆటోను పోలీసులు పట్టుకున్నారు. విచారణలో వీటిని టీడీపీ నేత డాక్టర్ కృష్ణకిషోర్‌రెడ్డికి చెందినవిగా గుర్తించారు. ఈ బియ్యాన్ని చింతకొమ్మదిన్నె మండలం బుగ్గలపల్లి పంచాయతీ పరిధిలో ఓటర్లకు పంచేందుకు తీసుకెళుతున్నారు. ఆటోను, బియ్యం బస్తాలను విడిపించుకునేందుకు పోలీస్‌స్టేషన్ వద్ద టీడీపీ నేత కృష్ణ కిషోర్‌రెడ్డి, ఆయన అనుచరులు హల్‌చల్ చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేస్తామని సీఐ శివశంకర్ నాయక్ తెలిపారు. పాడేరు అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటర్లకు పంపిణీ చేసే స్లిప్పులపైన టీడీపీ పథకాలను ఆ పార్టీ నేతలు ముద్రించి అందజేస్తున్నారు.

శ్రీకాకుళం జిల్లాలో రూ.1,500 విలువైన వెండి భరిణెల పంపిణీ

శ్రీకాకుళం జిల్లా పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో కూటమి అభ్యర్థులు ఇంటింటికీ రూ.వెయ్యి నగదు, రూ.1,500 విలువైన వెండిభరిణెలు పంపిణీ చేశారు. శ్రీకాకుళంలో టీడీపీ నాయకులు ఒక్కో ఓటుకు రూ.2 నుంచి రూ.3 వేల వరకు అందించారు. మద్యాన్ని కూడా ఇష్టారాజ్యంగా పంపిణీ చేశారు.



నంద్యాల జిల్లా కల్వటాలలో పంపిణీ చేసిన ముక్కుపుడక



కడప సమీపంలో స్వాధీనం చేసుకున్న ఆటోలో బియ్యం బస్తాలు



తిరుపతి బీజేపీ ఎంపీ అభ్యర్థి వరప్రసాద్‌రావుని అడ్డుకుని వాగ్వాదానికి దిగిన గ్రామస్థులు

బీజేపీ అభ్యర్థికి చుక్కెదురు

తిరుపతి పార్లమెంటు బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వరప్రసాద్‌రావుకు చుక్కెదురైంది. చిల్లకూరు మండలం నెలబల్లిరెట్టపల్లిలో ఓటర్లకు నగదు పంపిణీ చేస్తుండగా గ్రామస్తులు అడ్డుకున్నారు. ప్రచార పర్వం ముగిశాక కూడా ఓటర్లను కలుసుకుని ఇలా ప్రలోభాలకు గురిచేయడం సబబుగా లేదని వెళ్లిపోవాలని కోరారు. దీంతో వరప్రసాద్‌రావు అక్కడ నుంచి జారుకున్నారు. చిత్తూరు జిల్లా గంగాధరనెల్లూరు నియోజకవర్గంలో టీడీపీ నేతలు కార్డులు పంపిణీ చేస్తున్నారు. ఈ కార్డులను స్కాన్ చేస్తే రూ.500 తీసుకోవచ్చని ప్రలోభపెడుతున్నారు.

ప్రాణం తీసిన అతివేగం

గోపాలపట్నం (విశాఖజిల్లా): పుట్టినరోజు వేడుకకు వెళ్లి తిరిగి వస్తున్న ఇద్దరు యువకులను మృత్యువు కబళించిన ఘటన విశాఖ పశ్చిమ నియోజకవర్గంలోని ఎన్ఏడీ ఫ్లైఓవర్‌పై ఆదివారం తెల్లవారుజామున జరిగింది. ఎయిర్‌పోర్టు పోలీసుల కథనం ప్రకారం... దొడపర్తిలో నివాసముంటున్న తానవరపు కుమార్ (24), ఆరెల్లి పవన్ కుమార్ (23), గాంధీ స్నేహితుడి పుట్టిన రోజు నిమిత్తం ఆదివారం రాత్రి షీలానగర్ వెళ్లారు. అక్కడ అర్ధరాత్రి వరకు గడిపారు. తెల్లవారు జామున అతివేగంగా తిరిగి వస్తున్న సమయంలో ద్విచక్రవాహనం అదుపు తప్పడంతో ఫ్లైఓవర్ రైలింగ్‌ను ఢీకొట్టారు. దీంతో వంతెన పై నుంచి ముగ్గురు కింద పడిపోయారు. తీవ్రంగా గాయపడిన తానవరపు కుమార్, ఆరెల్లి పవన్ కుమార్ అక్కడికక్కడే మృతి చెందారు. గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.

ఆమ్ ఆద్మీకి 10 గ్యారంటీలు

కేజ్రీవాల్ సొంత మేనిఫెస్టో

- చైనా ఆక్రమించిన మన భూభాగం వెనక్కి
- యువతకు ప్రతిఏటా 2 కోట్ల ఉద్యోగాలు
- దేశవ్యాప్తంగా పేదలకు ఉచిత విద్యుత్
- ప్రజలందరికీ నాణ్యమైన విద్య, వైద్యం
- 'ఇండియా' అధికారంలోకి వస్తే వచ్చే ఐదేళ్లలో అమలు
- హామీలపై కూటమి పార్టీలను ఒప్పిస్తానని వెల్లడి

సాక్షి, న్యూఢిల్లీ: ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ 'కేజ్రీవాల్ కీ గ్యారంటీ' పేరిట దేశ ప్రజలకు 10 హామీలు ఇచ్చారు. కేంద్రంలో 'ఇండియా' కూటమి అధికారంలోకి రాగానే ఈ హామీలు అమలు చేస్తామని ప్రకటించారు. మోదీ కీ గ్యారంటీ కావాలో, కేజ్రీవాల్ కీ గ్యారంటీ కావాలో దేశ ప్రజలు తేల్చుకోవాలని చెప్పారు. కేజ్రీవాల్ కీ గ్యారంటీ అంటే ఒక బ్రాండ్ అని స్పష్టం చేశారు. ఆయన ఆదివారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. తాను ఇచ్చిన హామీలన్నీ దేశాన్ని బలోపేతం చేయడానికి ఉద్దేశించినవేనని తెలిపారు. రానున్న ఐదేళ్ల కాలంలో ఈ పది హామీల అమలును యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామన్నారు. తాను ఇస్తున్న పది హామీలపై 'ఇండియా' కూటమిలోని భాగస్వామ్యపక్షాలతో చర్చించలేదని అన్నారు. ఈ హామీలను నెరవేర్చేలా కూటమిలోని పార్టీలను ఒప్పిస్తానని కేజ్రీవాల్ వెల్లడించారు. ఢిల్లీ ప్రజలకు తాను గ్యారంటీలన్నీ అమలు చేశానని, మోదీ కీ గ్యారంటీ మాత్రం అమలు కాలేదని విమర్శించారు. ప్రతి ఒక్కరి ఖాతాలో రూ.15 లక్షలు జమ చేస్తానంటూ మోదీ ఇచ్చిన హామీ ఇప్పటికీ నెరవేరలేదన్నారు.



బీజేపీ కుట్ర విఫలం

తాను అరెస్టయిన తర్వాత ఢిల్లీ, పంజాబ్‌లోని ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) ప్రభుత్వాలను పడగొట్టేందుకు బీజేపీ కుట్ర పన్నిందని కేజ్రీవాల్ ఆరోపించారు. బీజేపీ కుట్ర విఫలమైందని చెప్పారు. తన అరెస్టు తర్వాత ఆప్ మరింత ఐక్యంగా మారిందని వ్యాఖ్యానించారు. ఆదివారం ఢిల్లీకి చెందిన ఆప్ ఎమ్మెల్యేలతో కేజ్రీవాల్ సమావేశమయ్యారు. తాజా రాజకీయ పరిణామాలు, ఎన్నికల వ్యూహాలపై వారితో ఆయన సుదీర్ఘంగా చర్చించారు.

'ఆప్'ను గెలిపిస్తే నేను జైలుకెళ్లను

కేజ్రీవాల్ ఆదివారం ఢిల్లీలో రోడ్ షోలో పాల్గొన్నారు. ఈ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీని గెలిపిస్తే తాను జైలుకు వెళ్లబోనని తెలిపారు. చీపురు గుర్తుపై ఓటు వేయాలని ప్రజలను కోరారు. ప్రజల బాగు కోసం పనిచేసినందుకే తనను జైలుకు పంపించారని విమర్శించారు. ఢిల్లీ ప్రజలు ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వాన్ని ఎన్నుకోవడం బీజేపీకి నచ్చలేదన్నారు. తాను మళ్లీ జైలుకు వెళితే ఢిల్లీలో అభివృద్ధి నిలిచిపోతుందని స్పష్టం చేశారు. ఈ ఎన్నికల్లో బీజేపీని ఓడించడానికే భగవంతుడు తనను జైలు నుంచి బయటకు రప్పించాడని ప్రజలు చెబుతున్నారని కేజ్రీవాల్ వ్యాఖ్యానించారు.

హామీలు ఇవే...

1. పేదలకు ఉచిత విద్యుత్
దేశవ్యాప్తంగా నిత్యం 24 గంటలపాటు కరెంటు సరఫరా చేస్తాం. ఎక్కడా కరెంటు కోతలు ఉండవు. దేశంలోని పేదలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తాం.

2. నాణ్యమైన విద్య
ప్రతి గ్రామంలోనూ, ప్రతి ప్రాంతంలోనూ అద్భుతమైన ప్రభుత్వ పాఠశాలలు నిర్మిస్తాం. ఈ దేశంలో పుట్టిన ప్రతి బిడ్డకూ నాణ్యమైన విద్య ఉచితంగా విద్య అందిస్తాం.

3. ఉచితంగా చికిత్స
ప్రతి గ్రామంలో మొహల్లా క్లినిక్ నిర్మిస్తాం. ప్రతి జిల్లాలో అద్భుతమైన ప్రభుత్వ ఆసుపత్రులు నిర్మిస్తాం. దేశంలోని ప్రతి వ్యక్తికీ మెరుగైన చికిత్స ఉచిత అందిస్తాం.

4. చైనా ఆక్రమించిన భూమి స్వాధీనం
డ్రాగన్ దేశం చైనా ఆక్రమించిన మన దేశ భూమిని తిరిగి స్వాధీనం చేసుకుంటాం. ఈ విషయంలో అవసరమైన చర్యలు చేపట్టేందుకు మన సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇస్తాం.

5. అగ్నివీర్ యోజన నిలిపివేత
అగ్నివీర్ పథకాన్ని నిలిపివేస్తాం. అన్నిరకాల సైనిక నియామకాలు పూర్వ విధానంలోనే జరుగుతాయి. ఇప్పటివరకు అగ్నివీర్ పథకంలో రిక్రూట్ అయిన అగ్నివీరులందరినీ పర్మినెంట్ చేస్తాం.

6. పంటలకు కనీస మద్దతు ధర
స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం పంటలకు కనీస మద్దతు ధర(ఎంఎస్పీ) ఖరారు చేస్తాం. రైతులకు కనీస మద్దతు ధర చెల్లిస్తాం.

7. ఢిల్లీకి రాష్ట్ర హోదా
ఢిల్లీకి పూర్తిస్థాయి రాష్ట్ర హోదా కల్పిస్తాం.

8. యువతకు ఉద్యోగాలు
నిరుద్యోగాన్ని క్రమపద్ధతిలో తొలగించేలా చర్యలు తీసుకుంటాం. యువతకు ప్రతి సంవత్సరం 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తాం.

9. అవినీతి నుంచి విముక్తి
నిజాయితీపరులను జైలుకు పంపించి, అవినీతిపరులను రక్షించే బలమైన వ్యవస్థను బీజేపీ సృష్టించింది. ఈ వ్యవస్థను రద్దు చేస్తాం. ఢిల్లీ, పంజాబ్ రాష్ట్రాల తరహాలో అవినీతిపై కఠిన చర్యలు తీసుకుంటాం. బీజేపీ వాషింగ్ మెషీన్‌ను ప్రజల సక్షమంలోనే బద్ధలు కొడతాం.

10. స్వేచ్ఛా వాణిజ్యం
వస్తు సేవల పన్ను(జీఎస్టీ)ను సరళతరం చేస్తాం. వ్యాపారులు స్వేచ్ఛగా వ్యాపారం చేసుకునేలా ఏర్పాట్లు చేస్తాం.

పీఓకేలో తీవ్ర ఘర్షణలు

ఒక పోలీసు అధికారి మృతి.. 100 మందికి పైగా గాయాలు

ఇస్లామాబాద్: ఆందోళనకారులకు, భద్రతా సిబ్బందికి మధ్య ఘర్షణలతో పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్(పీఓకే) అట్టుడికిపోతోంది. శనివారం మొదలైన రగడ ఆదివారం మరింత ఉధృతమైంది. గోధుమ పిండి ధరలు విపరీతంగా పెరగడం, విద్యుత్ చార్జీలు మండిపోతుండడం పట్ల జనం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు. పాకిస్తాన్ ప్రభుత్వంపై దుమ్మెత్తి పోస్తున్నారు. వారిని అడ్డుకొనేందుకు ప్రయత్నించిన భద్రతా సిబ్బందిపై తిరగబడుతున్నారు. తుపాకులతో కాల్పులు తెగబడుతున్నారు. ఆదివారం పీఓకేలోని ఇస్లాంగఢ్‌లో జరిగిన కాల్పుల్లో ఒక పోలీసు అధికారి మరణించారు. 100 మందికిపైగా గాయపడ్డారు. వీరిలో ఎక్కువ మంది పోలీసులే ఉన్నారు. పీఓకేలో పలు ప్రాంతాల్లో మొబైల్, ఇంటర్నెట్ సేవలను అధికారులు నిలిపివేశారు. తాజా పరిస్థితిపై సమీక్షించేందుకు పాకిస్తాన్ అధ్యక్షుడు అసిఫ్ అలీ జర్దారీ సోమవారం అత్యవసర సమావేశం నిర్వహించనున్నారు. పీఓకేలో పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయని పాకిస్తాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ చెప్పారు.

ఢిల్లీలో మళ్లీ బాంబు బెదిరింపు కలకలం

అంతర్జాతీయ విమానాశ్రయంతో పాటు 8 ఆస్పత్రులకు మెయిళ్లు

న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో ఆగంతకుల బాంబు బెదిరింపులు మరోసారి కలకలానికి కారణమయ్యాయి. బాంబులతో పేల్చేస్తామంటూ ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం(ఐజీఐ)తో పాటు ఎనిమిది ఆస్పత్రులకు ఈ-మెయిల్ హెచ్చరికలు అందాయి. మే ఒకటో తేదీన దేశ రాజధాని పరిధిలోని 150కి పైగా స్కూళ్లకు కూడా ఇదేవిధంగా బెదిరింపు మెయిళ్లు అందడం, పూర్తిస్థాయిలో తనిఖీల అనంతరం అవన్నీ వట్టివేనని తేలడం తెల్సిందే. ఆదివారం సాయంత్రం 6 గంటల సమయంలో ఐజీఐ టెర్మినల్-3లో బాంబులు పెట్టినట్లు మెయిల్ అందడంతో తనిఖీలు చేపట్టారు. భారీగా పోలీసులను మోహరించారు. అంతకుముందు, మధ్యాహ్నం 3 గంటల సమయంలో ఢిల్లీ ప్రాంతంలోని 8 ఆస్పత్రులకు బెదిరింపులు అందాయి. అదేవిధంగా, గుజరాత్‌లోని అహ్మదాబాద్ విమానాశ్రయానికి బెదిరింపు మెయిల్ అందింది. అప్రమత్తమైన అధికారులు హుటాహుటిన ఆయాచోట్లకు ఫైరింజన్లను పంపించారు. బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో పోలీసు బృందాలు పూర్తి స్థాయి తనిఖీలు చేపట్టాయి. ఎటువంటి అనుమానాస్పద వస్తువులు, పేలుడు పదార్థాలు కనిపించలేదని ఢిల్లీ నార్త్‌జోన్ డీసీపీ ఎంకే మీనా చెప్పారు. బురారీ ఆస్పత్రి, సంజయ్ గాంధీ మెమోరియల్ హాస్పిటల్, దాదాదేవ్ హాస్పిటల్, గురు తేజ్ బహదూర్ హాస్పిటల్, బారా హిందూరావ్ హాస్పిటల్, జనక్‌పురి సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి, దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ ఆస్పత్రి, అరుణా అసఫ్ అలీ గవర్నమెంట్ ఆస్పత్రులకు ఈ బెదిరింపులు వచ్చాయి.

ఇండోనేసియాలో వరదలు.. 37 మంది మృతి

జకార్తా: ఇండోనేసియాలోని సుమత్రా దీవిలో ఆకస్మికంగా కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా 37 మంది మృతి చెందగా మరో 18 మంది వరకు కనిపించకుండా పోయారు. మరాపి అగ్నిపర్వతం నుంచి రాళ్లు, లావా కలిసి కొండచరియలు విరిగిపడ్డాయి. దీనికి తోడు, శనివారం రాత్రి కురిసిన భారీ వర్షాలతో ఎగువ నుంచి వచ్చిన బురద ప్రవాహం నాలుగు జిల్లాల పరిధిలోని నివాసప్రాంతాలను తుడిచిపెట్టింది. వందకు పైగా నివాసాలు, భవనాలు వరదలో మునిగిపోయాయి. యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలను చేపట్టినట్లు అధికార యంత్రాంగం తెలిపింది.

జార్ఖండ్ మంత్రి ఆలంగీర్‌కు ఈడీ సమన్లు

రాంచీ: మనీలాండరింగ్ కేసులో కాంగ్రెస్ నేత, జార్ఖండ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఆలంగీర్ ఆలం(70)కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) సమన్లు జారీ చేసింది. ఈ నెల 14వ తేదీన రాంచీలోని జోనల్ కార్యాలయంలో హాజరవ్వాలని కోరారు. మనీ లాండరింగ్ ఆరోపణలపై ఆయన స్టేట్‌మెంట్‌ను రికార్డు చేయనున్నట్లు ఆదివారం ఈడీ వర్గాలు తెలిపాయి. ఆలం వ్యక్తిగత కార్యదర్శి, రాష్ట్ర అధికారి సంజీవ్ కుమార్ లాల్(52), ఆయన పనిమనిషి జహంగీర్ ఆలం(42)కు చెందిన ఫ్లాట్‌లో గత వారం ఈడీ తనిఖీల్లో రూ.32 కోట్ల లెక్కల్లో చూపని నగదు పట్టుబడిన విషయం తెల్సిందే.

జన్యుమార్పిడి పంది కిడ్నీ గ్రహీత ఆకస్మిక మృతి

బోస్టన్: ప్రపంచంలో తొలిసారిగా జన్యుమార్పిడి చేసిన పంది మూత్రపిండాన్ని అమర్చుకున్న వ్యక్తి ఆకస్మికంగా మృతి చెందారు. అమెరికాలోని వేమౌత్ పట్టణంలో నివసించే 62 ఏళ్ల రిచర్డ్ 'రిక్' స్లేమాన్‌కు మసాచుసెట్స్ జనరల్ ఆస్పత్రిలో మార్చి నెలలో వైద్యులు విజయవంతంగా కిడ్నీని అమర్చారు. అది కనీసం రెండు సంవత్సరాలపాటు ఎలాంటి సమస్యల్లేకుండా పనిచేస్తుందని వైద్యులు ఆనాడు తెలిపారు. అయితే శనివారం ఆయన హఠాన్మరణం చెందారని వైద్యులు వెల్లడించారు. ట్రాన్స్‌ప్లాంట్ సర్జరీ వల్లే ఆయన మృతిచెందినట్లు ఎలాంటి ఆధారాలు ఇంకా లభ్యంకాలేదని వైద్యులు స్పష్టం చేశారు. సొంత కిడ్నీ పాడవడంతో 2018 డిసెంబర్‌లోనే స్లేమాన్‌కు మరో మనిషి కిడ్నీ అమర్చారు. అయితే ఐదేళ్ల తర్వాత అది నెమ్మదిగా పాడవుతూ వచ్చింది. దీంతో గత ఏడాది నుంచి మళ్లీ డయాలసిస్ చేయించుకోవాల్సిన పరిస్థితి తలెత్తింది. దీంతో వైద్యులు ఈసారి మరో ప్రత్యామ్నాయంలేక జన్యుమార్పిడి పంది కిడ్నీ అమర్చేందుకు ఆయనను ఒప్పించి రెండు నెలల క్రితం అమర్చారు.

ప్రజలే నా వారసులు

ప్రధానమంత్రి మోదీ స్పష్టీకరణ

- వికసిత్ భారత్‌ను ప్రజల చేతికి ఇవ్వాలన్నదే నా లక్ష్యం
- విపక్ష కూటమిలో కనిపించే ఉమ్మడి లక్షణం అవినీతి
- పౌరసత్వ సవరణ చట్టాన్ని ఎవరూ రద్దు చేయలేరు
- ఈసారి కాంగ్రెస్‌కు యువరాజు వయసు కంటే తక్కువ సీట్లే



బారక్‌పూర్/హుగ్లీ: "నాకు వారసులెవరూ లేరు. దేశ ప్రజలే నా వారసులు. అభివృద్ధి చెందిన భారత్‌ను వారి చేతికి ఇవ్వాలన్నదే నా లక్ష్యం. ప్రజలను లూటీ చేసి, వారసుల కోసం కోటలు కట్టాలన్నదే ప్రతిపక్షాల అసలు లక్ష్యం. విపక్ష కూటమిలో కనిపించే ఉమ్మడి లక్షణం అవినీతి" అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. తాను బతికి ఉన్నంతకాలం పౌరసత్వ సవరణ చట్టాన్ని(సీఏఏ) ఎవరూ రద్దు చేయలేరని ఉద్ఘాటించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గతంలో ఎన్నడూ లేనన్ని తక్కువ సీట్లు వస్తాయని చెప్పారు. కాంగ్రెస్ యువరాజు(రాహుల్ గాంధీ) వయసు కంటే తక్కువ సీట్లతో ఆ పార్టీ సరిపెట్టుకోవాల్సిందేనని అన్నారు. పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ పార్టీ పాలనలో హిందువులు ద్వితీయ శ్రేణి పౌరులుగా మారిపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం బెంగాల్‌లోని బారక్‌పూర్, హుగ్లీ, హౌరా, పుర్సురాలో సార్వత్రిక ఎన్నికల ప్రచార సభల్లో ప్రధానమంత్రి ప్రసంగించారు. బిహార్ రాజధాని పాట్నాలో రోడ్ షోలో పాల్గొన్నారు. బెంగాల్‌లో అధికార తృణమూల్ కాంగ్రెస్ ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తోందని మండిపడ్డారు. ఆ పార్టీ గూండాలు సందేశ్‌ఖాలీలో మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడ్డారని ధ్వజమెత్తారు. అయినప్పటికీ నిందితులను తృణమూల్ కాంగ్రెస్ నాయకత్వం నిస్సిగ్గుగా కాపాడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని, ఆ పార్టీ అరాచకాలను ఎదిరించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మహిళలపై హేయమైన నేరాలకు పాల్పడిన దుర్మార్గులను వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ప్రధాని మోదీ ప్రసంగం ఆయన మాటల్లోనే...

పౌరసత్వం ఇవ్వడానికే సీఏఏ

తృణమూల్ కాంగ్రెస్ పాలనలో బెంగాల్ రాష్ట్రం అవినీతి కేంద్రంగా, బాంబుల తయారీ పరిశ్రమగా మారిపోయింది. చొరబాట్లు విచ్చలవిడిగా జరుగుతున్నాయి. ఇక్కడి స్థానికులు మైనార్టీలుగా మారిపోతున్నారు. ప్రజలను కాపాడాల్సిన ప్రభుత్వం ఓటు బ్యాంకు రాజకీయాలకు దాసోహం అంటోంది. ప్రతి ఇంటికీ మంచినీటి సరఫరా గురించి నేను మాట్లాడితే తృణమూల్ నాయకులు బాంబుల బాష మాట్లాడుతున్నారు. హిందువులను బాగీరథీ నదిలో విసిరేస్తామంటున్నారు. వారికి ఆ అధికారం, ధైర్యం ఎక్కడి నుంచి వచ్చాయి? బెంగాల్‌లో శ్రీరాముడి పేరు పలికే పరిస్థితి లేదు. జనం శ్రీరామనవమి జరుపుకోలేకపోతున్నారు. కాంగ్రెస్ సహా విపక్ష ఇండియా కూటమి పార్టీలు ఓటు జిహాద్ పిలుపులకు మద్దతిస్తున్నాయి. బుజ్జగింపు రాజకీయాలను నమ్ముకుంటున్నాయి. పొరుగు దేశాల్లో మత వివక్షకు గురైన బాధితులకు భారతదేశ పౌరసత్వం కల్పించేందుకు పౌరసత్వ సవరణ చట్టం తీసుకొచ్చాం. ప్రతిపక్షాలు ఓటు బ్యాంకు రాజకీయాలతో ఈ చట్టాన్ని గుడ్డిగా వ్యతిరేకిస్తున్నాయి. చట్టంపై అబద్ధాల రంగు చల్లుతున్నాయి. ఈ చట్టం పౌరసత్వం ఇవ్వడానికే తప్ప లాక్కోవడానికి కాదు.

400కు పై సీట్లు.. నినాదం కాదు, తీర్మానం

లోక్‌సభ ఎన్నికల్లో మూడు దశల పోలింగ్ ముగిసింది. ఓటింగ్ బీజేపీ కూటమి పట్ల సానుకూలంగా జరిగింది. ఈసారి ఎన్నికల్లో మాకు 400కు పైగా సీట్లు వస్తాయనేది నినాదం కాదు. అది ప్రజల తీర్మానం. కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేవు. కేంద్రంలో స్థిరమైన, బలమైన ప్రభుత్వం బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయేతోనే సాధ్యం. ఈ ఎన్నికల్లో ఓటమి తప్పదని గ్రహించిన ప్రతిపక్షాలు పరస్పర విరుద్ధమైన ప్రకటనలు చేస్తున్నాయి' అని మోదీ స్పష్టం చేశారు.

జార్ఖండ్‌లో పేలుడు.. నలుగురు మృతి

మేదినీనగర్: జార్ఖండ్‌లోని పలాము జిల్లాలో జరిగిన పేలుడు ఘటనలో ముగ్గురు బాలలు సహా నలుగురు ప్రాణాలు కోల్పోయారు. ఇద్దరు చిన్నారులకు గాయాలయ్యాయి. పలాము లోక్‌సభ స్థానానికి సోమవారం పోలింగ్ జరగనుండగా చోటుచేసుకున్న ఈ ఘటన సంచలనం రేపింది. బాధితులంతా ఒకే కుటుంబానికి చెందిన వారని స్థానికులు తెలిపారు. మనాటు పోలీస్ స్టేషన్ పరిధిలోని రహియా నౌదిహాలోని ఓ స్క్రాప్ దుకాణంలో ఆదివారం ఈ ప్రమాదం జరిగినట్లు ఎస్పీ రీష్మా తెలిపారు. బాంబు పేలుడుతోపాటు ఇతర కోణాల్లోనూ దర్యాప్తు కొనసాగుతోందని ఆమె వివరించారు.

నిజ్జర్ హత్య కేసులో మరో భారతీయుడి అరెస్ట్

వాషింగ్టన్/ఒట్టావా: ఖలిస్తాన్ వేర్పాటువాది హర్‌దీప్ సింగ్ నిజ్జర్ హత్య కేసులో కెనడా పోలీసులు తాజాగా మరో భారతీయుడిని అరెస్ట్‌చేశారు. బ్రాంప్టన్ సిటీలో నివసించే 22 ఏళ్ల అమన్‌దీప్ సింగ్‌ను హత్య, హత్యకు కుట్ర నేరాల కింద అరెస్ట్‌చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఉదంతంలో గత వారమే ముగ్గురు భారతీయులను అక్కడి పోలీసులు అరెస్ట్‌చేశారు. అమన్‌దీప్‌ను ఒంటారియాలో మే 11న అరెస్ట్‌చేసినట్లు రాయల్ కెనడియన్ పోలీసులు ఆదివారం ప్రకటించారు. బ్రిటిష్ కొలంబియాలో 2023 జూన్ 18వ తేదీన గురునానక్ గురుద్వారా వద్ద 45 ఏళ్ల నిజ్జర్‌ను గుర్తుతెలియని వ్యక్తులు కాల్చి చంపిన విషయం తెల్సిందే. నిజ్జర్‌ను చంపిన ఇద్దరు షూటర్లలో అమన్‌దీప్ ఒకడని గ్లోబల్ న్యూస్ ఒక కథనం వెలువర్చింది.

పవార్ వర్సెస్ పాటిల్

అహ్మద్‌నగర్‌లో ప్రతీకార పోరు ● దిగ్గజాలిద్దరికీ ప్రతిష్టాత్మకమే

బీజేపీ నుంచి పాటిల్ కుమారుడు ● నీలేశ్‌కు టికెటిచ్చిన పవార్

మహారాష్ట్రలోని అహ్మద్‌నగర్ లోక్‌సభ స్థానం 2009 నుంచీ బీజేపీ కంచుకోట. అక్కడ ఎన్సీపీ(ఎస్పీ) అధినేత శరద్ పవార్, రాధాకృష్ణ విఖే-పాటిల్ కుటుంబాల మధ్య ఇక్కడ చిరకాలంగా శత్రుత్వం కొనసాగుతోంది. ఈసారి విఖే పాటిల్ కొడుకు, సిట్టింగ్ ఎంపీ సుజయ్ మహాయుతి కూటమి తరఫున బీజేపీ అభ్యర్థిగా బరిలోకి దిగారు. మాజీ ఎమ్మెల్యే నీలేశ్ లంకేను ఎన్సీపీ(ఎస్పీ) తరఫున పవార్ తొలిసారి లోక్‌సభ బరిలో నిలిపారు. కుమారున్ని ఎలాగైనా గెలిపించుకోవాలని రాధాకృష్ణ, అగాడీ మద్దతుతో లంకేను గట్టెక్కించి పైచేయి సాధించాలని పవార్ పట్టుదలతో ఉన్నారు. అహ్మద్‌నగర్‌లో నేడు పోలింగ్ జరుగుతోంది.

సుజయ్‌కి ఈజీ కాదు

సుజయ్ ముత్తాత విఠల్‌రావు విఖే పాటిల్ దేశంలో తొలి చక్కెర సహకార కర్మాగారం స్థాపించారు. తండ్రి రాధాకృష్ణ ప్రస్తుత ఏక్‌నాథ్ షిండే ప్రభుత్వంలో మంత్రి. 2019లో రాధాకృష్ణ బీజేపీలో చేరారు. అంతకు ముందు రెండు దశాబ్దాలు కాంగ్రెస్‌తో, అంతకుముందు శివసేనలో ఉన్నారు. 1995 నుంచి అహ్మద్‌నగర్ జిల్లాలోని షిర్డీ అసెంబ్లీ స్థానం నుంచి ఎమ్మెల్యేగా ఉన్నారు. రాధాకృష్ణ తండ్రి బాలాసాహెబ్ విఖే పాటిల్ 8 సార్లు ఎంపీగా చేశారు. వాజ్‌పేయి ప్రభుత్వంలో మంత్రిగా ఉన్నారు. సుజయ్ 2019 లోక్‌సభ ఎన్నికల్లో ఎన్సీపీ నేత సంగ్రామ్ జగ్తాప్‌పై భారీ మెజారిటీతో నెగ్గారు. ఎన్సీపీలో చీలిక తర్వాత ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ వర్గంతో కొనసాగుతున్న సంగ్రామ్ జగ్తాప్ ఈసారి సుజయ్ కోసం ప్రచారం చేస్తుండటం విశేషం. అజిత్ నుంచి ప్రధాని మోదీ దాకా అగ్ర నేతలు కూడా భారీ ర్యాలీలు నిర్వహించారు. అయినా ఈసారి సుజయ్ విజయం అంత తేలిక కాదంటున్నారు.


నీలేశ్


సుజయ్

ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పవార్..

నీలేశ్ లంకే 2019 అసెంబ్లీ ఎన్నికల్లో పార్నర్ అసెంబ్లీ స్థానం నుంచి ఎన్సీపీ టికెట్‌పై గెలిచారు. 2023లో పార్టీ చీలిక తర్వాత అజిత్ వర్గంలోకి వెళ్లి తర్వాత శరద్ వర్గం లోకొచ్చారు. జిల్లా రాజకీయాలపై పట్టున్న ఆయన సుజయ్‌కి గట్టి పోటీ ఇస్తున్నారు. ఈ ఎన్నికలను ధనబలం, ప్రజాబలం మధ్య పోరుగా అభివర్ణిస్తున్నారు. కరోనా వేళ ఉచిత చికిత్స ప్రజల మనసు గెలుచుకుంది. సహకార నాయకుడు, కాంగ్రెస్ మాజీ మంత్రి బాలాసాహెబ్ థోరట్ తదితరుల మద్దతు నీలేశ్‌కు కలిసి రానుంది. శరద్ పవార్ కూడా ఇక్కడ గెలుపును ప్రతిష్టాత్మక తీసుకుని సుడిగాలి ప్రచారం చేశారు. నీటి సరఫరా, ఆరోగ్య సంరక్షణ వంటి స్థానిక సమస్యలపైనే నీలేశ్ తన ప్రచారాన్ని కేంద్రీకరించారు. - సాక్షి, నేషనల్ డెస్క్



ఎన్నికల వి'చిత్రం'

వీరి నెత్తిపైన ఉన్నది ఎన్నికల సామగ్రిలో భాగమే.. అయితే, ఇది బహుళార్థకం అన్నమాట! పోలింగ్ స్టేషన్‌కు చేరుకునేదాకా ఇలా ఎండ నుంచి కాపాడే గొడుగులా ఉపయోగపడుతుంది. జార్ఖండ్‌లోని ఖుంటీలో ఆదివారం ఎన్నికల సామగ్రితో వెళ్తున్న అధికారుల తిప్పలివి.

ఎలక్షన్ బీట్

నాలుగో దశ పోలింగ్ నేడే

రాష్ట్రాలు	10
స్థానాలు	96
జనరల్	64
ఎస్టీ	12
ఎస్సీ	20
మొత్తం అభ్యర్థులు	1,717
మొత్తం ఓటర్లు	17.7 కోట్లు
పురుషులు	8.97 కోట్లు
మహిళలు	8.73 కోట్లు

అసెంబ్లీ ఎన్నికలు	
ఆంధ్రప్రదేశ్	175 సీట్లు
ఒడిశా	28 (తొలి విడత)

న్యూఢిల్లీ: లోక్‌సభ ఎన్నికల నాలుగో దశ పోలింగ్‌కు పూర్తిస్థాయి ఏర్పాట్లతో కేంద్ర ఎన్నికల సంఘం సిద్ధమైంది. సోమవారం 10 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల పరిధిలోని 96 లోక్‌సభ నియోజకవర్గాల్లో పోలింగ్ చేపట్టనున్నారు. పశ్చిమబెంగాల్‌లోని ఎనిమిది నియోజకవర్గాల పరిధిలోని సమస్యాత్మక ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన 3,647 పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతను కట్టుదిట్టంచేశారు. ఒక్క బర్ధమాన్ జిల్లాలోని 153 కంపెనీ(ఒక్కో దాంట్లో 100 మంది సిబ్బంది)ల కేంద్ర బలగాలను మొహరించారు.

పోటీలో ప్రముఖులు..

సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేశ్ యాదవ్, కేంద్ర మంత్రులు గిరిరాజ్ సింగ్, నిత్యానంద్ రాయ్, రావ్‌సాహెబ్ ధన్వే, కాంగ్రెస్ నాయకుడు అధీర్ రంజన్ చౌదరి, తృణమూల్ కాంగ్రెస్ ఫైర్‌బ్రాండ్ నాయకురాలు మహువా మొయిత్రా తదితర కీలక నేతలు ఎన్నికల కదనరంగంలో దిగిన స్థానాల్లోనూ ఈరోజే పోలింగ్ జరగనుంది. మాజీ క్రికెటర్, టీఎంసీ నేత యూసుఫ్ పఠాన్, బీజేపీ నాయకురాలు పంకజ ముండే తదితరులూ ఈ దశలోనే తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు.

ఆర్టికల్ 370 రద్దు తర్వాత తొలిసారిగా..

లఖీంపూర్ ఖేరీలో రైతులను వాహనంతో తొక్కించి చంపిన కేసులో నిందితుడి తండ్రి, కేంద్ర మంత్రి అజయ్‌కుమార్ మిశ్రా సైతం ఖేరీ నియోజకవర్గంలో ఈసారి గెలుపు తలుపు తడతారో లేదో ఈ దశలోనే తేలిపోనుంది. అసన్‌సోల్ నుంచి శత్రుఘ్నసిన్హా, బీజేపీ పశ్చిమబెంగాల్ మాజీ చీఫ్ దిలీప్ ఘోష్, టీఎంసీ నేత కీర్తీ ఆజాద్ పోటీచేస్తున్న స్థానాల్లోనూ ఈరోజు పోలింగ్ జరుగుతోంది. 2019లో ఆర్టికల్ 370ని రద్దుచేశాక జమ్మూకశ్మీర్ పరిధిలోని శ్రీనగర్ లోక్‌సభకు తొలిసారిగా ఎన్నికలు జరుగుతున్నాయి. ఇక్కడ 24 మంది బరిలో నిల్చారు. ఈ 96 స్థానాలకుగాను 2019 ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి 40 చోట్ల విజయం సాధించింది.

రాష్ట్రం	సీట్లు
ఆంధ్రప్రదేశ్	25
తెలంగాణ	17
ఉత్తరప్రదేశ్	13
మహారాష్ట్ర	11
మధ్యప్రదేశ్	8
పశ్చిమబెంగాల్	8
బిహార్	5
జార్ఖండ్	4
ఒడిశా	4
జమ్మూకశ్మీర్	1

ఇప్పటికే తొలి మూడు దశల పోలింగ్ పూర్తయింది. తొలి దశలో 66.14 శాతం, రెండో దశలో 66.71 శాతం, మూడో దశలో 65.68 శాతం పోలింగ్ నమోదైంది. 2019తో పోలిస్తే ఈసారి భయంకరమైన ఎండల దెబ్బకు తొలి 3దశల్లో పోలింగ్ తగ్గిందని ఈసీ భావిస్తోంది. దేశంలో పెరిగిన అవినీతి, నిరుద్యోగం, పెచ్చరిల్లిన ధరలు, అంబానీ, అదానీల నుంచి కాంగ్రెస్‌కు టెంపోల నిండా బ్లాక్‌మనీ ఆరోపణలు, దక్షిణభారతదేశ ప్రజలు ఆఫ్రికన్ల పోలికలతో ఉంటారని కాంగ్రెస్ నేత శ్యామ్ పిట్రోడా వ్యాఖ్యలు, మణిశంకర్ అయ్యర్ పాక్ 'అణుబాంబు' మాటలపై బీజేపీ, కాంగ్రెస్ పరస్పర దూషణలు నాలుగోదశ ప్రచారంలో రాజకీయసెగలు పొగలు కక్కాయి. మధ్యప్రదేశ్‌లో ఈరోజు 8 స్థానాలలో పోలింగ్ ముగిస్తే రాష్ట్రంలోని మొత్తం 29 సీట్లకూ ఎన్నికలు పూర్తయినట్లే.

అసెంబ్లీ స్థానాలకూ..

ఆంధ్రప్రదేశ్‌లోని మొత్తం 175 ఎమ్మెల్యే స్థానాలకు, ఒడిశా అసెంబ్లీలోని 147 స్థానాలకుగాను తొలిదశలో 28 స్థానాలకు సోమవారం పోలింగ్ జరుగుతోంది.

మెజారిటీ నిధులు మైనార్టీలకు ఖర్చుపెట్టారు

సోనియా గాంధీపై అమిత్ షా ఆరోపణ

రాయ్‌బరేలీ/ప్రతాప్‌గఢ్: రాయ్‌బరేలీ ఎంపీగా సోనియాగాంధీ 70 శాతానికిపైగా ఎంపీ నిధులను కేవలం మైనారిటీలకే ఖర్చుచేశారని బీజేపీ అగ్రనేత అమిత్ షా ఆరోపించారు. ఉత్తరప్రదేశ్‌లోని ప్రతాప్‌గఢ్ పట్టణంలో ఆదివారం అమిత్ షా బీజేపీ ప్రచారర్యాలీలో స్థానికులనుద్దేశిస్తూ ప్రసంగించారు. "రాయ్‌బరేలీ నియోజకవర్గంలో మీరు గాంధీల కుటుంబాన్ని దశాబ్దాలపాటు గెలిపించారు. అయినా అభివృద్ధి పనులు అంతగా జరగలేదు. అభివృద్ధిపై కాంగ్రెస్‌కు నమ్మకం లేదు. మీ కష్టాలు, కన్నీళ్లు తుడిచేందుకు వాళ్లు మీ దగ్గరకు కూడా రారు. రాయ్‌బరేలీలో బీజేపీని గెలిస్తే మోదీ అభివృద్ధి ప్రయాణంలో రాయ్‌బరేలీని తోడు తీసుకెళ్తాం. ఈసారి యువరాజు(రాహుల్) ఈ స్థానంలో పోటీచేస్తున్నారు. ఎంపీ నిధుల్లో మీకేమైనా దక్కాయా? మీకు అందకపోతే అవి ఎటు పోయినట్లు? అవి కాంగ్రెస్ ఓటుబ్యాంక్‌లో పడ్డాయి. ఇక్కడి ఎంపీ సోనియాగాంధీ 70 శాతానికిపైగా నిధులను మైనారిటీలకే ఖర్చుచేశారు" అని ఆరోపించారు.

తెలంగాణలో రూ.1,500 కూడా ఇవ్వలేదు

"కేంద్రంలో గెలిస్తే పేద మహిళకు ఏటా రూ.1 లక్ష జమచేస్తామని కాంగ్రెస్ ప్రకటించింది. కాంగ్రెస్ ఇటీవలి తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచింది. అక్కడ ప్రతి మహిళకు రూ.15,000 ఇస్తామని ప్రకటించారు. గెలిచి ఇన్ని నెలలైనా అక్కడ రూ.15,000కాదుకదా కనీసం రూ.1,500 కూడా ఇవ్వలేదు. రాయ్‌బరేలీ గాంధీ, నెహ్రూల కుటుంబ సీటు. నిజమేకానీ గెలిచాక సోనియా, ఆమె కుటుంబం ఎన్ని సార్లు రాయ్‌బరేలీలో పర్యటించి మీ బాగోగులు తెల్సుకున్నారు? సోనియాకు ఒంట్లో బాగోలేదు. మరి రాహుల్, ప్రియాంకలకు ఏమైంది?" అని అమిత్ షా ప్రశ్నించారు.

పాక్ అణుబాంబుకు భయపడం

"పాక్ ఆక్రమిత కశ్మీర్ భారత్‌ది కాదా? రాహుల్ బాబా.. పాక్ అణుబాంబుకు భయపడాలనుకుంటే భయపడండి. కానీ మేం భయపడం. పీఓకేను ఎప్పటికైనా తీసుకుంటాం. కశ్మీర్‌లో ఉగ్రవాదం అంతానికి మోదీ ఆర్టికల్ 370ని రద్దుచేస్తే ఈ ఇద్దరు యువరాజులు(రాహుల్, అఖిలేశ్ యాదవ్) మళ్లీ ఆ ఆర్టికల్‌ను తీసుకొస్తారట. ఎన్నికల్లో కూటమి గెలవబోదు. గెలిచినా వారిలో ప్రధాని కాబోయేది ఎవరు?. ఇదే ప్రశ్న మీడియా అడిగితే ఏడాదికి ఒకరు ఉంటారని సమాధానం చెప్పారు. ప్రధాని పదవి పచారీ కొట్టు కాదు తరచూ మార్చడానికి" అని షా ఆగ్రహం వ్యక్తంచేశారు.

సాక్షి
విజయవాడ సిటీ
ఎన్టీఆర్ జిల్లా

సోమవారం । 13 । మే । 2024



జోరు వాన

జిల్లా వ్యాప్తంగా ఆదివారం మధ్యాహ్నం జోరు వాన కురిసింది. ఒకేసారి కారు మబ్బులు కమ్ము కొని వర్షించడంతో రోడ్లు జలమయం అయ్యా యి. వాహనదారులు ఇబ్బందులు పడ్డారు.



'ఓటు' రద్దీ

ఓట్ల పండుగకు పట్టణ ప్రజానీకం కదిలి వెళ్లింది. ఐదేళ్లకొకసారి వచ్చే అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు తరలివెళ్లింది. బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు కిక్కిరిశాయి. -8లో▸

గరిష్టం/కనిష్టం
40/26

	కనిష్టం	గరిష్టం
నందిగామ	28	38.7
జగ్గయ్యపేట	26	40
మచిలీపట్నం	28	34
గుడివాడ	28	38

న్యూస్‌రీల్

నిత్యాన్నదానానికి విరాళం



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): దుర్గమ్మ సన్నిధిలో జరుగుతున్న నిత్యాన్నదానానికి గుడివాడ రాజేంద్రనగర్‌కు చెందిన నల్లమోతు శ్యామలదేవి అమ్మవారిని దర్శించుకునేందుకు ఇంద్రకీలాద్రికి విచ్చేశారు. ఆలయ అధికారులను కలిసి రూ. లక్ష విరాళాన్ని అందజేశారు. అనంతరం దాతలకు ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం కల్పించారు. వేద పండితుల ఆశీర్వచనం అనంతరం దాతలకు ఆలయ అర్చకులు అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలు, శేషవస్త్రాలను అందజేశారు.

కృష్ణాజిల్లా చెస్ జట్ల ఎంపిక



విజయవాడస్పోర్ట్స్: రాష్ట్ర స్థాయి చదరంగం పోటీలకు ప్రాతినిధ్యం వహించే జిల్లా జట్లను ఎంపిక చేసినట్లు కృష్ణాజిల్లా చెస్ అసోసియేషన్ కార్యదర్శి ఎస్.ఎం.ఫణికుమార్ తెలిపారు. పోరంకిలోని గ్రీన్ స్కూల్‌లో ఆదివారం జరిగిన ఎంపిక పోటీల్లో ఓపెన్, సీనియర్ మహిళల, అండర్-7, అండర్-9, అండర్-11, అండర్-13, అండర్-15 కేటగిరిల్లో జట్లను ఎంపిక చేశామన్నారు. మహిళల జట్టు ఈనెల 25, 26 తేదీల్లో సత్యసాయి జిల్లాలో జరిగే రాష్ట్ర పోటీల్లో, ఓపెన్ విభాగం జట్టు ఈ నెల 27, 28 తేదీల్లో ఎన్టీఆర్ జిల్లాలో పోటీల్లో పాల్గొంటుందన్నారు. అదేవిధంగా అండర్-7,9, 11, 13, 15 జట్లు ఈ నెల 31వ తేదీన రాజమండ్రిలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు.

చెస్ టోర్నీకి యశ్వంత్



చిట్టినగర్(విజయవాడ పశ్చిమ): భీమవరంలో జరిగే పిడే రేటింగ్ చెస్ టోర్నీకి చిట్టినగర్ శ్రీగౌతమ్‌కు చెందిన సక్కురి యశ్వంత్ ఎంపికయినట్లు కోచ్ ఎ. రామకృష్ణ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 11వ తేదీ శనివారం భీమవరంలోని శ్రీ కృష్ణదేవరాయ కల్యాణ మండపంలో రాష్ట్ర స్థాయి ర్యాపిడ్ చెస్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు చిట్టినగర్ శ్రీ గౌతమ్‌కు చెందిన 7వ తరగతి విద్యార్థి ఓపెన్ కేటగిరిలో పాల్గొని మంచి ప్రతిభ కనబర్చాడు. దీంతో జూన్ 4వ తేదీ నుంచి 9వ తేదీ వరకు భీమవరంలో జరగనున్న పోటీలకు యశ్వంత్ ఎంపికయ్యారు. పిడే రేటింగ్ చెస్ టోర్నీకి ఎంపికైన యశ్వంత్‌కు స్కూల్ కరస్పాండెంట్ నల్లాని సూర్యారావు ప్రత్యేకంగా అభినందించారు.

ఈ గుర్తింపు కార్డులతో ఓటు వేయండి

చిలకలపూడి(మచిలీపట్నం): సాధారణ ఎన్నికల పోలింగ్ రోజున ఓటర్లు తమ ఓటు వేసుకునేందుకు 13 రకాల గుర్తింపు కార్డులు చూపించి వారి ఓటును వేసుకోవచ్చని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ఈనెల 13వ తేదీన ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఓటరు గుర్తింపు కార్డు గాని ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్ పుస్తకం, డ్రైవింగ్ లైసెన్సు, ఉపాధి హామీ జాబ్ కార్డు, పాన్ కార్డు, ఇండియన్ పాస్‌పోర్ట్, హెల్త్ ఇన్సూరెన్స్ కార్డు, స్మార్ట్ కార్డు, పెన్షన్ కార్డు, ఎంపీ, ఎమ్మెల్యే ఎమ్మెల్సీలకు జారీ చేసిన అధికారిక గుర్తింపు కార్డులు, సామాజిక న్యాయం సాధికారత శాఖ వారిచే జారీచేసిన ప్రత్యేక దివ్యాంగుల గుర్తింపు కార్డులు, ఉద్యోగుల గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకటి చూపించి ఓటు హక్కు వినియోగించుకోవచ్చని కలెక్టర్ వివరించారు.



విజయవాడలోని ఎస్ఎస్ఎం స్కూల్‌లో సామగ్రి సరిచూసుకుంటున్న ఎన్నికల సిబ్బంది

ఓటేద్దాం.. రా

నేడే పోలింగ్ | ఓట్ల పండుగకు సర్వం సిద్ధం



ఐదేళ్ల ప్రజా పాలనలో మీ కుటుంబ చిత్రాన్ని ఒక్కసారి పరికించి చూద్దాం.. కళ్లకు కట్టినట్లు కనిపిస్తున్న సంస్కరణల ఫలాలను గమనిద్దాం.. పేద బిడ్డల ఉజ్వల భవిష్యత్తు కోసం సగర్వంగా నిలబడిన సర్కారు బడిని జ్ఞప్తికి తెచ్చుకుందాం.. అర్హతే ప్రామాణికంగా ఇంటికే అందిన సంక్షేమాన్ని గుర్తుకు తెచ్చుకుందాం.. సకల హంగులతో రూపాంతరం చెందిన ప్రభుత్వాస్పత్రులను జ్ఞాపకంలో ఉంచుకుందాం.. పేదవాడి సొంతింటి కలలకు వచ్చిన రెక్కలను ఎగరనిద్దాం.. ఇక ఆలస్యం వద్దు.. మరింత అందమైన భవితను ఆకాంక్షిస్తూ ఒక్క 'వేలిపోటు'తో మరో చరిత్రను లిఖిద్దాం.

- అన్ని ఏర్పాట్లు చేసిన జిల్లా యంత్రాంగం
- ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 6 వరకు పోలింగ్
- పోలింగ్ కేంద్రాల్లో సెల్‌ఫోన్‌లకు అనుమతి నిరాకరణ
- జిల్లా వ్యాప్తంగా ఓటు హక్కు వినియోగించుకోనున్న 17,04,077 మంది



నీ ఓటు.. నీ ఆస్తి.. అమ్ముకోవద్దు
నీ ఓటు.. నీ ఆత్మ.. వంచించుకోవద్దు
నీ ఓటు.. నీ భవిష్యత్తు.. నాశనం చేసుకోవద్దు

సాక్షి ప్రతినిధి, విజయవాడ: సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ తుది దశకు చేరుకుంది. ఎన్టీఆర్ జిల్లాలో విజయవాడ పార్లమెంట్, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సోమవారం పోలింగ్ జరగనుంది. ఈ ఓట్ల పండుగకు సంబంధించి సర్వం సిద్ధమైంది. ఎన్టీఆర్ జిల్లాలో 17,04,077 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. 1,792 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మాక్ పోలింగ్ సోమవారం ఉదయం 5.30 గంటలకే ప్రారంభం కానుంది. పోలింగ్ ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు సాగనుంది. పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు చేయడంతో పాటు, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు.

పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది..

ఈవీఎంలు, వీవీప్యాట్ యంత్రాలతో సిబ్బంది తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. జిల్లాలో మొత్తం 1792 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. గన్నవరం పార్ట్‌తో కలిసి మొత్తం 1874 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారు. వీటిలో 878 పోలింగ్ స్టేషన్లు క్రిటికల్‌గా గుర్తించారు. మొత్తం 13,402 మంది సిబ్బంది ఎన్నికల విధుల్లో



ఎన్నికల మెటీరియల్ తీసుకొని కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు బయలుదేరిన ఉద్యోగి

పాల్గొంటున్నారు. వీరిలో పీఓలు 2,282(రిజర్వుడుతో కలిపి), ఏపీఓలు 2295 మంది, ఓపీఓలు 8825 మొత్తం కలిపి 13,402 మంది ఎన్నికల విధులు నిర్వర్తిస్తున్నారు.

ఓటర్లు ఇలా..

జిల్లాలో మొత్తం 17,04,077 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. వీరిలో 8,30,499 మంది పురుషులు, 8,73, 427 మంది మహిళలు, ఇతరులు 151 మంది ఉన్నారు. జిల్లాలో మొత్తం యువ ఓటర్లు 43,054 మంది ఈ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ఏడు నియోజకవర్గాల్లోనూ మహిళా ఓటర్లే అధిక సంఖ్యలో ఉన్నా రు. అత్యధికంగా మైలవరం నియోజకవర్గంలోనూ, జగ్గయ్యపేటలో అత్యల్పంగా ఓటర్లు ఉన్నారు.

మొత్తం 113 మంది అభ్యర్థులు

ఎన్నికల బరిలో మొత్తం 113 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. వీరిలో విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల బరిలో ప్రధాన రాజకీయ పార్టీలు, రిజిస్టర్డ్ పార్టీలు, స్వతంత్రులు కలిపి మొత్తం 17 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి 96 మంది అభ్యర్థులు ఎన్నికల్లో తమ భవితవ్యం తేల్చుకోనున్నారు. జిల్లాలో విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో అత్యధికంగా 20 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. నందిగామ నియోజకవర్గంలో అత్యల్పంగా 9 మంది పోటీలో నిలిచారు.

పటిష్ట బందోబస్తు: సీపీ రామకృష్ణ

జిల్లాలో శాంతియుత, స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ పీహెచ్‌డీ రామకృష్ణ తెలిపారు. ఎక్కడ, ఏ సమస్య వచ్చినా ఐదు నిముషాల లోపు స్పాట్‌కు పోలీసులు చేరుకునేలా ప్రణాళిక రచించామన్నారు. ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగించినా.. నిబంధనలు ఉల్లంఘించినా.. ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. జిల్లాలో 144 సెక్షన్ అమలులో ఉందని, మద్యం దుకాణాలు మూసివేసి ఉంటాయన్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో సీఆర్‌పీఎఫ్, సీఐఎస్‌ఎఫ్, నాగాలండ్ స్పెషల్ పోలీస్‌లను వినియోగిస్తున్నామన్నారు. 400 స్ట్రైకింగ్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేశామన్నారు. 5వేల మందికి పైగా పోలీస్ సిబ్బంది, 13 కంపెనీల ఆర్మ్‌డ్ ఫోర్స్,1300 ఎస్ఎస్ఎస్, 100 మంది వలంటీర్ల సేవలు వినియోగిస్తున్నామన్నారు.



సిబ్బందికి సూచనలిస్తున్న సీపీ రామకృష్ణ

సిబ్బందికి పోలింగ్ సామగ్రి అందజేత

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): జిల్లాలో సాధారణ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు అన్నారు. మొత్తం 1,874 కేంద్రాల్లో 13,402 పోలింగ్ అధికారులు, సిబ్బంది ఎన్నికల నిర్వహణకు ఆయా పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సామగ్రితో చేరుకున్నట్లు కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు తెలిపారు. సాధారణ ఎన్నికల నిర్వహణకు సంబంధించి పోలింగ్ అధికారులు, సిబ్బందికి స్థానిక ఇందిరాగాంధీ స్టేడియంలో ఎన్నికల సామగ్రి పంపిణీ చేసే డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని ఆదివారం జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు పర్యవేక్షించారు. సెంట్రల్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌తో కలిసి కలెక్టర్ సిబ్బందికి పోలింగ్ సామగ్రి అందజేశారు. ప్రతి పోలింగ్ ప్రాంతంలో తాగు నీరు, మరుగుదొడ్లు, నీడ, కుర్చీలు, చక్రాల కుర్చీలు, ప్రాథమిక చికిత్స తదితర ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈవీఎంలకు సంబంధించి ఏవైనా సమస్యలు వస్తే 15 నిముషాల సమయంలో సరిదిద్దేందుకు అనువుగా ఏర్పాట్లు చేశామన్నారు.



మోడల్ పోలింగ్ కేంద్రంలో శిక్షణ పొందుతున్న సిబ్బంది

మొత్తం ఓటర్లు : 17,04,077

పురుషులు:	స్త్రీలు :	థర్డ్ జెండర్ :
8,30,499	8,73,427	151
పోలింగ్ కేంద్రాలు :	**క్రిటికల్ పోలింగ్ స్టేషన్లు:**	**పోలింగ్ సిబ్బంది :**
1874	878	13,402

పోలింగ్ శాతం పెరగాలి: కలెక్టర్ ఢిల్లీరావు

ప్రతి ఓటరు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కలెక్టర్ ఢిల్లీరావు కోరారు. అర్బన్‌లో80శాతం, గ్రామీణంలో 90 శాతం పోలింగ్ జరుగుతుందని ఆశిస్తున్నామన్నారు. పోలింగ్ స్టేషన్‌లకు నియోజకవర్గాల వారీగా డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల ద్వారా ఈవీఎంలు, మెటీరియల్ తరలించామన్నారు. 13 వేల మందికి పైగా సిబ్బంది విధుల్లో ఉంటారన్నారు. పోలింగ్ సామగ్రిని తరలించేందుకు 176 సెక్టార్ల పరిధిలో 186 రూట్లను ఏర్పాటు చేశామని, ఇందుకోసం జీపీఎస్ అనుసంధానం చేసి 459 వాహనాలను వినియోగిస్తున్నామన్నారు.



ఐజీఎంసీ స్టేడియంలో ఎన్నికల సిబ్బందికి పోలింగ్ మెటీరియల్ అందజేస్తున్న కలెక్టర్ ఢిల్లీరావు

వేద పండితులను ప్రోత్సహించాలి



వేద విద్యార్థులకు పట్టాలను ప్రదానం చేస్తున్న శ్రీరామచంద్రమూర్తి, రామరావు తదితరులు

విజయవాడ కల్చరల్: వేద పండితులను ప్రోత్సహించాలని నేషనల్ సంస్కృత విశ్వవిద్యాలయం తిరుపతి వీసీ గుళ్లపల్లి శ్రీరామకృష్ణమూర్తి సూచించారు. కృష్ణామండల వేద విద్వత్‌ప్రవర్థక సభ ఆధ్వర్యంలో మూడురోజులుగా నిర్వహిస్తున్న 76వ వార్షిక మహోత్సవాలు, వేద విద్యార్థుల ప్రతిభాపాటవ పరీక్షలు ఆదివారం ముగిశాయి. ముఖ్యఅతిథిగా పాల్గొన్న గుళ్లపల్లి శ్రీరామకృష్ణమూర్తి మాట్లాడుతూ.. వేద సంరక్షకు కృషి చేసిన జగద్గురువుల మార్గం సర్వదా అనుసరణీయమన్నారు. వేద విద్యార్థులు నిరంతరం సాధన చేయాలన్నారు. దుర్గగుడి ఈఓ కె.ఎస్.రామరావు మాట్లాడుతూ.. వేద సారాన్ని సామాన్యులకు అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. దేవదాయ, ధర్మదాయశాఖ ఆధ్వర్యంలో శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానం నిర్వహిస్తున్న వేద పాఠశాలలో త్వరలో అన్ని శాఖలకు ప్రారంభించడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. వేద సభ నిర్వాహకులు మాగంటి గోపాల్ మాట్లాడుతూ.. మూడు తరాలుగా వేద సభల, పరీక్షల నిర్వహణకు సంస్థ కృషి చేస్తున్నట్లు తెలిపారు. వేద పరీక్షలకు 125 మంది విద్యార్థులు హాజరయ్యారు. గార్లపాటి శ్రీ రామశర్మకు ఘనాపాటి, కుర్నేటి సీతారామ శర్మ, కంభం పాటి చంద్రశేఖర శర్మకు క్రమ పట్టాలను ప్రదానం చేశారు. కార్యక్రమాలను విష్ణుభొట్ల సలక్షణ ఘనాపాటి, యజ్ఞ నారాయణ నిర్వహించారు. మాజీ మేయర్ జంధ్యాల శంకర్, కార్యవర్గ సభ్యుడు తుర్లపాటి బైర్రాజు, చెట్లపల్లి మారుతీ ప్రసన్న, మేనేజర్ శర్మ పాల్గొన్నారు. ఆదిశంకర జయంతి సందర్భంగా వేదపండితులను నిర్వాహకులు ఆత్మీయంగా సత్కరించారు.



యువ కెరటం.. హరిత స్వాగతం

సార్వత్రిక ఎన్నికల్లో నూతన ఓటర్లను ప్రోత్సహించేందుకు రెవెన్యూ అధికారులు గ్రీన్ మోడల్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేశారు. ఎన్టీఆర్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఢిల్లీరావు ఆదేశాల మేరకు మండలంలోని జూపూడి గ్రామంలో ఆదివారం 203వ పోలింగ్ కేంద్రాన్ని గ్రీన్ మోడల్ కేంద్రంగా మార్చారు. తొలిసారి ఓటు పొందిన విభిన్న ప్రతిభావంతులు, యువతీ యువకులు, మహిళలు ప్రజాస్వామ్య స్ఫూర్తితో ఓటు హక్కు వినియోగించుకునేందుకు దీనిని ఏర్పాటు చేసినట్లు మండల తహసీల్దార్ రాజు తెలిపారు. పోలింగ్ బూత్‌లో పచ్చదనం ఉట్టిపడేలా అలంకరించారు. మామిడి తోరణాలు, అరటి బోదెలు, పళ్లు, పూలతో నూతన ఓటర్లను ఆకట్టుకునేలా తీర్చిదిద్దారు.

– జూపూడి(ఇబ్రహీంపట్నం)

ఆలోచించండి.. ఆశీర్వదించండి

- మాయ మాటలకు మోసపోకండి
- మంచి చేసిన, చేస్తారనే నమ్మకం ఉన్న నేతనే ఎన్నుకోండి
- ఆకర్షణకు గురయితే.. తర్వాత బాధపడి ఫలితం ఉండదు

లబ్బీపేట(విజయవాడతూర్పు): ఐదేళ్ల సంక్షేమం.. సుపరిపాలన.. అభివృద్ధిని చేసే ప్రభుత్వాన్ని ఎన్నుకునేందుకు ప్రజలకు వచ్చిన సువర్ణావకాశం ఓటు. ప్రలోభాలు, మాయమాటలను నమ్మి.. మోసపూరితమైన నాయకులను ఎన్నుకుంటే అరవై నెలలపాటు పశ్చాత్తాప పడాల్సి ఉంటుంది. రాష్ట్ర విభజన తర్వాత రెండు పర్యాయాలు ఎన్నికలు జరిగాయి. రెండు ప్రభుత్వాలు పనిచేశాయి. ఇందులో ఎవరి ప్రభుత్వం మనకు మంచి చేసిందనే విషయాన్ని ఓటు వేసే ముందు ఒక్క నిమిషం ఆలోచించండి. మీ ప్రాంతంలో జరిగిన అభివృద్ధిని కళ్లారా చూడండి. నాడు-నేడు పరిస్థితులు గ్రహించండి. మీతో పాటు మీ చుట్టుపక్కల వారికి జరిగిన మేలును తెలుసుకోండి. మీ కుటుంబ సభ్యులతో మాట్లాడండి. పేదల ప్రాణాలు కాపాడిన కార్పొరేట్ తరహా వైద్యం.. విజ్ఞానం, ప్రతిభను పెంచిన విద్య.. చదువు ఖర్చుల భారం లేకుండా అందిన ఫీజు రీయింబర్స్‌మెంట్.. గూడు లేని వారికి నెరవేరిన సొంతింటి కల. ఇలా గత ఐదేళ్లలో సుమారు 130కి పైగా పథకాల ద్వారా ఎటువంటి వివక్ష, సిఫార్సులకు తావు లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాలోనే నగదు జమ అయిన విధానాలను జ్ఞప్తికి తెచ్చుకోండి. అంతకుముందు పాలనలో ఆ అధికార పార్టీ నేతలు, జన్మభూమి కమిటీలు, పార్టీ కార్యకర్తలు సిఫార్సు చేసిన వారికే ప్రభుత్వం పథకాలు, సహాయాలు అందేవన్న విషయాన్ని ఓటు వేసే ముందు ఒకసారి గుర్తుకు చేసుకోవాల్సిన అవసరం చాలా ఉంది.

అబద్ధాలు, మోసాలతో కూడిన హామీలు నమ్మొద్దు..

దశాబ్ద కాలంలో జనం అబద్ధాలతో అందల ఎక్కి మోసం చేసిన నాయకుడిని చూసిన జనం.. ఇచ్చిన మాటలను తప్పని, మడమ తిప్పని నేతనూ చూశారు. 'జాబు రావాలంటే బాబు రావాలి.. ఇంటికో ఉద్యోగం ఇస్తాం, రుణమాఫీ లాంటి అనేక పథకాలను గతంలో జనం మెడల్లలోకి ఎక్కించి, వారి ఓట్లతో అధికారంలోకి వచ్చి విస్మరించారు. ప్రజల్లో నమ్మకాలు కోల్పోవడంతో ఇప్పుడు ఎన్నికల వేళ పలువురితో జత కట్టి మళ్లీ మన ముందుకు వచ్చి ఆచరణకు సాధ్యం కానీ హామీలతో ఊదరగొడుతున్నారు. అలాంటి వాటిని నమ్మితే మరోసారి మోసపోక తప్పని పరిస్థితి ఏర్పడుతుంది. గతంలోని అరాచకాలు, దౌర్జన్యాలు, లంచాలు, అవినీతి, అక్రమాల పాలన మరోసారి వద్దనుకుంటున్నారు. మీతో పాటు కృష్ణా జిల్లా భవిష్యత్తుకు బాటలు వేసిన, వేస్తాడనే నమ్మకం ఉన్న నాయకుడికే మీ ఓటుతో ఎన్నుకోవాల్సిన సమయం వచ్చింది.



మూడేళ్ల ఆదాయం.. ఐదేళ్ల సంక్షేమం..

ప్రపంచాన్ని అతలాకుతం చేసిన కరోనా మన రాష్ట్రాన్ని అనేక విధాల దెబ్బతీసింది. రెండేళ్ల ఆరోగ్యం, కుటుంబాలతో పాటు ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అయింది. దీంతో కేవలం మూడేళ్లలో వచ్చిన ఆదాయంతో ఐదేళ్ల పాటు రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం పాలన అంటే సామాన్యమైన విషయం కాదు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి కోసం పాటు పడిన నాయకుడు మళ్లీ వస్తే.. మరోసారి సుపరిపాలన సాధ్యమవుతుంది. ఇందులో భాగంగా ఉమ్మడి జిల్లాలో మెడికల్ కళాశాల ఏర్పాటు చేయడంతో పాటు పోర్టు, హార్బర్, వేల ఇళ్ల నిర్మాణం, అర్బన్ హెల్త్ సెంటర్లు, పార్కులు, స్టేడియాలు, రూపు రేఖలు మారిన ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ ఆస్పత్రులు, సచివాలయాలు, ఆర్‌బీకేలు, విత్తన పరిశోధన, విక్రయ కేంద్రాలు, ఉచిత కార్పొరేట్ వైద్య సేవలు వంటి వాటిని చూసిన జిల్లా ప్రజలతో పాటు వివిధ ప్రాంతాల నుంచి ఓటు వేసేందుకు వచ్చిన ఎన్ఆర్ఐలు, ఇతర రాష్ట్రాల్లో ఉద్యోగులు సైతం 'ఔరా.. మా ప్రాంతంలో ఇంత అభివృద్ధి జరిగిందా?' అని ముక్కున వేలు వేసుకునే పరిస్థితి వచ్చింది. '2019లో నేను ఓటు వేసిన బడేనా ఇది?' అని ఆశ్చర్యానికి గురి చేస్తోంది. ఇలాంటి పురోగతి జరిగిన సమయంలో మనకు వచ్చిన ఓటు అవకాశాన్ని వినియోగించుకునే ముందు ఒకసారి ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

గాంధీజీ కల సాకారం..

గ్రామాలు దేశానికి పట్టుగొమ్మలు. గ్రామ స్వరాజ్యం వస్తేనే సమాజం, దేశం బాగుపడుతుందని జాతిపిత మహాత్మ గాంధీ కలలు కన్నారు. అది దేశంలో ఏ ప్రభుత్వం అమలు చేయలేకపోయినా మన రాష్ట్రంలో మాత్రం సుమారు గత ఐదేళ్లుగా ఇది ఆచరణలో ఉంది. గ్రామ/వార్డు సచివాలయ వ్యవస్థను అమల్లోకి తెచ్చింది. ఎన్నికల ముందు ఇచ్చిన ఈ హామీని అమలు చేస్తూ రెండు నెలల్లోనే సచివాలయాలు ఏర్పాటు చేసింది. వేల సంఖ్యలో రెగ్యులర్ ఉద్యోగాలు భర్తీ చేసింది. ప్రతి 50 కుటుంబాలకు ఒక వలంటీర్ ప్రభుత్వ సేవలు ఇంటి వద్దకే వెళ్లి అందిస్తున్నారు. అంతేకా ఎన్టీఆర్ జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసింది. బెంజి సర్కిల్ రెండో ఫ్లై ఓవర్‌ను కేవలం ఏడాదిలోనే పూర్తి చేసి రికార్డు సృష్టించింది.



నందిగామ మండలంలోని మాగల్లు సచివాలయం

క్లుప్తంగా

బాబా ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి



కొండపల్లి(ఇబ్రహీంపట్నం): హజరత్ సయ్యద్ షాబూఖారీ బాబా ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం వైఎస్సార్ సీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాస్ అన్నారు. కొండపల్లిలో ప్రసిద్ధిగాంచిన షాబూఖారీ దర్గాను ఎమ్మెల్సీ రుహుల్లాతో కలసి ఆదివారం సందర్శించారు. దర్గా పీఠాధిపతి మహ్మద్ అల్తాఫ్ రజా వారికి సాదర స్వాగతం పలికారు. ఇస్లాం సంప్రదాయబద్ధంగా ఇద్దరినీ సత్కరించారు. అనంతరం వారు బాబాకు చాదర్ సమర్పించి దర్శించుకున్నారు. అల్తాఫ్ రజా ప్రత్యేక ప్రార్థన జరిపారు. బాబా చల్లని దీవెనలు వెలంపల్లి, రుహుల్లాపై ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పలువురు ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

దుర్గమ్మ సేవలో విరూపాక్ష పీఠాధిపతి



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మను గుంటూరులోని శ్రీ శృంగేరీ శ్రీ విరూపాక్ష శ్రీపీఠానికి చెందిన జగద్గురు గంబీరానంద భారతీ మహాస్వామి ఆదివారం దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనానికి విచ్చేసిన స్వామీజీకి ఆలయ ఈఓ కె.ఎస్.రామరావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం గంబీరానంద భారతీ మహాస్వామి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయించారు. ఆలయ ప్రాంగణంలోని జగద్గురు ఆది శంకరాచార్యుల జయంతి నిర్వహిస్తున్న వేదిక వద్ద స్వామిజీకి యతీశ్వర పూజ, పాద పూజ నిర్వహించి దేవస్థానం తరఫున నూతన వస్త్రాలు, పండ్లను ఈఓ దంపతులు సమర్పించారు. అనంతరం స్వామిజీ భక్తులకు అనుగ్రహ భాషణ చేశారు. వేద పండితులు స్వామిజీకి వేదస్వస్తి పలికారు.






ఓటు రద్దీ

విజయవాడ రైల్వే స్టేషన్, బస్‌స్టేషన్ ప్రయాణికులతో పోటెత్తాయి. ఓటు వేసేందుకు స్వగ్రామాలకు బయలుదేరిన వారితో కిటకిటలాడాయి. ప్లాట్‌ఫారాలు అన్నీ రద్దీగా మారాయి. రైళ్లు, బస్సులు కిక్కిరిసి ప్రయాణించాయి.

– సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ

కార్మిక వాడలో విద్యుత్ కాంతులు

- ఐదేళ్లలో నాలుగు ఇండోర్ విద్యుత్ సబ్‌స్టేషన్ల నిర్మాణం
- పలు ప్రాంతాల్లో 11 కేవీ ట్రాన్స్‌ఫార్మర్లు 5 ఏర్పాటు
- అందుబాటులోకి 21 రింగ్ మెయిన్ యూనిట్ సేవలు
- అవసరమైన చోట కొత్తగా 100 విద్యుత్ స్తంభాల ఏర్పాటు



ఆటోనగర్‌లో కొత్తగా విద్యుత్ స్తంభాలు వేస్తున్న సిబ్బంది



పిల్లర్లతో ట్రాన్స్‌ఫార్మర్ ఎత్తుపెంచిన దృశ్యం

ఆటోనగర్(విజయవాడ తూర్పు): విజయవాడ ఆటోనగర్‌లో విద్యుత్ కాంతులు వెదజల్లుతున్నాయి. గతం కన్నా విద్యుత్ సేవల మెరుగుదలకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇచ్చింది. ఇందు కోసం రూ.33 కోట్లకు పైగా ఖర్చుచేసింది. ఆటంకాలు లేకుండా నిరంతర విద్యుత్ సరఫరాకు శ్రీకారం చుట్టింది. విద్యుత్ సమస్యలను గుర్తించడం, తీగలను మార్చడం, అవసరమైన చోట కొత్తగా విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయడంతోపాటు 11 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు వంటి పనులను శరవేగంగా చేసింది. ఒక ఏరియాలో విద్యుత్ పోతే.. పక్క ఏరియా నుంచి విద్యుత్ సరఫరా చేసేలా రింగ్ మెయిన్‌లు యూనిట్ బాక్స్‌లను ఏర్పాటు చేసింది. అంతే కాకుండా అవసరమైన చోట పరిశ్రమల కోసం 11 కేవీ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేసింది. కొత్తగా 100 విద్యుత్‌స్తంభాలను ఏర్పాటుచేసింది. మారుతీ కో–ఆపరేటివ్ కాలనీ, అయ్యప్పకాలనీ, కనకదుర్గనగర్, కొత్త ఆటోనగర్ (కానూరు)లో ఇండోర్ విద్యుత్ సబ్‌స్టేషన్లు నిర్మించింది. వీటన్నింటినీ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించడం గమనార్హం. గత ఐదు సంవత్సరాల కాలంలో విద్యుత్ సరఫరాలో ఎక్కడా అంతరాయం లేకుండా పరిశ్రమలకు నిరంతరాయంగా విద్యుత్ అందిస్తోంది. ప్రతి నెలా సబ్ స్టేషన్లకు మరమ్మతులు చేయిస్తోంది.

పనులు జరిగింది ఇలా..

పరిశ్రమలు, వివిధ షెడ్డులతో కలిపి జవహర్ ఆటోనగర్‌లో మొత్తం నాలుగు వేల విద్యుత్ సర్వీసులు ఉన్నాయి. గడచిన ఐదేళ్లలో నాలుగు ఇండోర్ సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేశారు. ఒక్కొక్క దానికి రూ.5 కోట్ల చొప్పున మొత్తం రూ.20 కోట్లు ఖర్చుచేశారు. రూ.3 కోట్లతో వంద విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేశారు. రూ.2.5 కోట్లతో 21 రింగ్ మెయిన్ యూనిట్లు (ఆర్ఎంయూ) ఏర్పాటు చేశారు. రూ.3 కోట్లతో 11 కేవీ ట్రాన్స్‌ఫార్మర్లు 50 ఏర్పాటు చేయడంతోపాటు పల్లంగా ఉన్న సబ్ స్టేషన్లను మెరక చేశారు.

కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్



కృష్ణా విశ్వవిద్యాలయం వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న కృష్ణా జిల్లా కలెక్టర్ బాలాజీ

కోనేరుసెంటర్(మచిలీపట్నం): జిల్లాలో సోమవారం జరగనున్న సార్వత్రిక ఎన్నికలను పురస్కరించుకుని కృష్ణా విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డి.కె.బాలాజీ, మచిలీపట్నం పార్లమెంటు సాధారణ ఎన్నికల పరిశీలకుడు జాన్ కింగ్స్ లేతో కలిసి ఆదివారం పరిశీలించారు. నియోజకవర్గాల వారీగా ఏర్పాటు చేస్తున్న రిసెప్షన్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌లతో పాటు పార్కింగ్ ప్రదేశాలను కలెక్టర్ తనిఖీచేశారు. పోలింగ్ పూర్తయ్యాక ఈవీఎంలను కృష్ణా విశ్వవిద్యాలయంలో నియోజకవర్గాలకు కేటాయించిన స్ట్రాంగ్ రూములలో భద్రపరిచేందుకు ఏర్పాటు చేస్తున్న రిసెప్షన్ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. వాతావరణ కేంద్రం నుంచి వర్ష సూచన ఉన్నందున పోలింగ్ కేంద్రాల వద్ద వాటర్ ప్రూఫ్ షామియానాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. స్ట్రాంగ్ రూములకు ఈవీఎంలు తరలించేందుకు అసెంబ్లీల వారీగా ఏర్పాటు చేస్తున్న మార్గాలకు అవసరమైన బారికేడింగ్ పనులను పరిశీలించిన కలెక్టర్ సిబ్బందికి పలు అంశాలపై దిశా నిర్దేశం చేశారు. ప్రతి సెగ్మెంట్‌కు సంబంధించి పార్లమెంట్, అసెంబ్లీ ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూముల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి వాటికి అనుసంధానించిన టీవీలను వీక్షించారు. ఎన్నికల పరిశీలకులు కూడా వీక్షించేందుకు ఏర్పాట్లు చేయాలని, అభ్యర్థులు, వారి ప్రతినిధులు పరిశీలించేందుకు డిస్ ప్లే రూముల్లో ఏర్పాటుచేసిన టీవీలు కలెక్టర్ పరిశీలించారు. పార్కింగ్ స్థలాల్లో వర్షం కారణంగా ఇబ్బందులు ఏర్పడకుండా క్వారీ డస్ట్‌తో చేపట్టిన పనులను పరిశీలించారు. కృష్ణా విశ్వవిద్యాలయం ఆవరణ, పార్కింగ్ స్థలాలు, రిసెప్షన్ కేంద్రాల్లో లైటింగ్ ఏర్పాటు చేయాలని సిబ్బందికి సూచించారు. నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది తిరిగి వారి ఇళ్లకు వెళ్లేందుకు తాత్కాలిక బస్టాండ్ ఏర్పాటు చేసి, ఆయా రూట్లలో బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో కె.చంద్రశేఖరరావు, ఏడీ సర్వే మనిషా త్రిపాఠి, పంచాయతీరాజ్ ఎస్ఈ విజయకుమారి, మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, ఆర్ అండ్‌బీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అలరించిన ఆంధ్రనాట్య ప్రదర్శన



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ధర్మపథంలో భాగంగా ఆదివారం ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ సన్నిధిలో ప్రదర్శించిన ఆంధ్రనాట్య ప్రదర్శన, చిన్నారులు ప్రదర్శించిన ఆది శంకరాచార్యుల రూపకాలు భక్తులను అలరించాయి. అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని ధర్మపథం వేదికపై విజయవాడకు చెందిన శ్రీనటరాజ నృత్యాలయం నాట్యాచార్యుడు రాయన శ్రీనివాసరావు శిష్య బృందం పలు కీర్తనలకు నృత్యం చేసింది. అమ్మవారిని దర్శించుకున్న భక్తులు నృత్య ప్రదర్శనను ఆసక్తిగా తిలకించారు. మరో వైపు జగద్గురు ఆదిశంకరాచార్య జయంతిని పురస్కరించుకుని పలువురు చిన్నారులు ఆదిశంకరాచార్య రూపకాలను ప్రదర్శించారు. పలువురు భక్తులు ఆది శంకరాచార్య రూపంలో ఉన్న చిన్నారులతో ఫొటోలు, సెల్ఫీలు దిగేందుకు ఆసక్తిచూపారు. అనంతరం చిన్నారులు ఆదిశంకరాచార్యుల నగరోత్సవ సేవలో పాల్గొన్నారు. ఆది శంకరాచార్య రూపకంలో ఉన్న చిన్నారులను ఆలయ ఈఓ కె.ఎస్.రామరావు అభినందించారు. నగరోత్సవ సేవలో చిన్నారులు ప్రత్యేక ఆకర్షణగా కనిపించారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని వృద్ధుడి మృతి

కృష్ణలంక(విజయవాడతూర్పు): ఆర్టీసీ బస్సు ఢీకొని ఓ వృద్ధుడు మృతి చెందిన ఘటన కృష్ణలంక పోలీస్ స్టేషన్ పరిధిలోని బస్టాండ్‌లో శనివారం జరిగింది. పోలీసుల కథనం మేరకు.. ఉంగుటూరు మండలం నందమూరు గ్రామంలో శింగవరపు ప్రసన్నరావు (69) కుటుంబంతో కలిసి నివసిస్తున్నాడు. ఆయనకు భార్య కమలకుమారి, ముగ్గురు సంతానం. నగరంలోని హనుమాన్‌పేటలోని ఓ చెప్పుల షాపులో పనిచేస్తున్నాడు. రోజూ ఉదయం ఇంటి నుంచి షాపునకు వచ్చి రాత్రికి తిరిగి ఇంటికి వెళ్తాడు. ఈ క్రమంలో శనివారం ఉదయం షాపునకు వచ్చి విధులు ముగించుకుని తిరిగి ఇంటికి వెళ్లేందుకు రాత్రి 9.30 గంటల సమయంలో బస్టాండ్‌లోని 45వ ప్లాట్ ఫాం వద్దకు చేరుకుని బస్సు ఎక్కి మెట్లు మీద నిలబడ్డాడు. ఆ బస్సు బయలుదేరేందుకు వెనక్కు వెళ్తున్న సమయంలో పక్కనే ఉన్న మరో బస్సుకు తగిలి ప్రసన్నరావు రెండు బస్సుల మధ్య ఇరుక్కుపోయి తీవ్రంగా గాయపడ్డాడు. ఆర్టీసీ సిబ్బంది వెంటనే అతడిని అంబులెన్స్‌లో ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి అర్ధరాత్రి 1.30 గంటల సమయంలో మృతిచెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని పోలీసులు తెలిపారు.

ఘనంగా ఆదిశంకరాచార్య జయంతి



ఆదిశంకరాచార్యులు విగ్రహానికి అభిషేకం చేస్తున్న అర్చకుడు


ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): శ్రీదుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం కొలువైన ఇంద్రకీలాద్రిపై జగద్గురు శ్రీ ఆది శంకరాచార్య జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. అమ్మ వారి ఆలయ ప్రాంగణంలోని చిన్న గాలిగోపురం ఆవరణలో ఉన్న లక్ష్మీగణపతి స్వామి వారి మందిరం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. తొలుత ఆలయ అర్చకులు ఆది శంకరాచార్య విగ్రహానికి పంచామృతాలతో అభిషేకాలు, శంకర పూజ, యతి వందనం జరిపించారు. పూజా కార్యక్రమాల్లో ఆలయ ఈఓ కె.ఎస్. రామరావు పాల్గొన్నారు. ఆలయ స్థానాచార్య శివప్రసాద్ శర్మ పర్యవేక్షణలో వైదిక కమిటీ సభ్యులు యజ్ఞనారాయణమూర్తి, కోట ప్రసాద్, శంకర శాండిల్య, రంగావజ్జుల శ్రీనివాసశాస్త్రి పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. చింతలపాటి ఆంజనేయ ఘనా పాటి, పురాణ పండిత్ చింతలపాటి వెంకటేశ్వర శర్మలు ఆది శంకరాచార్యుల వైశిష్ట్యం గురించి భక్తులకు వివరించారు. సాయంత్రం నగరోత్సవాన్ని నిర్వహించగా, మహా మండపం నుంచి ఊరేగింపు ప్రారంభమైంది. మహా మండపం నుంచి కనకదుర్గనగర్, రథం సెంటర్, కెనాల్‌రోడ్డు, వినాయకుడి గుడి, రథం సెంటర్, ఘాట్‌రోడ్డు మీదగా అమ్మవారి ఆలయానికి చేరింది. నగరోత్సవంలో ఆలయ అధికారులు, భక్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

15 నుంచి హజ్ యాత్రికులకు శిక్షణ

ఆటోనగర్(విజయవాడతూర్పు): హజ్ యాత్రికులకు ఈ నెల 15వ తేదీ నుంచి శిక్షణ కార్యక్రమం కొనసాగుతుందని చీఫ్ కజి ఇమారత్ షరియా ముఫ్తీ సయ్యద్ అబ్దుర్ రహీమ్ కస్మీ ఆదివారం తెలిపారు. ఆటోనగర్‌లోని మస్జిద్ – ఏ – హలీమా ఇమారత్‌లో ప్రతి ఆదివారం ఉదయం పది నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని హజ్ యాత్రికులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

అమరావతి అభివృద్ధిపై బాబు పాతపాటే

- విజయవాడ, గుంటూరుకు మొండిచేయి చూపేందుకా?
- రెండు నగరాల పరిసర ప్రాంతాలకు మొండిచెయ్యేనా
- 29 గ్రామాల్లో రియల్ వ్యాపారానికి ప్రణాళికే కదా
- గ్రీన్‌జోన్ పేరిట ఆనాడు టీడీపీ చేసింది అదేగా
- భవన నిర్మాణాలకు అనుమతులూ ఇవ్వలేదు
- ఆ అయిదేళ్లు నష్టపోయామని వాపోయిన నగరవాసులు
- అందుకే గుంటూరు, కృష్ణా జిల్లాల్లో టీడీపీకి దారుణ ఫలితాలు
- మళ్లీ మోసానికి తెరతీసిన చంద్రబాబు



సాక్షి ప్రత్యేక ప్రతినిధి: అమరావతి రాజధాని అభివృద్ధి పేరిట కృష్ణా, గుంటూరు జిల్లాల ప్రజలను మరోసారి మోసగించడానికి తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు తెరతీశారు. ముఖ్యంగా విజయవాడ, గుంటూరు నగరాలతో పాటు పరిసర ప్రాంతాల వారిని మోసపు మాటలతో మభ్యపెట్టే ప్రయత్నాలు ఆరంభించారు. గత సాధారణ, కార్పొరేషన్, మునిసిపల్ ఎన్నికల్లో రెండు నగరాలు, వాటికి చుట్టుపక్కల ఉన్న నియోజకవర్గాల ఓటర్లు తెలుగుదేశంకు గట్టిగా బుద్ధి చెప్పినా ఒక వేళ తమ కూటమి గెలుపొందితే అమరావతిని అభివృద్ధి చేస్తానంటూ మళ్లీ పాతపాటే పాడుతున్నారు. 2014–2019 మధ్య కాలంలో ప్రపంచం మెచ్చే రాజధానిగా అమరావతిని తీర్చిదిద్దుతానంటూ ఓవైపు భ్రమలు కల్పిస్తూ మరోవైపు గ్రీన్‌జోన్ పేరిట విజయవాడ, గుంటూరు నగరాలతో పాటు పరిసర నియోజకవర్గాల ప్రగతిని దారుణంగా దెబ్బతీశారు. గ్రీన్ జోన్ తమకు శాపంగా మారిందని అప్పట్లో మాజీ మంత్రి, సీనియర్ రైతు నాయకుడు వడ్డే శోభనాద్రీశ్వరరావు తదితరులు వేదికలపై నుంచి ఎలుగెత్తి చాటిన సందర్భాలు ఉన్నాయి.

వ్యాపార ఎత్తుగడలో భాగమే గ్రీన్‌జోన్

రియల్ వ్యాపార ఎత్తుగడలో భాగంగా రాజధాని ప్రాంతంగా ఎంపిక చేసిన 29 గ్రామాల్లో చంద్రబాబు, తన కోటరీ రియల్ వ్యాపారం పెంచుకోవడానికి వీలుగా ఆనాటి ఏపీసీఆర్‌డీఏ పరిధిలో వ్యవసాయ పరిరక్షణ పేరిట గ్రీన్‌జోన్ ఏర్పాటు చేశారు. గుంటూరు, తెనాలి, సత్తెనపల్లి, గుడివాడ, నందిగామ, జగ్గయ్యపేట, నూజివీడు, గన్నవరం నియోజకవర్గాల పరిధిలోని 5,440 చదరపు కిలోమీటర్ల మేర ఈ జోన్ ఏర్పాటైంది. గ్రీన్ జోన్ పరిధిలోని భూముల్లో భవన నిర్మాణాలకు అనుమతి ఉండదు. ఈ జోన్ పరిధిలో అనుమతించిన వాటిని మాత్రమే అభివృద్ధి చేయాల్సి ఉంటుందనే షరతు ఉండేది. క్యాపిటల్ జోన్ పరిధిలో ఉన్న భూములు విక్రయించాలన్నా, కొనుగోలు చేయాలన్నా స్థానిక తహసీల్దార్, సబ్ రిజిస్ట్రార్ల నుంచి నిరభ్యంతర ధృవీకరణ పత్రం (నో అబ్జక్షన్ సర్టిఫికెట్– ఎన్‌ఓసీ) కచ్చితంగా పొందాలి. ఈ నిబంధన తమను ఇబ్బందులకు గురిచేయడానికేనని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు కూడా.

గ్రీన్‌జోన్ వల్ల తగ్గిన స్థిరాస్తి వ్యాపారం

5,440 చదరపు కిలోమీటర్ల పరిధిలో గ్రీన్ జోన్ ఏర్పాటుతో ఆ పరిధిలోని ప్రాంతాల్లో స్థిరాస్తి వ్యాపారం బాగా పడిపోయింది. నగర, పట్టణ, నివాస ప్రాంతాల్లో క్రయవిక్రయాలు సాగక యజమానులు ఇబ్బందులు పడ్డారు. తమ అత్యవసర పనులకు కూడా భూములను విక్రయించుకోలేని దుస్థితి భూయజమానులకు ఏర్పడింది. దీనిపై పలు రకాల ఆందోళనలు జరిగాయి. 1700కు పైగా అభ్యంతరాలు ఏపీ సీఆర్‌డీఏకి అప్పట్లో అందాయి. గ్రీన్ జోన్‌ను రద్దు చేయాలనే వినతులు వచ్చాయి. అగ్రికల్చర్ జోన్ 1,2,3ల నుంచి తమ పరిధిలోని ప్రాంతాలను తప్పించాలని స్థానిక ప్రజాప్రతినిధులు భూయజమానులకు మద్దతుగా పలుసార్లు ఉన్నతాధికారులకు సూచించారు. తమ రాజకీయ ప్రయోజనాలకు, పార్టీకి దీర్ఘకాలిక నష్టం వాటిల్లుతుందని తెలుగుదేశం పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు వాపోయారు కూడా. దీనిపై రైతుల సందేహాలను తీర్చుతామంటూ గుంటూరు, కృష్ణా జిల్లాల్లో అవగాహనా కార్యక్రమాలను అధికారులు నిర్వహించారు. గ్రీన్ జోన్, అగ్రికల్చర్ జోన్‌ల మధ్య వ్యత్యాసం ఉందని, క్రమంగా అభివృద్ధి జరుగుతుందని రైతులకు ఒప్పించడానికి అధికారులు చేసిన ప్రయత్నాలు సఫలం కాలేదు.

జగన్ సర్కారులో రద్దు

రాజధాని అమరావతి పరిధిలో ఉన్న గ్రీన్ జోన్‌ను జగన్ సర్కార్ రద్దుచేసింది. ఈ నిర్ణయం వల్ల నివాస ప్రాంతాలకు 500 మీటర్లు దాటి కూడా అనుమతులు ఇవ్వడానికి సీఆర్‌డీఏకి అనుమతి లభించింది. ఈ నిర్ణయం వల్ల రాజధాని అమరావతిలో భూముల ధరలు బాగా పడిపోతాయని చంద్రబాబు, ఆయన బృందం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఒకవేళ తాను అధికారంలోకి వస్తే అమరావతిని అభివృద్ధి చేస్తానని చంద్రబాబు వల్లెవేస్తున్నారు. గ్రీన్‌జోన్ కష్టాలు ఇంకా తొలగలేదని రైతులు అక్కడక్కడా వాపోతుండటం పరిశీలనాంశం. మళ్లీ రాజధాని అమరావతిని బూచిగా చూపించి ప్రజలను మోసం చేసేందుకు చంద్రబాబు ప్రయత్నిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ ఎన్నికల్లో బాబుకు ఓటర్లు తమ ఓటుతో బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారు.

తమ భూముల ధరలు పెంచుకునేందుకే

తాడికొండ, పాత అమరావతి, పరిసర గ్రామాల్లో భూముల ధరలు తగ్గేలా, ప్రతిపాదిత రాజధాని గ్రామాల్లో భూముల ధరలు పెంచుకునేందుకు తమ ప్రాంతాలను గ్రీన్‌జోన్ పరిధిలోని తీసుకువచ్చారని రైతులు తీవ్రమైన ఆరోపణలు చేశారు. చంద్రబాబు మోసపు ఎత్తుగడలను గుర్తించినందునే రాజధాని పరిధిలోకి వచ్చే తాడికొండ నియోజకవర్గంలోని ఓటర్లు సైతం వైఎస్సార్ సీపీకి మద్దతుగా నిలిచారు. గుంటూరు, విజయవాడతో పాటు కృష్ణా, గుంటూరు జిల్లాల్లోని మెజారిటీ స్థానాలు వైఎస్సార్ సీపీకి దక్కాయి. గుంటూరు, విజయవాడ కార్పొరేషన్ల ఎన్నికల్లోనూ టీడీపీ మట్టికరిచింది.

క్లుప్తంగా

ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోండి

లబ్బీపేట(విజయవాడతూర్పు): భారత రాజ్యాంగం ద్వారా ప్రజలందరికీ సమాన ఓటు హక్కు కల్పించి, ప్రభుత్వాలను ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నుకునే అవకాశం కల్పించారని, అందులో ప్రతి ఒక్కరూ భాగస్వాములైన ఓటు హక్కును వినియోగించుకోవాలని వాణిజ్య పన్నులశాఖ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి వట్టిపల్లి రామస్వామి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అన్ని వర్గాలకు సమానంగా ఓటు హక్కు కల్పించారని, దానిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మన దేశాన్ని, రాష్ట్రాలను ప్రగతి పథంలో పరుగులెత్తించే, ప్రజాస్వామ్య విలువలు గల ప్రభుత్వాలను ఎన్నుకునే అవకాశం ఓటు ద్వారా మనకు కల్పించారన్నారు. ఓటు అనే ఆయుధం ద్వారా ప్రజలందరికీ ముఖ్యంగా కార్మికులు, కర్షకులు, ఉద్యోగులు, వ్యాపారులు, మేధావులు, విద్యార్థులు, యువత, అన్ని కులాలు, అన్ని మతాల వారు, అన్ని వర్గాల వారు తలెత్తుకుని జీవించే విధంగా ఉండే ప్రభుత్వాలను ఎన్నుకుందామని పేర్కొన్నారు. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం కాపాడే మంచి ప్రభుత్వాలను మనమే ఏర్పాటు చేసుకుందామని ఆ ప్రకటనలో పిలుపునిచ్చారు.

ప్రజాస్వామ్యంలో ఓటు కీలకం

కృష్ణలంక(విజయవాడతూర్పు): ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు ఎంతో కీలకమైందని, ప్రతి ఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకొని మంచి ప్రజా నాయకులను ఎన్నుకొని రాష్ట్ర, దేశాభివృద్ధికి పాటుపడాలని జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు దేరంగుల ఉదయ కిరణ్ ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఓటు హక్కు ఎంతో గొప్ప ఆయుధమని, దాని విలువ ఎనలేనిదన్నారు. కుల, మత, ప్రాంత, లింగ, జాతి, భాష అనే భేదం లేకుండా దేశంలో నివసించే 18 సంవత్సరాలు నిండిన పౌరులందరికీ భారత రాజ్యాంగం ఓటు హక్కు కల్పించిందన్నారు. ఓటు అనే రెండక్షరాలు దేశ చరిత్రనే మార్చేస్తుందన్నారు. కొంతమంది దాని విలువ తెలియక వినియోగించుకోవడం లేదన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలి, సమాజం పురోగతి సాధించాలి, మనం బాగుపడాలి అనే తాపత్రయం ఉండడమే కాదు ఓటూ ముఖ్యమేనన్నారు. అందుకే ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యాన్ని గుర్తించి ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని పేర్కొన్నారు. సోమవారం నిర్వహించే సాధారణ ఎన్నికల్లో నిత్యం రాష్ట్ర సంక్షేమాభివృద్ధిని కాంక్షించే రాజకీయ పార్టీ తరపున పోటీ చేస్తున్న ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.

తూర్పులో పోలింగ్‌కు సర్వం సిద్ధం

- నియోజకవర్గంలో 53 పోలింగ్ కేంద్రాలు
- 298 బూత్‌లలో పోలింగ్ నిర్వహణ
- మొత్తం ఓటర్లు 2,70, 624 మంది
- ఎన్‌ఎస్‌ఎం స్కూల్ నుంచి పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్లిన సిబ్బంది


విజయవాడ పటమటలోని ఎన్‌ఎస్‌ఎం స్కూల్లో తూర్పు నియోజకవర్గానికి చెందిన పోలింగ్ సిబ్బంది

లబ్బీపేట(విజయవాడతూర్పు): సాధారణ ఎన్నికలు 2024 పోలింగ్‌కు అధికారులు సర్వం సిద్ధం చేశారు. తూర్పు నియోజకవర్గంలో 2,70,624 మంది ఓటర్లు ఉండగా, 53 పోలింగ్ కేంద్రాలు, 298 బూత్‌లలో సోమవారం పోలింగ్ జరగనుంది. తూర్పు నియోజకవర్గంలో ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది అంతా ఆదివారం పటమటలోని ఎన్‌ఎస్‌ఎం స్కూల్‌కు చేరుకున్నారు. అక్కడి నుంచి ఎన్నికల సంఘం ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సుల్లో పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సామగ్రితో సిబ్బంది తరలివెళ్లారు. పోలింగ్ కేంద్రం ప్రిసైడింగ్ అధికారులకు ఈవీఎంలు, వీవీపాట్‌లతో పాటు, పోలింగ్‌కు అవసరమైన సామగ్రిని అందజేశారు.

ఎన్నికల విధుల్లో 1788 మంది సిబ్బంది..

తూర్పు నియోజకవర్గంలో 298 బూత్‌లు ఉండగా, ఆయా బూత్‌లలో ఎన్నికల నిర్వాహణకు 1788 మంది సిబ్బంది విధులు నిర్వర్తించనున్నారు. ప్రతి బూత్‌లో ఆరుగురు సిబ్బంది విధులు నిర్వహిస్తారు. ప్రతిబూత్‌లో ప్రిసైడింగ్ అధికారి ఒకరు, ఏపీఓ ఒకరు, నలుగురు ఓపీఓలు ఉంటారు. ఇలా 298 మంది పీఓలు, 298 మంది ఏపీఓలు, 1192 మంది ఓపీఓలు విధులు నిర్వహిస్తున్నారు. నియోజకవర్గంలో ఎన్నికలు సక్రమంగా నిర్వహించేందుకు జిల్లా ఎన్నికల అధికారులు ఇప్పటికే అన్ని చర్యలు తీసుకున్నారు.

ఎక్కువ బూత్‌లు ఉన్న కేంద్రాలివే..

నియోజకవర్గంలో 2,70,624 మంది ఓటర్లు ఉండగా, వారిలో పురుషులు 1,32, 441 మంది, స్త్రీలు 1,38,160 మంది, ఇతరులు 23 మంది ఉన్నారు. వారంతా ఓటు హక్కు వినియోగించుకునేందుకు 298 బూత్‌లు, 53 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. తూర్పు నియోజకవర్గంలో అత్యధికంగా 17వ పోలింగ్ బూత్ కృష్ణలంకలోని ఏపీఎస్ఆర్ఎం స్కూల్‌లో ఏర్పాటు చేయగా, ఆ తర్వాత పటమటలోని ఎన్‌ఎస్‌ఎం స్కూల్‌లో 15 పోలింగ్ బూత్, పటమటలంకలోని కొమ్మా సీతారామయ్య బాలికల జిల్లా పరిషత్ స్కూల్‌లో 14 బూత్, ఆంధ్రా లయోలా కళాశాలలో 13 పోలింగ్ బూత్, ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాలలో 11 బూత్, మొగల్రాజపురం బీఎస్ఆర్‌కే మున్సిపల్ స్కూల్, కృష్ణలంకలోని వంగవీటి మోహనరంగ మున్సిపల్ స్కూల్, యనమలకుదురు రోడ్డులోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్, పటమటలోని కోనేరు బసవపున్నయ్య జెడ్పీ స్కూల్‌లో 10 బూత్‌లు చొప్పున ఏర్పాటు చేశారు. అతి తక్కువగా చలసాని నగర్‌లోని ఓడీఏ కమ్యునిటీ హాల్‌లో , చుట్టుగుంటలోని చతుర్వేది ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో ఒక్కో బూత్ ఏర్పాటు చేశారు. కాగా ఏడు గంటలకు పోలింగ్ ప్రారంభం కానుండగా, 5.30 గంటలకు మాక్ పోలింగ్ నిర్వహిస్తారు. అందులో ఇవీఎంలు, వీవీపాట్‌లు సక్రమంగా ఉన్నాయని నిర్ధారించిన తర్వాత వాటికి ఏజెంట్ల సమక్షంలో సీల్‌వేసి పోలింగ్‌ను ప్రారంభిస్తారు.

పోలింగ్ కేంద్రాల వద్ద భద్రత..

ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద 100 మీటర్లు, 200 మీటర్ల దూరంగా మార్కింగ్ చేశారు. ఓటు వేసేందుకు వచ్చే వారు మినహా ఇతరులు వస్తే చర్యలు తీసుకోనున్నారు. ఎన్నికల నిబంధనలు కచ్చితంగా అమలు చేసేందుకు ఇప్పటికే జిల్లా ఎన్నికలు అధికారులు చర్యలు తీసుకున్నారు. అదనపు పోలీసు బలగాలతో పాటు ఫ్లెయింగ్ స్క్వాడ్స్, ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు.


ఈవీఎంలను తనిఖీ చేస్తున్న అధికారులు


ఎన్నికల సామగ్రితో పోలింగ్ కేంద్రాలకు వెళుతున్న ఉద్యోగులు


బస్సుల్లో పోలింగ్ కేంద్రాలకు పయనమైన ఎన్నికల సిబ్బంది

పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక ఏర్పాట్లు

విజయవాడ తూర్పు నియోజకవర్గంలోని పోలింగ్ బూత్‌లలో అధికారులు ఓటర్ల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మహిళలు, యువతుల కోసం పింక్ పోలింగ్ బూత్‌ను అందంగా అలంకరించారు. అలానే దివ్యాంగులు తేలికగా ఓటు వేసేందుకు వీలుగా పోలింగ్ బూత్ సిద్ధం చేశారు. రద్దీగా ఉండే ఓటర్లు వేచి ఉండేందుకు సైతం కుర్చీలు అందుబాటులో ఉంచారు. అధికారులు ఓటర్ల కోసం అన్ని రకాల సదుపాయాలు కల్పించారు.

–సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ


ఓటర్లు వేచి ఉండేందుకు చేసిన ఏర్పాట్లు


నిర్మల కాన్వెంట్‌లో విభిన్న ప్రతిభావంతుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన పోలింగ్ బూత్


లయోలా కళాశాలలో మహిళల కోసం ఏర్పాటుచేసిన పింక్ పోలింగ్ బూత్

ముంపు నుంచి విముక్తి

లబ్బీపేట(విజయవాడ తూర్పు): దశాబ్దాలుగా నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జిగా ఉన్న దేవినేని అవినాష్ పరిష్కరించడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. పేదలు నివసించే ప్రాంతాల్లో వసతులు లేక అల్లాడిపోతున్న పరిస్థితుల్లో కోట్లాది రూపాయల ఖర్చు పెట్టి ఎన్నో సదుపాయాలు కల్పించారు. రహదారులు, డ్రెయిన్లు, కొండ మార్గాల్లో శిథిలమైన మెట్ల నిర్మాణాలు ఇలా ఒకటేమిటి ఎన్నో రకాల సమస్యల నుంచి ప్రజలకు విముక్తి లభించింది. కృష్ణానది ఒడ్డున నివసిస్తున్న ప్రజలకు వరద ముప్పు నుంచి రక్షణ కల్పించేందుకు రిటైనింగ్ వాల్ నిర్మించారు. దీని వల్ల వేలాది మంది ప్రజలు సురక్షితంగా జీవించగలుగుతున్నారు.


కృష్ణానది రిటైనింగ్ వాల్

దశాబ్దాల కల నెరవేరింది



మేము నాలుగు దశాబ్దాలుగా ఇదే ప్రాంతంలో ఉంటున్నాం. భ్రమరాంబపురం శ్మశాన భూమిలో ఇళ్లు ఏర్పాటు చేసుకున్నాం. ఆ స్థలాల్లో కొన్నింటికి బీ ఫారం పట్టాలు ఇచ్చారు. ఆ స్థలాలను క్రమబద్ధీకరణ చేయాలని ఎప్పుడు నుంచో కోరుతున్నాం. ఆ కల నెరవేరింది. మా ఇళ్ల పట్టాలు క్రమబద్ధీకరణకు లైన్ క్లియర్ కావడం చాలా సంతోషంగా ఉంది. ఇప్పుడు మేము అధికారికంగా ఇళ్లు నిర్మించుకోవచ్చు. క్రయ విక్రయాలు జరుపుకుని, రిజిస్ట్రేషన్‌లు కూడా చేసుకోవచ్చు.

–సింగంపల్లి శ్రీనివాసరావు, భ్రమరాంబపురం

రోడ్లు బాగుపడ్డాయి



ఒకప్పుడు మా ప్రాంతంలో రోడ్లపై వెళ్లాలంటే చాలా ఇబ్బంది పడాల్సి వచ్చేది. గోతుల మయంగా ఉండటంతో పాటు, వర్షం వస్తే నీళ్లు నిలిచేవి. ఇప్పుడు రోడ్లు బాగుపడ్డాయి. మా ప్రాంతంలో అన్నీ సిమెంటు రోడ్లు వేశారు. అంతేకాకుండా విద్యుత్ లో వోల్టేజీ సమస్యను పరిష్కరించారు. మోడల్ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయడంతో ఇప్పుడు విద్యుత్ కష్టాలు కూడా తీరాయి. దీంతో చాలా సంతోషంగా ఉన్నాం.

–నరేష్, అయ్యప్పనగర్

మాకు ముంపు సమస్య తప్పింది



మేము ఎంతో కాలంలో కృష్ణానది ఒడ్డున నివాసం ఉంటున్నాం. వరదలు వచ్చినప్పుడల్లా ఇళ్లలోకి నీరు రావడంతో, ఇళ్లు ఖాళీ చేసి పునరావాస కేంద్రాలకు వెళ్లి తలదాచుకునే వాళ్లం. అలా వారం, పది రోజుల పాటు అక్కడే ఉంటూ తీవ్ర ఇబ్బందులు పడేవాళ్లం. ఇప్పుడు మాకు భయం లేదు. రిటైనింగ్ వాల్ నిర్మాణంతో రక్షణ కవచం ఏర్పడింది. వరదలు వచ్చినా, హాయిగా సంతోషంగా ఇంట్లోనే ఉంటాం. పది లక్షల క్యూసెక్కుల వరద వచ్చినా మా ఇళ్లలోకి నీరు చేరదు.

–నాగలక్ష్మి, రణదీవెనగర్




ఓటు వేయడం మీ బాధ్యత, తప్పకుండా ఓటు వేయండంటూ బెంజ్ సర్కిల్ వద్ద మైకులో నినాదమిస్తున్నాడీ బాలుడు
-సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ

వజ్రాయుధం మీ చేతుల్లో...

ప్రపంచంలోనే ప్రజాస్వామ్య దేశాల్లో అతి పెద్ద దేశం మన భారతదేశం. ప్రస్తుతం భారత పార్లమెంటుకు, వివిధ రాష్ట్రాల అసెంబ్లీలకు ఏడు దశల్లో జరుగుతున్న ఎన్నికల్లో భాగంగా నాలుగో దశ పోలింగ్ సోమవారం ఆంధ్రప్రదేశ్‌లో జరగనుంది. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే వజ్రాయుధం సామాన్యుడి చేతిలో ఉంటుంది. ఐదేళ్లకోసారి వచ్చే ఓట్ల పండుగ నాడు సామాన్యుడు తన చేతిలో ఉన్న ఆయుధాన్ని వివేకంతో, విచక్షణతో సద్వినియోగం చేసుకుంటే ప్రజాస్వామ్యం పదికాలాల పాటు పరిఢవిల్లుతుంది. -నాగాయలంక/వత్సవాయి/మధురానగర్(విజయవాడసెంట్రల్)



అవకాశం ఉంటే సమాధి నుంచి లేచొచ్చి ఓటేస్తా



ఓటు ప్రాధాన్యత తెలిసేలా ప్రముఖుల మాటలు కూడా సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తున్నాయి. ఓటు అంటే నాకెంతో గౌరవం, అవకాశం వస్తే సమాధి నుంచి లేచొచ్చి ఓటేస్తా అనే మాటలు నెల్సన్ మండేలా ఫొటోతో ఎక్కువగా ప్రచారం అవుతోంది.

ఓటు వేయడం ప్రతి పౌరుడి బాధ్యత

రావూరి మనోరమ, స్వాతంత్ర్య సమరయోధురాలు



ఓటు వేయడం ప్రతి పౌరుడి బాధ్యత అంటున్నారు స్వాతంత్ర్య సమరయోధురాలు రావూరి మనోరమ. మనోరమ ప్రముఖ గాంధేయవాది, నాస్తికుడు గోరా పెద్ద కుమార్తె. విజయవాడకు చెందిన ప్రముఖ వైద్యుడు డాక్టర్ జి.సమరం పెద్ద అక్క. 95 ఏళ్ల మనోరమ ప్రస్తుతం హైదరాబాద్‌లో తన చిన్న కుమారుడు పవర్ వద్ద ఉంటున్నారు. ఓటు వేయడం తన బాధ్యతగా గుర్తించి ఈ వయసులో కూడా ఆమె ఆదివారం సాయంత్రం తన కుమార్తె రావూరి సూయజ్‌ను వెంటబెట్టుకుని విజయవాడకు వచ్చారు. విజయవాడలో సిరీస్ కంపెనీ వద్ద ఉన్న చైతన్య టెక్నో స్కూల్‌లో ఉన్న 298వ నంబరు బూత్‌లో సోమవారం ఆమె తన ఓటుహక్కును వినియోగించుకోనున్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 1952 నుంచి ఇప్పటివరకు క్రమం తప్పకుండా పార్లమెంటుకు జరిగిన 17 సార్లు, శాసనసభకు జరిగిన 15 సార్లు తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. 95 ఏళ్ల వయసులో సోమవారం పార్లమెంటుకు 18వ సారి, శాసనసభకు 16వ సారి ఓటు వేయనున్నారు.

ఓటు అత్యంత శక్తిమంతం



ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు అనేది ప్రజలకు శక్తిమంతమైన అత్యంత విలువైన హక్కు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు తప్పనిసరిగా ఓటుహక్కును వినియోగించుకోవాలి. రాజకీయ పార్టీలు చూపే డబ్బు, మద్యం లాంటి ప్రలోభాలకు లొంగిపోకుండా సరైన నాయకుడిని ఎన్నుకోవాలి. మేధావులు, విద్యావంతులు విధిగా ఓట్లు వేయాలి.
-పద్యాల వెంకట నాగేశ్వరరావు, రిటైర్డ్ హెడ్మాస్టర్, నాగాయలంక

పౌరుల చేతిలో వజ్రాయుధం



ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు అనేది దేశ పౌరుల చేతిలో వజ్రాయుధం లాంటిది. నిజాయతీపరుడు, ప్రజలకు నిస్వార్థ సేవలు చేస్తాడని విశ్వసనీయత కలిగిన వ్యక్తులను తమ ప్రతినిధులుగా చట్టసభలకు పంపడం ద్వారా విలువలను కాపాడుకోవలసిన బాధ్యత మనదే. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు వేయాలి.
-బచ్చు శేషగిరిరావు, మాజీ సైనికుడు, వక్కపట్లవారిపాలెం

స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి



పోలింగ్ సమయంలో ఎన్నికల సంఘం, పోలీసులు నిర్దేశించిన నిబంధనలు పాటిస్తూ ప్రతి ఓటరూ స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలి. రాజకీయ పార్టీల వారు ఓటర్లను ఏవిధమైన వాహనాల్లోనూ పోలింగ్ బూత్‌లకు తరలించకూడదు. ఓటు పవిత్రతను కాపాడుకోవడంలో ప్రతి ఓటరు తనకున్న బాధ్యతను గుర్తెరగాలి.
-ఎం.సుబ్రహ్మణ్యం, ఎస్ఐ, నాగాయలంక

ఓట్ల పండుగకు ఆహ్వానం



మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): మన ఇంట్లో శుభకార్యానికి బంధువులు, మిత్రులకు ప్రత్యేకంగా ఆహ్వానాలను అందిస్తుంటాం. సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా జరగనున్న అతి పెద్ద ఓట్ల పండుగకు ఆహ్వాన పత్రికలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. తెలుగు ఇంగ్లిష్ భాషల్లో ప్రత్యేకంగా రూపొందించిన పలు ఆహ్వానపత్రికలు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్స్‌పై దర్శనమిస్తున్నాయి. భారత ఎన్నికల సంఘం వివిధ దశల్లో నిర్వహిస్తున్న ఎన్నికల్లో భాగంగా నాలుగో విడతలో ఆంధ్రప్రదేశ్‌లోని 175 అసెంబ్లీ, 25 పార్లమెంట్ సభ్యుల ఎంపికకు సోమవారం రాష్ట్రంలో ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. ప్రతి ఒక్కరూ ఎన్నికల్లో పాల్గొనేలా చేయాలనే ఉద్దేశంతో అనేక రకాలుగా కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రచారం నిర్వహించింది. సోషల్ మీడియాలో ఈ ఎన్నికల ఆహ్వానాలు ఆకట్టుకునేలా ఉన్నాయి. చాలామంది ఈ ఆహ్వానాలను తమ వాట్సాప్ స్టేటస్‌గా ఉంచారు. ఓటు హక్కు విలువను తెలిసేలా ఆహ్వానాల ఫొటోలతో పాటుగా సినిమా పాటలను సైతం వాట్సాప్ స్టేటస్‌లుగా పెట్టుకున్నారు.

ఓటు వేయడం ఓ పండుగ వంటిది



సాధారణ ఎన్నికలలో పోలింగు జరిగే రోజు ఓ పవిత్రమైన పండుగ లాంటిది. పూర్వం పోలింగ్ రోజు పరిశుభ్రంగా స్నానాలు చేసి నూతన వస్త్రాలతో సంప్రదాయ రీతిలో పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓటు హక్కు వినియోగించుకునేవారు. ప్రజల భవిష్యత్ సంక్షేమాన్ని, విశ్వసనీయతను పరిరక్షించే వ్యక్తులకు ఓటు వేసి ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాలి.
-చిట్టా సాంబశివరావు, జిల్లా ఆర్య వైశ్య సంఘాల సీనియర్ నేత, నాగాయలంక

మన హక్కు వినియోగించుకోవాలి



ప్రజాస్వామ్య వ్యవస్థలో అతి పవిత్ర మైన ఓటు హక్కును ఓటర్లు వినియోగించుకోవాలి. ఓటు వజ్రాయుధం వంటిది. సార్వత్రిక ఎన్నికలలో ప్రతి ఓటరూ ఓటు వేసి ప్రజాస్వామ్య వ్యవస్థను పరిరక్షించాలి. ముఖ్యంగా యువత ఓటు హక్కును వినియోగించుకోవటం బాధ్యతగా గుర్తించాలి.
-డాక్టర్ వెలగా జోషి, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఓఎస్‌డీ

ఓటు వేసి ప్రజాస్వామ్య వ్యవస్థకు వన్నె తేవాలి



ఎన్నికలలో ఓటు వేయటం అనేది ఓటరు బాధ్యత, ప్రతి ఒక్కరూ కచ్చితంగా ఓటు వేయటంతో పాటు తక్కిన వారు కూడా ఓటు వేసేలా చూడాల్సిన బాధ్యత ఓటరుపై ఉంది. ఓటు వేసి ప్రజాస్వామ్య వ్యవస్థకు వన్నె తీసుకురావాలి.
-కె సత్యనారాయణ, రిటైర్డ్ డెప్యూటీ పారామెడికల్ ఆఫీసర్

మొదటి సారి ఓటు వేస్తున్నా



నేను వైజాగ్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నా. ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న ఎన్నికల్లో ఓటు వేసేందుకు స్వగ్రామం మక్కపేట వచ్చాను. మొదటిసారిగా ఓటు వేస్తుండటం నాకు సంతోషంగా ఉంది. -మామిళ్లపల్లి మనస్విని, మక్కపేట, వత్సవాయి మండలం

ఓటు వేయడం నా బాధ్యత



నేను హైదరాబాద్ నుంచి ఓటేసేందుకు వత్సవాయి వచ్చాను. ఓటు ప్రాధాన్యాన్ని అందరూ గుర్తించాలి. ఓటు వేసేందుకు ఎంత దూరమైనా వెళ్లాలనే తలంపుతోనే స్వగ్రామానికి వచ్చాను.
-ఎస్.యశ్వంత్, వత్సవాయి

ఓటు ప్రాధాన్యతను గుర్తించాలి



ఓటు వేయటం ఓటరు బాధ్యత. ఎన్నికలలో ప్రతి ఓటరు ఓటు వేసి ఓటు విలువను పెంపొందించాలి. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు ప్రాధాన్యతను తెలుసుకోవాలి.
-బెల్లంకొండ మస్తాన్ వరప్రసాద్, న్యాయవాది

రాజ్యాంగం కల్పించిన హక్కు



నేను కెనడాలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పని చేస్తున్నాను. ఓటు హక్కు భారత రాజ్యాంగం మనకు కల్పించిన హక్కు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి. మనం వేసే ఓటుతో ప్రజలకు మంచి చేసే ప్రభుత్వాలను ఎన్నుకోవాలి.
– తమ్మా లక్ష్మారెడ్డి, అల్లూరు

కెనడా నుంచి ఓటేయడానికి వచ్చా



నేను కెనడా నుంచి వచ్చి ఓటు వేస్తున్నందుకు సంతోషంగా ఉంది. ఓటు హక్కు వినియోగించుకోవటం ప్రతి ఒక్కరి బాధ్యత. ఓటు వేసి మంచి ప్రభుత్వాన్ని, నాయకులను ఎన్నుకుంటే మనకు మంచి జరుగుతుంది. మన ప్రాంతం అభివృద్ధి చెందుతుంది.
– లక్ష్మీ రమ్య, అల్లూరు



ఓట్లు వేసేందుకు సుదూర ప్రాంతాల నుంచి విజయవాడ పండిట్ నెహ్రూ బస్ స్టేషన్‌కు వచ్చి అక్కడ నుంచి తమ సొంత గ్రామాలకు తరలివెళుతున్న ఓటర్లు



విజయవాడ తూర్పు నియోజకవర్గానికి చెందిన ఎన్నికల సామగ్రిని పోలింగ్ స్టేషన్లకు తీసుకుని వెళుతున్న ఎన్నికల సిబ్బంది.



విజయవాడ పటమట హైస్కూల్‌లో పోలింగ్ బూత్ లో ఏర్పాట్లు చేస్తున్న సిబ్బంది

వేలికి సిరా చుక్క... డిస్కౌంట్ అందుకో ఎంచక్కా

ప్రత్యేక డిస్కౌంట్లు ప్రకటించిన వ్యాపార సంస్థలు



మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): ఓటర్లల్లో ఓటింగ్ శాతాన్ని పెంచాలనే సదుద్దేశంతో కొన్ని వ్యాపార సంస్థలు ఓటు వేసిన వారికి తమ సంస్థల్లో ప్రత్యేకంగా డిస్కౌంట్లు అందిస్తున్నాయి. ఓటు వేసిన తర్వాత చేతికి ఉన్న సిరా చుక్క ఆధారంగానే ఈ డిస్కౌంట్‌ను అందజేస్తామని ప్రకటించారు.

- విజయవాడ బందరు రోడ్డులోని ఒక వస్త్ర దుకాణం (ఓకే సిల్క్)లో షాపింగ్ చేసిన వారి బిల్లులో ఏకంగా 20 శాతం డిస్కౌంట్ ఇస్తామని ప్రకటించారు. ఈ నెల 14, 15 తేదీల్లో (మంగళ, బుధవారాలు) ఈ డిస్కౌంట్ ఆఫర్ ఉంటుందని ప్రకటించారు. ఒక మనిషికి ఒక బిల్లుకే ఈ డిస్కౌంట్ ఆఫర్ వర్తిస్తుంది.
- నగరంలోని ప్రముఖ కంటి ఆసుపత్రి (వాసన్ ఐ కేర్) వారు ఓటు వేసి సిరా చుక్క చూపిస్తే తమ హాస్పిటల్‌లో కన్సల్టేషన్ ఉచితంగా అందించడమే కాకుండా తర్వాత అవసరమైన వైద్య పరీక్షలు (మెడికల్ టెస్ట్), శస్త్రచికిత్సలపై పది శాతం డిస్కౌంట్స్‌ను అందజేస్తామని ప్రకటించారు. విజయవాడ నగరంలోనే కాకుండా గాజువాక, గుంటూరు, కాకినాడ, నెల్లూరు, తిరుపతి, వైజాగ్ కేంద్రాల్లో సైతం ఈ డిస్కౌంట్స్ అందుబాటులో ఉంటాయని ప్రకటించారు.

మరి ఇంకెందుకు ఆలస్యం ఓటు హక్కు అనేది మన బాధ్యత ఆ బాధ్యతను నెరవేర్చిన తర్వాత ఈ డిస్కౌంట్స్‌ను ఉపయోగించుకోవచ్చు. పదండి పోలింగ్ బూత్‌కు వెళ్లి ఓటు హక్కును వినియోగించుకుందాం.

పచ్చదనం పలకరింత–ప్రయాణికుల పులకింత

విజయవాడ–కోల్‌కతా జాతీయ రహదారిపై విజయవాడ నగర ముఖద్వారం రామవరప్పాడు రింగ్ నుంచి గన్నవరం ఎయిర్‌పోర్టు వరకు కారిడార్ సుందర నందనవనంలా గోచరిస్తోంది. దేశ విదేశాల నుంచి వచ్చే ప్రయాణికులను, సందర్శకులను పచ్చదనం పలకరిస్తోంది. చూసిన హృదయాలను పులకింపజేస్తోంది. జాతీయ రహదారికి ఇరువైపులా పరుచుకున్న పచ్చదనం చూపరులకు ఆహ్లాదాన్నిస్తోంది. రూ.12 కోట్లతో చేపట్టిన ఈ ప్రాజెక్టు దాదాపుగా పూర్తయింది.

- రామవరప్పాడు జంక్షన్ నుంచి గన్నవరం ఎయిర్‌పోర్టు వరకు పూర్తయిన కారిడార్ నిర్మాణ పనులు
- జాతీయరహదారికి ఇరువైపులా అభివృద్ధి పనులు
- ప్రయాణికులను ఆకట్టుకుంటున్న గ్రీనరీ



రామవరప్పాడు రింగ్ నుంచి గన్నవరం ఎయిర్ పోర్టు కారిడార్ వెంట పరుచుకున్న పచ్చదనం

రామవరప్పాడు: నగరానికి ప్రధాన జాతీయ రహదారైన విజయవాడ– కోల్‌కత్తా రహదారిలో రామవరప్పాడు రింగ్ నుంచి గన్నవరం ఎయిర్‌పోర్టు వరకు సుందర ముఖద్వారంలా గోచరిస్తోంది. ఎయిర్‌పోర్టు వరకు కారిడార్ పనులు ఇటీవలే పూర్తయ్యాయి. దేశ, విదేశాల నుంచి నగరానికి వచ్చే ప్రయాణికులు, సందర్శకులతో పాటు తరచూ వీఐపీలు, మంత్రులు, ఎమ్మెల్యేల తాకిడి ఎక్కువగా ఉన్న ఈ జాతీయరహదారిని వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. జాతీయ రహదారికి ఇరువైపులా గ్రీనరీతో ఆహ్లాదాన్ని పంచడమే కాకుండా రకరకాల అందమైన పూలమొక్కలు సందర్శకులు, ప్రయాణికుల మనస్సును హత్తుకుంటున్నాయి.

కాస్మోటిక్ సిటీలను తలపించేలా కారిడార్ నిర్మాణ పనులు

ఎయిర్‌పోర్ట్ కారిడార్ నిర్మాణానికి రూ.12 కోట్ల నిధులు మంజూరవగా ఈ పనులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.7 కోట్లు, అర్బన్ గ్రీనరీ– బ్యూటిఫికేషన్ విభాగం మరో రూ.4 కోట్ల నిధులు విడుదల చేసి నిర్మాణ పనులకు ఖర్చు చేసింది. కాస్మోపాలిటన్ సిటీలకు ఏ మాత్రం తీసిపోకుండా జాతీయ రహదారికి ఇరువైపులా వీఎంసీ చేపట్టింది. సుందరీకరణ పనులను ఆంధ్రప్రదేశ్ గ్రీనరీ – బ్యూటిఫికేషన్ విభాగం నిర్వహించింది. రహదారికి ఇరువైపులా డ్రెయిన్లు, ఫుట్‌పాత్ పనులను వీఎంసీ ప్రారంభించి గ్రానైట్ ఫ్లోరింగ్‌తో తీర్చిదిద్దింది. రామవరప్పాడు నుంచి గన్నవరం ఎయిర్ పోర్టు వరకు ఐదు జంక్షన్లుగా విభజించి కార్పొరేషన్ అభివృద్ధి పనులు నిర్వహించి పూర్తి చేసింది. మొత్తం ఫుట్‌పాత్ ఫ్లోర్‌ను గ్రానైట్‌తో కప్పి సుందరంగా తీర్చిదిద్దారు.

ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు

ఈ కారిడార్ నిర్మాణ పనులకు అడ్డంకిగా మారిన ఆక్రమణలను ఇటీవల వీఎంసీ, పంచాయతీ, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రామవరప్పాడు నుంచి నిడమానూరు వరకు ఫుట్‌పాత్‌లపై ఆక్రమణలను తొలగించారు. ముఖ్యంగా ఫుట్‌పాత్‌లపై వ్యాపారాలు నిర్వహించుకుంటున్న హోటళ్లు, దుకాణాలు, రైస్ షాపులు తదితర ఆక్రమణలు తొలగించారు. పలువురు వ్యాపారస్తులకు నోటీసులు జారీ చేశారు. ఈ పనులను స్వయంగా వీఎంసీ కమిషనర్, అడిషనల్ కమిషనర్ ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఆయా పంచాయతీల కార్యదర్శులను ముందుండి నడిపించారు.

ఆహ్వానం పలుకుతున్న పచ్చదనం

గన్నవరం ఎయిర్‌పోర్టు నుంచి నగరానికి చేరుకునే సందర్శకులు, ప్రయాణికులను పచ్చదనం పలకరిస్తోంది. జాతీయరహదారికి ఇరువైపులా మనస్సుకు హత్తుకునే విధంగా గ్రీనరీ, రకరకాల పూలమొక్కలు ఆహ్వానం పలుకుతున్నాయి. ఈ గ్రీనరీ ఏర్పాటు చేసేందుకు గ్రీనరీ– బ్యూటిఫికేషన్ విభాగం బాధ్యతలు తీసుకుని దాదాపుగా పూర్తి చేసింది. రహదారికి ఇరు వైపులా 34 రకాల ఆకర్షణీయమైన చెట్లను నాటేందుకు ప్రణాళికలు రూపొందించారు. రామవరప్పాడు జంక్షన్ నుంచి గన్నవరం విమానాశ్రయం వరకూ ఆకర్షణీయమైన రంగులు చాలావరకు పూర్తి చేశారు. కొన్ని చోట్ల ఫుట్‌పాత్‌లపై పూల కుండీలు ఏర్పాటు చేసి సుందరంగా తీర్చిదిద్దారు. మొత్తంమీద రామవరప్పాడు రింగ్ నుంచి గన్నవరం ఎయిర్‌పోర్టు వరకు జాతీయ రహదారి స్వరూపమే మారిపోయింది. సుందర నందనవనంలా గోచరిస్తోంది.



జాతీయ రహదారి వెంట పచ్చదనం సొగసులు



నిడమానూరు జాతీయరహదారిలో పూలమొక్కల పరిమళాలు

కృష్ణా నది మధ్యలో ఆరు పోలింగ్ కేంద్రాలు



ఎదురుమొండి దీవులకు పడవలో వెళుతున్న సిబ్బంది

నాగాయలంక: మండలంలోని ఎదురుమొండి, నాచుగుంట, ఈలచెట్లదిబ్బ గ్రామాలు కృష్ణానది మధ్యలో ఉన్నాయి. ఈ గ్రామాలకు రోడ్డు సౌకర్యం లేదు. పంటు, పడవలపై వెళ్లాల్సిందే. ఈ మూడు పంచాయతీల్లో మొత్తం ఆరు పోలింగ్ కేంద్రాల్లో 4,750 మంది ఓటర్లున్నారు. ఆ ప్రాంతాలకు ఎన్నికల సామగ్రిని, సిబ్బందిని పడవలపై చేరవేశారు. గత ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు వైఎస్సార్ సీపీ అభ్యర్థి సింహాద్రి రమేష్‌బాబుకి 20,754 ఓట్ల అఖండ మెజారిటీ కట్టబెట్టారు. ఈ సారి తిరిగి రమేష్ బాబు పోటీ చేస్తుండగా, కూటమి అభ్యర్థిగా జనసేన తరఫున మండలి బుద్ధప్రసాద్ బరిలో ఉన్నారు. కాంగ్రెస్ అభ్యర్థిగా అందె శ్రీరామమూర్తి, బీఎస్పీ అభ్యర్థిగా గుంటూరు నాగేశ్వరరావు, జైభీం పార్టీ తరఫున సముద్రాల అంబేడ్కర్, మరో ఐదుగురు ఇతర పార్టీలు, ఇండిపెండెంట్లుగా పోటీలో ఉన్నారు.

బీసీలకు మేలు చేసిన వారికి అండగా నిలుద్దాం

లబ్బీపేట(విజయవాడతూర్పు): బీసీలు అంటే బ్యాక్‌వర్డ్ క్యాస్ట్ కాదని బ్యాక్‌బోన్ క్యాస్ట్‌గా పేర్కొంటూ మేలు చేసిన వారికి ఓటు ద్వారా అండగా నిలుద్దామని బీసీ సంఘ నేత కనగోని దుర్గారావుగౌడ్ పిలుపునిచ్చారు. ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేస్తూ గతంలో బీసీల తోకలు కత్తిరిస్తామంటూ బెదిరింపులకు పాల్పడిన వారికి ఓటు ద్వారా బుద్ధి చెబుదామని పేర్కొన్నారు. బీసీల రాజ్యాధికారమే మన లక్ష్యమని, ఆ దిశగా రాజ్యాధికారంలో బీసీలను భాగస్వాములను చేస్తున్న వారికి రాష్ట్రంలోని బీసీలంతా అండగా నిలుద్దామని పిలుపునిచ్చారు.



స్వర్ణ పతకాలు నెగ్గిన ఆంధ్రప్రదేశ్ అథ్లెట్లు అనూష, రష్మీ

ఫెడరేషన్ కప్ జాతీయ సీనియర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో తొలి రోజు ఆంధ్రప్రదేశ్‌కు రెండు స్వర్ణ పతకాలు లభించాయి. భువనేశ్వర్‌లో ఆదివారం మొదలైన ఈ టోర్నీలో మహిళల ట్రిపుల్ జంప్‌లో మల్లాల అనూష.. మహిళల జావెలిన్ త్రోలో కె.రష్మీ పసిడి పతకాలను సొంతం చేసుకున్నారు. అనూష 13.53 మీటర్ల దూరం గెంతి అగ్రస్థానాన్ని దక్కించుకుంది. షీనా (కేరళ: 13.32 మీటర్లు) రజతం... గాయత్రి శివకుమార్ (కేరళ: 13.08 మీటర్లు) కాంస్యం గెల్చుకున్నారు. జావెలిన్ త్రో ఫైనల్లో రష్మీ జావెలిన్‌ను 54.75 మీటర్ల దూరం విసిరి విజేతగా నిలిచింది. నాలుగు రోజులపాటు జరిగే ఈ టోర్నీలో ఒలింపిక్ చాంపియన్, ప్రపంచ చాంపియన్ అయిన జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా ప్రధాన ఆకర్షణ కానున్నాడు. మూడేళ్ల తర్వాత స్వదేశంలో పోటీపడుతున్న నీరజ్ మంగళవారం జావెలిన్ త్రో క్వాలిఫయింగ్ రౌండ్‌లో, బుధవారం జరిగే ఫైనల్లో బరిలోకి దిగుతాడు.



గెలిచి నిలిచిన చెన్నై

- కీలక పోరులో రాజస్తాన్‌పై విజయం
- రాయల్స్‌ను కట్టడి చేసిన సిమర్‌జీత్, తుషార్
- రాణించిన రుతురాజ్
- ఓటమితో రాజస్తాన్‌కు తప్పని 'ప్లే ఆఫ్స్' నిరీక్షణ



సిమర్‌జీత్

చెన్నై: రాజస్తాన్ రాయల్స్... చెన్నై సూపర్‌కింగ్స్! మొదటి జట్టు గెలిస్తే నేరుగా 'ప్లే ఆఫ్స్' చేరుతుంది. రెండో జట్టు గెలిస్తే 'ప్లే ఆఫ్స్' వేటలో ముందడుగు వేస్తుంది. అలా కీలకమైన ఈ పోరులో సొంతగడ్డపై చెన్నై... పేస్ బౌలింగ్‌తో కట్టడి చేసి... అనంతరం బ్యాటింగ్‌లోనూ రాణించి రాయల్స్‌కు చెక్ పెట్టి... ఐదు వికెట్ల తేడాతో విజయం సాధించింది. ముందుగా రాజస్తాన్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 141 పరుగులే చేయగలిగింది. రియాన్ పరాగ్ (35 బంతుల్లో 47 నాటౌట్; 1 ఫోర్, 3 సిక్స్‌లు) ఫర్వాలేదనిపించగా... మరెవరూ 30 పరుగులైనా చేయలేకపోయారు. చెన్నై పేస్ బౌలర్లు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' సిమర్‌జీత్ సింగ్ (3/26), తుషార్ దేశ్‌పాండే (2/30) రాణించారు. తర్వాత లక్ష్యఛేదనలో చెన్నై 18.2 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 145 పరుగులు చేసి గెలిచింది. కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ (41 బంతుల్లో 42 నాటౌట్; 1 ఫోర్, 2 సిక్స్) కుదురుగా ఆడాడు. రాజస్తాన్ స్పిన్నర్ అశ్విన్‌కు 2 వికెట్లు దక్కాయి.

జోరు తగ్గిన రాజస్తాన్

రాజస్తాన్ రాయల్స్ ఈ సీజన్‌లో వరుస విజయాలతో హోరెత్తించింది. కానీ ఈ మ్యాచ్‌లో బోర్ కొట్టించింది. యశస్వి (21 బంతుల్లో 24; 3 ఫోర్లు, 1 సిక్స్), బట్లర్ (25 బంతుల్లో 21; 2 ఫోర్లు), కెప్టెన్ సంజూ సామ్సన్ (19 బంతుల్లో 15) ఇలా టాపార్డర్ వన్డేను తలపించే ఆటే ఆడటంతో పరుగుల్లో వెనుకబడింది. రియాన్ పరాగ్, ధ్రువ్ జురెల్ (18 బంతుల్లో 28; 1 ఫోర్లు, 2 సిక్స్)లు కొట్టిన ఆ కాస్తా సిక్సర్లతో ఓ మోస్తరు స్కోరే చేసింది. కనీసం 150 పరుగుల మార్క్ అయిన దాటలేకపోవడంతో చెన్నైకి వారి సొంతగడ్డపై సులువైన లక్ష్యం అయ్యింది.

నడిపించిన నాయకుడు

రచిన్ రవీంద్ర (18 బంతుల్లో 27; 1 ఫోర్, 2 సిక్స్‌లు)లో ఇన్నింగ్స్ ఆరంభించిన కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ ఇన్నింగ్స్ అసాంతం ఒపిగ్గా ఆడాడు. వేగంగా ఆడే క్రమంలో మిచెల్ (13 బంతుల్లో 22; 4 ఫోర్లు), శివమ్ దూబే (11 బంతుల్లో 18; 2 ఫోర్లు, 1 సిక్స్) అవుటైనా... లక్ష్యం చిన్నదైనా... రుతురాజ్ మాత్రం గెలిచేదాకా జాగ్రత్త పడ్డాడు. రిజ్వీ (8 బంతుల్లో 15 నాటౌట్; 3 ఫోర్లు) బౌండరీలతో 10 బంతులు మిగిలుండగానే చెన్నై లక్ష్యాన్ని చేరింది.

స్కోరు వివరాలు

రాజస్తాన్ రాయల్స్ ఇన్నింగ్స్: యశస్వి (సి) రుతురాజ్ (బి) సిమర్‌జీత్ 24; బట్లర్ (సి) తుషార్ (బి) సిమర్‌జీత్ 21; సామ్సన్ (సి) రుతురాజ్ (బి) సిమర్‌జీత్ 15; పరాగ్ (నాటౌట్) 47; జురెల్ (సి) శార్దుల్ (బి) తుషార్ 28; శుభమ్ (సి) దూబే (బి) తుషార్ 0; అశ్విన్ (నాటౌట్) 1; ఎక్స్‌ట్రాలు 5; **మొత్తం (20 ఓవర్లలో 5 వికెట్లకు) 141. వికెట్ల పతనం:** 1-43, 2-49, 3-91, 4-131, 5-131. **బౌలింగ్:** తుషార్ 4-0-30-2, తీక్షణ 4-0-28-0, శార్దుల్ 4-0-32-0, సిమర్‌జీత్ 4-0-26-3, జడేజా 4-0-24-0.

చెన్నై సూపర్‌కింగ్స్ ఇన్నింగ్స్: రచిన్ (సి అండ్ బి) అశ్విన్ 27; రుతురాజ్ (నాటౌట్) 42; మిచెల్ (ఎల్బీడబ్ల్యూ) (బి) చహల్ 22; మొయిన్ అలీ (సి) అవేశ్ ఖాన్ (బి) బర్గర్ 10; దూబే (సి) పరాగ్ (బి) అశ్విన్ 18; జడేజా (అబ్‌స్ట్రక్టింగ్ ద ఫీల్డ్) 5; సమీర్ రిజ్వీ (నాటౌట్) 15; ఎక్స్‌ట్రాలు 6; **మొత్తం (18.2 ఓవర్లలో 5 వికెట్లకు) 145. వికెట్ల పతనం:** 1-32, 2-67, 3-86, 4-107, 5-121. **బౌలింగ్:** బౌల్ట్ 2.2-0-24-0, సందీప్ శర్మ 3-0-30-0, అశ్విన్ 4-0-35-2, బర్గర్ 3-0-21-1, చహల్ 4-0-22-1, అవేశ్ ఖాన్ 2-0-12-0.



జడేజా 'అబ్‌స్ట్రక్టింగ్' అవుట్

అవేశ్ ఖాన్ వేసిన 16వ ఓవర్లో జడేజా లేని రెండో పరుగుకు పరుగెత్తి అవుటయ్యే ప్రమాదం నుంచి గట్టెక్కేందుకు ఉద్దేశపూర్వకంగా బంతిని అడ్డుకోవడంతో 'అబ్‌స్ట్రక్టింగ్ ద ఫీల్డ్'గా అవుటయ్యాడు. కీపర్ సామ్సన్ వికెట్లకు మీదకు వేసిన త్రోకు అడ్డుగా పరుగెత్తగా బంతి జడేజాకు తగిలింది. దీనిపై రాయల్స్ ఆటగాళ్లు అప్పీల్ చేయగా ఫీల్డ్ అంపైర్లు టీవీ అంపైర్‌కు నివేదించారు. రీప్లేను పరిశీలించిన థర్డ్ అంపైర్ అవుట్‌గా ప్రకటించాడు.

ఐపీఎల్ పాయింట్ల పట్టిక

జట్టు	ఆ	గె	ఓ	పా	నె.ర.రే
కోల్‌కతా	12	9	3	18	1.428
రాజస్తాన్	12	8	4	16	0.349
చెన్నై	13	7	6	14	0.528
హైదరాబాద్	12	7	5	14	0.406
బెంగళూరు	13	6	7	12	0.387
ఢిల్లీ	13	6	7	12	-0.482
లక్నో	12	6	6	12	-0.769
గుజరాత్	12	5	7	10	-1.063
ముంబై	13	4	9	8	-0.271
పంజాబ్	12	4	8	8	-0.423

నోట్: ఆ-ఆడినవి, గె-గెలిచినవి, ఓ-ఓడినవి, పా-పాయింట్లు, నె.ర.రే-నెట్ రన్‌రేట్

ఐపీఎల్‌లో నేడు

గుజరాత్ × కోల్‌కతా
వేదిక: అహ్మదాబాద్
రాత్రి 7:30 గంటల నుంచి స్టార్ స్పోర్ట్స్, జియో సినిమా యాప్‌లో ప్రత్యక్ష ప్రసారం

సుజీత్, జైదీప్‌లకు నిరాశ



సుజీత్

ఇస్తాంబుల్: వరల్డ్ ఒలింపిక్ క్వాలిఫయింగ్ టోర్నీ చివరి రోజు భారత ఫ్రీస్టయిల్ రెజ్లర్లు సుజీత్ (65 కేజీలు), జైదీప్ (74 కేజీలు) ఒలింపిక్ బెర్త్‌లను దక్కించుకోవడంలో విఫలమయ్యారు. మూడో స్థానం కోసం జరిగిన బౌట్‌లో రూథర్‌ఫర్డ్ (అమెరికా) చేతిలో సుదీప్ ఓడిపోగా... కాంస్య పతక బౌట్‌లో జైదీప్ 1-2తో డెమిర్తాస్ (టర్కీ) చేతిలో పరాజయం పాలయ్యాడు. దాంతో ఈసారి పారిస్ ఒలింపిక్స్‌లో భారత్ నుంచి పురుషుల విభాగంలో ఒక్క రెజ్లర్ (అమన్; 57 కేజీలు) మాత్రమే పోటీపడనున్నాడు.

1500 మీటర్ల విభాగంలో దీక్ష జాతీయ రికార్డు




న్యూఢిల్లీ: సౌండ్ రన్నింగ్ ట్రాక్ ఫెస్టివల్ అథ్లెటిక్స్ మీట్‌లో భారత మహిళా అథ్లెట్ కేఎం దీక్ష 1500 మీటర్ల విభాగంలో కొత్త జాతీయ రికార్డు నెలకొల్పింది. లాస్ ఏంజెలిస్‌లో జరిగిన ఈ మీట్‌లో దీక్ష 1500 మీటర్ల దూరాన్ని 4ని:04.78 సెకన్లలో పూర్తి చేసి మూడో స్థానాన్ని దక్కించుకుంది. ఈ క్రమంలో 2021 నుంచి హర్‌మిలన్ బైన్స్ (4ని:05.39 సెకన్లు) పేరిట ఉన్న జాతీయ రికార్డును దీక్ష బద్దలు కొట్టింది.

భళా బెంగళూరు...

వరుసగా ఐదో విజయంతో ప్లే ఆఫ్స్ అవకాశాలు సజీవం

47 పరుగులతో ఓడిన ఢిల్లీ ● మెరిపించిన పటిదార్, గ్రీన్, జాక్స్ ● యశ్‌కు 3 వికెట్లు



రజత్ పటిదార్

బెంగళూరు: 'ప్లే ఆఫ్స్' లక్ష్యంగా సర్వశక్తులు ఒడ్డుతున్న రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) వరుసగా ఐదో విజయంతో ఆశలు సజీవం చేసుకుంది. ఆదివారం జరిగిన ఐపీఎల్ మ్యాచ్‌లో 47 పరుగులతో ఢిల్లీ క్యాపిటల్స్‌ను ఓడించిన ఆర్‌సీబీ ఈ టోర్నీలో ఆరో విజయం నమోదు చేసుకుంది. ముందుగా బెంగళూరు నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 187 పరుగులు చేసింది. రజత్ పటిదార్ (32 బంతుల్లో 52; 3 ఫోర్లు, 3 సిక్స్‌లు), విల్ జాక్స్ (29 బంతుల్లో 41; 3 ఫోర్లు, 2 సిక్స్‌లు) మెరిపించారు. తర్వాత ఢిల్లీ 20 ఓవర్లలో 140 పరుగులకు కుప్పకూలింది. పంత్‌పై ఒక మ్యాచ్ నిషేధం కారణంగా ఈ మ్యాచ్‌లో ఢిల్లీ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించిన అక్షర్ పటేల్ (39 బంతుల్లో 57; 5 ఫోర్లు, 3 సిక్స్‌లు) అర్ధసెంచరీ సాధించాడు.

పటిదార్ ఫటాఫట్...

డుప్లెసిస్ (6) విఫలమవగా, కోహ్లి (13 బంతుల్లో 27; 1 ఫోర్, 3 సిక్స్‌లు) ఎంతో సేపు నిలువలేదు. ఢిల్లీ ఫీల్డర్లు పదేపదే క్యాచ్‌లు నేలపాలు చేయడంతో బతికిపోయిన జాక్స్, పటిదార్ ధాటిగా పరుగులు రాబట్టారు. దీంతో 9.1 ఓవర్లో బెంగళూరు 100 పరుగులకు చేరగా, పటిదార్ 29 బంతుల్లో ఫిఫ్టీ చేశాడు. కానీ స్వల్పవ్యవధిలో అతనితో పాటు జాక్స్ అవుటయ్యాక స్కోరు మందగించింది. గ్రీన్ (24 బంతుల్లో 32; 1 ఫోర్, 2 సిక్స్‌లు), మహిపాల్ సిక్స్‌లతో 17 ఓవర్లలో 169/4 స్కోరు చేసిన ఆర్‌సీబీ తర్వాత ఢిల్లీ కట్టుదిట్టమైన బౌలింగ్‌తో ఆఖరి 3 ఓవర్లలో 18 పరుగులే చేసి 5 వికెట్లను కోల్పోయింది.

అక్షర్ ఒక్కడే!

లక్ష్యఛేదనలో ఢిల్లీ బ్యాటర్లు చెత్తగా ఆడటంతో ఆరంభం నుంచి ఆలౌట్ దాకా ఏ దశలోనూ గెలిచేలా కన్పించలేదు. ఫ్రేజర్ (8 బంతుల్లో 21; 2 ఫోర్లు, 2 సిక్స్‌లు) తర్వాత కెప్టెన్ అక్షర్ పటేల్ ఒంటరి పోరాటం చేశాడు. అతనికి షై హోప్ (23 బంతుల్లో 29; 4 ఫోర్లు) కాసేపు అండగా నిలిచాడు. మిగిలిన వారెవరూ చెప్పుకోదగ్గ స్కోరే చేయలేదు.

స్కోరు వివరాలు

రాయల్ చాలెంజర్స్ బెంగళూరు ఇన్నింగ్స్: కోహ్లి (సి) అభిషేక్ (బి) ఇషాంత్ 27; డుప్లెసిస్ (సి) ఫ్రేజర్ (బి) ముకేశ్ 6; జాక్స్ (సి) అక్షర్ (బి) కుల్దీప్ 41; పటిదార్ (సి) అక్షర్ (బి) రసిఖ్ 52; గ్రీన్ (నాటౌట్) 32; మహిపాల్ (సి) అభిషేక్ (బి) ఖలీల్ 13; దినేశ్ కార్తీక్ (సి) కుల్దీప్ (బి) ఖలీల్ 0; స్వప్నిల్ (సి) కుషాగ్ర (బి) రసిఖ్ 0; కరణ్ శర్మ (రనౌట్) 6; సిరాజ్ (రనౌట్) 0; ఎక్స్‌ట్రాలు 10; **మొత్తం (20 ఓవర్లలో 9 వికెట్లకు) 187. వికెట్ల పతనం:** 1-23, 2-36, 3-124, 4-137, 5-174, 6-174, 7-176, 8-185, 9-187. **బౌలింగ్:** ఇషాంత్ 3-0-31-1, ఖలీల్ 4-0-31-2, ముకేశ్ 3-0-23-1, అక్షర్ 3-0-24-0, కుల్దీప్ 4-0-52-1, రసిఖ్ 3-0-23-2.

ఢిల్లీ క్యాపిటల్స్ ఇన్నింగ్స్: వార్నర్ (సి) జాక్స్ (బి) స్వప్నిల్ 1; ఫ్రేజర్ (రనౌట్) 21; అభిషేక్ (సి) ఫెర్గూసన్ (బి) యశ్ 2; షై హోప్ (సి) కరణ్ (బి) ఫెర్గూసన్ 29; కుశాగ్ర (ఎల్బీడబ్ల్యూ) (బి) సిరాజ్ 2; అక్షర్ (సి) డుప్లెసిస్ (బి) యశ్ 57; స్టబ్స్ (రనౌట్) 3; రసిఖ్ (సి) జాక్స్ (బి) గ్రీన్ 10; కుల్దీప్ (బి) యశ్ 6; ముకేశ్ (సి) మహిపాల్ (బి) ఫెర్గూసన్ 3; ఇషాంత్ శర్మ (నాటౌట్) 0; ఎక్స్‌ట్రాలు 6; **మొత్తం (19.1 ఓవర్లలో ఆలౌట్) 140. వికెట్ల పతనం:** 1-8, 2-24, 3-24, 4-30, 5-86, 6-90, 7-127, 8-128, 9-135, 10-140. **బౌలింగ్:** స్వప్నిల్ 1-0-9-1, సిరాజ్ 4-0-28-1, యశ్ దయాళ్ 3.1-0-20-3, కరణ్ శర్మ 2-0-19-0, ఫెర్గూసన్ 4-0-23-2, గ్రీన్ 4-0-19-1, జాక్స్ 1-0-16-0.

భవిత



జేఈఈ-అడ్వాన్స్‌డ్ 2024

అడ్వాన్స్‌డ్‌లో.. జయం ఇలా!

» ఈ నెల 26న జేఈఈ-అడ్వాన్స్‌డ్ పరీక్ష
» ఇప్పుడు అనుసరించే వ్యూహాలే విజయ సోపానాలు
» రివిజన్‌కు, ప్రాక్టీస్‌కు ప్రాధాన్యం అంటున్న నిపుణులు

జేఈఈ అడ్వాన్స్‌డ్.. పరిచయం అక్కర్లేని పరీక్ష! దేశంలోని ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలు ఐఐటీల్లో ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే ఎంట్రెన్స్ టెస్ట్!! జేఈఈ-మెయిన్ మార్కులు, పర్సంటైల్ ఆధారంగా 2.5 లక్షల మందికి జేఈఈ-అడ్వాన్స్‌డ్‌కు అర్హత లభిస్తుంది. దేశవ్యాప్తంగా ఈ పరీక్షను ఈ నెల 26న నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో.. అడ్వాన్స్‌డ్‌లో సత్తా చూపేందుకు నిపుణుల ఎగ్జామ్ టిప్స్..

26న అడ్వాన్స్‌డ్ పరీక్ష

జేఈఈ అడ్వాన్స్‌డ్‌ను ఈ నెల(మే) 26న నిర్వహించనున్నారు. మొత్తం రెండు పేపర్లుగా మూడు సబ్జెక్ట్‌లలో పరీక్ష జరుగుతుంది. ఈసారి కూడా పరీక్ష గత ఏడాది మాదిరిగానే ఉంటుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రతి పేపర్‌లోనూ మ్యాథమెటిక్స్,ఫిజిక్స్,కెమిస్ట్రీల నుంచి 17ప్రశ్నలు చొప్పున అడిగే అవకాశం ఉంది. అంటే.. ఒక్కో పేపర్‌లో 51ప్రశ్నలు ఉండొచ్చు. అదే విధంగా..ఒక్కో పేపర్‌కు 180 మార్కులు చొప్పున రెండు పేపర్లను కలిపి 360 మార్కులకు పరీక్ష జరిగే అవకాశముంది.

రివిజన్‌కు ప్రాధాన్యం

ప్రస్తుతం సమయంలో విద్యార్థులు పూర్తిగా రివిజన్‌కే ప్రాధాన్యం ఇవ్వాలి. ఇప్పటికే తాము రాసుకున్న నోట్స్ లేదా రెడీ రెకనర్స్ ఆధారంగా పునశ్చరణ చేసుకోవాలి. అలా పునశ్చరణ చేసుకుంటున్నప్పుడే.. సంబంధిత టాపిక్స్ ప్రాథమిక భావనలు, సూత్రాలు, అన్వయం వంటి వాటిని అవలోకనం చేసుకోవాలి. రివిజన్ సమయంలోనూ వెయిటేజీ ఆధారంగా వాటికి ప్రాధాన్యం ఇవ్వడం మేలు చేస్తుంది. ఇందుకోసం గత ప్రశ్న పత్రాలను పరిశీలించాలి.

వెయిటేజీకి అనుగుణంగా

రివిజన్ సమయంలో అభ్యర్థులు సబ్జెక్ట్‌ల వారీగా అత్యంత ముఖ్యమైన అంశాలపై ఫోకస్ చేయాలి. మ్యాథమెటిక్స్‌లో.. కోఆర్డినేట్ జామెట్రీ, డిఫరెన్షియల్ కాలిక్యులస్, ఇంటిగ్రల్ కాలిక్యులస్, మ్యాట్రిక్స్ అండ్ డిటర్మినెంట్స్‌పై దృష్టి పెట్టాలి.

కెమిస్ట్రీలో.. కెమికల్ బాండింగ్, ఆల్కైల్ హలైడ్; ఆల్కహాల్ అండ్ ఈథర్, కార్బొనైల్ కాంపౌండ్స్, అటామిక్ స్ట్రక్చర్ అండ్ న్యూక్లియర్ కెమిస్ట్రీ, థర్మో డైనమిక్స్ అండ్ థర్మో కెమిస్ట్రీలను చదవాలి. ఫిజిక్స్‌లో.. ఎలక్ట్రో డైనమిక్స్; మెకానిక్స్; హీట్ అండ్ థర్మో డైనమిక్స్‌పై పట్టు సాధించాలి.

మోడల్ టెస్ట్‌లు

ప్రస్తుతం సమయంలో రెండు లేదా మూడు మోడల్ టెస్ట్‌లకు హాజరయ్యేలా ప్లాన్ చేసుకోవాలి. పరీక్ష ఫలితం విశ్లేషించుకుని.. తాము చేస్తున్న పొరపాట్లపై అవగాహన ఏర్పరచుకోవాలి. ఆ పొరపాట్లు పరీక్ష హాల్లో పునరావృతం కాకుండా చూసుకోవాలి. ముఖ్యంగా గత నాలుగైదేళ్ల ప్రశ్న పత్రాలను సాధన చేయాలి. పరీక్షలో అడిగే ప్రశ్నల సరళి, మార్కింగ్ విధానాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలి. సింగిల్ కరెక్ట్ కొశ్చన్స్; మల్టిపుల్ ఛాయిస్ కొశ్చన్స్; పేరాగ్రాఫ్ ఆధారిత ప్రశ్నలను సాధన చేయాలి.

ప్రాక్టీస్ టెస్ట్ సదుపాయం

అడ్వాన్స్‌డ్‌కు హాజరవుతున్న విద్యార్థులు.. అడ్వాన్స్‌డ్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న ప్రాక్టీస్ టెస్ట్‌ల సదుపాయాన్ని వినియోగించుకోవాలి. నిర్వాహక ఇన్‌స్టిట్యూట్ ఐఐటీ-చెన్నై అడ్వాన్స్‌డ్ వెబ్‌సైట్‌లో రెండు టెస్ట్‌లను అందుబాటులో ఉంచింది. వీటిని సాధన చేయడం ద్వారా ప్రశ్నల శైలిపై అవగాహన పెరుగుతుంది.

కొత్త అంశాలు

జేఈఈ-మెయిన్‌లో ఈ ఏడాది పలు టాపిక్స్‌ను తొలగించిన సంగతి తెలిసిందే. దీంతో.. మెయిన్ ఎగ్జామ్ పూర్తయ్యే వరకు విద్యార్థులు ఆ సిలబస్‌కు అనుగుణంగానే ప్రిపరేషన్ సాగించి ఉంటారు. కాని అడ్వాన్స్‌డ్ సిలబస్‌లో మాత్రం ఎలాంటి మార్పు లేదని స్పష్టమైంది. దీంతో మెయిన్ ప్రిపరేషన్ సమయంలో విస్మరించిన టాపిక్స్‌పై విద్యార్థులు ఇప్పుడు దృష్టిపెట్టాల్సి ఉంటుంది. వీటికి సంబంధించి అడ్వాన్స్‌డ్ పరీక్షలో లభిస్తున్న వెయిటేజీకి అనుగుణంగా ప్రాధాన్యం క్రమంలో సన్నద్ధమవ్వాలి.

ఒత్తిడికి దూరంగా

చివరి సమయంలో అభ్యర్థులు చేసే పొరపాటు.. రాత్రింబవళ్లు పుస్తకాలతో కుస్తీ పట్టడం. పరీక్ష సమీపిస్తున్న తరుణంలో అతిగా చదవడం వల్ల అనవసరమైన ఒత్తిడికి గురయ్యే ఆస్కారముంది. కాబట్టి బ్యాలెన్స్‌డ్ ప్రిపరేషన్ కొనసాగిస్తూ ఒత్తిడికి దూరంగా ఉండాలి. ప్రశ్నను ఎలా అడిగినా సమాధానం ఇవ్వగలమనే ఆత్మవిశ్వాసంతో ముందుకుసాగాలి. సింగిల్ కరెక్ట్ కొశ్చన్స్, మల్టిపుల్ ఛాయిస్ కొశ్చన్స్, పేరాగ్రాఫ్ ఆధారిత ప్రశ్నలను సాధన చేయడం ద్వారా పరీక్షలో ఏమైనా మార్పులు జరిగినా.. ఎలాంటి ఒత్తిడి లేకుండా సమాధానాలు ఇచ్చే సంసిద్ధత లభిస్తుంది.

పరీక్ష రోజు ఇలా

- ఎలాంటి పోటీ పరీక్ష అయినా.. ఎన్ని సంవత్సరాలు కృషి చేసినా.. పరీక్ష రోజు చూపే ప్రతిభే అత్యంత నిర్ణయాత్మకంగా నిలుస్తుంది.
- పరీక్ష రోజు ముందుగా ప్రశ్న పత్రం ఆసాంతం చదివేందుకు కొంత సమయం కేటాయించాలి. దాని ఆధారంగా తమకు సులభంగా ఉన్న ప్రశ్నలను గుర్తించాలి. ముందుగా వాటికి సమాధానాలు ఇవ్వాలి.
- వీలైతే పరీక్ష ముగియడానికి ముందు పది లేదా పదిహేను నిమిషాలపాటు సమాధానాలు రివ్యూ చేసుకోవాలి.
- సమాధానాలు ఇచ్చే సమయంలో ఏమైనా సందిగ్ధత ఉంటే మార్క్ ఫర్ రివ్యూ బటన్‌పై క్లిక్ చేసి.. చివర్లో సమాధానాల రివ్యూ సమయంలో నిశ్చితాభిప్రాయానికి వచ్చి సదరు సమాధానాన్ని సేవ్ చేయాలి.

జేఈఈ అడ్వాన్స్‌డ్.. ముఖ్యాంశాలు

- ప్రాక్టీస్‌కు ప్రాధాన్యమిస్తూ అప్లికేషన్ ఓరియెంటేషన్‌తో కొశ్చన్స్ సాధన చేయాలి.
- ఇంటీజర్స్, ప్యాసేజ్ ఆధారిత ప్రశ్నలకు ప్రాధాన్యం ఇవ్వాలి.
- కనీసం రెండు మోడల్ టెస్ట్‌లు, మాక్ టెస్ట్‌లకు హాజరు కావాలి.
- అన్ని సబ్జెక్ట్‌లలో, అన్ని టాపిక్స్‌లో కాన్సెప్ట్స్, ఫార్ములాలపై పూర్తి అవగాహన ఏర్పరచుకోవాలి.
- పరీక్ష రోజు హాల్లోకి అనుమతించే సమయాని కంటే గంట ముందుగా చేరుకోవాలి.
- మానసిక ఒత్తిడి లేకుండా చూసుకోవాలి. తేలికపాటి ఆహారం తీసుకోవాలి.
- పరీక్ష హాల్లో.. పరీక్ష సమయంలో కంప్యూటర్ స్క్రీన్‌పై అందుబాటులో ఉండే కౌంట్‌డౌన్ టైమర్‌ను చూసుకుంటూ ఉండాలి.
- మొదటి పేపర్ పూర్తయిన తర్వాత దాని గురించి మర్చిపోయి రెండో పేపర్‌కు సన్నద్ధం కావాలి.

జేఈఈ - అడ్వాన్స్‌డ్-2024.. ముఖ్య తేదీలు

- అడ్మిట్ కార్డ్ డౌన్‌లోడ్ సదుపాయం: 2024, మే 17 - 26
- జేఈఈ అడ్వాన్స్‌డ్ తేదీ: 2024, మే 26 (పేపర్-1 ఉదయం 9 నుంచి 12 వరకు; పేపర్-2 మధ్యాహ్నం 2:30 నుంచి 5:30 వరకు)
- ఫలితాల వెల్లడి: 2024, జూన్ 9
- జోసా కౌన్సెలింగ్ ప్రక్రియ: 2024, జూన్ 10 నుంచి
- వివరాలకు వెబ్‌సైట్: https://jeeadv.ac.in

విద్య, ఉద్యోగ సమాచారం

ఫ్యాక్ట్, కేరళలో 98 అప్రెంటిస్‌లు

ఉద్యోగమండల్(కేరళ)లోని ది ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ ట్రావెన్‌కోర్ లిమిటెడ్(ఫ్యాక్ట్) అప్రెంటిస్‌ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం ఖాళీల సంఖ్య:** 98
» **విభాగాలు:** ఫిట్టర్, మెషినిస్ట్, ఎలక్ట్రీషియన్, ప్లంబర్, మెకానిక్ మోటార్ వెహికల్, కార్పెంటర్, మెకానిక్(డీజిల్), ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్, వెల్డర్(గ్యాస్ అండ్ ఎలక్ట్రిక్), పెయింటర్, సీఓపీఏ/ఫ్రంట్ ఆఫీస్ అసిస్టెంట్.
» **అర్హత:** 60 శాతం మార్కులతో సంబంధిత ట్రేడుల్లో ఐటీఐ ఉత్తీర్ణులవ్వాలి. ఐటీఐ ట్రేడు సర్టిఫికేట్ ఉండాలి. » **వయసు:** 01.04.2024 నాటికి 23 ఏళ్లు మించకూడదు.
» **స్టైపెండ్:** నెలకు రూ.7000.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా.
» **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది:** 20.05.2024
» **వెబ్‌సైట్:** https://fact.co.in

ఇండియన్ ఆర్మీలో 30 డెంటల్ కార్ప్స్ పోస్టులు

ఇండియన్ ఆర్మీలో షార్ట్ సర్వీస్ కమిషన్(ఎస్ఎస్‌సీ) ద్వారా డెంటల్ కార్ప్స్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 30
» **అర్హత:** బీడీఎస్/ఎండీఎస్ ఉత్తీర్ణులవ్వాలి.
» **వయసు:** 31.12.2024 నాటికి గరిష్ఠ వయోపరిమితి 45 ఏళ్లకు మించకూడదు.
» **వేతనం:** నెలకు రూ.61,300 నుంచి 1,20,900.
» **ఎంపిక విధానం:** అప్లికేషన్ స్క్రీనింగ్, ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామినేషన్ ఆధారంగా ఎంపికచేస్తారు.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా.
» **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది:** 05.06.2024
» **వెబ్‌సైట్:** https://joinindianarmy.nic.in

టీఎంసీ, ముంబైలో సైంటిఫిక్ ఆఫీసర్ పోస్టులు

ముంబైలోని టాటా మెమోరియల్ సెంటర్‌కు చెందిన టాటా మెమోరియల్ హాస్పిటల్‌లో.. ఒప్పంద ప్రాతిపదికన సైంటిఫిక్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **అర్హత:** పీజీ(ఆడియాలజీ/ఆడియాలజీ అండ్ స్పీచ్ లాంగ్వేజ్ పాథాలజీ) ఉత్తీర్ణతతో పాటు పని అనుభవం ఉండాలి.
» **వేతనం:** నెలకు రూ.50,000 నుంచి రూ.60,000
» **పనిచేయాల్సిన ప్రదేశం:** టాటా మెమోరియల్ హాస్పిటల్, డా.ఎర్నెస్ట్ బోర్జెస్ రోడ్డు, పరేల్, ముంబై.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా.
» **ఆన్‌లైన్ దరఖాస్తు ప్రారంభతేది:** 16.04.2024.
» **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది:** 31.05.2024
» **వెబ్‌సైట్:** https://tmc.gov.in

ట్రిపుల్ ఐటీ, ఏపీలో పీయూసీ, బీటెక్ కోర్సుల్లో ప్రవేశాలు

ఏపీలోని రాజీవ్‌గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్(ఆర్జీయూకేటీ) నిర్వహిస్తున్న నాలుగు ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లలో 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి రెండేళ్ల పీయూసీ, నాలుగేళ్ల బీటెక్ కోర్సుల్లో ప్రవేశాల కోసం దరఖాస్తులు కోరుతోంది.

» **ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లు:** ఆర్‌కే వ్యాలీ క్యాంపస్, నూజివీడు క్యాంపస్, శ్రీకాకుళం క్యాంపస్, ఒంగోలు క్యాంపస్.
» **అర్హత:** 2024లో పదో తరగతి ఉత్తీర్ణులవ్వాలి.
» **ఎంపిక విధానం:** అభ్యర్థుల మెరిట్, కేటగిరీ ఆధారంగా క్యాంపస్‌లను కేటాయిస్తారు.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా.
» **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది:** 25.06.2024.
» **పూర్తి వివరాలకు వెబ్‌సైట్:** https://www.rgukt.in

ఐపీపీబీ, న్యూఢిల్లీలో 54 ఎగ్జిక్యూటివ్ పోస్టులు

న్యూఢిల్లీలోని ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ లిమిటెడ్(ఐపీపీబీ).. కాంట్రాక్ట్ ప్రాతిపదికన ఎగ్జిక్యూటివ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 54
» **పోస్టుల వివరాలు:** ఎగ్జిక్యూటివ్(అసోసియేట్ కన్సల్టెంట్)-28, ఎగ్జిక్యూటివ్ (కన్సల్టెంట్)-21, ఎగ్జిక్యూటివ్(సీనియర్ కన్సల్టెంట్)-05.
» **అర్హత:** బీఈ/బీటెక్ లేదా బీసీఏ/బీఎస్సీ(కంప్యూటర్ సైన్స్/ఐటీ/ఎలక్ట్రానిక్స్)లేదా ఎంసీఏ ఉత్తీర్ణతతో పాటు పని అనుభవం ఉండాలి.
» **వేతనం:** ఏడాదికి ఎగ్జిక్యూటివ్(అసోసియేట్ కన్సల్టెటంట్) పోస్టుకు రూ.10,00,000, ఎగ్జిక్యూటివ్(కన్సల్టెంట్) పోస్టుకు రూ.15,00,000, ఎగ్జిక్యూటివ్(సీనియర్ కన్సల్టెంట్) పోస్టుకు రూ.25,00,000.
» **ఎంపిక విధానం:** అసెస్‌మెంట్, ఆన్‌లైన్ టెస్ట్, ఇంటర్వ్యూ, గ్రూప్ డిస్కషన్ ఆధారంగా ఎంపికచేస్తారు.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా.
» **ఆన్‌లైన్ దరఖాస్తు ప్రారంభతేది:** 04.05.2024.
» **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది:** 24.05.2024
» **పోస్టింగ్ స్థలం:** ఢిల్లీ/ముంబై/చెన్నై.
» **వెబ్‌సైట్:** www.ippbonline.com

హాల్ బెంగళూరులో సీనియర్ మెడికల్ ఆఫీసర్ పోస్టులు

బెంగళూరులోని హిందూస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హాల్).. తాత్కాలిక ప్రాతిపదికన సీనియర్ మెడికల్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 04.
» **పోస్టుల వివరాలు:** సీనియర్ మెడికల్ ఆఫీసర్(ఈఎన్‌టీ)-01, సీనియర్ మెడికల్ ఆఫీసర్(ఎమర్జెన్సీ మెడిసిన్)-01, సీనియర్ మెడికల్ ఆఫీసర్(మెడిసిన్)-01, మెడికల్ ఆఫీసర్(జనరల్ డ్యూటీ)-01.
» **అర్హత:** సంబంధిత విభాగంలో ఎంబీబీఎస్ ఉత్తీర్ణతతో పాటు పని అనుభవం ఉండాలి.
» **వయసు:** గ్రేడ్2 పోస్టులకు 35 ఏళ్లు, గ్రేడ్ 3 పోస్టులకు 45 ఏళ్లు మించకూడదు.
» **వేతనం:** నెలకు గ్రేడ్2 పోస్టులకు రూ.40,000 నుంచి రూ.1,40,000, గ్రేడ్3 పోస్టులకు రూ.50,000 నుంచి రూ.1,60,000.
» **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ద్వారా.
» **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తును చీఫ్ మేనేజర్(హెచ్ఆర్), హిందూస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్, ఇండస్ట్రియల్ హెల్త్ సెంటర్, సుర్జన్‌దాస్ రోడ్, విమానపుర పోస్ట్, బెంగళూరు-560017 చిరునామకు పంపించాలి.
» **దరఖాస్తులకు చివరితేది:** 13.05.2024.
» **వెబ్‌సైట్:** https://www.hal-india.co.in

పెత్తందార్లపై యుద్ధం.. పేదలంతా సిద్ధం!

సాక్షి
సోమవారం । 13 । మే । 2024
విజయవాడ । www.sakshi.com

క్లుప్తంగా...

ముస్లింల మద్దతు జగన్‌కే

- ముస్లిం జేఏసీ రాష్ట్ర కన్వీనర్ మునీర్ అహ్మద్ స్పష్టీకరణ



సాక్షి, అమరావతి/లబ్బీపేట(విజయవాడ తూర్పు): రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, అగ్రవర్ణ పేదలను ఆదుకోవడంలోనూ, అండగా నిలవడంలోనూ ముందున్న సీఎం వైఎస్ జగన్‌ను మరోసారి గెలిపించాలని ఏపీ ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) రాష్ట్ర కన్వీనర్ షేక్ మునీర్ అహ్మద్ పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు రాష్ట్రంలో ముస్లిం మైనార్టీల హక్కులను కాపాడడంలో ఘోరంగా విఫలమయ్యారని, పేదలంటే ఆయనకు చిన్నచూపు అన్నారు. మతం సాకు చూపి ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తామని కంకణం కట్టుకున్న బీజేపీతో అంటకాగుతున్న బాబు అండ్‌కోను ఘోరంగా ఓడించాలన్నారు. ముస్లిం రిజర్వేషన్లను కాపాడతానని ప్రకటించి సీఎం వైఎస్ జగన్ మైనార్టీలకు భరోసా ఇచ్చారని చెప్పారు. టీడీపీ పాలనలో గుంటూరులో నిర్వహించిన 'నారా హమారా' కార్యక్రమంలో ప్రశ్నించిన ముస్లిం యువకులపై బాబు దేశ ద్రోహం కేసులు పెట్టిస్తే.. సీఎం వైఎస్ జగన్ వచ్చాక ఆ కేసులను ఎత్తివేశారన్నారు. 2014, 2019 ఎన్నికల్లో ముస్లింలకు కనీస ప్రాధాన్యత ఇవ్వలేదని, అదే సీఎం జగన్ మాత్రం 2014లో ఐదుగురు ముస్లింలకు, ప్రస్తుత ఎన్నికల్లో ఏడుగురికి ఎమ్మెల్యేలుగా అవకాశం ఇచ్చారని గుర్తుచేశారు. ఈ ఎన్నికల అనంతరం ఒకరికి రాజ్యసభ సభ్యుడిగా అవకాశం ఇస్తానని సీఎం జగన్ ప్రకటించారని స్పష్టం చేశారు.

వైద్య ఉపకరణాల ఉత్పత్తిలో మెడ్‌టెక్ జోన్ ఓ విప్లవం

సాక్షి, విశాఖపట్నం: వైద్య ఉపకరణాల తయారీలో భారత్ రోజు రోజుకూ కొత్త విప్లవం సృష్టిస్తోందని కేంద్ర టెలికమ్యూనికేషన్ సెక్రటరీ నీరజ్ మిట్టల్ తెలిపారు. ఈ వినూత్న అభివృద్ధికి కారణం.. ప్రపంచానికే దిక్సూచిగా నిలుస్తూ.. అద్భుతమైన సేవలందిస్తున్న విశాఖలోని ఏపీ మెడ్‌టెక్ జోన్ వల్లే సాధ్యమైందని 'ఎక్స్' వేదికగా మిట్టల్ కితాబిచ్చారు. ప్రపంచ దేశాలకు మెడికల్ ఎక్విప్‌మెంట్ ఎగుమతులు పెరిగాయనీ.. కుట్లు వేసే దారం నుంచి గుండెలో అమర్చే స్టెంట్స్ వరకూ, అత్యాధునిక వైద్య పరికరాలు, పరిశోధనలకు మెడ్‌టెక్ జోన్ కేంద్రంగా మారిందని ఆయన పేర్కొన్నారు.

మాదిగలపై దాడి చేసేవారికి మందకృష్ణ మద్దతు సిగ్గుచేటు

- మాదిగ లాయర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పుసులూరి జీవా

నెహ్రూనగర్: మాదిగలపై దాడులు చేస్తున్న వారికి మందకృష్ణమాదిగ మద్దతివ్వడం సిగ్గుచేటని మాదిగ లాయర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పుసులూరి జీవా మండిపడ్డారు. ఆదివారం ఏసీ కాలేజీ ఎదురుగా ఉన్న అసోసియేషన్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. హోంమంత్రి తానేటి వనిత, నందిగం సురేష్‌పై భౌతికదాడులు, దౌర్జన్యాలు, హత్యాయత్నాలు చేస్తున్న టీడీపీకి మాదిగల్ని ఓటు వేయమని ఎలా చెబుతారని నిలదీశారు. మాదిగలపై కేసు పెట్టిన, మాదిగ ప్రజాప్రతినిధులపై దాడులు చేసిన, వర్గీకరణ కోసం 2009 ఉమ్మడి రాష్ట్రంలో గాంధీభవన్‌లో ఐదుగురు పెట్రోల్ పోసుకుని చనిపోయినప్పటికీ.. వారి కుటుంబ సభ్యులను పట్టించుకోకుండా నడిరోడ్డున వేసిన ఘనుడు మందకృష్ణమాదిగ అని ధ్వజమెత్తారు. మాదిగలపై వివక్ష చూపుతున్న మందకృష్ణ మాటలు మాదిగలు వినే పరిస్థితి లేదన్నారు. మాదిగలంతా సీఎం జగన్‌ను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.

జనసేన తప్పుడు ప్రచారంపై ఈసీ ఆగ్రహం

- ఓటు వేయనీయకుండా ముందే వేళ్లపై సిరా పూస్తున్నారంటూ నాగబాబు ఆరోపణ

సాక్షి, అమరావతి: సామాజిక మాధ్యమాల ద్వారా జనసేన చేస్తున్న తప్పుడు ప్రచారంపై ఎన్నికల సంఘం ఆగ్రహం వ్యక్తం చేసింది. జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కొణిదల నాగబాబు వీడియో ద్వారా చేసిన దుష్ప్రచారాన్ని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా ఖండించారు. అధికార పార్టీ చెరగని సిరాతో తమకు ఓటు వేయని వాళ్లను గుర్తించి.. వారికి నగదు ఇచ్చి.. ఓటు వేయనీయకుండా ముందే వేళ్లపై సిరా గుర్తులు వేస్తోందంటూ నాగబాబు ఒక కట్టుకథ అల్లి దాన్ని సామాజిక మాధ్యమాల ద్వారా వైరల్ చేశారు. దీనిని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం ఎక్స్(ట్విట్టర్) వేదికగా, ప్రకటన ద్వారా ఖండించింది. నాగబాబు వీడియోను ట్యాగ్ చేస్తూ ఇలాంటి తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని ఓటర్లకు సూచించింది. చెరగని సిరా భారత ఎన్నికల సంఘం వద్ద మాత్రమే అందుబాటులో ఉంటుందని తెలిపింది. ఇతరులెవ్వరికీ అందుబాటులో ఉండదని స్పష్టం చేసింది. ఓటర్లను గందరగోళ పరిచేలా తప్పుడు వార్తలను ప్రసారం చేయవద్దని హితవు పలికింది. ఎవరైనా ఇతర సిరాల ద్వారా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.

ఈసీ ద్వంద్వ వైఖరి

సినీనటుడు అల్లు అర్జున్ పర్యటనపై తీవ్ర ఆగ్రహం

- నంద్యాల ఎస్పీ, డీఎస్పీ, సీఐలపై కఠిన చర్యలు
- అదేరోజు పిఠాపురంలో పర్యటించిన రామ్‌చరణ్
- సెక్షన్ 144 నిబంధన ఉల్లంఘన
- ఏమాత్రం పట్టించుకోని ఈసీ
- టీడీపీ కుట్ర రాజకీయాలకు తలొగ్గుతోందని తీవ్ర విమర్శలు

టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు కుట్రపూరితంగా ఎన్నికల కమిషన్‌ను ఏ స్థాయిలో ప్రభావితం చేస్తున్నారో మరోసారి రుజువైంది. అధికార పార్టీపై ఫిర్యాదు చేయడమే ఆలస్యం తక్షణమే కఠిన చర్యలు తీసుకుంటున్న ఈసీ.. టీడీపీ కూటమి కార్యక్రమాలపై మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండటం గమనార్హం. శనివారం నంద్యాలలో స్టార్ హీరో అల్లు అర్జున్ పర్యటనలో భారీగా ప్రజలు పాల్గొన్నారంటూ జిల్లా ఎస్పీతోపాటు డీఎస్పీ, సీఐలకు చార్జ్ మెమోలు జారీ చేసిన ఎన్నికల కమిషన్ అదే రోజు పిఠాపురంలో హీరో రామ్ చరణ్ పర్యటనకు సంబంధించి మాత్రం నిర్లిప్తంగా వ్యవహరించడం ఈసీ ద్వంద్వ వైఖరికి నిదర్శనం. ఎన్నికల నియమావళి అమలులోకి వచ్చినప్పటి నుంచి చంద్రబాబు కుట్ర రాజకీయాలు, ఢిల్లీ స్థాయిలో వ్యవస్థల మేనేజ్‌మెంట్‌కు ఈసీ తలొగ్గుతున్నట్లు పలు సందర్భాల్లో స్పష్టంగా వెల్లడైంది.

– సాక్షి, అమరావతి

ఇటు కఠిన చర్యలు..

వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా నంద్యాల అసెంబ్లీ స్థానానికి పోటీ చేస్తున్న సిట్టింగ్ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రారెడ్డి చిరకాలంగా అల్లు అర్జున్‌కు స్నేహితుడు. శనివారం అల్లు అర్జున్ తన సతీమణితో కలసి నంద్యాలలోని శిల్పా రవిచంద్రారెడ్డి నివాసానికి వచ్చారు. ప్రజలకు సేవ చేస్తున్న తన స్నేహితుడు, వైఎస్సార్‌సీపీ అభ్యర్థి శిల్పా రవిచంద్రారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఆయన పిలవకపోయినా తనంతట తానే స్వయంగా వచ్చి మద్దతు తెలియచేస్తున్నట్లు అల్లు అర్జున్ చెప్పారు. నిజానికి ఇది స్నేహపూర్వక వ్యక్తిగత పర్యటనే. ఎన్నికల ప్రచారం కాదు. అల్లు అర్జున్ పర్యటన సందర్భంగా ప్రచార సభ నిర్వహించాలని వైఎస్సార్‌సీపీ భావించలేదు. అందువల్ల రిటర్నింగ్ అధికారి నుంచి ముందస్తు అనుమతి తీసుకోలేదు. అయితే విశేష ప్రేక్షకాదరణ కలిగిన అల్లు అర్జున్ నంద్యాల వచ్చారనే సమాచారం సోషల్ మీడియాలో వైరల్ కావడంతో భారీ సంఖ్యలో అభిమానులు తరలి వచ్చారు. వారంతా స్వచ్ఛందంగా వచ్చిన వారే. వైఎస్సార్‌సీపీ ఎలాంటి జన సమీకరణ చేయలేదు. దీంతో పోలీసులకు కూడా ఎలాంటి సమాచారం లేదు. శిల్పా రవిచంద్రారెడ్డి నివాసం బాల్కనీ నుంచి అల్లు అర్జున్ తన అభిమానులకు అభివాదం చేసి లోపలికి వెళ్లిపోయారు. వారిని ఉద్దేశించి ఎలాంటి ప్రసంగాలు చేయలేదు. ఇందులో పోలీసులు చేయగలిగింది కూడా ఏమీ లేదు. కట్టడి చేయాల్సిన అవసరం ఏర్పడలేదు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదు. అయితే అల్లు అర్జున్ రాకతో టీడీపీ బెంబేలెత్తింది. ఈ పర్యటనతో నంద్యాల నియోజకవర్గంలోనే కాకుండా



రాష్ట్రవ్యాప్తంగా అల్లు అర్జున్ అభిమానులకు ఒక సందేశం వెళ్లిందని ఆందోళన చెందింది. దీంతో అల్లు అర్జున్ పర్యటనపై ఫిర్యాదు చేసింది. దీనిపై ఈసీ వెంటనే స్పందించింది. 144 సెక్షన్ ఉన్నా అల్లు అర్జున్ అభిమానులు అంత భారీగా ఎలా చేరుకోగలిగారంటూ నంద్యాల ఎస్పీ కె.రఘువీరారెడ్డి, డీఎస్పీ ఎన్.రవీంద్రనాథ్ రెడ్డి, టూ టౌన్ సీఐ కె.రాజరెడ్డిలకు చార్జ్ మెమో జారీ చేసింది. శనివారం రాత్రి 7 గంటల లోగా చార్జ్‌మెమో జారీ చేసి రాత్రి 8 గంటల లోపే ఈసీకి నివేదిక సమర్పించాలని డీజీపీని ఆదేశించింది. ఆ ముగ్గురు అధికారులపై 60 రోజుల్లోగా శాఖాపరమైన విచారణ పూర్తి చేయాలని పేర్కొంది. ఈసీ అనుమతి లేకుండా శాఖాపరమైన విచారణను ముగించకూడదని స్పష్టం చేసింది. అసలు అది ఎన్నికల ప్రచార సభే కాదు. అది పూర్తిగా అల్లు అర్జున్ వ్యక్తిగత పర్యటన. సమాచారం తెలుసుకుని ఆయన అభిమానులు స్వచ్ఛందంగా తరలివస్తే ఎస్పీ, డీఎస్పీ, సీఐలు మాత్రం ఏం చేయగలరు? అందులో వారి వైఫల్యం ఏముంది? ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకపోయినా సరే ముగ్గురు అధికారులపై ఈసీ అంత కఠిన చర్యలకు ఆదేశించడం ఏమిటని పోలీసు వర్గాలు విస్మయం వ్యక్తం చేస్తున్నాయి. చంద్రబాబు కుట్రలకు ఈసీ తలొగ్గుతోందని పేర్కొంటున్నారు.



అటు ఉదాసీనత..

ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే.. హీరో రామ్ చరణ్ కూడా జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పోటీ చేస్తున్న పిఠాపురంలో శనివారమే పర్యటించారు. తన తల్లి కొణిదెల సురేఖ, మేనమామ అల్లు అరవింద్‌తో కలిసి పిఠాపురంలో పాదగయ క్షేత్రానికి వెళ్లారు. అనంతరం పిఠాపురంలోని పవన్ కళ్యాణ్ నివాసానికి చేరుకున్నారు. అక్కడ ఆయన అభిమానులు, జనసేన కార్యకర్తలు భారీగా గుమిగూడారు. పవన్ కళ్యాణ్ నివాసం బాల్కనీ నుంచి ఆయనతో పాటు రామ్‌చరణ్ కూడా అభిమానులకు అభివాదం చేశారు. ఆ ప్రాంతంలో కూడా 144 సెక్షన్ అమలులో ఉంది. మరి ఈ విషయాన్ని ఈసీ ఏమాత్రం పట్టించుకోలేదు. కాకినాడ జిల్లా ఎస్పీ, పిఠాపురం డీఎస్పీ, సీఐలపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. వారికి చార్జ్‌మెమో జారీ చేయలేదు. ఈసీ ఇలాంటి ద్వంద్వ వైఖరి ఎందుకు ప్రదర్శిస్తోందని పరిశీలకులు ప్రశ్నిస్తున్నారు.

ఎన్నికల కమిషన్ కాదు.. ఏకపక్ష కమిషన్

- చంద్రబాబుపై 250 ఫిర్యాదులు ఇస్తే ఒక్క దానిపై చర్యల్లేవు
- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు ధ్వజం



ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేస్తున్న మల్లాది విష్ణు, మనోహర్ రెడ్డి, నారాయణమూర్తి, శ్రీనివాసరెడ్డి

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో ఎన్నికల కమిషన్ పూర్తిగా ఏకపక్ష కమిషన్‌గా మారిపోయిందని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు మండిపడ్డారు. చంద్రబాబుపై ఆధారాలతో సహా 250 ఫిర్యాదులు ఇస్తే ఒక్కదానిపైనా చర్యలు తీసుకోలేదని ధ్వజమెత్తారు. శనివారం చిత్తూరు, నంద్యాల సభల్లో చంద్రబాబు మాట్లాడిన మాటలపై ఆదివారం ఎన్నికల కమిషన్‌ను కలిసి విష్ణు ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్నికల కమిషన్ పూర్తిగా టీడీపీ, బీజేపీ కనుసన్నల్లో నడుస్తోందన్నారు. ఒకే విషయానికి పక్క రాష్ట్రంలో ఒకలా, ఇక్కడ ఒకలా చర్యలు ఉన్నాయని ఆరోపించారు. ఇదెంతవరకు న్యాయమని ప్రశ్నించారు. చంద్రబాబు గతంలో వైఎస్సార్ చేతుల్లో రెండుసార్లు ఓడిపోయారని గుర్తు చేశారు. ఇప్పుడు మళ్లీ సీఎం వైఎస్ జగన్ చేతిలో రెండోసారి ఓడిపోవడం ఖాయమన్నారు. రాష్ట్ర ప్రజల హక్కుల గురించి, వారికి రావాల్సిన వాటి గురించి బీజేపీ ఎక్కడా మాట్లాడటం లేదని ఆరోపించారు. 'ఎన్నికల నోటిఫికేషన్ వచ్చినప్పటి నుంచి ఈనాడు పత్రిక దారుణంగా సీఎం వైఎస్ జగన్‌పై విషం జిమ్ముతోంది. ఆ పత్రిక టీడీపీకి కరపత్రంలా మారింది. గత 50 ఏళ్లలో ఇంత సుపరిపాలన అందించిన ముఖ్యమంత్రి ఎవరూ లేరు. అలాంటి సీఎం వైఎస్ జగన్‌ను అభాసుపాలు చేయడానికి ఈనాడు పత్రిక ప్రయత్నిస్తోంది. ఒక చానెల్లో ప్రశాంత్ కిశోర్‌ని కూర్చోపెట్టుకొని సీఎం వైఎస్ జగన్ ఇమేజ్‌కు నష్టం కలిగేలా ప్రశ్నలు అడిగిన రవిప్రకాశ్‌పై చర్యలు తీసుకోవాలి. పీకే ఎక్కడ సర్వేలు వెల్లడించినా అవేమీ నిజం కాలేదు. ఈ ప్రభుత్వంపై బురద చల్లాలని ఆ చానెల్ ప్రయత్నిస్తోంది' అని మల్లాది విష్ణు మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ అధ్యక్షుడు మలసాని మనోహర్‌రెడ్డి, నవరత్నాల కార్యక్రమం ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ అంకంరెడ్డి నారాయణమూర్తి, లీగల్ సెల్ సభ్యులు కె.శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

'వుయ్ యాప్'పై కఠిన చర్యలు తీసుకోండి

- ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తోన్న ఈ టీడీపీ యాప్
- ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడుతోన్న టీడీపీ
- డేటా చౌర్యంతో ఓటర్ల భద్రతకు ముప్పు
- రాష్ట్రవ్యాప్తంగా పోలీసులకు వైఎస్సార్‌సీపీ నేతల ఫిర్యాదులు

సాక్షి, అమరావతి: టీడీపీకి చెందిన 'వుయ్ యాప్'పై కఠిన చర్యలు తీసుకోవాలని వైఎస్సార్‌సీపీ నేతలు కోరారు. ఈ యాప్ ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తోందని ఆరోపించారు. ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడుతోందన్నారు. డేటా చౌర్యంతో ఓటర్ల భద్రతకు ముప్పు కలిగిస్తోందని ధ్వజమెత్తారు. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ నేతలు ఆదివారం 'వుయ్ యాప్'పై ఆధారాలతో సహా పోలీసులకు ఫిర్యాదులు చేశారు. ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడేందుకే టీడీపీ ప్రత్యేకంగా 'వుయ్ యాప్'ను రూపొందించిందన్నారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తున్న టీడీపీ అధినేత చంద్రబాబు, ఆ పార్టీ అభ్యర్థులపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పటికే టీడీపీ వుయ్ యాప్ ద్వారా అక్రమాలకు పాల్పడుతోందని ఎన్నికల సంఘం, డీజీపీలకు వైఎస్సార్‌సీపీ ఈ-మెయిల్స్ ద్వారా ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. అయినా సరే ఆ యాప్ పేరిట టీడీపీ అక్రమాలు కొనసాగుతుండటంతో ఒంగోలు ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు బాలినేని శ్రీనివాసరెడ్డి, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ప్రకాశం జిల్లా ఎస్పీకి, బాపట్ల ఎంపీ అభ్యర్థి నందిగం సురేశ్ బాపట్ల జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. వైఎస్సార్‌సీపీ ఫిర్యాదుల్లో పేర్కొన్న అంశాలు ఇలా ఉన్నాయి..

- ప్రజాప్రాతినిధ్య చట్టం, ఐటీ చట్టం, ఈసీ మార్గదర్శకాలకు విరుద్ధంగా టీడీపీ 'వుయ్ యాప్'ను రూపొందించి ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడుతోంది.
- నియోజకవర్గాలవారీగా ఓటర్ల పేర్లు, వయసు, చిరునామా, కులం, మతం, ఫోన్ నంబర్లు, ఆధార్ నంబర్లు, బ్యాంకు ఖాతాలు, ఇతర వివరాలను నిబంధనలకు విరుద్ధంగా ఆ యాప్‌లో పొందుపరిచింది. తద్వారా ఓటర్ల వ్యక్తిగత గోప్యత హక్కుకు భంగం కలిగిస్తోంది.
- ఓటర్ల కదలికలను నిబంధనలకు విరుద్ధంగా ట్రాక్ చేస్తూ వారి భద్రతకు ముప్పు తెస్తోంది.
- ప్రత్యేకంగా బార్ కోడ్‌లను ముద్రించిన ఓటరు స్లిప్పులు, కరపత్రాలను ఓటర్లకు పంపిణీ చేస్తోంది. అనంతరం నేరుగా ఓటర్ల బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేయడం ద్వారా వారిని ప్రలోభపెడుతోంది. ఫోన్ పే, గూగుల్ పే, ఇతర మార్గాల్లో డిజిటల్ చెల్లింపులు చేస్తూ అక్రమాలకు పాల్పడుతోంది.

వైఎస్సార్‌సీపీకే ఓటేస్తానన్నందుకు అవ్వపై కక్ష సాధింపు

ఆమె ఉంటున్న ఇంటిని ఖాళీ చేయించిన టీడీపీ శ్రేణులు.. నెల్లూరు జిల్లాలో దారుణం

కందుకూరు: ఎన్నికల్లో టీడీపీకి ఓటు వేయను పోండి.. అన్న వృద్ధురాలిపై టీడీపీ నేతలు కక్ష సాధింపునకు దిగారు. వైఎస్సార్‌సీపీకి ఓటు వేస్తానని చెప్పినందుకు ఆమె ఉంటున్న ఇంటిని అప్పటికప్పుడు ఖాళీ చేయించారు. ఈ దారుణ ఘటన శనివారం శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కందుకూరు మండలం ఓగూరులో జరిగింది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కలవకూరి జయమ్మ అనే వృద్ధురాలు గ్రామంలో ఓ ఇంటిని నిర్మించుకుంటూ తాత్కాలికంగా గ్రామంలో మరో ఇంట్లో అద్దెకు ఉంటోంది. ఎన్నికల్లో టీడీపీకి ఓటు వేయాలంటూ ఆ గ్రామానికి చెందిన టీడీపీ నేత అల్లం రాధయ్య ఆమెను కోరారు. అయితే ఆమె తాను టీడీపీకి ఓటు వేయనని, వైఎస్సార్‌సీపీకే వేస్తానంటూ ఆ నాయకుడి ముఖం మీదే చెప్పింది. దీంతో ఆగ్రహించిన ఆయన ఆమె ఉంటున్న ఇల్లు టీడీపీ సానుభూతిపరులది కావడంతో వాళ్ల వద్దకు వెళ్లి వారిని పురమాయించారు. మనకు ఓటు వేయనన్న జయమ్మ ఉంటున్న ఇంటిని ఖాళీ చేయించాలని సూచించారు. దీంతో ఇంటి యజమాని ఆమెను ఇల్లు తక్షణం ఖాళీ చేయాలని ఆదేశించారు. దీంతో ఆ వృద్ధురాలు, కుటుంబంతో పాటు ఉన్నపళంగా ఇంటిని ఖాళీ చేయాల్సిన పరిస్థితి వచ్చింది. గ్రామంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు ఆమె మరోచోట ఇంటిని చూపించి, ప్రస్తుతానికి ఆ ఇంట్లో ఉండేలా ఏర్పాట్లు చేశారు.



ఇంట్లోని సామాన్లను ట్రాక్టర్‌లోకి ఎక్కిస్తున్న దృశ్యం (ఇన్‌సెట్లో జయమ్మ కుటుంబం)

టీడీపీకి ఓటేస్తే జన్మభూమి కమిటీలకు ఓటేసినట్లే!

వైఎస్సార్‌సీపీ సింగపూర్ కన్వీనర్ దువ్వూరు మురళీకృష్ణారెడ్డి



సాక్షి, అమరావతి: గత ఎన్నికల్లో (2014) ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు చంద్రబాబు ద్రోహం చేశారని, లోకేశ్ కిరాతకాలు చేశారని వైఎస్సార్‌సీపీ సింగపూర్ కన్వీనర్ దువ్వూరు మురళీకృష్ణారెడ్డి చెప్పారు. పొరపాటున టీడీపీకి ఓటేస్తే జన్మభూమి కమిటీలకు ఓటేసినట్లేనని పేర్కొన్నారు. సింగపూర్ నుంచి ఈనెల 3న వచ్చిన ప్రవాసాంధ్రుల బృందం సభ్యులు దువ్వూరు మురళీకృష్ణారెడ్డి, పవన్, శ్రీనివాస్, రమేష్, సందీప్, దొర వైఎస్సార్‌సీపీకి మద్దతుగా శనివారం వరకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తాడేపల్లిలో ఆదివారం దువ్వూరు మురళీకృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పర్యటించిన తమ బృందం వద్ద ప్రజలు చంద్రబాబు చేసిన అరాచకాలు, అక్రమాలు, అవినీతి పాలనను ఏకరువు పెట్టారని చెప్పారు. ఓటర్లంతా వైఎస్సార్‌సీపీకి ఓటేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. సింగపూర్‌లో ప్రజలకు అందే వైద్యం కన్నా మెరుగైన వైద్యం మన రాష్ట్ర ప్రభుత్వం నుంచి అందుతుంది. సింగపూర్‌లో కేంబ్రిడ్జ్ సిలబస్ ఉంటే దాన్ని తలదన్నేలా ఐబీ సిలబస్‌ను తీసుకొచ్చారని ప్రభుత్వ ఉపాధ్యాయులు, విద్యార్థులు చెబుతున్నారు. ఫ్యామిలీ డాక్టర్ విధానం సింగపూర్‌లో కూడా లేదు. మంచి పరిపాలన అందిస్తున్న సీఎం జగన్‌ను కాదని సైతాన్‌లాంటి బాబుకు ఎందుకు ఓటేస్తామని ప్రజలు ముక్తకంఠంతో అంటున్నారు. బాబును నమ్మితే సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలు మళ్లీ ఐదేళ్లు వెనక్కుపోతాయి. అన్నివర్గాల ప్రజలు వైఎస్సార్‌సీపీ వైపే మొగ్గు చూపుతున్నారు. సింగపూర్ నుంచి వచ్చిన బృందమంతా పోలింగ్ రోజున వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు గెలవాలని, మళ్లీ సీఎంగా వైఎస్ జగన్ రావాలని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తుందని తెలిపారు.



బడుగు, బలహీనవర్గాల అధికారులపైనే పచ్చకుట్ర

ఎన్నికల విధుల్లో లేకుండా దుష్ట పన్నాగం

ఈసీ బదిలీ చేసిన అధికారుల్లో 50% మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లింలే

మొత్తం 90 శాతం మంది ఆ వర్గాల అధికారులపై పచ్చ కుట్ర

వ్యవస్థలను మేనేజ్ చేస్తూ చంద్రబాబు కుతంత్రం

చంద్రబాబు, పురందేశ్వరి ఒత్తిడితోనే హఠాత్తుగా బదిలీలు

సాక్షి, అమరావతి : బడుగు, బలహీనవర్గాలంటే ఎంతటి ద్వేషమో టీడీపీ అధినేత చంద్రబాబు మరోసారి నిస్సిగ్గుగా చాటుకున్నారు. తాను అధికారంలో ఉండగా బీసీలు న్యాయమూర్తులు కాకుండా అడ్డుకున్న ఘనుడీయన. అత్యంత అవినీతిపరుడైన తన సామాజికవర్గానికి చెందిన ఏబీ వెంకటేశ్వర రావు వంటి అధికారులను అడ్డం పెట్టుకుని కేంద్ర భద్రతా చట్టాన్ని ఉల్లంఘిస్తూ మరీ ఎన్నికల అక్రమాలకు పాల్పడిన బరితెగింపు చరిత్ర కూడా ఆయనదే. ప్రస్తుతం ఎన్నికల్లోనూ టీడీపీ ఓటమి తప్పదని తేటతెల్లం కావడంతో చంద్రబాబు బెంబేలెత్తుతున్నారు. అందుకే ఏకంగా అధికార వ్యవస్థను బ్లాక్ మెయిల్ చేయడం మొదలెట్టారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనార్టీ అధికారులే లక్ష్యంగా కుట్రలకు తెగించారు. దాంతో పాటు రెడ్డి సామాజిక వర్గం అధికారులపైనా కుట్రపూరితంగా దుష్ప్రచారం చేస్తున్నారు. ఆ సామాజికవర్గాల అధికారులు ఎన్నికల విధుల్లో పాల్గొనకుండా చంద్రబాబు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి పక్కా పన్నాగాన్ని అమలు చేస్తున్నారు. తద్వారా ఎన్నికల్లో తమ అక్రమాలకు అడ్డు లేకుండా చేసుకోవాలన్నది చంద్రబాబు లక్ష్యం. అందుకోసం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, రెడ్డి సామాజికవర్గాల అధికారులపై కొంతకాలంగా పెద్ద ఎత్తున దుష్ప్రచారం చేస్తున్నారు. అవాస్తవాలు, అసత్య ఆరోపణలతో ఎన్నికల కమిషన్ (ఈసీ)కు ఫిర్యాదుల మీద ఫిర్యాదులు చేస్తున్నారు. బీజేపీతో జట్టు కట్టిన తర్వాత ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు, తన వదిన దగ్గుబాటి పురందేశ్వరిని కూడా చంద్రబాబు తన పన్నాగంలో భాగస్వామిని చేసి, ఉమ్మడి కుట్రకు తెరతీశారు. టీడీపీ ఇచ్చిన స్క్రిప్ట్ మేరకు పురందేశ్వరి కూడా అవే అసత్య ఆరోపణలతో ఈసీకి ఫిర్యాదులు చేస్తున్నారు. చంద్రబాబు ఏ సామాజికవర్గాల అధికారులపై అసత్య ఆరోపణలు చేశారో.. సరిగ్గా ఆ అధికారులపైనే పురందేశ్వరి కూడా ఆరోపణలు చేస్తున్నారు. ఆ సామాజికవర్గాలకు చెందిన అధికారుల నిబద్ధత, సమర్థతపై అపవాదులు వేస్తున్నారు. అనంతరం ఢిల్లీ స్థాయిలో ఒత్తిడి తెచ్చి ఆ బడుగు, బలహీనవర్గాలు, రెడ్డి సామాజిక వర్గ అధికారులను హఠాత్తుగా బదిలీ చేయిస్తున్నారు. ఆ అధికారులను ఆత్మన్యూనతకు గురి చేసి వేధిస్తున్నారు.

బడుగు, బలహీనవర్గాలే సమిధలు

చంద్రబాబు, పురందేశ్వరి ఈసీకి పదే పదే చేసిన ఫిర్యాదుల్లో పేర్కొన్న పేర్లలో 70% బడుగు, బలహీనవర్గాలు, ముస్లిం మైనార్టీల అధికారులే. రెడ్డి సామాజికవర్గానికి చెందిన అధికారులు 20% ఉన్నారు. టీడీపీ, బీజేపీ ఒత్తిడితో ఈసీ ఇప్పటివరకు బదిలీ చేసిన, చార్జ్ మెమోలు జారీ చేసినవారిలో ఏకంగా 90% బడుగు, బలహీనవర్గాలు, ముస్లిం, రెడ్డి సామాజికవర్గాలకు చెందినవారే ఉన్నారు. చంద్రబాబు కుట్రకు తలొగ్గి ఈసీ ఇప్పటివరకు 29 మంది అధికారులను బదిలీ చేసింది. వారిలో 14 మంది అంటే దాదాపు 50% బడుగు, బలహీనవర్గాలు, ముస్లిం మైనార్టీలకు చెందిన అధికారులే. ఇక రెడ్డి సామాజికవర్గానికి చెందినవారు 11 మందిని బదిలీ చేసింది. రెడ్డి సామాజికవర్గానికి చెందిన మరో ముగ్గురికి చార్జ్ మెమోలు జారీ చేసింది. అంటే మొత్తం 14మందిపై చర్యలు తీసుకుంది. అంటే టీడీపీ కుట్రలతో బదిలీ అయినవారిలో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, రెడ్డి సామాజికవర్గాలకు చెందిన అధికారులే 90% ఉండటం విభ్రాంతి కలిగిస్తున్న వాస్తవం. బ్రాహ్మణ, బలిజ, క్షత్రియ సామాజికవర్గాలకు చెందినవారు ఒక్కొక్కరు ఉన్నారు.

చంద్రబాబు ఒత్తిడితో ఈసీ బదిలీ చేసిన అధికారుల జాబితా ఇలా ఉంది..

ఎస్సీ సామాజిక వర్గానికి చెందినవారు
- పి. రాజా బాబు (కలెక్టర్, కృష్ణా జిల్లా)
- పీఎస్ గిరీషా (కలెక్టర్, అన్నమయ్య జిల్లా)
- కల్పనా కుమారి (పీవో, సీతంపేట ఐటీడీయే, పార్వతీపురం మన్యం జిల్లా)
- జి. పాలరాజు (ఐజీ, గుంటూరు)
- కేకేఎన్ అన్బురాజన్ (ఎస్పీ, అనంతపురం జిల్లా)
- పి. జాషువా (ఎస్పీ, చిత్తూరు జిల్లా)
- పి.శరత్ బాబు (సీఐ, మాచర్ల)
- వంగా శ్రీహరి (ఎస్సై, వెల్దుర్తి)

ఎస్టీ సామాజికవర్గానికి చెందినవారు
- జి. లక్ష్మీశా (కలెక్టర్, తిరుపతి జిల్లా)
- ఇ. మారుతి (ఎస్సై, సదుం, చిత్తూరు జిల్లా)

బీసీ సామాజికవర్గానికి చెందినవారు
- టి. కాంతి రాణా (పోలీస్ కమిషనర్, విజయవాడ)
- సీహెచ్. అంజు యాదవ్ (సీఐ, శ్రీకాళహస్తి)
- చిన మల్లయ్య (సీఐ, కారంపూడి)

ముస్లిం మైనార్టీలు
- మహబూబ్ బాషా (డీఎస్పీ, రాయచోటి)

రెడ్డి సామాజికవర్గానికి చెందినవారు
- కేవీ రాజేంద్రనాథ్ రెడ్డి (డీజీపీ)
- ఆర్.ఎన్. అమ్మిరెడ్డి (డీఐజీ, అనంతపురం)
- ఎం. గౌతమి (కలెక్టర్, అనంతపురం జిల్లా)
- కె. తిరుమలేశ్వరరెడ్డి (ఎస్పీ, ఎస్పీఎస్ఆర్ నెల్లూరు జిల్లా)
- పి. పరమేశ్వర్‌రెడ్డి (ఎస్పీ, ప్రకాశం జిల్లా)
- వై. రవిశంకర్‌రెడ్డి (ఎస్పీ, పల్నాడు జిల్లా)
- రిశాంత్‌రెడ్డి (ఎస్పీ, ఎర్రచందనం స్మగ్లింగ్ నిరోధక విభాగం)
- వీర రాఘవరెడ్డి (డీఎస్పీ, అనంతపురం)
- సి. మహేశ్వర్‌రెడ్డి (సీఐ, పలమనేరు, చిత్తూరు జిల్లా)
- పి.జగన్‌మోహన్‌రెడ్డి (సీఐ, తిరుమల)
- జి. అమర్‌నాథ్‌రెడ్డి (సీఐ, తిరుమల)

ఈసీ చార్జ్‌మెమో జారీ చేసిన అధికారులు
- కె. రఘువీరారెడ్డి (ఎస్పీ, నంద్యాల)
- ఎన్. రవీంద్రనాథ్‌రెడ్డి (డీఎస్పీ, నంద్యాల)
- కె. రాజారెడ్డి (సీఐ, నంద్యాల టూటౌన్)

బదిలీ అయిన ఇతర ఓసీ సామాజికవర్గాల వారు
- పీఎస్ఆర్ ఆంజనేయులు (డీజీ, ఇంటెలిజెన్స్) (బ్రాహ్మణ)
- ఆర్. వినోద్ (ఎస్సై, తిరుమల) (క్షత్రియ)
- బీవీ శ్రీనివాసులు (ఎస్సై, తిరుమల), (బలిజ)

Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Published at Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, NTR District - 520 007 (AP) and Printed at Jagati Publications Limited, Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, NTR District - 520 007 (AP)., Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. 0866-2547436 Fax: No. 0866-2547433. RNI Reg No. APTEL/2008/23794.

పెత్తందారులకు మళ్లీ షాకే!



సాధికారత, సంక్షేమాభివృద్ధికి జై కొట్టేందుకు జనం సిద్ధం

- ఊరూరా కళ్లెదుటే అభివృద్ధి.. ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు
- మళ్లీ జగన్ వస్తేనే ఈ సంక్షేమాభివృద్ధి కొనసాగుతుందని బలంగా నమ్ముతున్న జనం
- సాధికారత కోసం వైఎస్సార్‌సీపీని గెలిపించేందుకు మేమంతా సిద్ధమంటున్న పేదలు
- రైతన్నను చేయి పట్టుకుని నడిపిస్తున్న ఆర్బీకేలు.. అండగా రైతు భరోసా
- ఇన్‌పుట్ సబ్సిడీ, మద్దతు ధర, నాణ్యమైన విత్తనాలు, పురుగు మందులు
- సచివాలయ, వలంటీర్ వ్యవస్థతో ఉన్న ఊళ్లోనే సులభంగా పనులు
- ఆరోగ్య శ్రీ, విలేజ్ క్లినిక్, ఫ్యామిలీ డాక్టర్‌తో ఆరోగ్యానికి కొండంత అండ
- చేయూత, ఆసరా పథకాలతో కుటుంబానికి అండగా నిలబడ్డ మహిళలు
- అమ్మ ఒడి, గోరుముద్ద, విద్యాదీవెన, వసతి దీవెన, ఇంగ్లిష్ మీడియంతో చదువుల దిగులు లేదిక
- 4 పోర్టులు, 10 ఫిషింగ్ హార్బర్లు, 6 ఫిష్ ల్యాండింగ్ సెంటర్లతో తీర ప్రాంతం కళకళ
- పునర్‌వ్యవస్థీకరణతో 13 నుంచి 26కు పెరిగిన జిల్లాలు.. పెరిగిన ఉపాధి అవకాశాలు
- టాటాలు, బిర్లాలు, అదానీలు, అంబానీలు, మిట్టల్, సంఘ్వీ, భజాంకా, భంగర్‌లు రాష్ట్రంలో పెట్టుబడులు
- భారీ పరిశ్రమల ఏర్పాటు.. 1.9 లక్షల నుంచి 7 లక్షలకు పెరిగిన ఎంఎస్‌ఎంఈలు
- వివిధ రంగాల అభివృద్ధితో ఏకంగా 58.22 లక్షల మందికి ఉద్యోగాలు, ఉపాధి
- తగ్గిన నిరుద్యోగం, పేదరికం.. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో రాష్ట్రం నంబర్ వన్
- ఈ అభివృద్ధి పరంపర కొనసాగాలంటే మళ్లీ జగన్‌కే పట్టం కట్టాలని ప్రజలు నిర్ణయం

సాక్షి, అమరావతి : పెత్తందార్లకు మళ్లీ షాక్ ఇచ్చేందుకు పేదలు, దిగువ మధ్య తరగతి ప్రజలంతా సిద్ధమయ్యారు. ఇంటింటా అభివృద్ధి కొనసాగాలని.. రాష్ట్రం ప్రగతిపథంలో దూసుకెళ్లాలని ఆకాంక్షిస్తున్నారు. మళ్లీ జగన్ వస్తేనే సంక్షేమాభివృద్ధి పథకాలు కొనసాగుతాయని బలంగా నమ్ముతున్నారు. సాధికారత కోసం ఎన్నికల మహా సంగ్రామంలో కీలక ఘట్టమైన పోలింగ్ ప్రక్రియలో ఫ్యాన్ గుర్తుపై రెండు బటన్‌లు నొక్కి ఓట్లేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించేందుకు పేదలంతా సిద్ధమయ్యారు. గత ఎన్నికల్లో 50 శాతం ఓట్లు.. 151 శాసనసభ, 22 లోక్‌సభ స్థానాల్లో అభ్యర్థులను గెలిపించి, వైఎస్సార్‌సీపీకి ప్రజలు చారిత్రక విజయాన్ని అందించారు. 2019 మే 30న సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి.. తొలి ఏడాదిలోనే 95 శాతం హామీలు అమలు చేసి ఎన్నికల మేనిఫెస్టోకు సరైన నిర్వచనం చెప్పారు. 59 నెలల్లో 99 శాతం హామీలు అమలు చేశారు. ఎలాంటి వివక్ష చూపకుండా, లంచాలకు తావులేకుండా.. అర్హతే ప్రామాణికంగా అందరికీ సంక్షేమ పథకాలు అందించారు. సంక్షేమ పథకాల ద్వారా డీబీటీ రూపంలో పేదల ఖాతాల్లో రూ.2.70 లక్షల కోట్లు జమ చేశారు. నాన్ డీబీటీ పథకాల ద్వారా మరో రూ.1.79 లక్షల కోట్ల ప్రయోజనాన్ని చేకూర్చారు. డీబీటీ, నాన్ డీబీటీ కలిపి పేదలకు మొత్తం రూ.4.49 లక్షల కోట్ల లబ్ధి చేకూరింది. వాటిని సద్వినియోగం చేసుకున్న పేదలు.. జీవనోపాధులను మెరుగుపర్చుకుని తమ కాళ్లపై తాము నిలబడగలుగుతున్నారు. రాష్ట్రంలో పేదరికం చంద్రబాబు హయాంలో 11.77 శాతం ఉంటే.. 2022–23 నాటికి అది 4.19 శాతానికి తగ్గడమే అందుకు నిదర్శనం.

సాధికారత కోసం పేదలంతా సిద్ధం

విభజన తర్వాత 2014 ఎన్నికల్లో వ్యవసాయ రుణాలు మాఫీ చేస్తానని, డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తానని.. ఇంటికో ఉద్యోగం లేదా నెలకు రూ.2 వేలు నిరుద్యోగ భృతి ఇస్తానంటూ 650కిపైగా హామీలు ఇచ్చిన చంద్రబాబు సారథ్యంలోని టీడీపీ–జనసేన–బీజేపీ కూటమి అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేసింది. 2019 ఎన్నికల్లో వేరుపడిన ఆ పార్టీలు ఇప్పుడు మళ్లీ కూటమిగా ఏర్పడి పోటీ చేస్తూ అలవికాని హామీలు ఇచ్చాయి. ఆ హామీల అమలు సాధ్యం కాదని నిర్ధారణకు వచ్చిన బీజేపీ.. టీడీపీ కూటమి మేనిఫెస్టోను ముట్టుకోవడానికి కూడా వెనుకంజ వేసింది. సీఎం జగన్ గత ఎన్నికల తరహాలోనే అమలు చేయదగిన హామీలతోనే కేవలం రెండే రెండు పేజీలతో మేనిఫెస్టోను విడుదల చేశారు. కూటమికి ఇక్కడ సారథ్యం వహిస్తున్న చంద్రబాబు.. చెప్పిన మాటపై నిలబడడని, మోసం చేస్తారనే అభిప్రాయం ప్రజల్లో బలంగా నాటుకు పోయింది. చెప్పిన హామీలన్నీ

-మిగతా III లో

‘పేదలంటే మారుమూల పల్లెల్లో, పట్టణాల్లోని మురికి వాడల్లోనే ఉండాలి.. పెత్తందారుల ఇళ్లలో పనులు చేస్తూ, వాళ్లు తినగా మిగిలింది తింటూ బతకాలి.. పిల్లలను స్కూల్ లెవల్ వరకు తెలుగు మీడియంలో మాత్రమే చదివించాలి.. ఇంగ్లిష్ మీడియంలో చదివించాలనే ఆలోచనే రాకూడదు.. టెన్త్ తర్వాత పెత్తందారుల ఫ్యాక్టరీలో ప్యాకింగ్ విభాగంలో, లోడింగ్.. అన్‌లోడింగ్ సెక్షన్‌లో, సెక్యూరిటీ గార్డులుగా పెట్టుకోమని బతిమిలాడాలి.. అమరావతిలో పేదలనే వారు అసలు ఉండకూడదు.. ఎన్నో ఏళ్లుగా ఇలా కొనసాగుతోంటే ఈ సీఎం జగన్ వచ్చాక, ఆ పరిస్థితి మార్చేస్తున్నారు.. సీఎం ఇలా చేస్తే మేము చూస్తూ ఊరుకుంటామా.. కోర్టుల్లో కేసులేశాం.. లేని వివాదాలు సృష్టించాం.. భయాందోళనలు పెంచేశాం.. డబ్బు సంచులతో ఎస్‌ఆర్ ఐలను దింపాం.. పనోళ్లను పనోళ్లుగా ఉంచకుండా పేదరికాన్ని తగ్గించేస్తే మేమంతా ఏమైపోవాలి?’ అని చంద్రబాబు ఆయన పెత్తందారుల గ్యాంగ్ ఊగిపోతోంది.

ఈనాడు రామోజీ పరిస్థితి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఎన్ని మందులు వాడినా హిస్టీరియా తగ్గడం లేదు. రాత్రిళ్లు ఉన్నట్లుండి లేచి కూర్చుంటున్నారట. అదిగో జగన్.. జగన్.. మళ్లీ వస్తున్నాడు అంటూ కలవరిస్తున్నారట! తప్పకుండా ఆయన కల నెరవేరుతుంది. పేదరికంపై, పేదలపై, దిగువ మధ్యతరగతి వర్గాలపై విషం నింపుకున్న ఈ పెత్తందారులు ఫలానా మంచి పని చేశామని ఒక్కటంటే ఒక్కటి చెప్పుకోలేని దుస్థితిలో నిస్సిగ్గుగా మంచి చేస్తున్న ప్రభుత్వంపై దుర్మార్గంగా నిందలు వేస్తున్నారు. దుష్ప్రచారాలు చేస్తున్నారు. వీరందరి వలువలూడదీసి తరమడానికి ఓటర్లంతా సిద్ధంగా ఉన్నారు. ఊరూరా అవ్వాతాతలు, అక్కచెల్లెమ్మలు, అన్నదమ్ములు బారులు తీరి కనిపిస్తున్నారు. ఆ రెండు బటన్లు ఎప్పుడెప్పుడు నొక్కుదామా అని వేచి చూస్తున్నారు.

గుసగుస

నా దగ్గర ‘పప్పు’లుడకవ్

మంగళగిరి అసెంబ్లీకి టీడీపీ తరఫున పోటీ చేస్తున్న లోకేశానికి ‘పప్పు’ బెడద తప్పడం లేదు. ఇటీవల ప్రచారంలో భాగంగా ఒక కుటుంబం ఆహ్వానం మేరకు భోజనానికి వెళ్లారంట. లోకేశం ఇంటికొచ్చారనే తాపత్రయంతో ఆ ఇంటామె ‘అన్నా పప్పు వేసుకోండి.. బాగుంది’ అని అన్నారట. ‘పప్పు’ లోకంలోనే ఉండిపోయిన మన మాలోకం ఆమె వైపు ఎగాదిగా చూశారట. ఆదేమీ పట్టించుకోని ఆవిడ మరోసారి ‘పప్పు వేసుకోండి’ అన్నదట. దీంతో తిక్క రేగిన ఆయన కోపాన్ని పంటి బిగువన అణుచుకుని ఆమెవైపు సీరియస్‌గా చూస్తూ వద్దని తలాడించారట. అప్పటికిగాని విషయం అర్థం కాలేదట అక్కడి వారికి.. పప్పు ఎందుకు వద్దన్నారో. ఆ సీన్‌ను చూసిన వారంతా పెదాలు దాటకుండా లోలోన నవ్వుకున్నారట.

‘లోన్’లొటారం

విజయవాడ నుంచి బందరుకు వెళ్లే మార్గంలోని ఓ నియోజకవర్గంలో టీడీపీ అభ్యర్థికి పెద్ద చిక్కే వచ్చిపడిందట. ఓటర్లకు పంచేందుకు పార్టీ నుంచి భారీగా నిధులొస్తాయని ఆశించిన ఆయనకు చంద్రబాబు హ్యాండిచ్చారట. అదేమని అడిగితే ముందు సర్దుబాటు చేసుకో.. ఎన్నికల తర్వాత పంపిస్తామని అధినేత చెప్పారట. దీంతో ఆ అభ్యర్థి ప్రైవేటు ఫైనాన్స్ వ్యాపారులను ఆశ్రయించారట. అయితే తెలుగుదేశం పార్టీపై నమ్మకం లేని వడ్డీ వ్యాపారులు ఏదైనా ష్యూరిటీ ఇస్తేనే డబ్బులని తెగేసి చెప్పారట. ఏం చేయాలో పాలుపోక ఆ అభ్యర్థి తన సన్నిహితులైన మరో ఇద్దరి ఆస్తుల ష్యూరిటీతో నగదు తెచ్చుకున్నారని టాక్.

ఉద్దానానికి ఊపిరి



40 ఏళ్ల కిడ్నీ సమస్యకు పరిష్కారం చూపిన సీఎం జగన్

- ఖర్చు ఎక్కువైనా వెరవకుండా ఇచ్చిన మాట నిలబెట్టుకున్న జగన్
- 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉన్నా ఆ ప్రాంత ప్రజల కష్టాలు పట్టని చంద్రబాబు
- ఉద్దానం సమస్యను తన ప్రచారానికి వాడుకుని వదిలేసిన పవన్
- ప్రాజెక్టును అందరూ ప్రశంసిస్తుంటే నోరెత్తని చంద్రబాబు, పవన్

సాక్షి, అమరావతి: శ్రీకాకుళం జిల్లా ఉద్దానం పేరు చెబితే కిడ్నీ బాధితుల కష్టాలే కళ్లముందు మెదులుతాయి. కలుషిత నీరు తాగడంతో ఒళ్లు గుల్లయి, వైద్యం కోసం అప్పుల పాలై తమ కష్టాలు తీర్చే నేత కోసం ఎదురుచూశారు. ఒక ప్రాంతం కోసం రూ. వందల కోట్లు ఖర్చు పెట్టడానికి ఎవరూ ముందుకు రాలేదు. అయితే సీఎం జగన్ మోహన్‌రెడ్డి పాదయాత్రలో తానిచ్చిన మాటను నిలుపుకుంటూ ఆ ప్రాంత ప్రజల ప్రాణాలు నిలబెట్టారు. ఉద్దానానికి ఊపిరులూదారు. దశాబ్దాలుగా వారిని వేధిస్తున్న కిడ్నీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించారు. ఆయన చేపట్టిన ఉద్దానం ప్రాజెక్టు ఒక అద్భుతం.. కలుషిత తాగునీటి సమస్య పరిష్కారానికి రూ.700 కోట్లతో వైఎస్సార్ సుజలధార ప్రాజెక్ట్ నిర్మించి ప్రారంభించారు. ఆ ప్రాజెక్ట్ ద్వారా 807 గ్రామాలకు 1.12 టీఎంసీల సురక్షిత మంచినీరు సరఫరా చేస్తున్నారు. రూ.85 కోట్లతో 200 పడకల కిడ్నీ ఆస్పత్రిని ఏర్పాటు చేశారు. చంద్రబాబు 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసినా ఆ ప్రాంత ప్రజల కష్టాలను ఏనాడూ కన్నెత్తి చూడలేదు. పవన్ కల్యాణ్ తన రాజకీయ ప్రచారానికి ఆ ప్రాంత సమస్యను వాడుకుని ఆ తర్వాత అటువైపు కన్నెత్తి చూడలేదు. ఉద్దానం ప్రాజెక్టును అందరూ ప్రశంసిస్తుంటే చంద్రబాబు, పవన్ మాత్రం అసలు నోరెత్తడం లేదు.

కరోనాతో అడ్డంకులు ఏర్పడినా..

2017లో పాదయాత్రలో భాగంగా ఉద్దానంలో పర్యటించిన జగన్‌మోహన్‌రెడ్డి ఆ ప్రాంత ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకున్నారు. 2018 డిసెంబరు 31న మరోసారి అక్కడికి వెళ్లిన జగన్‌మోహన్‌రెడ్డి తాను అధికారంలోకి వచ్చాక, ఆ ప్రాంతంలో కిడ్నీ బాధితుల కోసం సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ తీసుకొస్తామని, కలుషిత నీటి సమస్యను పరిష్కరించేందుకు ఆ ప్రాంతానికి ప్రత్యేకంగా రిజర్వాయర్ నీటిని పైపులైన్ ద్వారా తీసుకొచ్చి ప్రతి గ్రామానికి నీరు ఇస్తామని హామీనిచ్చారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి నాలుగు నెలలకే.. సీఎం జగన్‌మోహన్ రెడ్డి 2019 సెప్టెంబరు 6న రూ. 700 కోట్లతో ఉద్దానం ప్రాంతంలో రక్షిత మంచినీటి పథకానికి, కిడ్నీ రీసెర్చ్ సెంటర్‌కు శంకుస్థాపన చేశారు. మధ్యలో.. కరోనా విపత్తు వల్ల పనులు ముందుకు సాగక ఆటంకాలు ఏర్పడ్డాయి. అయితే ఆ అడ్డంకులని దాటి నిర్మాణం పూర్తి చేసుకోగా.. రక్షిత మంచినీటి పథకాన్ని, కిడ్నీ రీసెర్చ్ సెంటర్ ఆసుపత్రిని పూర్తి చేసి ప్రారంభించారు.



ఖర్చు ఎక్కువైనా వెరవకుండా..

ఉద్దానం కోసం రూ.వందల కోట్లు ఖర్చు పెట్టి రక్షిత మంచినీటి పథకం నిర్మాణం చేపట్టినా, ఆ పథకంలో సరఫరాకు నీరు అందుబాటులో లేకపోతే నిర్మాణం వృథాగా పోవాల్సిందే.. తక్కువ ఖర్చుతో ఉద్దానం ప్రాంత సమీపంలో ఉండే బహుదా, మహేంద్ర తనయ నదుల నుంచి రక్షిత నీటి సరఫరాకు అవకాశం ఉన్నా వేసవిలో ఆ నదులు ఎండిపోతే అక్కడి ప్రజలు బోరు నీటిని తాగక తప్పదని ప్రభుత్వం ఆ ప్రతిపాదనను పక్కనపెట్టింది. ఏడాది పొడవునా నీరు అందుబాటులో ఉండేందుకు.. ఖర్చు ఎక్కువైనా వెరవకుండా.. ఆ ప్రాంతానికి 104 కిలోమీటర్ల దూరంలో ఉండే హిరమండలం రిజర్వాయర్ నుంచి నీటి తరలింపునకు ప్రభుత్వం పూనుకుంది. ఉద్దానం ప్రాంతం మొత్తానికి ఏడాది పొడవునా నీటి అవసరానికి ఒక టీఎంసీ కన్నా తక్కువ నీరు అవసరం ఉండగా.. హిరమండలం రిజర్వాయర్‌లో కనీస నీటిమట్టం స్థాయిలోనూ 2.67 టీఎంసీల నీరు అందుబాటులో ఉంటుంది. దీని కోసం ఏకంగా 1,047 కిలో మీటర్ల పొడవున భూగర్భ పైపులైన్ల నిర్మించారు.

మౌనంగానే బాబు, పవన్‌లు

ఉద్దానం ప్రాంత కిడ్నీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిన జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని

-మిగతా III లో

పెత్తందార్లపై యుద్ధం పేదలంతా సిద్ధం

విశ్వసనీయతకే మళ్లీ పట్టం కడదాం సర్వతోముఖాభివృద్ధి దిశగా అడుగులు వేద్దాం



పర్యాటకం కళకళ

విశాఖలో బీచ్‌లలో పెరిగిన సందర్శకులు

- ఈ ఐదేళ్లలో రాష్ట్రంలో భారీగా పెరిగిన పర్యాటకులు
- సీఎం జగన్ బ్రాండ్ ఇమేజ్‌తో అంతర్జాతీయ స్థాయి హోటళ్ల రాక
- జీఐఎస్‌లో రూ.18 వేల కోట్లకుపైగా ఒప్పందాలు.. పలు ప్రాంతాల్లో 7, 5, 3 నక్షత్రాల హోటళ్లు, విల్లాలు, రిసార్టుల నిర్మాణం

సాక్షి అమరావతి : అందమైన తీర ప్రాంతం.. అపార పర్యాటక వనరులు.. తూర్పు కనుమల్లోని వైవిధ్యం.. విదేశాలను తలపించే హిల్ స్టేషన్లు.. కృష్ణా, గోదావరి అందాలు.. రాష్ట్ర పర్యాటకానికి మణిహారంగా నిలుస్తున్నాయి. దేశంలో అత్యధిక మంది పర్యాటకులు సందర్శిస్తున్న రాష్ట్రాల జాబితాలో ఏపీ మూడో స్థానంలో నిలిచింది. ప్రధానంగా విశాఖలో బీచ్‌లకు, అరకు వ్యాలీకి పర్యాటకులు పోటెత్తుతున్నారు. ఈ క్రమంలో ఏపీలో అంతర్జాతీయ స్థాయి పర్యాటక పెట్టుబడులు వెల్లువెత్తుతున్నాయి. గతేడాది విశాఖలో జరిగిన గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్‌లో పర్యాటక రంగంలో 117 ఒప్పందాల ద్వారా రూ.18 వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. దాదాపు రూ.3049.90 కోట్ల సివిల్ వర్క్స్ ప్రారంభం అయ్యాయి. ఇవి పూర్తయితే 9,022 మందికి ఉపాధి లభిస్తుంది. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం కింద రూ.600 కోట్లతో 7 వేల మందికి ఉద్యోగాలు వచ్చేలా ఒప్పందాలు పూర్తయ్యాయి. మరో రూ.3,757 కోట్లతో 2,750 మందికి ఉపాధి కల్పించేలా 15 ప్రాజెక్టులు పురోగతిలో ఉన్నాయి. ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ కింద (ఓఅండ్‌ఎం) 87 ప్రాజెక్టులు పట్టాలెక్కాయి.

రాష్ట్ర పర్యాటక సిగలో ఎన్నెన్నో..

- రూ.544 కోట్లతో రాజమహేంద్రవరంలోని గోదావరిపై ఉన్న పురాతన హేవ్‌లాక్ (రైల్వే) బ్రిడ్జిని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు ఒప్పందం. తునికి సమీపంలోని చిన్న శంకర్లపూడిలో 18 గోల్ఫ్ కోర్సులు, టూరిజం కాంప్లెక్సులు, అడ్వెంచర్ స్పోర్ట్స్, వెల్‌నెస్ సెంటర్, బయోడైవర్సిటీ థీమ్ ప్రాజెక్టు.
- విశాఖపట్నాన్ని టూరిజం డెస్టినీగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. భోగాపురంలో రూ.750 కోట్లతో 300 ఎకరాల్లో రేసింగ్ ట్రాక్, గోల్ఫ్ కోర్సులు ఏర్పాటు చేయనున్నారు. విశాఖపట్నంలో రూ.243 కోట్లతో 10 ఎకరాల్లో ఐ ఆఫ్ వైజాగ్ (మెగా వీల్), రూ.100 కోట్లతో 5 ఎకరాల్లో స్కై టవర్, రూ.25 కోట్లతో స్నో వరల్డ్‌కు డీపీఆర్ సిద్ధమైంది. కోస్టల్ జోన్ టూరిజంలో భాగంగా 288 బీచ్‌లను గుర్తించి అత్యాధునిక వసతులు కల్పిస్తున్నారు.
- ఆంధ్రా ఊటీగా పేరొందిన అరకు–లంబసింగి సర్క్యూట్, గ్రాండ్ కాన్యన్ ఆఫ్ ఇండియాగా పిలిచే గండికోట ప్రాంతాలను అంతర్జాతీయ పర్యాటక ప్రమాణాలకు అనుగుణంగా రూ.150 కోట్లతో తీర్చిదిద్దనున్నారు.
- రాష్ట్రంలోని ఐదు ప్రాంతాల్లో రూ.1,350 కోట్ల అంచనాతో 7 స్టార్ సౌకర్యాలతో లగ్జరీ రిసార్ట్స్ నిర్మాణానికి ఒబెరాయ్ ముందుకొచ్చింది.
- పెనుకొండలో ఇస్కాన్ చారిటీస్ ఆధ్వర్యంలో రూ.100 కోట్లతో 69.75 ఎకరాల విస్తీర్ణంలో స్పిరుచ్యువల్ కేంద్రం, అరకు, పేరూరు, కాకినాడలో 5 స్టార్ హోటల్, కాకినాడ బీచ్ ఫ్రంట్ అభివృద్ధి.. పలు ప్రాంతాల్లో శిల్పారామాలు, విశాఖలో టన్నెల్ అక్వేరియం హోటల్, పలు ప్రాంతాల్లో హోటళ్లు, రిసార్ట్‌లు ఏర్పాటు కానున్నాయి. అన్నవరం ప్రాంతంలో మేఫెయిర్ సంస్థ (భువనేశ్వర్) లగ్జరీ రిసార్ట్‌ను అభివృద్ధి చేయనుంది.

ఆ ఊరి కోసం 3 రోజుల ట్రెక్కింగ్!

హిమాచల్‌లో ఎన్నికల సిబ్బంది సాహసం

అది హిమాలయ పర్వత శ్రేణుల్లోని ఓ గ్రామం. పేరు బారా - భంగల్. సముద్ర మట్టానికి 2,575 మీటర్ల ఎత్తులో ఉంటుంది. దాన్ని ఆనుకునే రావి నదీ ప్రవాహం సాగిపోతుంటుంది. ఆ ఊరికి రోడ్డు మార్గం లేదు. చేరుకోవాలంటే ట్రెక్కింగ్ ద్వారానే సాధ్యం. పైగా అందుకు మూడు నాలుగు రోజులు పాటు సాహసయాత్ర చేయాల్సిందే! హిమాచల్ ప్రదేశ్‌లో కాంగ్రా జిల్లా బైజంత్ సబ్‌డివిజన్ పరిధిలో ఉన్న ఈ కుగ్రామంలో 468 మంది ఓటర్లున్నారు. హిమాలయాల్లో ఎక్కడో మూలన విసిరేసినట్టుండే ఈ గ్రామం ఏడాదిలో ఆర్నెల్ల పాటు పూర్తిగా మంచుమయంగా మారుతుంది. దాంతో నవంబర్ నుంచి ఏప్రిల్ దాకా స్థానికులు కూడా సమీపంలోని బిర్‌కు వలస పోతారు. ఈ గ్రామాన్ని సందర్శించాలంటే మే నెల నుంచి అక్టోబర్ మధ్యే సాధ్యం! అయినా 2019 లోక్‌సభ ఎన్నికల్లో ఈ గ్రామంలో అందరూ ఓటేయడం విశేషం! ప్రతికూల వాతావరణం వల్ల ఆ ఎన్నికలప్పుడు హెలికాప్టర్‌ను వాడటం కుదర్లేదు. దాంతో 18 మందితో కూడిన ఎన్నికల బృందం 40 కిలోమీటర్లు ట్రెక్ చేసి మరీ గ్రామానికి చేరుకుంది! ఈసారి కూడా ఎన్నికల సిబ్బంది ట్రెక్కింగ్‌నే నమ్ముకుంటున్నారు. ''వారు పోలింగ్‌కు కొన్ని రోజుల ముందే బయల్దేరతారు. రోడ్డు మార్గంలో రాజ్‌గుండ్ దాకా చేరుకుంటారు. అక్కడి నుంచి మూడు రోజులు ట్రెక్ చేసి బారా భంగల్ చేరతారు'' అని కాంగ్రా జిల్లా ఎన్నికల అధికారి హేమ్‌రాజ్ బైర్వా వివరించారు. ఈవీఎం తదితర పోలింగ్ సామగ్రి తరలింపు కోసం హెలికాప్టర్ సమకూర్చాలని కోరనున్నామన్నారు. ''గ్రామస్తుల్లో బారా భంగల్‌లో ఎవరున్నారు, బిర్‌లో ఎవరున్నారో ఎన్నికల ముందు సర్వే చేసి తెలుసుకుంటాం. తదనుగుణంగా ఓటర్ల జాబితాను వేరు చేసి పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తాం'' అని ఆయన తెలిపారు. అన్నట్టూ, ఈ ఊళ్లో సెల్ నెట్‌వర్క్ కూడా ఉండదు. దాంతో ఎన్నికల సిబ్బంది శాటిలైట్ ఫోన్లు వాడతారు. ఇక్కడ జూన్ 1న చివరిదైన ఏడో విడతలో పోలింగ్ జరగనుంది.

- సాక్షి, నేషనల్ డెస్క్



చిల్కా సరస్సులోని కాళీజయి ద్వీపం

సరిహద్దు సమరం

ఒడిశాలో బీజేడీ, కాంగ్రెస్, బీజేపీ హోరాహోరీ

- రాష్ట్రంలో లోక్‌సభతో పాటు అసెంబ్లీకీ ఎన్నికలు
- నేడు 4 లోక్‌సభ స్థానాల పరిధిలో పోలింగ్
- వాటిలో మూడు ఏపీ సరిహద్దు స్థానాలే

ఒడిశాలో ఎన్నికల పోరుకు రంగం సిద్ధమైంది. నాలుగో విడతలో భాగంగా రాష్ట్రంలో సోమవారం తొలి దశ పోలింగ్ జరగనుంది. లోక్‌సభతో పాటు ఒడిశా అసెంబ్లీకి కూడా ఎన్నికలు జరుగుతుండటంతో పార్టీలన్నీ హోరాహోరీ తలపడుతున్నాయి. రాష్ట్రంలో 21 లోక్‌సభ, 147 అసెంబ్లీ సీట్లున్నాయి. గత ఎన్నికల్లో బీజేడీ 12, బీజేపీ 8 లోక్‌సభ సీట్లు గెలుచుకున్నాయి. సోమవారం 4 లోక్‌సభ స్థానాలు, వాటి పరిధిలోని అసెంబ్లీ స్థానాల్లో అభ్యర్థుల జాతకాలు తేలిపోనున్నాయి. వీటిలో మూడు లోక్‌సభ స్థానాలు ఏపీ సరిహద్దు ప్రాంతాలే. అధికార బిజూ జనతాదళ్, ప్రతిపక్ష బీజేపీ, కాంగ్రెస్ సారథ్యంలోని ఇండియా కూటమి మధ్య ఒడిశాలో త్రిముఖ పోరు జరుగుతోంది. బీజేడీని గద్దె దింపడంతో పాటు మెజారిటీ లోక్‌సభ స్థానాలు కొల్లగొట్టేందుకు బీజేపీ శ్రమిస్తోంది. కాంగ్రెస్ కూడా పూర్వ వైభవం కోసం సర్వశక్తులూ ఒడ్డుతోంది. ఇక రెండు దశాబ్దాలకు పైగా సీఎం కుర్చీలో పాతుకుపోయిన బీజేడీ చీఫ్ నవీన్ పట్నాయక్ రెండు జాతీయ పార్టీలనూ నిలువరించేందుకు పోరాడుతున్నారు. పోలింగ్ జరగనున్న 4 లోక్‌సభ స్థానాల్లో పరిస్థితిపై ఫోకస్...

- సాక్షి, నేషనల్ డెస్క్

బరంపూర్... జంపింగ్ జపాంగ్!

ఏపీతో సరిహద్దులు పంచుకుంటున్న ఈ నియోజకవర్గంలో తెలుగువారు ఎక్కువగా ఉంటారు. బరంపూర్ ఒకప్పుడు కాంగ్రెస్ కంచుకోట. దివంగత ప్రధాని పీవీ నరసింహారావు 1996లో ఇక్కడి నుంచి గెలిచారు. 1999లో కాషాయ జెండా కూడా ఎగిరింది. 2009 నుంచీ బీజేడీ హవాయే సాగుతోంది.

ఇక్కడ బరిలో ఉన్న, గెలిచిన అభ్యర్థులు పార్టీలు మారిన వారే కావడం విశేషం. 2004 నుంచి 2019 మధ్య చంద్రశేఖర్ సాహు, ఒరియా సినీ నటుడు సిద్ధాంత మహాపాత్ర చెరో రెండుసార్లు గెలిచారు. సాహు 2004లో కాంగ్రెస్ తరఫున గెలిచి కేంద్ర మంత్రివర్గంలో చోటు దక్కించుకున్నారు. 2009, 2014ల్లో బీజేడీ అభ్యర్థి మహాపాత్ర చేతిలో ఓడారు. తర్వాత సాహు కాంగ్రెస్‌ను వీడి బీజేడీలో చేరారు! 2019లో ఆ పార్టీ టికెట్‌పై గెలిచారు. ఈసారి మాత్రం బీజేపీ నుంచి వచ్చిన భృగు బాక్సిపాత్రకు బీజేడీ టికెటివ్వడం విశేషం. భృగు 2019లో బీజేపీ తరఫున పోటీ చేసి సాహు చేతిలో ఓడారు. బీజేపీ ఈసారి సీఎం నవీన్ మాజీ అనుచరుడు ప్రదీప్‌కుమార్ పాణిగ్రాహికి టికెటిచ్చింది. కాంగ్రెస్ అభ్యర్థి రష్మి రంజన్ పట్నాయక్ కూడా గట్టి పోటీ ఇస్తున్నారు.



ప్రదీప్‌కుమార్ పాణిగ్రాహి



భృగు బాక్సిపాత్ర

కలహండి... కమలానికి ఎదురుగాలి!

బీజేపీకి తొలి నుంచీ గట్టి పట్టున్న స్థానం. కానీ 2009లో కాంగ్రెస్, 2014లో బీజేడీ గెలిచాయి. 2019లో మళ్లీ బీజేపీ నెగ్గింది. ఈసారి సిట్టింగ్ ఎంపీ బసంత కుమార్ పండాను పక్కనపెట్టి కలహండి రాజ కుటుంబానికి చెందిన మాళవిక కేసరీ దేవ్‌కు టికెటిచ్చింది. స్థానికులు రాణి మాతగా పిలుచుకునే మాళవిక మాజీ ఎంపీ అర్కా కేసరీ దేవ్ భార్య. అర్కా తండ్రి విక్రమ్ కేసరీ దేవ్ ఇక్కడ మూడుసార్లు బీజేపీ తరఫున గెలవడం విశేషం. ఆయన మరణానంతరం అర్కా ఇక్కడి నుంచే బీజేడీ తరఫున పోటీ చేసి విజయం సాధించారు. కానీ 2019లో బీజేడీ టికెట్ నిరాకరించడంతో పార్టీకి గుడ్‌బై చెప్పారు. 2023లో బీజేపీలో చేరారు. కాంగ్రెస్ అభ్యర్థి ద్రౌపది మఝి ఎస్టీ నేత. గిరిజనుల్లో బాగా పట్టుంది. నియోజకవర్గంలో 4 లక్షల ఎస్టీ ఓట్లుండటం ఆమెకు కలిసొచ్చే అంశం. గౌడ సామాజిక వర్గానికి చెందిన లంబూధర్ నియాల్‌ను బీజేడీ బరిలోకి దించింది. గత ఎన్నికల్లో బీజేపీకి 26 వేల ఓట్ల మెజారిటీయే వచ్చింది. ఈసారి కూడా త్రిముఖ పోరులో బీజేపీకి ఎదురుగాలి వీస్తోందంటున్నారు.



లంబూధర్ నియాల్



మాళవిక కేసరీ దేవ్

కోరాపుట్... బీజేడీ, కాంగ్రెస్ మధ్యలో బీజేపీ!

కనువిందు చేసే తూర్పు కనుమలు, అబ్బురపరిచే జలపాతాలతో ఒడిశా కశ్మీర్‌గా పేర్కొందిన కోరాపుట్ ఒకప్పుడు కాంగ్రెస్ దుర్గం. మాజీ సీఎం గిరిధర్ గమాంగ్ అడ్డా. ఇక్కడినుంచి తొమ్మిదిసార్లు ఎంపీగా గెలిచిన రికార్డు ఆయనది! 1999లో సీఎంగా ఉంటూ కేంద్రంలో వాజ్‌పేయి ప్రభుత్వం విశ్వాస తీర్మానానికి వ్యతిరేకంగా ఓటేసి గద్దె దించిన అపప్రథను గమాంగ్ మూటగట్టుకున్నారు. 2009, 2014ల్లో బీజేడీ చేతిలో ఓటమి చవిచూశారు. 2023లో కాంగ్రెస్‌ను వీడి బీజేపీలో చేరిన గమాంగ్ అనంతరం బీఆర్ఎస్‌కు జై కొట్టడం విశేషం! 2019లో కాంగ్రెస్ అభ్యర్థి సప్తగిరి శంకర్ ఉలాక కేవలం 3,613 ఓట్ల మెజారిటీతో గెలిచారు. బీజేడీ నుంచి మాజీ ఎంపీ ఝినా హికాక భార్య కౌసల్య పోటీ చేస్తున్నారు. బీజేపీ కలిరామ్ మఝిని బరిలోకి దించింది. నియోజకవర్గంలో మంచి పట్టున్న జయరాం చేరికతో కాంగ్రెస్ మరింత బలోపేతమైంది. పోటీ ప్రధానంగా బీజేడీ, కాంగ్రెస్ మధ్యే ఉంది. దాంతో బీజేపీ చీల్చే ఓట్లు కీలకంగా మారాయి.



కౌసల్య హికాక



సప్తగిరి శంకర్ ఉలాక

నవరంగ్‌పూర్... టఫ్ ఫైట్

ఏపీ, ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో ఉన్న మరో ఎస్టీ నియోజకవర్గమిది. ఇదీ గతంలో కాంగ్రెస్ కంచుకోటే. ఖగపాటి ప్రధాని రికార్డు స్థాయిలో వరుసగా తొమ్మిదిసార్లు గెలిచారు. తర్వాత నెమ్మదిగా బీజేపీ, ఆపై బీజేడీ ఇక్కడ పాగా వేశాయి. 2014లో బీజేడీ నుంచి బలభద్ర మఝి కేవలం 2,042 ఓట్ల తేడాతో కాంగ్రెస్‌ను ఓడించారు. ఆయన 2019లో పార్టీ మారి బీజేపీ తరఫున పోటీ చేశారు. బీజేడీ అభ్యర్థి రమేశ్ చంద్ర మఝి చేతిలో ఓటమి చవిచూశారు. ఈసారీ బీజేపీ నుంచి మళ్లీ బరిలో ఉన్నారు. బీజేడీ మాత్రం సిట్టింగ్‌ను పక్కన పెట్టి కాంగ్రెస్ నుంచి వచ్చిన మాజీ ఎంపీ ప్రదీప్ కుమార్ మఝికి టికెటివ్వడం విశేషం. కాంగ్రెస్ నుంచి సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే భుజబల్ మఝిని రంగంలో ఉన్నారు. ఇక్కడ పోటీ ప్రధానంగా బీజేడీ, కాంగ్రెస్ మధ్యే ఉంటున్నా బీజేపీకి భారీగా ఓట్లు పడుతున్నాయి. ఈసారి ఇక్కడ గెలుపును బీజేపీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. మోదీతో సహా బీజేపీ అగ్ర నేతలు ముమ్మరంగా ప్రచారం చేశారు. దాంతో పోటీ త్రిముఖంగా మారి ఉత్కంఠ రేపుతోంది!



బలభద్ర మఝి



ప్రదీప్ కుమార్ మఝి

తూర్పు భారతంలో కీలక రాష్ట్రమైన జార్ఖండ్‌లో ఎన్నికల పర్వానికి రంగం సిద్ధమైంది. సోమవారం తొలి దశ పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తయ్యాయి. రాష్ట్రంలో 14 లోక్ సభ స్థానాలకు నాలుగు విడతల్లో ఎన్నికలు జరుగుతున్నాయి. సోమవారం 4 లోక్‌సభ స్థానాల్లో పోలింగ్ జరగనుంది. కేంద్ర గిరిజన శాఖ మంత్రి, జార్ఖండ్ మాజీ సీఎం అర్జున్ ముండా, మాజీ సీఎం మధు కోడా భార్య గీత, మాజీ డీజీపీ విష్ణు దయాళ్ రామ్ తదితర ప్రముఖులు తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. 10 జిల్లాల పరిధిలో విస్తరించిన ఈ నాలుగూ రిజర్వ్‌డ్ స్థానాలే కావడం విశేషం. పలాము ఎస్సీ, మిగతా మూడు ఎస్టీ నియోజకవర్గాలు. ప్రధాని మోదీ, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ తదితరులు ఇక్కడ ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో పోటీ ప్రధానంగా బీజేపీ; కాంగ్రెస్, జేఎంఎంలతో కూడిన విపక్ష ఇండియా కూటమి మధ్యే ఉంది. 2019 ఎన్నికల్లో ఈ నాలుగు స్థానాల్లో మూడు బీజేపీ, ఒకటి కాంగ్రెస్ నెగ్గాయి...

- సాక్షి, నేషనల్ డెస్క్



'బాస్ శిల్ప్' పేరిట జార్ఖండ్ గిరిజనులు తయారు చేసే వెదురు వస్తువులు

జార్ఖండ్‌లో నేడే తొలి దశ

- 4 లోక్‌సభ స్థానాలకు పోలింగ్
- మూడు బీజేపీ సిట్టింగ్ సీట్లే
- గిరిజనుల ఆధిపత్యమే ఎక్కువ

ఎవరికి రిజర్వ్‌డ్!

ఖుంటీ

కేంద్ర మంత్రి, బీజేపీ సిట్టింగ్ ఎంపీ అర్జున్ ముండా మరోసారి బరిలో ఉన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కాళీచరణ్ ముండాపై కేవలం 1,445 ఓట్ల ఆధిక్యంతో నెగ్గారాయన. కాంగ్రెస్ నుంచి మళ్లీ కాళీచరణే బరిలో ఉన్నారు. ఖుంటీ బీజేపీ కంచుకోట. ఆ పార్టీ నేత కరియా ముండా ఇక్కడ ఏకంగా ఎనిమిది సార్లు గెలిచారు. గిరిజనుల ఆరాధ్యుడు బిర్సా ముండా స్వగ్రామం ఉలిహట్ ఈ నియోజకవర్గ పరిధిలోనే ఉంది. గత నంబర్‌లో మోదీ ఈ గ్రామాన్ని సందర్శించి బిర్సా ముండాకు నివాళులర్పించారు. పేదరికం, మానవ అక్రమ రవాణా, మావోయిజం, నల్లమందు సాగు ఇక్కడి ప్రధాన సమస్యలు. కాంగ్రెస్ అభ్యర్థి కాళీచరణ్‌కు గిరిజనుల్లో పలుకుబడి ఉంది. రెండుసార్లు ఎమ్మెల్యేగా చేశారు. కూటమి భాగస్వామి జేఎంఎం మాజీ ఎమ్మెల్యే బసంత్ కుమార్ లోంగా రెబల్‌గా పోటీ చేస్తున్నారు. దాంతో ఆ పార్టీ నుంచి కాంగ్రెస్‌కు ఓట్ల బదిలీ ఏ మేరకు జరుగుతుందన్నది ప్రశ్నార్థకంగా మారింది.



అర్జున్ ముండా



కాళీచరణ్ ముండా

సింగ్‌భమ్

కాంగ్రెస్ పార్టీకి బలమైన స్థానమిది. ఐదుసార్లు కాంగ్రెస్, మూడుసార్లు బీజేపీ, ఒసారి జేఎంఎం, ఐదుసార్లు జార్ఖండ్ పార్టీ గెలిచాయి. సింగ్‌భమ్‌లో మాజీ సీఎం మధు కోడా కుటుంబానికి గట్టి పట్టుంది. 2009లో మధు కోడా స్వతంత్ర అభ్యర్థిగా గెలిచారు. 2014లో మాత్రం బీజేపీ నేత లక్ష్మణ్ గిలువా చేతిలో ఓటమి చవిచూశారు. 2019 ఎన్నికల్లో మధు కోడా భార్య గీత కాంగ్రెస్ టికెట్‌పై గెలిచారు. జార్ఖండ్‌లో కాంగ్రెస్ గెలిచిన ఏకైక స్థానం ఇదే. కానీ గీత గత ఫిబ్రవరిలో బీజేపీలో చేరి ఆ పార్టీ తరఫున బరిలో దిగారు. పొత్తులో భాగంగా కాంగ్రెస్ దీన్ని జేఎంఎంకు కేటాయించింది. దీంతో ఇక్కడ గెలుపును జేఎంఎం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. రాష్ట్ర మంత్రిగా చేసిన ఐదుసార్లు ఎమ్మెల్యే జోబా మాంఝిని రంగంలోకి దింపింది.



గీతా కోడా



జోబా మాంఝి

లోహర్దగ

ఇది బీజేపీ సిట్టింగ్ స్థానం. అయితే సిట్టింగ్ ఎంపీ సుదర్శన్ భగత్‌ను పక్కన పెట్టి సమీర్ ఒరాన్‌కు టికెటిచ్చింది. గత ఎన్నికల్లో ఓడిన కాంగ్రెస్ అభ్యర్థి సుఖ్‌దేవ్ భగత్ ఈసారీ బరిలో ఉన్నారు. జార్ఖండ్ పార్టీ నుంచి దియోకుమార్ ధాన్ పోటీ చేస్తున్నారు. బిష్ణుపూర్ జేఎంఎం ఎమ్మెల్యే చమ్రా లిండా కూడా ఇండిపెండెంట్‌గా బరిలో ఉండటం విశేషం! ప్రధాన పోటీ కాంగ్రెస్, బీజేపీ మధ్యే ఉంది. ఈ నియోజకవర్గంలో 70 శాతానికి పైగా గిరిజన జనాభాయే.



సుఖ్‌దేవ్ భగత్



సమీర్ ఒరాన్

పలాము

రాష్ట్రంలో ఏకైక ఎస్సీ రిజర్వ్‌డ్ లోక్‌సభ స్థానం. మాజీ డీజీపీ విష్ణు దయాళ్ రామ్ బీజేపీ టికెట్‌పై 2019లో 4.77 లక్షల ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించారు. ఈసారీ ఆయనే బరిలో ఉన్నారు. ఇండియా కూటమి నుంచి ఆర్జేడీ తరఫున మమతా భూయాన్ పోటీలో ఉన్నారు. ఇక్కడ 2009లో జేఎంఎం గెలవగా 2014లో విష్ణు దయాళ్ బీజేపీ అభ్యర్థిగా తొలిసారి నెగ్గారు. ఆయనకు మద్దతుగా ప్రధాని మోదీ పలాములో భారీ బహిరంగ సభలో పాల్గొన్నారు. మమతా భూయాన్ రాజకీయాలకు కొత్తయినా ఇక్కడ ఆమె సామాజిక వర్గం ఓటర్లు 4.5 లక్షలకు పైగా ఉంటారు. ఈ లోక్‌సభ స్థానం పరిధిలోని ఆరు అసెంబ్లీ సీట్లలో నాలుగు బీజేపీ చేతిలోనే ఉన్నాయి.



మమతా భూయాన్



విష్ణు దయాళ్ రామ్

అక్కడ తొలిసారి ఓటింగ్

సింగ్‌భమ్ లోక్‌సభ స్థానం పరిధిలో మావోయిస్టుల ప్రాబల్యం ఎక్కువ. దాంతో మారుమూల గ్రామాల్లోని వారికి ఓటేసే అవకాశం ఉండేది కాదు. అడవులు, కొండల్లోని అలాంటి మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల ప్రజలు కూడా దశాబ్దాల విరామం తర్వాత ఈసారి ఓటేయనున్నారు. అనేక కష్టనష్టాలకోర్చి అక్కడ 118 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇందుకోసం పోలింగ్ సిబ్బంది కిలోమీటర్ల కొద్దీ నడిచి వెళ్లారు. దట్టమైన అడవిలో ఉన్న సరండ అనే మారుమూల గ్రామానికైతే హెలికాప్టర్ ద్వారా ఎన్నికల సామగ్రిని తరలించారు. ఏ ఓటరూ ఓటింగ్‌కు దూరంగా ఉండొద్దన్నది తమ సంకల్పమని వెస్ట్ సింగ్‌భమ్ జిల్లా ఎన్నికల అధికారి కులదీప్ చౌదరి తెలిపారు.

మహిళల ఓట్లే కీలకం

సింగ్‌భమ్, ఖుంటి, లోహర్దగ స్థానాల్లో అభ్యర్థుల భవితవ్యం మహిళల చేతుల్లో ఉందని చెప్పాలి! ఎందుకంటే అక్కడ పురుషుల కంటే మహిళా ఓటర్లే ఎక్కువ. జార్ఖండ్‌లో గిరిజన మహిళలు పురుషులతో సమానంగా సామాజిక, ఆర్థిక వ్యవహారాల్లో చురుగ్గా పాల్గొంటారు. ఓటింగ్‌లోనూ చురుకైన పాత్ర పోషిస్తుంటారు. దాంతో మహిళా ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు బీజేపీ, ఇండియా కూటమి అన్ని ప్రయత్నాలూ చేశాయి.

తోటల నగరంలో ఓట్ల వేట!



శ్రీనగర్ తులిప్ గార్డెన్

శ్రీనగర్. తోటల నగరం. నిషాత్ బాగ్, షాలిమార్ గార్డెన్స్, చష్మేషాహీ గార్డెన్, నెహ్రూ బొటానికల్ గార్డెన్, ఇందిరాగాంధీ తులిప్ గార్డెన్ వంటి అత్యంత అందమైన పూదోటలకు, ప్రఖ్యాత దాల్ సరస్సుకు నిలయం. జమ్మూ కశ్మీర్లోని ఐదు లోక్‌సభ స్థానాల్లో ఒకటైన శ్రీనగర్‌లో సోమవారం పోలింగ్ జరగనుంది. ముక్కోణపు పోటీలో ఎవరు గెలుస్తారన్నది ఆసక్తికరంగా మారింది....

- సాక్షి, నేషనల్ డెస్క్

శ్రీనగర్‌లో ముక్కోణపు పోరు

కీలకం

అబ్దుల్లాలదే ఆధిపత్యం

జమ్మూ కశ్మీర్‌కు రాష్ట్ర హోదా, ఆర్టికల్ 370 రద్దయ్యాక జరుగుతున్న తొలి ఎన్నికలివి. రాష్ట్రంలో ఆరు లోక్‌సభ స్థానాలుండేవి. జమ్మూ కశ్మీర్, లద్దాఖ్ కేంద్రపాలిత ప్రాంతాలుగా మారాక ఐదు జమ్మూ కశ్మీర్ పరిధిలోకి, ఒకటి లద్దాఖ్ కిందకు వెళ్లాయి. శ్రీనగర్‌లో విజయం నేషనల్ కాన్ఫరెన్స్, జమ్మూ కశ్మీర్ పీపుల్స్ డెమొక్రటిక్ పార్టీ (జేకేపీడీపీ) మధ్యే చేతులు మారుతుంటుంది. 2017 ఉప ఎన్నికలు, 2019 ఎన్నికల్లో ఎన్సీ అధినేత ఫరూక్ అబ్దుల్లా విజయం సాధించారు. అంతకుముందు 2014లో ఆయనపై పీడీపీ నేత తారిక్ హమీద్ కర్రా నెగ్గారు. 2009లో ఫరూక్ అబ్దుల్లా, 2004లో ఆయన కుమారుడు ఒమర్ అబ్దుల్లా విజయం సాధించారు. ఈసారి ఎన్సీ నుంచి ఆగా సయ్యద్ రుహుల్లా మెహదీ, పీడీపీ నుంచి వహీదుర్ రెహమాన్ పర్రా, జమ్మూ కశ్మీర్ అప్నీ పార్టీ నేత మహమ్మద్ అష్రఫ్ మిర్ బరిలో ఉన్నారు. డెమొక్రటిక్ ప్రోగ్రెసివ్ అజాద్ పార్టీ, జమ్మూ కశ్మీర్ పాంథర్స్ పార్టీ, లోక్‌తాంత్రిక్ పార్టీతో పాటు 18 మంది స్వతంత్రులు కూడా పోటీలో ఉన్నారు. శ్రీనగర్ లోక్‌సభ స్థానంలో ఆది నుంచీ ఎన్సీదే ఆధిపత్యం. 13సార్లు ఎన్నికలు జరిగితే 10సార్లు ఆ పార్టీయే విజయం సాధించింది.

ఓటర్లలో నిరుత్సాహం...

శ్రీనగర్ లోక్‌సభ స్థానంలో 2009 లోక్‌సభ ఎన్నికల్లో 25.5 శాతం, 2014లో 25.86 శాతం పోలింగే నమోదైంది. ఇక 2019 ఎన్నికల్లో మరీ 14.43 శాతానికి పడిపోయింది! ఈసారి కూడా శ్రీనగర్ వాసుల్లో ఓటింగ్ పట్ల నిరుత్సాహమే కనిపిస్తోంది.

వలసదారులకు ఉన్నచోటే ఓటు!

జమ్మూ కశ్మీర్లోని శ్రీనగర్, బారాముల్లా, అనంతనాగ్ లోక్‌సభ స్థానాల పరిధిలో 1.13 లక్షల కశ్మీరీ వలసదారులు ఓటు కోసం దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో 52,100 మంది శ్రీనగర్ లోక్‌సభ స్థానంలో సోమవారం ఓటేయనున్నారు. వీరి కోసం జమ్మూలో 21, ఢిల్లీలో 4, ఉధంపూర్‌లో ఒకటి చొప్పున మొత్తం 26 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం విశేషం. అంతేగాక ఓటర్లను ఇంటి నుంచి పోలింగ్ కేంద్రాల వరకు తీసుకెళ్లి తిరిగి ఇంటి వద్ద దిగబెట్టే ఏర్పాట్లు కూడా చేశారు.

పెత్తందార్లపై యుద్ధం.. పేదలంతా సిద్ధం..

మరీ ఇంత దుర్మార్గమా?



ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌పై టీడీపీ, జనసేన పార్టీలు చేస్తున్న యాగీ అంతా ఇంతా కాదు. ఇంత దుర్మార్గంగా ప్రజల్లో అపోహలు సృష్టించి, ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తుండటం దారుణం. ఇది నిజం కాదని తెలిసీ, ఈ చట్టాన్ని అమలు చేయాలని రాష్ట్రాలను ఆదేశించింది కేంద్రమే అని తెలిసీ కూడా బీజేపీ నోరెత్తక పోవడం ఇంకా దుర్మార్గం. ఓటమి భయంతో టీడీపీ పనిగట్టుకుని ఇలా చేస్తోందని స్పష్టంగా తెలుస్తోంది. ఎవరి భూములకు, ఎవరి ఆస్తులకు ఎలాంటి ఇబ్బంది ఉండదుగాక ఉండదు. ఈ ఐదేళ్లలో లక్షలాది రిజిస్ట్రేషన్లు జరిగాయి. ఎవరికైనా ఒరిజినల్ దస్తావేజులు ఇవ్వలేదా? బుద్ధి లేని మాటలు కాకపోతే మరేంటి?

- గాండ్ల ఆదినారాయణ, సీనియర్ అడ్వొకేట్, అనంతపురం

ఉక్కుపై తొలగిన సందిగ్ధత



వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు తాము వ్యతిరేకమంటూ గాజువాకలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించడంతో కార్మికుల్లో ఉన్న సందిగ్ధత తొలగిపోయింది. కూటమికి ఓటేస్తే ప్రైవేటీకరణకు ఆమోదం తెలిపినట్టేనని స్పష్టమవుతోంది. ఇలాంటి తరుణంలోనే కార్మికులు జాగ్రత్తగా వ్యవహరించాలి. స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో పెట్టేందుకు పూనుకున్న బీజేపీతో జత కట్టిన టీడీపీకి తగిన గుణపాఠం చెప్పేందుకు కార్మిక వర్గమంతా ఏకం కావాలి. లేదంటే మనచేత్తో మనమే మన భవిష్యత్‌ను నాశనం చేసుకున్నవారం అవుతాం.

- యలమంచిలి అప్పారావు, స్టీల్‌ప్లాంట్ విశ్రాంత అధికారి

జగనన్న మహిళా మార్టులు





ఆర్థిక స్వావలంబన దిశగా మహిళలను ప్రోత్సహించేందుకు మెప్మా ఆధ్వర్యంలో జగనన్న మహిళా మార్టులు ఏర్పాటయ్యాయి. పొదుపు సంఘాల్లో మహిళలు కేవలం రూ.150 చొప్పున పెట్టుబడి పెట్టించి తొలి మహిళా మార్టును ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి పులివెందులలో ప్రారంభించారు. ఆ తరువాత విశాఖపట్టణం, తిరుపతి, రాయచోటి, అద్దంకి, పుంగనూరు, చిత్తూరు, శ్రీకాకుళం, కర్నూలు, మార్కాపురం, ఒంగోలు పట్టణాలోల్ల మహిళా మార్టులు ఏర్పాటయ్యాయి.



బద్వేల్‌లో సెంచురీ ప్యానల్స్ యూనిట్‌ను బటన్ నొక్కి ప్రారంభిస్తున్న సీఎం జగన్‌మోహన్ రెడ్డి

పెట్టుబడులకు పెట్టింది పేరు

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అనుసరిస్తున్న పారిశ్రామిక అనుకూల విధానాలతో దేశంలోని పారిశ్రామిక దిగ్గజ సంస్థలు రాష్ట్రంలో భారీ పెట్టుబడులు పెట్టడానికి ముందుకొస్తున్నాయి. గత ఏడాది మార్చిలో విశాఖ వేదికగా జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో రూ.13.11లక్షల కోట్ల విలువైన 386 పెట్టుబడుల ఒప్పందాలు కుదిరితే, అందులో ఇప్పటికే రూ.3.02 లక్షల కోట్ల పెట్టుబడులు వాస్తవ రూపంలోకి వచ్చాయి. మూడు పారిశ్రామిక కారిడార్లు కలిగిన ఏకైక రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ రికార్డులకు ఎక్కింది. ఎంఎస్ఎంఈలకూ ప్రభుత్వం పునరుజ్జీవం పోసింది. ఐటీ పరిశ్రమల్లో భారీగా ఉపాధి అవకాశాలు పెరిగాయి.



మేడిన్ పులివెందుల గార్మెంట్స్ పరిశీలిస్తున్న సీఎం



పులివెందుల: ఆదిత్యబిర్లా గార్మెంట్స్‌లో ఉద్యోగులతో మాట్లాడుతున్న జగన్

బలభద్రపురంలో గ్రాసిమ్ యూనిట్ →



విశాఖలోని ఇన్ఫోసిస్ కార్యాలయం →





అపాచీ ఇండస్ట్రీస్ నిర్మాణ పనుల ప్రారంభోత్సవం



జై 'జగన్'.. జై కిసాన్









సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సేద్యానికి సువర్ణాధ్యాయంగా నిలిచింది. వ్యవసాయానికి ప్రభుత్వం ఐదేళ్లలో రూ.1,86,548 కోట్లు అందించి చరిత్ర సృష్టించింది. రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు వైఎస్సార్ రైతు భరోసా పథకాన్ని ప్రవేశపెట్టింది. సాగులో మెళకువలు నేర్పడం, విత్తనాలు, ఎరువులు అందించడం, ఇతర వ్యవసాయ సంబంధ పథకాల అమలు, బ్యాంకింగ్ సేవల కోసం వినూత్నంగా రైతు భరోసా కేంద్రా(ఆర్‌బీకే)లు ఏర్పాటు చేసింది. ఈ వ్యవస్థ అంతర్జాతీయస్థాయిలో ప్రశంసలు అందుకుంది. వైఎస్సార్ ఉచిత పంటల బీమా పథకాన్ని ఐదేళ్లు దిగ్విజయంగా అమలు చేసింది. ఇన్‌పుట్ సబ్సిడీ, సున్నా వడ్డీ రాయితీ, ధరల స్థిరీకరణ నిధి వంటి పథకాలు వ్యవసాయానికి జవసత్వాలు నింపాయి. నకిలీ విత్తనాలు, ఎరువులను నియంత్రించేందుకు నియోజకవర్గానికో అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌ను సర్కారు నిర్మించింది. సేద్యానికి అనుబంధంగా పాడిపరిశ్రమ బలోపేతానికీ సర్కారు సమగ్ర చర్యలు చేపట్టింది. జగనన్న పాలవెల్లువ పథకం ద్వారా పాడి రైతులకు ఆర్థిక లబ్ధి చేకూర్చింది. ఆక్వా రైతులకు విద్యుత్ సబ్సిడీ పెంపుతోపాటు గిట్టుబాటు ధర కల్పించడంలో సఫలీకృతమైంది. ఫలితంగా రైతులు జై జగన్.. జై కిసాన్ నినాదాన్ని అందుకున్నారు. మళ్లీ జగనే ముఖ్యమంత్రి కావాలని మనసారా కోరుకుంటున్నారు.





నవ్వుల నవరత్నాల రేడుకే మన ఓటు
నగుబాటు బాబును నమ్మితే చేటు

ఉద్దానానికి ఊపిరి

▶ మొదటి పేజీ తరువాయి

అందరూ ప్రశంసిస్తుండగా.. ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబుతో పాటు పవన్‌కల్యాణ్ మాత్రం నోరు మెదపడం లేదు. జనసేన మాజీ నేత జేడీ లక్ష్మీనారాయణ వంటి వారు ఉద్దానం సమస్య పరిష్కారానికి ప్రభుత్వ చర్యలను కొనియాడారు.

9 జిల్లాలో రూ. 10,137 కోట్లతో వాటర్ గ్రిడ్ ప్రాజెక్టులు

గ్రామీణ ప్రాంతాల్లో మంచినీటి సౌకర్యాలకు జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తూ.. ఇంటింటికీ మంచినీటి కుళాయిల ఏర్పాటుతో పాటు వాటర్ గ్రిడ్ పథకంలో భాగంగా తొమ్మిది జిల్లాల్లో మంచినీటి పథకాల్ని నిర్మిస్తోంది. వాటర్ గ్రిడ్ కార్యక్రమాల్లో భాగంగా... ఉద్దానం ప్రాంతంలో ప్రభుత్వం రూ.700 కోట్లతో చేపట్టిన పథకం పూర్తయ్యింది. పులివెందుల ఏరియాలో మొత్తం 299 గ్రామాలకు ఏడాది పొడవునా తాగునీటి సరఫరాకు రూ.480 కోట్లతో పులివెందుల సమగ్ర రక్షిత మంచినీటి పథకం, డోన్‌లో 138 నివాసిత గ్రామాల కోసం రూ. 297 కోట్లతో డోన్ సమగ్ర రక్షిత మంచినీటి పథకం పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ రెండు ప్రాజెక్టుల పనులు 70 నుంచి 80 శాతం పూర్తయ్యాయి. సముద్ర తీర ప్రాంతాల్లో తాగునీటి పరిష్కారానికి ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిధిలోని కోస్తా తీర ప్రాంతంలో రూ.1650 కోట్లతో, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా కోస్తా తీర ప్రాంతంలో మరో రూ.1400 కోట్లతో వాటర్ గ్రిడ్ పథకంలో సమగ్ర రక్షిత పథకాల నిర్మాణం ఇప్పటికే ప్రారంభమైంది. రూ.1290 కోట్లతో ఉమ్మడి ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంతం, మరో రూ.1200 కోట్లతో ఉమ్మడి గుంటూరు జిల్లా పల్నాడు ప్రాంతంలో, రూ.750 కోట్లతో ఉమ్మడి కృష్ణా జిల్లా కోస్తా ప్రాంతంలో, ఇంకో రూ.2,370 కోట్లతో ఉమ్మడి చిత్తూరు జిల్లా పశ్చిమ ప్రాంతంలో వాటర్ గ్రిడ్ పథకాల్ని జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం చేపట్టింది.

పెత్తందారులకు మళ్లీ షాకే!


▶ మొదటి పేజీ తరువాయి

అమలు చేసిన సీఎం జగన్ నాయకత్వంపై ప్రజల్లో నమ్మకం కుదిరింది. దీంతో సాధికారత కోసం మళ్లీ జగనే రావాలని పేదలంతా బలంగా కోరుకుంటున్నారు.

భవిష్యత్తు మరింత గొప్పగా మార్చుకునేందుకు..

- రాష్ట్రంలో 70 శాతం ప్రజల జీవనాధారం వ్యవసాయం. సీఎం జగన్ గ్రామాల్లో ఆర్బీకే (రైతు భరోసా కేంద్రాలు)లను ఏర్పాటు చేసి, విత్తు నుంచి విక్రయం దాకా రైతుల చేయిపట్టి నడిపిస్తున్నారు. రైతు భరోసా ద్వారా పెట్టుబడి సహాయం.. ఆర్బీకేల ద్వారా నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందిస్తున్నారు. రైతులపై ఎలాంటి భారం పడకుండా ఉచిత పంటల బీమా పథకాన్ని తెచ్చారు. పండించిన పంటల ఉత్పత్తులను గిట్టుబాటు ధరకు కొనుగోలు చేస్తున్నారు. ప్రకృతి విపత్తుల వల్ల పంట నష్టపోతే.. ఆ సీజన్ ముగిసేలోగా పరిహారాన్ని అందించి రైతులకు దన్నుగా నిలుస్తున్నారు. తద్వారా వ్యవసాయాన్ని పండుగగా మార్చారు.
- గ్రామ, వార్డు సచివాలయాలు–వలంటీర్ల వ్యవస్థ ద్వారా ప్రజలు సొంత ఊళ్లోనే సులభంగా అన్ని పనులను చక్కబెట్టుకుంటున్నారు. ఆరోగ్యశ్రీ వైద్య ఖర్చుల పరిమితిని రూ.25 లక్షలకు పెంచడం.. జగనన్న సురక్ష, విలేజ్ హెల్త్ క్లినిక్, ఫ్యామిలీ డాక్టర్ విధానం ద్వారా ప్రజల ఆరోగ్యానికి సీఎం జగన్ భరోసా కల్పించారు. పునర్ వ్యవస్థీకరణ ద్వారా 26 జిల్లాలను ఏర్పాటు చేశారు.
- వైఎస్సార్ చేయూత, ఆసారాతో మహిళలకు సీఎం జగన్ అండగా నిలిచారు. ఆ పథకాల ద్వారా అందించిన ఆర్థిక సాయంతో ఆదాయాలను పెంచుకున్న మహిళలు ఆర్థిక సాధికారత సాధించారు.
- ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయికి ఆధునికీకరించిన సీఎం జగన్.. ఇంగ్లిష్ మీడియం బోధనను ప్రవేశపెట్టారు. అమ్మ ఒడి, విద్యా కానుక, గోరుముద్ద, విద్యా దీవెన, వసతి దీవెన వంటి పథకాలకు పెద్దపీట వేయడంతో విద్యా సాధికారత దిశగా ప్రజలు అడుగులు వేస్తున్నారు.
- సీఎం జగన్ పారదర్శక పారిశ్రామిక విధానాన్ని తెచ్చారు. సులభతర వాణిజ్యం (ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్)లో దేశంలో ఏటా రాష్ట్రం నంబర్ వన్ స్థానంలో నిలవడమే అందుకు నిదర్శనం. దాంతో రాష్ట్రంలో పరిశ్రమలు పెట్టేందుకు అంబానీ, అదానీ, టాటా, బిర్లా, భజాంకాలు, భంగర్‌లు, సింఘ్వీ, మిట్టల్ వంటి దిగ్గజాలు వచ్చారు. దాంతో భారీ పరిశ్రమలు వస్తున్నాయి. ఎంఎస్ఎంఈలకు ప్రోత్సాహకాలు ఇవ్వడం ద్వారా వాటి సంఖ్య 1.9 లక్షల నుంచి 7 లక్షలకు పెరిగింది. నాలుగు పోర్టులు, పది ఫిషింగ్ హార్బర్లు, ఆరు ఫిష్ ల్యాండింగ్ సెంటర్లను నిర్మిస్తున్నారు. వాటికి అనుబంధంగా భారీ ఎత్తున పరిశ్రమలు రానున్నాయి. ఇప్పటికే రామాయపట్నం పరిసర ప్రాంతాల్లో వస్తున్న భారీ పరిశ్రమలే అందుకు నిదర్శనం. తద్వారా ఉపాధి అవకాశాలు బాగా పెరిగాయి. సంక్షేమ పథకాల వల్ల స్వయం ఉపాధి పెరిగింది. ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలు, స్వయం ఉపాధి ద్వారా 58.22 లక్షల మంది ఉద్యోగాలు, ఉపాధి పొందారు. ఇంటింటి భవిష్యత్తు, రాష్ట్ర రూపు రేఖలు మరింత గొప్పగా మారాలంటేమళ్లీ జగనే రావాలని పేదలంతా బలంగా కోరుకుంటున్నారు.

పర్యాటకం కళకళ



అందాల పాపికొండలు



మైమరపిస్తున్న లంబసింగి



విశాఖ బీచ్



మనసు దోస్తున్న అరకు



ఆహా కొండవీడు



పులివెందుల సమీపంలో బోటులో విహరిస్తున్న సీఎం జగన్ (ఫైల్)

అర్హతే ప్రామాణికంగా పథకాల అమలు

గత తెలుగుదేశం ప్రభుత్వంలో జన్మభూమి కమిటీల అరాచకాల వల్ల పథకాలు సక్రమంగా అందేవి కాదు. నిజమైన లబ్ధిదారులకు అన్యాయం జరిగేది. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నారు. పథకాలు అందివ్వడంలో పార్టీ, కులం, మతం, వంటి వివక్ష చూడటం లేదు. ఇచ్చిన హామీలు నెరవేర్చే నాయకుడినే ప్రజలు విశ్వసిస్తారు. జగన్ అంటే పేద ప్రజలకు ఒక నమ్మకం. అందుకే ఆయన నాయకత్వాన్నే ఇప్పుడూ కోరుకుంటున్నారు.

- కళింగ శేఖర్, కింజంగి, వంగర మండలం విజయనగరం జిల్లా

విజ్ఞతతో ఆలోచించి ఓటేయాలి

గత పక్షం రోజులుగా జరుగుతున్న ఎన్నికల ప్రచారంలో పార్టీలు, నాయకులు చేసిన దిగజారిన ప్రసంగాలు విన్నాం. ఆచరణ సాధ్యం కాని హామీలు, మేనిఫెస్టోలను చూశాం. ఓటు అనే ఆయుధం బయటకు తీసేందుకు ఇదే సరైన సమయం. ఇక్కడే ఓటర్ విజ్ఞతతో ఆలోచించాలి. ఇప్పుడు పోటీలో ఉన్న ప్రధాన పార్టీలూ ఈ రాష్ట్రాన్ని పాలించాయి. ఎవరి పాలనలో మంచి జరిగిందో... ముఖ్యంగా విద్యా, వైద్య రంగాల్లో అభివృద్ధి జరిగిందో గుర్తించి వారినే తిరిగి ఎన్నుకోవాలి. ప్రజలకు మంచి చేసేవారెవరో ఇప్పటికే అందరికీ అర్థమై ఉంటుంది.

- కర్రి శ్రీనివాస రెడ్డి, పూర్వ రాజనీతి శాస్త్ర అధ్యాపకుడు, గొల్లల మామిడాడ

పెత్తందార్లపై యుద్ధం.. పేదలంతా సిద్ధం..





పింఛన్లు రంఛనుగా...

కులం, మతం, తరతమ భేదం లేకుండా వృద్ధులు, వితంతువులు వికలాంగులకు నెలకు రూ.3 వేలు పింఛన్లను అందజేసే బృహత్తర కార్యక్రమం సీఎం జగన్ మోహన్ రెడ్డి కార్యరూపంలోకి తీసుకువచ్చారు. 65.44 లక్షల మంది పింఛనుదారులకు గత 58 నెలల్లో రూ.93.532 కోట్లకు పైగా ఖర్చు చేశారు. ఒక్కో పింఛన్ లబ్ధిదారుడు రూ.1,59,500 అందుకున్నారు. ఒక్కో దివ్యాంగ లబ్ధిదారునికి రూ.1,94,000 పింఛన్‌గా అందజేసింది. దేశంలో మరే రాష్ట్రంలోనూ లేని విధంగా ఇంత పెద్ద మొత్తంలో పింఛన్లను ఈ రాష్ట్రంలో అందిస్తున్నారు.



పింఛన్లకు రూ. 93 వేల కోట్లు

కొత్తగా 29.52 లక్షలు మంజూరు

మొత్తం పింఛన్లు 65.49 లక్షలు



విద్యా సంస్కరణలతో నవశకం

ఒకటో తరగతి నుంచే ఇంగ్లిషు బోధన అందుబాటులోకి తెచ్చారు. ప్రాథమిక స్థాయి నుంచే ఇంగ్లిష్‌పై పట్టు సాధించేలా, కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచేందుకు టోఫెల్ శిక్షణ అందిస్తున్నారు. ప్రపంచం మెచ్చిన విద్యా బోధన 'ఇంటర్నేషనల్ బక్‌లారియట్(ఐబీ)' ప్రభుత్వ బడుల్లోకి వస్తోంది. సీబీఎస్‌సీ సిలబస్, 8వ తరగతి విద్యార్థులకు బైజూస్ కంటెంట్‌తో ట్యాబ్స్ అందించి అంతర్జాతీయ వేదికపై పోటీపడేలా సిద్ధం చేస్తున్నారు. 6వ తరగతి పైబడిన తరగతుల్లో రూ.838 కోట్లతో ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్, 5వ తరగతి లోపు క్లాసుల్లో స్మార్ట్ టీవీలతో బోధన చేస్తున్నారు. 1,000 పాఠశాలల్లో సీబీఎస్ఈ బోధన ప్రారంభించారు. ప్రభుత్వ బడుల్లోని 43 లక్షల మంది విద్యార్థుల కోసం రోజుకో మెనూ చొప్పున 16 రకాల ఐటమ్స్‌తో 'జగనన్న గోరుముద్ద' అందిస్తున్నారు. జగనన్న అమ్మఒడిలో తల్లులకు రూ.26,067 కోట్ల లబ్ధి చేకూర్చారు. నాడు–నేడులో 56,703 స్కూళ్ల రూపురేఖలు మారాయి. ప్రభుత్వ బడుల ఆధునికీకరణకు రూ.17,805 కోట్లు ఖర్చు చేశారు.










వైద్యం సువర్ణాధ్యాయం

ఇంతవరకూ ఫ్యామిలీ డాక్టర్‌లో 3.84 కోట్ల ఓపీ సేవలను అందించారు. గ్రామాల్లోనే వైద్య సేవలందించే జగనన్న ఆరోగ్య సురక్ష తొలి దశలో 60,27,843 మందికి ఉచిత వైద్య సేవలు అందించారు. రెండో దశలో 10,881 సురక్ష శిబిరాలు నిర్వహించి 38,58,410 మందికి వైద్య సేవలందించారు. నాడు–నేడులో ఆస్పత్రుల పాత భవనాలకు మరమ్మతులు చేపట్టడం, పాతవాటి స్థానంలో కొత్తవి నిర్మాణం, 17 కొత్త వైద్య కళాశాలలు, సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రుల నిర్మాణం కోసం ఏకంగా రూ.16,880 కోట్లతో నాడు–నేడు కార్యక్రమం చేపట్టారు. ఆరోగ్యశ్రీ పథకం పరిమితిని రూ.25 లక్షలకు పెంచారు. 2,315 నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో ఖరీదైన ప్రొసీజర్లు, క్యాన్సర్ చికిత్సతో సహా 3,257 ప్రొసీజర్లకు ఎలాంటి పరిమితి లేకుండా వైద్య సేవలు అందిస్తున్నారు. ఆరోగ్యశ్రీలో ప్రభుత్వం రూ.12,150 కోట్లు వెచ్చించింది. ఆరోగ్య ఆసరాలో రూ.1,366 కోట్లు ఖర్చు చేశారు. సీఎం జగన్ పాలనలో ఏకంగా 17 కళాశాలలు ఏర్పాటు చేస్తున్నారు. రూ.8,480 కోట్లతో వీటి నిర్మాణం ప్రారంభించారు.






సంస్కరణలతో విద్యారంగం కొత్త పుంతలు
అంతర్జాతీయ వేదికలపై మన మెరుపులు




కనుల ముందే కలల సౌధం

ఈ ప్రభుత్వం పేదల గూడు కోసం పరితపించింది. వారి ఇళ్ల కోసం ప్రభుత్వం రూ. 56 వేల కోట్లు వెచ్చించింది. ఇందు కోసం దేశంలోనే రికార్డు స్థాయిలో 31.19లక్షల మంది మహిళలకు ఇంటి పట్టాలు పంపిణీ చేసింది. వారికి స్థలాలపై శాశ్వత హక్కులు కల్పిస్తూ రిజిస్ట్రేషన్లు కూడా చేయించి పట్టాలు అందించారు. 21.75 లక్షల ఇళ్ల నిర్మాణానికి అనుమతులు ఇచ్చారు. సీఎం జగన్ పేదల పక్షాన నిలబడి పేదలకు ఇళ్లను ఇవ్వడం ఓర్చుకోలేని ప్రతిపక్షాలు కోర్టులకు వెళ్లినా తన సంకల్పాన్ని వదులుకోలేదు. భూములు కొనుగోలు చేసి అక్కచెల్లెళ్లకు శాశ్వత భూహక్కు పట్టాలు అందించారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 9 లక్షల మంది ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకున్నారు.






V
సాక్షి
సోమవారం
మే, 13
జైత్రయాత్ర 2024

పెత్తందార్లపై యుద్ధం.. పేదలంతా సిద్ధం..

ఇచ్చిన మాట నెరవేర్చిన నాయకుడు జగన్



ప్రజా సంక్షేమమే తమ ధ్యేయంగా ప్రజలకిచ్చిన మాటను 90శాతం పూర్తిచేసి ప్రజల గుండెల్లో నిలిచిన నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. అందుకే ఆయనే మళ్లీ అధికారంలోకి రావాలి. ముఖ్యంగా బడుగు బలహీన వర్గాల కోసం, పేదల కోసం తన ప్రాణాన్ని సైతం పణంగా పెట్టిన నాయకుడు జగన్. పేదల బతుకులు బాగుండాలంటే ఆయన్ను గెలిపించుకోవడం మన బాధ్యత. మైనార్టీలు ఆయనకు పూర్తిగా అండ దండలు అందించాలి.

-ఎండీ సదర్ ఉద్దీన్ ఖురేషి, ఎండబ్ల్యూపి రాష్ట్ర అధికార ప్రతినిధి

చదువుకు సర్కారు ప్రోత్సాహం



గతంలో నేను చదువుకున్నప్పుడు మాకు ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రోత్సాహం అందేది కాదు. ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ వైద్యశాలలు అద్భుతంగా అభివృద్ధి చేశారు. ముఖ్యమంత్రి జగన్ అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలందరికీ చేరువవుతున్నాయి. పేదలంతా మళ్లీ అలాంటి నాయకుడే రావాలని కోరుకుంటున్నారు. వారి మద్దతు జగన్‌కే ఉంటుంది. అందులో ఎలాంటి సందేహం లేదు. ఇప్పుడు మా పిల్లలు ప్రభుత్వ ప్రోత్సాహంతో చక్కగా చదువుకుంటున్నారు.

- ఎస్ ఫణికుమార్, ఆకివీడు

మహిళకు మంచి రోజులు



మహిళా సాధికారతకు 25,570 కోట్లు





నవరత్నాల ద్వారా గత ఐదేళ్లలో మహిళా సాధికారత కోసం కృషి చేసింది. "అమ్మ ఒడి, విద్యా దీవెన, వసతి దీవెన, వైఎస్ఆర్ ఆసరా, వైఎస్ఆర్ సున్న వడ్డీ, కాపు నేస్తం, ఈబీసీ నేస్తం వంటి పథకాలు మహిళలను సాధికారతవైపు నడిపించాయి. 78 లక్షల మంది మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు రూ.25,570 కోట్లు జమ అయ్యాయి. స్వయం సహాయక సంఘాల రుణాల రికవరీ రేటు 99.83 శాతానికి చేరింది. ఏపీలో మహిళా సాధికారతలో వేగవంతమైన పురోగతికి ఇది నిదర్శనం. మరోవైపు రాజకీయంగా నామినేట్ చేసిన 1,356 పోస్టులలో 688 పోస్టులను మహిళలకు ఇచ్చింది, 13 జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌లలో ఏడుగురు మహిళలు, 36 మంది మేయర్‌లలో 18 మంది మహిళలు ఉన్నారు. ఇంకోవైపు పేదలందరికీ ఇళ్లు పథకం కింద అక్కచెల్లెమ్మలకు 31.60 లక్షల ఇళ్ల పట్టాలు ఈ ప్రభుత్వం ఇచ్చింది. ఇందులో 22 లక్షల ఇళ్ల నిర్మాణం ప్రారంభమైంది. ఇప్పటికే 9 లక్షల ఇళ్లు నిర్మాణం పూర్తి చేసుకున్నాయి. ప్రాంతాన్ని బట్టి ఒక్కో అక్కచెల్లెమ్మకు రూ.5 లక్షల నుంచి రూ.20 లక్షల విలువైన ఇంటి స్థలం అందింది.



దిశతో ఆమెకు భద్రత



దిశలో 31,607 కాల్స్‌ను పరిష్కరించిన పోలీసులు

దిశ యాప్ ఫోన్‌లో ఉందంటే మహిళలు నిశ్చింతగా ఉన్నట్టే. ఈ యాప్‌ను ఇంతవరకు 1.51 కోట్ల మంది డౌన్‌లోడ్ చేసుకున్నారు. దిశ యాప్‌లో 31,607 కాల్స్‌కు పోలీసులు స్పందించి రక్షణ కల్పించారు. 18 దిశ పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేశారు. మరో 8 పోలీస్ స్టేషన్లు త్వరలో ఏర్పాటు చేయనున్నారు. ప్రత్యేకంగా 13 పోక్సో కోర్టులు, 12 మహిళా కోర్టులు ఏర్పాటు చేశారు. నేర నిరూపణ సాక్ష్యాధారాలు సత్వరం సేకరించేందుకు అనంతపురం, రాజమహేంద్రవరం, తిరుపతి, విశాఖపట్నం, గుంటూరు, విజయవాడలలో ఫోరెన్సిక్ ల్యాబ్‌లు ఏర్పాటు చేశారు. తిరుపతి, విశాఖపట్నంలో ప్రాంతీయ ఫోరెన్సిక్ సైన్స్ లేబొరేటరీ నిర్మిస్తున్నారు. ఇంతవరకు 86 పోక్సో కేసుల్లో కోర్టులు శిక్షలు విధించాయి.









గ్రామ సచివాలయం... సేవల మార్గం

9.84 కోట్లు అర్జీల పరిష్కారం

రాష్ట్ర వ్యాప్తంగా సీఎం జగన్ ఏర్పాటు చేసిన గ్రామ, వార్డు సచివాలయాలు, వలంటీర్ వ్యవస్థ ద్వారా మెరుగైన పాలన, ప్రజలకు సత్వర సేవలు అందుతున్నాయి. పౌర సేవలన్నింటికీ ఒకే చోట పరిష్కారం, గడప వద్దకే ప్రభుత్వ సేవలందించడం వీటి ప్రధాన ఉద్దేశం. 15 వేల సచివాలయాల ఏర్పాటు, 2.6 లక్షల వలంటీర్ల నియామకంతో గాంధీజీ కలలు గన్న గ్రామ స్వరాజ్యం సాకారమైంది. సచివాలయాల్లో 1.35 లక్షల ఉద్యోగాలను భర్తీ చేశారు. 540 రకాల సేవలకు సంబంధించి 9.84 కోట్ల అర్జీలను సకాలంలో పరిష్కరించారు. దేశంలోని పలు రాష్ట్రాలు మన వ్యవస్థను పరిశీలించి తమ రాష్ట్రాల్లో అమలుకు కసరత్తు చేస్తున్నాయంటే సీఎం జగన్ దార్శనికత ఎంత గొప్పదో అర్థం చేసుకోవచ్చు. కరోనా సమయంలో వీరి సేవలు ప్రశంసనీయం.







మన భవితకు జగనన్న బాసట
ఇంకెందుకు ఆనాటి అలసట

పోర్టులు వచ్చే.. అభివృద్ధి తెచ్చె

రూ. 25 వేల కోట్లతో పనులు

14 ఏళ్లపాటు సీఎంగా ఉన్న చంద్రబాబు చేయలేని పనులు కేవలం ఐదేళ్లలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేసి చూపారు. రాష్ట్రంలో 4 పోర్టులకు పునాదులు పడ్డాయి. ఇందులో ప్రధానంగా రామాయపట్నం పోర్టు ప్రారంభానికి సిద్ధంగా ఉంది. మచిలీపట్నం, మూలపేట, కాకినాడ గేట్ వే పోర్టులు నిర్మాణ దశలో ఉన్నాయి. రామాయపట్నం పోర్టు సమీపానే ఇండోసోల్ సోలార్ ప్రాజెక్టు ఏర్పాటు చేయనున్నారు. అలాగే మరో 10 ఫిషింగ్ హార్బర్లు, 6 ఫిష్ ల్యాండింగ్ సెంటర్లలో పనులు శరవేగంగా జరుగుతున్నాయి. వీటికి రూ.25,000 కోట్లతో పనులు జరుగుతున్నాయి. పోర్టుల పక్కనే పారిశ్రామిక పార్కులు, లాజిస్టిక్ పార్కులు నిర్మిస్తున్నారు. ఫిషింగ్ హార్బర్లతో 555 మత్స్యకార గ్రామాల్లో 6.3 లక్షల మంది జాలరులకు లబ్ధి చేకూరనుంది. ఇప్పటికే జువ్వలదిన్నె హార్బర్ పూర్తయింది. మత్స్య సంపద దిగుమతికి ఫిష్ ల్యాండ్ సెంటర్లు నెలకొల్పుతున్నారు.



రామాయపట్నం పోర్టు



జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్



మచిలీపట్నం పోర్టు

ఇంటివద్దకే రేషన్

ఏటా రూ. 830 కోట్ల ఖర్చు







సివిల్ సప్లై కార్పొరేషన్ రేషన్ సరుకుల పంపిణీ విధానాన్ని పకడ్బందీగా నిర్వహిస్తోంది. గతంలో ఉన్న రేషన్ దుకాణాలను ఎత్తి వేసి ఎండీయూ వాహనాల ద్వారా కార్డుదారుల ఇంటి వద్దకే ప్రతినెలా అందిస్తోంది. ప్రస్తుతం 9,260 వాహనాల ద్వారా ఇంటి వద్దకే సరకులు అందుతున్నాయి. ఇంటి దగ్గరే సంచులు తెరిచి కచ్చితమైన తూకంతో ఇస్తుండటంతో కొలతలపై ఫిర్యాదులు లేవు. ఈ-పోస్ యంత్రాలకు జీపీఎస్ ట్రాకింగ్ అమర్చడంతో అక్రమ రవాణాకు తావులేకుండా పోయింది. ఎండీయూ వాహనాలు క్రమం తప్పకుండా నిర్దేశించిన ప్రాంతాలకు వెళ్లేలా సెంట్రల్ కమాండ్ కంట్రోల్ ప్రత్యేకంగా పర్యవేక్షిస్తోంది.

బాబూ మీరు వద్దే వద్దు




సదావర్తి సత్రంలో వెయ్యికోట్ల లూటీ

మహా పాపం
గోదావరి పుష్కరాల తొలిరోజునే దుర్ఘటన

అక్రమాల చెరలో అడవి బిడ్డలు
పరిహారం మింగిన గద్దలు.. పెద్దలే

తొడగొట్టిన రౌడీ రాజ్యం!!

ఎస్టీలకు తెలివి ఉండదు

కన్నీటి గోదారి...

పచ్చ నేతల ఫలహారం

అమరావతి సాక్షిగా కృష్ణమ్మ కబ్జా

'పచ్చ'నేతకు ఫలహారంగా వెయ్యెకరాల అడవి!

ఎస్సీగా పుట్టాలని ఎవరు కోరుకుంటారు!

'ఏం.. పిచ్చ పిచ్చగా ఉందా?'
మళ్లీ అధికారులపై మండిపడ

నాడు

ప్రైవేట్ యూనివర్సిటీల్లో మెరిట్ ఉన్నా పేదింటి విద్యార్థులు చదువుకోవాలంటే రూ.లక్షలు వెచ్చించాల్సిన పరిస్థితి. ఆ చదువులు కావాలంటే ఆస్తుల్ని అమ్ముకోవాల్సి వచ్చేది. ఆస్తులు లేని వారు నిరాశతో, ప్రత్యామ్నాయాలు వెతుక్కునేవారు. దీనికంతటికీ కారణం గత ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రైవేట్ వర్సిటీ బిల్లు.

నేడు

మెరిట్ సాధించిన పేద విద్యార్థులు ప్రైవేట్ వర్సిటీల్లో పైసా చెల్లించకుండానే ఉన్నత విద్యను సొంతం చేసుకోవచ్చు. గ్రీన్‌ఫీల్డ్ వర్సిటీల్లో 35 శాతం, బ్రౌన్‌ఫీల్డ్ వర్సిటీల్లో 70 శాతం కన్వీనర్ కోటా సీట్లను రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం వారికే కేటాయించేలా సీఎం జగన్ ప్రైవేట్ వర్సిటీ బిల్లులో మార్పులు చేశారు.

పేదింటి పిల్లలకు వర్సిటీ చదువులు ఉచితం

దేశంలోనే ఉన్నత విద్యలో విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చిన సీఎం జగన్

- రాష్ట్రంలోని ప్రైవేట్ వర్సిటీల్లో పేదింటి బిడ్డలకు తొలిసారిగా ఉచిత విద్య
- గ్రీన్‌ఫీల్డ్ వర్సిటీల్లో 35 శాతం, బ్రౌన్‌ఫీల్డ్ వర్సిటీల్లో 70 శాతం కన్వీనర్ కోటాలో సీట్ల భర్తీ
- గతంలో ప్రైవేట్ వర్సిటీలకు మేలు చేసేలా చట్టాన్ని రూపొందించిన చంద్రబాబు
- భూములను తక్కువ ధరకే ఇవ్వడంతో పాటు ఇతర రాయితీల కల్పన
- బాబు పాలనలో ఒక్క పేద విద్యార్థికి కూడా ప్రైవేట్ వర్సిటీల్లో సీటు దక్కని వైనం
- సీఎం జగన్ దార్శనికతతో ప్రైవేట్ వర్సిటీ చట్ట సవరణ
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలతో పాటు ఆర్థికంగా వెనుకబడిన పేద విద్యార్థులకు మేలు
- రూ.5 లక్షలకు పైగా ఫీజులు ఉండే ప్రైవేట్ వర్సిటీల్లో ప్రతిభ గల పేద విద్యార్థులకు సీటు
- జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన సాయంతో ఉచితంగా మెరుగైన ఉన్నత విద్య
- గడచిన రెండు విద్యా సంవత్సరాల్లో కన్వీనర్ కోటాలో 6,996 సీట్లు భర్తీ

సాక్షి, అమరావతి:

ఉన్నత విద్యలో విప్లవాత్మక సంస్కరణలతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నారు. ప్రతిభ గల పేదింటి విద్యార్థులను టాప్ క్లాస్ ప్రైవేట్ యూనివర్సిటీల్లో పైసా ఖర్చులేకుండా చదివిస్తూ, వారు ఉన్నత లక్ష్యాన్ని అధిగమించేలా ప్రోత్సహిస్తున్నారు. ఆర్థిక స్తోమత కలిగిన విద్యార్థులు మాత్రమే అందుకునే ప్రైవేట్ యూనివర్సిటీ విద్యను తొలిసారిగా పేదింటి విద్యార్థులకు చేరువ చేశారు. ఏపీఈఏపీసెట్(ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్) ద్వారా మెరిట్ సాధించిన పేదింటి విద్యార్థులకు ప్రైవేట్ వర్సిటీల్లో ప్రవేశాలు కల్పించి, ఉత్తమ విద్య అందేలా ప్రోత్సహిస్తున్నారు. ఫలితంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలతో పాటు ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతోంది.

రెండేళ్లలో 6,996 సీట్లు భర్తీ

ఏపీలోని ప్రైవేట్ వర్సిటీల్లో ప్రొఫెషనల్, నాన్ ప్రొఫెషనల్ కోర్సులన్నింటా ప్రతిభ గల పేద విద్యార్థులకు ప్రవేశాలు దక్కుతున్నాయి. ఈ వర్సిటీల్లో ఏడాదికి రూ.5 లక్షల వరకు ఫీజులు చెల్లించాలి. ప్రభుత్వ నిర్ణయంతో పేద మెరిట్ విద్యార్థులకు గ్రీన్‌ఫీల్డ్ వర్సిటీల్లో 35 శాతం సీట్లు, బ్రౌన్‌ఫీల్డ్ వర్సిటీల్లో 70 శాతం సీట్లు లభిస్తున్నాయి. ఇందులో ఎస్ఆర్ఎం–అమరావతి, వెల్లూరు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఏపీ వీఐటీ), సెంచూరియన్, అపోలో వర్సిటీ, భారతీయ ఇంజనీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్నోవేషన్, మోహన్‌బాబు యూనివర్సిటీలలో 2022–23, 2023–24 విద్యా సంవత్సరాల్లో 6,996 సీట్లు పేద విద్యార్థులకు దక్కాయి. జగనన్న విద్యా దీవెన, వసతి దీవెనల ద్వారా ప్రభుత్వం ఐదేళ్లలో ఏకంగా రూ.18 వేల కోట్లు ఖర్చు చేసింది. ప్రైవేట్ వర్సిటీల్లో కన్వీనర్ కేటగిరీలో చేరిన విద్యార్థులకు ఉచితంగానే చదువులు చెప్పిస్తోంది.

గ్రీన్, బ్రౌన్‌ఫీల్డ్ వర్సిటీల్లో సీట్ల భర్తీ

వర్గం	2022-23	2023-24
బీసీ-ఎ	372	415
బీసీ-బి	494	574
బీసీ-సి	24	30
బీసీ-డి	523	576
బీసీ-ఇ	155	170
ఓపెన్ కేటగిరీ	1,125	1,092
ఎస్సీ	514	566
ఎస్టీ	161	170



ప్రైవేట్ వర్సిటీల వారీగా సీట్ల భర్తీ

వర్సిటీ	2022-23	2023-24
అపోలో	49	134
భారతీయ ఇంజనీరింగ్ సైన్స్ అండ్‌టెక్నాలజీ	48	69
సెంచూరియన్	163	190
మోహన్‌బాబు వర్సిటీ	1,315	1,448
ఎస్ఆర్ఎం-ఏపీ	531	489
వీఐటీ-ఏపీ	1,262	1,263

అప్పట్లో ప్రైవేట్ వర్సిటీలకు చంద్రబాబు అండ

ప్రైవేట్ వర్సిటీల చట్టాన్ని రూపొందించిన గత టీడీపీ ప్రభుత్వం వర్సిటీ యాజమాన్యాలకు లబ్ధి చేకూరేలా నిబంధనలు పెట్టింది. ఆయా వర్సిటీలకు భూములను తక్కువ ధరకే ఇవ్వడంతో పాటు ఇతర రాయితీలూ కల్పించింది. ఇన్ని ప్రయోజనాలు అందిస్తూ రాష్ట్ర విద్యార్థులకు ఎలాంటి ఉపయోగం లేకుండా చట్టాన్ని రూపొందించింది. ప్రవేశాలు, ఫీజుల నుంచి అన్నింటా వర్సిటీల ఇష్టానికే వదిలేసింది. దీంతో ఆ వర్సిటీలు సీట్లను అత్యధిక ఫీజులు చెల్లించిన వారికి మాత్రమే కేటాయించేవి. ఫలితంగా పేద మెరిట్ విద్యార్థులకు ప్రయోజనం లేకుండా పోయింది.

సీఎం జగన్ దార్శనికత

సీఎం జగన్ అధికారం చేపట్టాక పరిస్థితి మారింది. ఉన్నత బోధన, వనరులు ఉన్న ప్రైవేట్ వర్సిటీ విద్య పేద విద్యార్థులకూ దక్కాలనుకున్నారు. వారిపై ఎలాంటి ఆర్థిక భారం లేకుండా గ్రీన్‌ఫీల్డ్ విధానంలో ఏర్పాటైన ప్రైవేట్ వర్సిటీల్లో చదువుకునే అవకాశాలపై తొలుత దృష్టి సారించారు. ప్రైవేట్ వర్సిటీల చట్ట సవరణ ద్వారా ఆయా వర్సిటీల్లో రాష్ట్ర విద్యార్థులకు 35 శాతం సీట్లను కేటాయించారు. ఆ తర్వాత ప్రైవేట్ రంగంలో బ్రౌన్‌ఫీల్డ్ వర్సిటీల ఏర్పాటుకు చట్టంలో వెసులుబాటు కల్పించారు. ఇప్పటికే కొనసాగుతున్న కాలేజీలు నిర్ణీత నిబంధనలతో, వనరులను కలిగి ఉంటే ఆయా యాజమాన్యాలు తమ సంస్థలను బ్రౌన్‌ఫీల్డ్ వర్సిటీలుగా మార్చుకునే అవకాశమిచ్చారు. అయితే వర్సిటీగా మారక ముందు వరకు ఈ కాలేజీల్లోని సీట్లలో 70 శాతం సీట్లు కన్వీనర్ కోటాలో పేద మెరిట్ విద్యార్థులకు దక్కేవి. వర్సిటీగా మారాక 35 శాతం సీట్లే దక్కితే పేద మెరిట్ విద్యార్థులకు నష్టం వాటిల్లుతుందని సీఎం జగన్ భావించారు. దీంతో బ్రౌన్‌ఫీల్డ్ వర్సిటీల్లోని 70 శాతం సీట్లు రాష్ట్ర కన్వీనర్ కోటాలో కేటాయించేలా చట్టాన్ని సవరించారు. బ్రౌన్‌ఫీల్డ్ వర్సిటీగా ఏర్పాటయ్యాక కొత్త కోర్సులు ప్రారంభించినా, అదనపు సీట్లు తెచ్చుకున్నా వాటిలో మాత్రం గ్రీన్‌ఫీల్డ్ వర్సిటీల మాదిరి 35 శాతం సీట్లు రాష్ట్ర కన్వీనర్ కోటాకు దక్కుతాయి. ఇటీవల మరో మూడు విద్యా సంస్థలు బ్రౌన్‌ఫీల్డ్ వర్సిటీలుగా మారాయి. వచ్చే విద్యా సంవత్సరం నుంచి వాటిల్లో మరిన్ని అదనపు సీట్లు పేద విద్యార్థులకు అందుబాటులోకి రానున్నాయి.

ఐరాస కాంక్షించే అభివృద్ధికి

ఏపీయే వేదిక



- లక్ష్యాల సాధనకు సంస్కరణలు చేపట్టిన సీఎం జగన్ ప్రపంచానికే ఆదర్శం
- నున్నగా ఉండే రోడ్లు, భవనాలు అభివృద్ధికి కొలమానం కాదు
- గతంలో అభివృద్ధి చూడని ప్రజలు నేడు అనేక పథకాలతో లబ్ధి పొందుతున్నారు
- గత ప్రభుత్వాల విధానాలతో నేటికీ పేదరిక నిర్మూలన గురించి చర్చిస్తున్నాం
- చాలా సమస్యలను సీఎం జగన్ రూపు మార్చారు
- సెంటర్ ఫర్ స్టడీ ఆఫ్ సోషల్ ఎక్స్‌క్లూజన్ అండ్ ఇన్‌క్లూజన్ పాలసీ, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ మాజీ డైరెక్టర్ ఆచార్య కె. రాజమోహన్ రావు.

ఏఎస్‌యూ: ఐక్యరాజ్య సమితి కాంక్షించే సుస్థిర అభివృద్ధికి ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ వేదికగా మారిందని, సుస్థిర అభివృద్ధిని అంగీకరించని వారు నిజమైన అభివృద్ధికి వ్యతిరేకులేనని ఆర్థిక రంగ నిపుణులు, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ (కేంద్రీయ విశ్వవిద్యాలయం) సెంటర్ ఫర్ స్టడీ ఆఫ్ సోషల్ ఎక్స్‌క్లూజన్ అండ్ ఇన్‌క్లూజన్ పాలసీ మాజీ డైరెక్టర్ ఆచార్య కె. రాజమోహన్‌రావు అన్నారు. ఆర్థిక, సామాజిక రంగ విధానాల రూపకల్పన కోసం ఐక్యరాజ్య సమితి నిర్వహించిన ప్రత్యేక సదస్సులో భారత దేశం నుంచి ప్రతినిధిగా హాజరవ్వడంతోపాటు ప్రపంచ వ్యాప్తంగా 8 దేశాలలో పర్యటించి అక్కడి ఆర్థిక అంశాలను అధ్యయనం చేసిన ఆయన 'సాక్షి' ఇంటర్వ్యూలో ఆంధ్రప్రదేశ్‌లోని పరిస్థితులపై వ్యక్తం చేసిన అభిప్రాయాలు

ఇంటర్వ్యూ

సమాజాభివృద్ధికి ఏపీ విధానాలు దోహదం

ఆంధ్రప్రదేశ్‌లో ఐదేళ్లగా ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు సంపూర్ణ సమాజాభివృద్ధికి దోహదం చేస్తున్నాయి. సమాజంలో కొన్ని వర్గాలకే పరిమితమైతే అది నిజమైన అభివృద్ధి కాదనేది ఆర్థిక, సామాజిక రంగాలపై అవగాహన ఉన్న వారెవరైనా ఒప్పుకుంటారు. ప్రస్తుతం ఏపీలో కొనసాగుతున్న పథకాలు సమాజంలోని అట్టడుగు వర్గాల సంపూర్ణ సుస్థిరాభివృద్ధికి దోహదం చేస్తున్నాయి. అందమైన భవనాలో, కొందరికో ఉపయోగపడే రెండు రంగాలకు ప్రాధాన్యమిచ్చి సంపదంతా అందులో పెట్టేయడమో, నున్నగా ఉండే రోడ్లో అభివృద్ధి కాదు. మానవ వనరుల అభివృద్ధే నిజమైన అభివృద్ధి. ఈ ప్రపంచంలో సుస్థిరమైన అభివృద్ధి కోసం ఐక్యరాజ్య సమితి పేదరిక నిర్మూలన, ఆరోగ్య సంరక్షణ, నాణ్యమైన విద్య వంటి 17 లక్ష్యాలను రూపొందించింది. ఆ లక్ష్యాల సాధన, అణగారిన వర్గాల అభివృద్ధికి అంకితభావంతో కూడిన సంస్కరణలతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని ఏపీ ప్రభుత్వం ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తోంది.

2022-23 మధ్య ఏపీలో పెరిగిన అభివృద్ధి రేటు

ఏపీలో 2018–19 సంవత్సరం నాటికి, 2022–23 సంవత్సరానికి మధ్య పలు రంగాల్లో ఎంతో వృద్ధి రేటు నమోదయింది. జీఎస్‌డీపీ (గ్రాస్ స్టేట్ డొమెస్టిక్ ప్రొడక్ట్) వృద్ధి రేటు 11 శాతం నుంచి 16.2 శాతానికి, వ్యవసాయాభివృద్ధి 5.4 శాతం నుంచి 14.9 శాతానికి, పారిశ్రామికాభివృద్ధి రేటు 10.4 శాతం నుంచి 16.3 శాతానికి, సేవా రంగ వృద్ధి రేటు 12.7 శాతం నుంచి 20.5 శాతానికి పెరిగింది. గత ప్రభుత్వ హయాంలో తలసరి ఆదాయం రూ.1,38,299 ఉండగా ఈ ప్రభుత్వ కాలంలో రూ.2,19,518కి పెరిగింది. ప్రజల అవసరాలు, పాలనా సంస్కరణల అమలు పేరుతో ఇప్పటి వరకు అన్ని ప్రభుత్వాలు అప్పులు చేశాయి. అవి కొద్ది మందికే ప్రయోజనాన్ని కలిగించాయి. ప్రస్తుత ప్రభుత్వం చిన్న తరహా పరిశ్రమలకు రాయితీలు, స్వయం ఉపాధి ప్రోత్సాహ పథకాలు వంటి వాటి ద్వారా మన రాష్ట్రంలో నిజమైన వర్గాలకు ప్రయోజనం చేకూర్చుతోంది. ఇప్పటి వరకు అభివృద్ధికి దూరంగా ఉన్న చాలా మంది ప్రజలు నేడు పలు పథకాల ద్వారా ఏపీలో లబ్ధి పొందుతున్నారు.

ప్రజల్లో విద్య, వైద్యం మానసిక స్థైర్యాన్ని పెంపొందిస్తాయి

సంక్షేమం, అభివృద్ధి రెండూ వేరు కాదనే విషయం గుర్తించాలి. ఏపీలో అమలవుతున్న పలు సంక్షేమ పథకాలతో మిశ్రమ ప్రయోజనాలు ఉన్నాయి. అమ్మ ఒడి, ఆసరా, డ్వాక్రా మహిళలకు రుణాల వంటి పథకాలకు ఇస్తున్న ఆర్థిక ప్రోత్సాహం వారి సంక్షేమం, అభివృద్ధికి, వారిలో కొనుగోలు శక్తిని పెంపునకు దోహదం చేస్తున్నాయి.

సాక్షి ఫ్యామిలీ

VII

విజయవాడ
సోమవారం ॥ 13–5–2024



మంచిమాట

మనిషి ఏ పనీ చేయకుండా ఒక్క క్షణం కూడా ఉండటం అసాధ్యం. ఏమీ చేయటం లేదు అన్నప్పుడు ఆ మాట పలకటం కర్మయే కదా! అప్పుడు కూడా గాలి పీల్చటం, తిన్న దానిని అరిగించుకోవటం వంటి పనులు చేస్తూనే ఉంటాము కదా! ఇవి కూడా మనని పట్టి బంధించి మరొక జన్మకి కారణం అవుతాయా? అనే సందేహం కలగటం సహజం. దీనిని గురించి భగవద్గీతలో కృష్ణుడు వివరంగానే చెప్పాడు. 'అకర్మ' అని. నిజానికి జీవించి ఉండటమే ఒక కర్మ.

సకామ కర్మ - అకామ కర్మ

జీవ చైతన్యం జీవికి ధర్మం. దాని వ్యక్త స్వరూపం కదలిక. అప్పుడే పుట్టిన బిడ్డ కాళ్ళు చేతులు కదిలిస్తూ ఏడుస్తాడు. బిడ్డ ఏడవక పోయినా, కదలికలు లేకపోయినా పెద్దలు ఏడవ వలసి ఉంటుంది. ఏదోవిధంగా ఏడిపించే ప్రయత్నం చేస్తారు. అస్తవ్యస్తంగా ఉన్న ఈ కదలికలు, ధ్వనులు క్రమేణా వయస్సుని బట్టి సంకల్పాలతో సంబంధం కలిగి ఉంటాయి. అంటే అభిప్రాయానికి అనుగుణంగా కదలికలు ఉంటాయి. మొదట్లో నవ్వటం, ఏడవటం అకారణంగా ఉంటాయి. ఇది నిష్కామకర్మ. రాను రాను వయసుని బట్టి ఈ ఏడుపులు, నవ్వులు సకారణంగా మారుతాయి. తెలిసినవారిని చూసి నవ్వటం, కొత్తవారిని చూసి ఏడవటం, ఆకలి వేస్తే, చీమ కుడితే ఏడవటం సకారణమేగా. పైగా ఎవరైనా వచ్చి తన బాధ తీర్చాలనే కోరికతో చేసినదే కనుక సకామ కర్మ అవుతుంది.

చేతులు కదలి నోటి దాకా వచ్చి వ్రేళ్ళు చీకటం మొదలవుతుంది. చేతిని నోటిదాకా తీసుకు రావటానికి ఎంత తాపత్రయ పడతారో పిల్లలు గమనించ వచ్చు. ఆ పైన ఆ కదలిక వస్తువులను చూపించటం, పట్టుకోవటంలో నేర్పు చూపించటంగా మార్పు చెందుతుంది. అదే విధంగా ఏడవటం ఊ కొట్టటంగా మారి, క్రమంగా మాటలుగా పరిణామం జరుగుతుంది. తన అభిప్రాయాలు, కోరికలు వ్యక్తీకరించటానికి మాటలని ఉపయోగించటం జరుగుతుంది. ఇది ఎంతో సహజంగా, అప్రయత్నంగా జరిగే పరిణామం.

మనోవాక్కాయకర్మలచే మొదలైన దివ్యకర్మ మానవకర్మగా మలచ బడింది. అకామకర్మ బంధించదు. సకామకర్మ బంధ హేతువు. అకామ కర్మ సకామకర్మగా రూపాంతరం చెందుతున్న క్రమంలో అది ఘనీభవించి తాను అందులో బంధించబడకుండా జాగరూకత వహించవలసి ఉంటుంది. ప్రతిదీ లాభనష్టాల లెక్కలతో బేరీజు వేయటానికి అలవాటు పడిన మనిషికి ఇది సాధ్యమా? అనిపించటం సహజం. కానీ ఆ విధంగా ఉండటమే సహజం. స్వార్థపూరితంగా ఉండటమే తెచ్చిపెట్టుకున్న లక్షణం. ఎందుకంటే పుట్టిన కొత్తలో ప్రతి మనిషి శిశువుగా ఏ పని చేసినా ప్రయోజనాన్ని ఆశించి చేయటం ఉండదు. చిన్నపిల్లలు ఒక్క క్షణం కూడా ఒక చోట స్థిరంగా కూర్చోరు. గిరా గిరా తిరుగుతూనే ఉంటారు. ఎందుకు అని అడిగితే 'ఊరికే' అంటారు. పెరిగి పెద్ద అయినాక కూడా ఏదో ఒక పని చేయకుండా ఉండలేము. దానికి ఒక సంకల్పం, లేదా కోరిక జత చేయటం జరుగుతుంది. ఈ కోరిక బంధిస్తుంది. ఎలాగూ ఏమి చేయకుండా ఉండలేము కనుక ఏదైనా మనస్సుతో, వాక్కుతో, చేతులతో ఫలితాన్ని ఆశించకుండా పదిమందికి ఉపయోగపడే పని చేస్తూ ఉంటే అది నిష్కామ కర్మ అవుతుంది. దేహం ఉన్నంత వరకు కర్మాచరణ మాన రాదు.

గాలి పీల్చటం, గుండె కొట్టుకోవటం, ఊపిరితిత్తులు పని చేయటం మన ప్రయత్నం లేకుండా ఎట్లా జరుగుతున్నాయో నిత్యకృత్యాలు కూడా అదేవిధంగా యాంత్రికంగా, అప్రయత్నంగా కొనసాగిస్తూ, వాటిలో మానసికంగా లగ్నం కాకుండా ఉన్నప్పుడు సకామకర్మ అవదు. కనుక బంధించదు, మరొక జన్మకి కారణం కాదు.

– డా. ఎన్. అనంత లక్ష్మి

ఆధ్యాత్మికం

పరమ లక్ష్యం!

మన లక్ష్యం ఏమిటి? అన్న ప్రశ్న లోకంలో తరచుగా వినబడుతూ ఉంటుంది. దానికి ఒక్కొక్కరు ఒక్కోరకమైన సమాధానాన్ని ఇస్తుంటారు. ఈ ప్రపంచం మాయ అనుకున్న వారు మనం ఎక్కడి నుంచి వచ్చామో అక్కడికే పోతామని అంటారు. శూన్యవాదులు మనం శూన్యం (ఏమీ లేని వస్తువు) నుంచి వచ్చాము కనుక శూన్యంలోకే పోతామని అభిప్రాయపడతారు. భౌతికవాదులు మాత్రం కోరుకున్న భౌతిక పదార్థాన్ని పొందడమే లక్ష్యం అంటారు. కొందరు ఆధ్యాత్మిక వేత్తలు మనం భగవంతుని నుంచి వచ్చాము కనుక అతనిలోనే కలిసిపోతామని చెప్తుంటారు. అభ్యుదయవాదులు కొందరున్నారు. వారు ఐహిక సుఖమే పరమ లక్ష్యం అంటారు. మతవాదులున్నారు, వారు పరలోకంలో సుఖపడడమే తమ లక్ష్యం అంటారు. ఈ విధంగా ఒక్కొక్కరు ఒక్కొక్క విధంగా మానవ లక్ష్యాన్ని పేర్కొంటారు.

అన్ని జన్మల్లోకెల్లా మానవ జన్మ ఉత్తమమైనది. కనుక ఇతర ప్రాణుల కంటే మానవుడు శ్రేష్ఠుడు. అంతేకాదు, ఇతర ప్రాణులకు లేని లక్ష్యం మానవునికి ఉంది.



నాల్గు పురుషార్థాలలో అర్థ కామాలను లక్ష్యంగా పెట్టుకున్న వాళ్ళున్నారు. నిజానికి మానవుడు ధనాన్ని సంపాదించి, సుఖపడరాదని ఏ ధర్మ గ్రంథమూ చెప్పదు. అయితే ధర్మబద్ధంగా ధనార్జన చేయాలని, ధార్మిక ప్రవృత్తిలోనే కోరికలను తీర్చుకోవాలని, శాస్త్రాలు ఉద్బోధిస్తున్నాయి. అందుకే పురుషార్థాలలో మొదట ధర్మాన్నే పేర్కొన్నారు.

తనకే కాక, తోటి ప్రాణులకు ఏది హితకరమైందో, ఆ కర్మకే ధర్మమని పేరు. ధర్మానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తే దాన్ని స్వార్థం అంటారు. ఆచారం వ్యక్తిగతమైంది కావచ్చు కాని, ధర్మం సర్వనిష్ఠమైంది. అందరికీ ఆమోద యోగ్యమైంది. అందుకే పురుషార్థాలను సాధించాలనుకున్న వ్యక్తి మొదట ధర్మపరుడు కావాలి.

ధర్మాన్ని దారిబత్తెంగా చేసుకుని ప్రయాణించే వారికి ధనప్రాప్తి, సుఖప్రాప్తి కలుగుతాయి. అంతేకాదు, ఆ రెండింటికీ మించి మోక్ష ప్రాప్తి కూడా కలుగుతుంది. అందువల్ల మానవుని లక్ష్యం కేవలం ధనార్జన తోపాటు సుఖప్రాప్తి మాత్రమే కాదు, మోక్షం సాధించడమే పరమ లక్ష్యమని తెలుస్తుంది.

మోక్షం అంటే విడుదల. దుఃఖం నుంచి బయటపడటమే మోక్షం. అదే మానవుని పరమ లక్ష్యం. బంధనాల్లో చిక్కుకోవడానికి కేవలం కర్మలు చేస్తే చాలు. కాని వాటి నుంచి బయట పడటానికి ధార్మికుడు కావాలి. ధర్మబద్ధమైన కర్మలు చేస్తూ, ఆత్మజ్ఞానాన్ని సంపాదించుకోవాలి. ఈ శరీర తత్త్వంతోపాటు, ఈ శరీరంలో బంధింపబడిన తానెవరో తెలుసుకోవాలి. అంతేకాదు, మోక్ష ప్రదాతను గుర్తించాలి. శరీరం ఉంది. తాను ఉన్నాడు. శరీరం బంధనం. దాన్ని విడిచిపెడితే మోక్షం. కానీ ఎట్లా విడిచి పెట్టాలి? అందుకు చేయవలసిన పనేమిటి? తెలిస్తే గాని పరమ లక్ష్యాన్ని అందుకోలేం.

– ఆచార్య మసన చెన్నప్ప

గృహస్థాశ్రమ వైశిష్ట్యం

ఆమె ధర్మపత్ని...

అహం ఎప్పుడూ కూడా మనిషిని పాషాణం అయ్యేట్టు చేస్తుంది. కామం తీరలేదనుకోండి. శత్రుభావం పెంచుకుని అవతలి వాళ్ళ మీద కఠినంగా వ్యవహరించేటట్లు చేస్తుంది. అయితే ప్రేమ మాత్రం కరిగిపోయే లక్షణాన్ని పొంది ఉంటుంది. అవతలివాళ్ళల్లో ఎన్ని లోపాలున్నా వారి నాశనాన్ని ప్రేమ కోరుకోదు. వారు బాగుపడాలి, సంస్కరింపబడాలి, జీవితంలో వృద్ధిలోకి రావాలి... అని కోరుకుంటుంది తప్ప వారిపట్ల ద్వేషం పెంచుకోదు. అందుకే ప్రేమ అవసరం. దానికి పూర్వ పరిచయం లేదు, భవిష్యత్తు మాత్రం ఉంది. దానికి పునాది ప్రేమలోనే ఉంది తప్ప కామంలో లేదు. అందుకే ఆమె 'ధర్మపత్ని' తప్ప కామపత్ని కాదు. ఇంత పెద్ద ప్రాతిపదికచేసి గృహస్థాశ్రమ ప్రవేశం చేయిస్తారు. కాబట్టి వివాహం నిర్ణయించేటప్పుడు పెద్దలు ముందుగా శీలం, వయసు, వృత్తి పరిశీలిస్తారు... తరువాత అభిజనం... అంటే రెండు పక్కల వంశాలు ఎంత గొప్పవి! ఆ వంశాలలో పూర్వీకులు ఎంత గొప్పగా ప్రవర్తించారో అన్న జిజ్ఞాసతో ఆ వంశానికి కీర్తిప్రతిష్ఠలు జోడించేలా ప్రవర్తించాలి. అందువల్ల వాటిని కూడా పెద్దలు పరిశీలిస్తారు.

రామాయణంలో... రామచంద్రమూర్తి శివధనుర్భంగం చేయగానే జనకమహారాజు వచ్చి సీతను అప్పగించాడు, రాముడు వెంట తీసుకెళ్ళాడు... అని చాలామంది అనుకుంటూంటారు. కానీ అది సరికాదు. బాలకాండను అయోధ్యకాండతో కలిపి చదివితే... ఆశ్చర్యపోతాం.. వారి సంస్కారం చూసి... శివధనుర్భంగం కాగానే జనకమహారాజు జలకలశంతో గబగబా వచ్చి..''మొదట ఇచ్చిన మాట ప్రకారం శివధనుర్భంగం చేసినవారికి నా కూతురును ఇస్తానని చెప్పాను... ఆ పని నీవు విజయవంతంగా చేశావు కాబట్టి ఇదుగో నా కుమార్తె..స్వీకరించు''... అన్నాడు. దానికి రాముడు....''ఒక పిల్ల నాకు భార్య కావాలంటే చూడాల్సిన విషయాలు చాలా ఉన్నాయి. అవి మా తండ్రిగారు చూడాలి. మా పురోహితులు, పెద్దలు, బంధువులను సంప్రదించి ఆయన నిర్ణయిస్తారు. దానికి నేను కట్టుబడతాను. అందువల్ల మా తండ్రి గారికి కబురు పంపండి' అన్నాడు. కబురందుకుని దశరథ మహారాజు వచ్చారు.

'నేను స్వయంవరం ఏర్పాటు చేస్తే భూమండలంలోని రాజులందరూ వచ్చిపోటీపడ్డారు. కానీ మీ రాముడు మాత్రమే శివధనుర్భంగం చేయగలిగాడు. ముందు చెప్పిన షరతు ప్రకారం నా కుమార్తెని ఇస్తున్నా. మీ కోడలిగా స్వీకరించండి' అని జనకుడు కోరాడు. దశరథుడు వెంటనే



ఎగిరి గంతేసి అంగీకరించలేదు. ఆయన అన్నాడు కదా...'ఈమె నా ఇంటి కోడలిగా రావడానికి ముందు మన రెండు వంశాలు సరిపోతాయా.. దానికి అర్హతలు మనకున్నాయా..'' అంటూ మరో గొప్పమాటంటాడు..

''రాముడు గొప్పవాడు ... పిల్లనివ్వడం మా అదృష్టం '' అంటూ వంగి మాట్లాడకండి, జనక మహారాజా! మీరు పిల్లనిస్తేనే కదా మా వంశం నిలబడేది. అప్పుడే కదా రుణ విమోచనం. ఇచ్చేవారు మీరు, పుచ్చుకునేవాడిని నేను. ఇప్పుడు వినయంగా ఉండాల్సింది నేను మహారాజా !'' అన్నాడు. ఆ తరువాత దశరథ మహారాజు కోరికపై వశిష్ఠుడు, జనకుడి కోరికపై వారి పురోహితుడు వారి వారి వంశాలను వివరించారు. అలా ఒకరి నుంచి మరొకరు క్షుణ్ణంగా తెలుసుకుని నిర్ణయించిన వివాహాలు కాలంలో ఆదర్శంగా నిలిచిపోయాయి. అందుకే గృహస్థాశ్రమానికి రామాయణం ఆదర్శం – అని కంచి మహాస్వామి అంటూండేవారు.



బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు

సినిమా

డబుల్ యాక్షన్



● రామ్

హీరో రామ్ పోతినేని, డైరెక్టర్ పూరి జగన్నాథ్ కాంబినేషన్‌లో వచ్చిన 'ఇస్మార్ట్ శంకర్' (2019) మూవీ సూపర్ హిట్‌గా నిలిచిన సంగతి తెలిసిందే. తాజాగా వీరి కాంబినేషన్‌లో 'ఇస్మార్ట్ శంకర్'కి సీక్వెల్‌గా 'డబుల్ ఇస్మార్ట్' మూవీ రూపొందుతోంది. పూరి కనెక్ట్స్‌పై పూరి జగన్నాథ్, ఛార్మీ కౌర్ నిర్మిస్తున్న ఈ మూవీలో బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ కీలకపాత్రలో నటిస్తున్నారు. పాన్ ఇండియా చిత్రంగా రూపొందుతున్న 'డబుల్ ఇస్మార్ట్' నుంచి ఓ అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్. ఈ నెల 15న రామ్ పుట్టినరోజు సందర్భంగా ఈ మూవీ టీజర్‌ను విడుదల చేయనున్నట్లు ప్రకటించి, రామ్ సరికొత్త పోస్టర్ విడుదల చేశారు. ఫేస్ మాస్క్, పులి చారల చొక్కా, టోర్న్ జీన్స్ ధరించి ఒక చేతిలో సిగరెట్, మరో చేతిలో క్రాకర్స్ పట్టుకుని ఇంటెన్స్ లుక్‌తో కనిపించారు రామ్. ''డబుల్ ఇస్మార్ట్' లో డబుల్ యాక్షన్, డబుల్ మాస్, డబుల్ ఎంటర్‌టైన్‌మెంట్ ఉంటుంది. ఈ హై–బడ్జెట్ ఎంటర్‌టైనర్ మూవీ షూటింగ్ ప్రస్తుతం ముంబైలో జరుగుతోంది. తెలుగు, తమిళ్, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ఈ సినిమా విడుదల కానుంది'' అని చిత్రయూనిట్ పేర్కొంది. ఈ చిత్రానికి సీఈఓ: విషు రెడ్డి, సంగీతం: మణిశర్మ, కెమెరా: సామ్ కె. నాయుడు, జియాని జియాన్నెలి.

నేనేం క్రికెట్ కోసం పుట్టలేదు!



● జాన్వీ, రాజ్‌కుమార్ రావు



● జాన్వీ కపూర్

రాజ్‌కుమార్ రావు, జాన్వీ కపూర్ జంటగా నటించిన హిందీ చిత్రం 'మిస్టర్ అండ్ మిసెస్ మహి'. క్రికెట్ నేపథ్యంలో రూపొందిన ఈ మూవీకి శరణ్ శర్మ దర్శకుడు. ఈ సినిమాలో మహేంద్ర పాత్రలో రాజ్‌కుమార్ రావు, మహిమ పాత్రలో జాన్వీ కపూర్ నటించారని బాలీవుడ్ సమాచారం. జీ స్టూడియోస్, కరణ్ జోహార్, యశ్ జోహార్, అపూర్వ మెహతా నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 31న విడుదల కానుంది. ఈ సినిమా ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. 'నాకు ఇంకో ఏడాది అవకాశం కల్పించండి నాన్న.. నేను కచ్చితంగా సెలక్ట్ అవుతాను.. నా కలను బ్రేక్ చేయవద్దు నాన్న.. ప్లీజ్', 'మీ నాన్న కోసం నువ్వు (జాన్వీని ఉద్దేశిస్తూ..) డాక్టర్ అయ్యావు మహి.. కానీ నువ్వు ఏం కావాలనుకుంటున్నావు' (రాజ్‌కుమార్ రావు), 'నేనేం క్రికెట్ కోసం పుట్టలేదు' (జాన్వీ కపూర్) వంటి డైలాగ్స్ ట్రైలర్‌లో ఉన్నాయి. క్రికెటర్ కావాలనుకున్న ఓ యువకుడు తన లక్ష్యాన్ని సాధించలేకపోతాడు. ఆ తర్వాత అతను పెళ్లి చేసుకుంటాడు. వృత్తి రీత్యా డాక్టర్ అయిన తన భార్యలో క్రికెట్ ప్రతిభ ఉందని గ్రహించి, తన భార్యకు తానే క్రికెట్ కోచింగ్ ఇచ్చి, ఆమెను ప్రోత్సహించి క్రికెటర్‌ను చేయాలనుకుంటాడు. ఈ నేపథ్యంలో ఆ భార్యాభర్తల జీవితాల్లో ఎలాంటి పరిణామాలు చోటు చేసుకున్నాయి? అనే నేపథ్యంలో 'మిస్టర్ అండ్ మిసెస్ మహి' సినిమా కథనం ఉంటుందని బాలీవుడ్ టాక్.

హాలీవుడ్ కింగ్ ఆఫ్ కల్ట్ రోజర్ కన్నుమూత



హాలీవుడ్‌కి చెందిన ప్రముఖ దర్శక–నిర్మాత, నటుడు రోజర్ విలియం కోర్మన్ (98) కన్నుమూశారు. 1926 ఏప్రిల్ 5న డెట్రాయిట్‌లో జన్మించారు రోజర్ కోర్మన్. కాలిఫోర్నియాలోని శాంటా మోనికాలో ఈ నెల 9న ఆయన మృతి చెందారు. ఆయన కుటుంబ సభ్యులు ఈ విషయాన్ని ధృవీకరించినట్లు హాలీవుడ్ మీడియా చెబుతోంది. దీంతో కాస్త ఆలస్యంగా ఆయన మరణవార్త వెలుగులోకి వచ్చింది. 1950లో స్టోరీ రీడర్‌గా ఆయన సినీ కెరీర్ మొదలైంది. కెరీర్ మొదట్లో ఒడిదొడుకులు ఎదుర్కొన్న తర్వాత రోజర్ కోర్మన్ తొలిసారిగా 'మాన్‌స్టర్ ఫ్రమ్ ది ఓషియన్ ఫ్లోర్' అనే ఓ సైన్స్ ఫిక్షన్ ఫిల్మ్ నిర్మించగా మంచి విజయం సాధించింది. రోజర్ 50కి పైగా సినిమాలకు దర్శకత్వం వహించారు. 350కి పైగా సినిమాలను నిర్మించారు. అలాగే 20కి పైగా సినిమాల్లో నటించారు. దాదాపు 30 సినిమాలకు ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గానూ చేశారు. రోజర్ కెరీర్‌లో 'ఫైవ్ గన్స్ వెస్ట్', 'డే ది వరల్డ్ ఎండెడ్', 'ది అన్‌డెడ్', 'టార్గెట్స్', 'వార్ ఆఫ్ ది శాటిలైట్స్', 'ఎక్స్: ద మ్యాన్ విత్ ది ఎక్స్ రే ఐస్', 'డెత్ రేస్' వంటి ఎన్నో హిట్ సినిమాలున్నాయి. హాలీవుడ్ పరిశ్రమ రోజర్‌ను 'పోప్ ఆఫ్ పాప్ సినిమా', 'ది కింగ్ ఆఫ్ కల్ట్' వంటి పేర్లతో పిలుచుకుంటుంది. రోజర్‌కు భార్య జూలీ కోర్మన్, కుమార్తెలు కేథరీన్, మేరీ ఉన్నారు. ఆయన మృతిపట్ల హాలీవుడ్ సినీ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు.

భావోద్వేగాల అమ్మ



● శ్వేత

మదర్ సెంటిమెంట్, భావోద్వేగాలతో రూపుదిద్దుకోనున్న సరికొత్త థ్రిల్లర్ మూవీ 'అమ్మ'. ఆర్జే శ్వేత పీవీఎస్‌ను దర్శకురాలిగా పరిచయం చేస్తూ, యష్ రంగినేని ఈ సినిమాను నిర్మించనున్నారు. ఆదివారం (మే 12) మదర్స్ డే. ఈ సందర్భంగా 'అమ్మ' సినిమా టైటిల్ పోస్టర్‌ను విడుదల చేశారు. 'అమ్మ' సినిమాకి సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలోనే వెల్లడించనున్నామని చిత్ర యూనిట్ పేర్కొంది.



నన్ను పెళ్లి చేసుకుంటావా? అన్నాడు

– తాన్యా రవిచంద్రన్

''నన్ను పెళ్లి చేసుకుంటావా అక్కా?' అంటూ ఓ అభిమాని నన్ను అడిగాడు. అతడి ప్రశ్నకు ఏం సమాధానం చెప్పాలో అర్థం కాలేదు'' అన్నారు హీరోయిన్ తాన్యా రవిచంద్రన్. 2017లో విడుదలైన 'పాలే విల్లియతేవా' అనే తమిళ మూవీతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చారామె. ఆ తర్వాత వరుసగా తమిళ చిత్రాల్లో చాన్స్‌లు అందుకున్నారు. కార్తికేయ హీరోగా నటించిన 'రాజా విక్రమార్క' (2021) చిత్రం ద్వారా తెలుగు పరిశ్రమకు పరిచయమయ్యారు తాన్యా రవిచంద్రన్. ఆ తర్వాత చిరంజీవి హీరోగా నటించిన 'గాడ్ ఫాదర్' చిత్రంలో హీరోయిన్ నయనతార చెల్లెలు పాత్ర ద్వారా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు తాన్య. కాగా ఆమె హీరోయిన్‌గా నటించిన తాజా తమిళ చిత్రం 'రసవాది'. అర్జున్ దాస్ హీరోగా నటించిన ఈ చిత్రానికి శాంతకుమార్ దర్శకత్వం వహించారు. ఈ మూవీ శుక్రవారం(మే 10) విడుదలైంది. కాగా ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న తాన్యా రవిచంద్రన్ ఓ ఆసక్తికర విషయాన్ని వెల్లడించారు. ''ఇటీవల నా అభిమానులతో సమావేశమయ్యాను. ఆ సమయంలో ఓ అభిమాని 'నన్ను పెళ్లి చేసుకుంటావా అక్కా?' అని అడగడంతో అవాక్కయ్యాను. అక్క, పెళ్లి అంటూ రెండూ సంబంధం లేకుండా మాట్లాడాడు. ఆ సమయంలో అతడి ప్రశ్నకు ఏం సమాధానం చెప్పాలో నాకు అర్థం కాలేదు. ఆ ఘటన గుర్తుకొస్తే ఇప్పటికీ నవ్వొస్తుంది'' అని తాన్యా రవిచంద్రన్ చెప్పారు.


సింగిల్ షెడ్యూల్‌తో..



● త్రివిక్రమరావు

కేవలం 20 లక్షల రూపాయలతో సింగిల్ షెడ్యూల్‌తో రూపొందిన చిత్రం 'అక్కడ వారు ఇక్కడ ఉన్నారు'. తెనాలికి చెందిన కుందుర్తి త్రివిక్రమరావు స్వీయ దర్శకత్వంలో తీశారు. సాయి హర్షిణి, ఎస్వీ రమణ, కేవీ రమణ, పి. లలిత వంటి నూతన తారలు నటించిన ఈ మూవీ ఈ నెల 17న విడుదలవుతోంది. కుందుర్తి త్రివిక్రమరావు మాట్లాడుతూ–''ఇప్పట్లో సినిమా నిర్మించడమంటే ఎంతో ఖర్చుతో కూడుకున్నది. కానీ, కేవలం 20 లక్షల రూపాయలతో పది రోజుల సింగిల్ షెడ్యూల్‌లో మా చిత్రం పూర్తి చేశాం. అయితే క్వాలిటీ విషయంలో ఎక్కడా రాజీ పడలేదు'' అన్నారు.

క్రైమ్ థ్రిల్లర్



● పాయల్ రాజ్‌పుత్

ఓ పోలీసాఫీసర్ జీవితంలో జరిగిన ఒక ఘటన స్ఫూర్తితో తెరకెక్కిన క్రైమ్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ మూవీ 'రక్షణ'. హీరోయిన్ పాయల్ రాజ్‌పుత్ ప్రధాన పాత్రలో నటించిన ఈ సినిమాలో రోషన్, మానస్, రాజీవ్ కనకాల, వినోద్ బాల ఇతర పాత్రలు చేశారు. ప్రణదీప్ ఠాకోర్ స్వీయ దర్శకత్వంలో నిర్మించిన ఈ సినిమా ఫస్ట్ లుక్‌ని విడుదల చేశారు మేకర్స్. ''ఓ క్రైమ్ ఇన్వెస్టిగేటివ్ మిస్టరీ డ్రామాగా రూపొందిన చిత్రం 'రక్షణ'. ఈ మూవీలో తొలిసారి పోలీసాఫీసర్‌గా నటించారు పాయల్ రాజ్‌పుత్. త్వరలోనే ఈ సినిమా విడుదల వివరాలు వెల్లడిస్తాం'' అని చిత్రయూనిట్ పేర్కొంది. ఈ చిత్రానికి సంగీతం: మహతి స్వరసాగర్, కెమెరా: అనిల్ బండారి.

అన్నాచెల్లి అనుబంధం



● పవిత్ర, రామ్

రామ్ మిట్టకంటి, పవిత్ర, కస్వి ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'చిట్టి పొట్టి'. భాస్కర గ్రూప్ ఆఫ్ మీడియా బ్యానర్‌పై భాస్కర్ యాదవ్ దాసరి స్వీయ దర్శకత్వంలో నిర్మించిన ఈ చిత్రం విడుదలకు సిద్ధమవుతోంది. ఈ మూవీ మోషన్ పోస్టర్‌ని రిలీజ్ చేసిన అనంతరం భాస్కర్ యాదవ్ దాసరి మాట్లాడుతూ–''అన్నాచెల్లి అనుబంధంతో నడిచే ఈ సినిమాలో భావోద్వేగాలు, తెలుగుదనం అనురాగాలు, ఆప్యాయతలు ఉంటాయి. ప్రతి ఇంట్లో ఉండే మహిళల విలువ తెలియజేసే సినిమా ఇది. ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చుతుందనే నమ్మకం ఉంది'' అన్నారు. ఈ చిత్రానికి సంగీతం: శ్రీ వెంకట్, కెమెరా: మల్హర్‌భట్ జోషి.

స్టాక్ మార్కెట్లు (శుక్రవారం ముగింపు)

దేశీ సూచీలు

సెన్సెక్స్ ▲	నిఫ్టీ ▲
260	98
72,664	22,055

మరిన్ని బిజినెస్ వార్తల కోసం 'సాక్షి ప్లస్' చూడండి

విదేశీ సూచీలు


నాస్‌డాక్	16,341	▽	5
డోజోన్స్	39,513	▲	125
ఎఫ్‌టీఎస్‌ఈ 100	8,434	▲	52
డాక్స్	18,773	▲	86
షాంఘై	3,155	▲	1
నికాయ్	38,229	▲	155

• అమెరికా • బ్రిటన్ • జర్మనీ • చైనా • జపాన్

ఫారెక్స్ రేట్లు రూ. లలో

			కొనుగోలు	అమ్మకం
$	యూఎస్ డాలర్		81.67	85.35
£	బ్రిటన్ పౌండ్		102.22	107.11
€	యూరో		87.81	92.26
¥	జపాన్ ఎన్ (100)		41.00	66.00
AU$	ఆస్ట్రేలియా డాలర్		52.81	87.62
S$	సింగపూర్ డాలర్		59.33	64.05
SAR	సౌదీ రియాల్		21.37	22.93
UAE D	యూఏఈ దిర్హామ్		21.85	23.63
¥	చైనా యువాన్		10.44	12.51

పెట్టుబడి మొత్తం ఈక్విటీలకేనా?



సంపాదనను సంపదగా మార్చుకోవాలంటే అనుకూలమైన వేదికల్లో ఈక్విటీ ముందుంటుంది. రియల్ ఎస్టేట్ సైతం దీర్ఘకాలంలో మంచి సంపద సృష్టికి మార్గమవుతుంది. కానీ, ఈక్విటీ మాదిరి సులభమైన లిక్విడిటీ సాధనం రియల్ ఎస్టేట్ కాబోదు. మొత్తం పెట్టుబడిని ఒకటి రెండు రోజుల్లోనే వెనక్కి తీసుకోవడానికి స్టాక్ మార్కెట్ వీలు కల్పిస్తుంది. ఎక్కువ మంది ఇన్వెస్టర్లు ఈ విభాగం వైపు అడుగులు వేయడానికి గల కారణాల్లో ఇదీ ఒకటి. అయితే, ఒకరి పోర్ట్‌ఫోలియోలో ఈక్విటీ పెట్టుబడులు ఎంత మేర ఉండాలి..? రిటైల్ ఇన్వెస్టర్లలో చాలా మంది దీనికి సూటిగా బదులు ఇవ్వలేరు. ఈక్విటీల జిగేల్ రాబడులు చూసి చాలా మంది తమ పెట్టుబడులు మొత్తాన్ని స్టాక్స్‌లోనే పెట్టేస్తుంటారు. ఇలా చేయడం ఎంత వరకు సబబు? అసలు ఈ విధంగా చేయవచ్చా? ఒకరి పెట్టుబడుల కేటాయింపులు ఎలా ఉండాలి? ఈ విషయాలపై స్పష్టత కోసం కొన్ని కీలక అంశాలను ఒకసారి మననం చేసుకోవాల్సిందే.

- ఉన్నట్టుండి మార్కెట్లు కుప్పకూలితే?
- భయంతో దూరంగా వెళ్లిపోకూడదు
- అదనంగా పెట్టుబడులు పెట్టగలగాలి
- పతనాల్లో అమ్ముకోవడం ప్రతికూలం
- రిస్క్, రాబడుల అవసరాలు సమీక్షించుకోవాలి
- కాలవ్యవధి ఆధారంగా ఈక్విటీ కేటాయింపులు



మీరు ఎలాంటి వారు?

బుల్ మార్కెట్లో రిస్క్ తీసుకునేందుకు వెనుకాడకపోవడం.. బేర్ మార్కెట్లో రిస్క్‌కు దూరంగా ఉండడం రిటైల్ ఇన్వెస్టర్లలో కనిపించే సాధారణ లక్షణం. సుప్రసిద్ధ ఇన్వెస్టర్ వారెన్ బఫెట్ సూత్రానికి ఇది పూర్తి విరుద్ధం. ''ఇతరులు అత్యాశ చూపుతున్నప్పుడు భయపడాలి.. ఇతరులు భయపడుతున్నప్పుడు అత్యాశ చూపాలి'' అన్నది బఫెట్ స్వీయ అనుభవ సారం. మెజారిటీ రిటైల్ ఇన్వెస్టర్లు దీనికి విరుద్ధంగా వ్యవహరిస్తుంటారు. పైగా తమ రిస్క్ స్థాయి ఎంతన్నది కూడా పరిశీలించుకోరు. పెట్టుబడిపై భారీ రాబడుల అంచనాలే వారి నిర్ణయాలను నడిపిస్తుంటాయి. దీర్ఘకాలంలో స్టాక్ మార్కెట్లో రాణించాలంటే ఇలాంటి ప్రతికూల ధోరణులు అస్సలు పనికిరావు.

అత్యవసర నిధి




ఉన్నట్టుండి ఉపాధి కోల్పోయి ఏడాది, రెండేళ్ల పాటు ఎలాంటి ఆదాయం రాకపోయినా జీవించగలరా? ప్రతి ఒక్కరూ ఒకసారి ఇలా ప్రశ్నించుకోవాలి. లేదంటే ఏడాది, రెండేళ్ల జీవన అవసరాలు తీర్చే దిశగా అత్యవసర నిధి ఏర్పాటు చేసుకోవాల్సిందే.

దీర్ఘకాలం కోసమేనా?



దీర్ఘకాలం అంటే ఎంత? అనే దానిపై ఇన్వెస్టర్లలో భిన్నమైన అంచనాలు ఉండొచ్చు. కొందరు 2-3 ఏళ్లు, కొందరు 5-10 ఏళ్లను దీర్ఘకాలంగా భావిస్తుంటారు. కానీ, ఈక్విటీలో ఇన్వెస్ట్ చేసే వారు స్వల్పకాలాన్ని మరిచి.. అవసరమైతే దశాబ్దాల పాటు ఆ పెట్టుబడులు కొనసాగించే మైండ్‌సెట్‌తో ఉండాలి.

బేర్ మార్కెట్ తట్టుకున్నారా?



కరోనా సమయంలో (2020 మార్చి) స్టాక్ మార్కెట్ భారీగా పడిపోవడం, కొన్ని నెలల వ్యవధిలోనే అంతా కోలుకోవడాన్ని ఇన్వెస్టర్లు చూసి ఉండొచ్చు. కానీ, మార్కెట్లు అన్ని సందర్భాల్లోనూ అంత వేగంగా కోలుకుంటాయని చెప్పలేం. చారిత్రక డేటాను పరిశీలిస్తే బేర్ మార్కెట్ ఆరంభం నుంచి రికవరీకి ఎంత లేదన్నా మూడేళ్లు పడుతుంది. కనుక బేర్ మార్కెట్ ఎంత కాలం పాటు కొనసాగినా, ధైర్యంగా వేచి చూడాలి.

సాహసం



బేర్ మార్కెట్‌లో తమ పోర్ట్‌ఫోలియో స్టాక్స్ భారీ నష్టాల పాలవుతుంటే దాన్ని చూసి తట్టుకోలేక రిటైల్ ఇన్వెస్టర్లు అమ్మకాలకు పాల్పడుతుంటారు. నిజానికి ఆ సమయంలో అదనపు పెట్టుబడులు పెట్టాలే కానీ, ఉన్న పెట్టుబడులను వెనక్కి లాగేసుకోకూడదన్నది మార్కె ట్ పండితుల సూచన. ఇక్కడ చెప్పుకున్నట్టు అత్యవసరనిధి కలిగి, బేర్ మార్కెట్లో అదనంగా పెట్టుబడులు పెట్టే వెసులుబాటు.. లేదంటే ఉన్న పెట్టుబడులను కొనసాగించే మనో ధైర్యం ఉన్నవారు 100% పెట్టుబడులను ఈక్విటీలకు కేటాయించుకున్నా నష్టం లేదన్నది నిపుణుల నిర్వచనం.

రాబడులు

దీర్ఘకాలం పాటు ఈక్విటీల్లో ఇన్వెస్ట్ చేస్తే కచ్చితంగా రాబడులే వస్తాయా? నిఫ్టీ 50 టీఆర్ఐ (రోలింగ్ రాబడులు) ఐదేళ్ల కాల పనితీరును గమనిస్తే ఒక్కో ఏడాది 47 శాతం పెరగ్గా, ఒక ఏడాది మైనస్ 1 శాతం క్షీణించింది. 2007 నుంచి 2023 మధ్య ఒక ఏడాది 52 శాతం, మరొక ఏడాది 25 శాతం వరకు నిఫ్టీ సూచీ నష్టపోయింది. కానీ, 55 శాతం, 76 శాతం రాబడులు ఇచ్చిన సంవత్సరాలూ ఉన్నాయి.

నిఫ్టీ 50 రాబడి

సంవత్సరం	+/-
2023	19.42
2022	4.32
2021	24.12
2020	14.90
2019	12.02
2018	3.15
2017	28.65
2016	3.01
2015	-4.06
2014	31.39
2013	6.76
2012	27.70
2011	-24.62
2010	17.95
2009	75.76
2008	-51.79
2007	54.77

నూరు శాతం కాదు..?


ఎన్ని చెప్పుకున్నా.. మధ్యమధ్యలో అనుకోని ఆర్థిక అవసరాలు ఎదురవుతుంటాయి. కనుక సామాన్య మధ్యతరగతి ఇన్వెస్టర్లు నూరు శాతం పెట్టుబడులను ఈక్విటీలకు కేటాయించుకుకోవడం సమంజసం కాదన్నది నిపుణుల అభిప్రాయం. ఇలాంటి వారు ఒకటి కంటే ఎక్కువ సాధనాల మధ్య పెట్టుబడులు వర్గీకరించుకోవాలి (అస్సెట్ అలోకేషన్). ఏ సాధనంలో ఎంతమేర అన్నది నిర్ణయించుకోవాలంటే.. విడిగా ఒక్కొక్కరి ఆర్థిక అవసరాలు, లక్ష్యాలు, ఆశించే రాబడులు, రిస్క్ సామర్థ్యం, పెట్టుబడులు కొనసాగించడానికి ఉన్న కాల వ్యవధి ఇవన్నీ పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది.

అస్సెట్ అలోకేషన్ అంటే?



ఒకరు రూ.100 ఇన్వెస్ట్ చేయాలనుకుంటే.. ఇందులో ఈక్విటీకి ఎంత, డెట్‌కు ఎంత అన్నది నిర్ణయించుకోవడం. ఈ రెండు సాధనాలే కాదు, బంగారం, రియల్ ఎస్టేట్ తదితర సాధనాలు కూడా ఉన్నాయి. కానీ, ఎవరికైనా ఈ నాలుగు సాధనాలు సరిపోతాయి. మ్యూచువల్ ఫండ్స్ ద్వారా ఇన్వెస్ట్ చేస్తుంటే ఈక్విటీ ఫండ్స్, డెట్ ఫండ్స్, గోల్డ్ ఫండ్స్‌ను ఎంపిక చేసుకోవచ్చు.

డెట్‌లో రిస్క్



డెట్‌లో రిస్క్ లేదా? అంటే లేదని చెప్పలేం. ఇందులో వడ్డీ రేట్లు, క్రెడిట్ రిస్క్ ఉంటాయి. అందుకే ఏఏఏ రేటెడ్ సాధనాల ద్వారా క్రెడిట్ రిస్క్‌ను దాదాపు తగ్గించుకోవచ్చు. డెట్‌కు సింహ భాగం, కొంత శాతం ఈక్విటీల్లో ఇన్వెస్ట్ చేసే 'ఈక్విటీ సేవింగ్స్ ఫండ్స్'ను సైతం అరుణ్ కుమార్ సూచించారు.

ఏ సాధనానికి ఎంత?



సాధారణంగా ఈక్విటీలకు ఎక్కువ కేటాయించుకోవడం వల్ల దీర్ఘకాలంలో మెరుగైన రాబడులకు అవకాశాలు ఉంటాయని చెప్పుకున్నాం. కనుక 20-30 ఏళ్ల వయసు వారు ఈక్విటీలకు 70-80 శాతం వరకు కేటాయించుకున్నా పెద్ద రిస్క్ ఉండబోదు. ఎందుకంటే వారు తమ పెట్టుబడులను దీర్ఘకాలంపాటు అంటే 20 ఏళ్ల పాటు కొనసాగించే వెసులుబాటుతో ఉంటారు. అదే 30-40 ఏళ్ల వయసు వారు ఈక్విటీలకు 50-70 శాతం మధ్య కేటాయించుకోవచ్చు. అంతకుపైన వయసున్న వారు 50 శాతం మించకుండా ఈక్విటీ పెట్టుబడులను కొనసాగించుకోవచ్చని నిపుణులు సూచిస్తుంటారు. 70 శాతం ఈక్విటీ కేటాయింపులు చేసుకునే వారు 20 శాతం డెట్‌కు, 10 శాతం బంగారంలో ఇన్వెస్ట్ చేయవచ్చు. 50 శాతం ఈక్విటీలకు కేటాయించే వారు 30-40 శాతం డేట్‌కు, బంగారానికి 10 శాతం వరకు కేటాయించొచ్చు. ఈ గణాంకాలన్నీ సాధారణీకరించి చెప్పినవి. విడిగా చూస్తే, 30 ఏళ్ల వయసున్న వ్యక్తికి 5 ఏళ్లలోపు వయసున్న ఇద్దరు పిల్లలు ఉన్నారని అనుకుందాం. అటువంటప్పుడు పిల్లల ఉన్నత విద్యకు 10-15 ఏళ్ల కాలంలో నిర్ణీత మొత్తం కావాల్సి వస్తుంది. అటువంటప్పుడు పెట్టుబడులకు 10-15 ఏళ్ల కాలం మిగిలి ఉంటుంది. కనుక ఈక్విటీలకు 70 శాతం వరకు, మిగిలినది డెట్, గోల్డ్‌కు కేటాయింపులు చేసుకోవచ్చు. పిల్లల వివాహం కోసం అయితే 20 ఏళ్లు, రిటైర్మెంట్ కోసం అయితే 30 ఏళ్ల కాలం ఉంటుంది. వీటి కోసం కూడా ఈక్విటీలకు గణనీయమైన కేటాయింపులు చేసుకోవచ్చు. ఒకవేళ ఐదేళ్లలోపు లక్ష్యాలు అయితే 80 శాతం డెట్‌కు, 20 శాతం ఈక్విటీలకు (ఈక్విటీ సేవింగ్స్ ఫండ్స్) కేటాయించుకోవచ్చు. మూడేళ్ల లక్ష్యాల కోసం అయితే పూర్తిగా డెట్‌కే పరిమితం కావడం శ్రేయస్కరం.

3టీ కార్యాచరణ

అస్సెట్ అలోకేషన్ విషయంలో మూడు 'టీ'ల కార్యాచరణను ఫండ్స్ ఇండియా రీసెర్చ్ హెడ్ అరుణ్ కుమార్ తెలియజేశారు. మొదటిది కాలం (టైమ్). ''చారిత్రకంగా చూస్తే దీర్ఘకాలంలో డెట్ (ఫిక్స్‌డ్ ఇన్‌కమ్)తో పోల్చినప్పుడు ఈక్విటీలే మెరుగైన పనితీరు చూపించాయి. కానీ స్వల్పకాలంలో 10-20 శాతం వరకు పతనాలు కనిపిస్తుంటాయి. అలాగే ఏడు-పదేళ్లకోసారి 30-60 శాతం వరకు పతనాలు కూడా సంభవిస్తుంటాయి. గత 40 ఏళ్ల చరిత్ర చూస్తే ఇదే తెలుస్తుంది. కానీ, ఈ 10-20 శాతం దిద్దుబాట్లు 30-60 శాతం పతనాలుగా ఎప్పుడు మారతాయన్నది ఎవరూ అంచనా వేయలేరు. ఇలాంటి పతనాలను ఎక్కువ మంది తట్టుకోలేరు. అందుకే పోర్ట్‌ఫోలియోలో డెట్‌ను చేర్చుకోవాలి. ఇది నిలకడైనది. దీర్ఘకాలంలో రాబడి 5-7 శాతం మధ్యే ఉంటుంది. కనుక ఈక్విటీలకు ఎంత కేటాయించాలన్న విషయంలో కాలాన్ని చూడాలి. ఎంత ఎక్కువ కాలం ఉంటే, ఈక్విటీలకు ఎక్కువ పెట్టుబడులు కేటాయించుకోవచ్చు. రెండోది టోలరెన్స్(టీ). అంటే నష్టాలను భరించే సామర్థ్యం. స్వల్పకాలంలో 10-20 శాతం పతనాలను తట్టుకునే సామర్థ్యం లేని వారు డెట్ కేటాయింపులు మరికాస్త పెంచుకోవచ్చు. ఈక్విటీలకు 50 శాతమే కేటాయించుకుంటే తరచూ వచ్చే పతనాల ప్రభావం తమ పోర్ట్‌ఫోలియోపై 10 శాతం, ఏడు-పదేళ్లకోసారి వచ్చే భారీ పతన ప్రభావాన్ని 25 శాతానికి తగ్గించుకోవచ్చు. మూడోది. ట్రేడాఫ్ (టీ). పెట్టుబడికి దీర్ఘకాలం ఉన్నప్పటికీ నష్టాల భయంతో రాబడుల్లో రాజీపడడం. ఏటా 12 శాతం రాబడి (ఈక్విటీల్లో దీర్ఘకాలం సగటు వార్షిక రాబడి) సంపాదిస్తే 20 ఏళ్లలో పెట్టుబడి 10 రెట్లు అవుతుంది. రాబడి ఏటా 10 శాతమే ఉంటే 20 ఏళ్లలో పెట్టుబడి ఏడు రెట్లే పెరుగుతుంది. 8 శాతం వార్షిక రాబడే వస్తే 20 ఏళ్లలో పెట్టుబడి ఐదు రేట్లే వృద్ధి చెందుతుంది. డెట్‌కు కేటాయింపులు పెంచుకున్నకొద్దీ అంతిమంగా నికర రాబడులు తగ్గుతుంటాయి'' అని అరుణ్ కుమార్ వివరించారు. నేరుగా ఈక్విటీల్లో ఇన్వెస్ట్ చేసే వారు 70-80 శాతం లార్జ్‌క్యాప్‌నకు, మిడ్‌క్యాప్ స్టాక్స్‌కు 10-15 శాతం, స్మాల్‌క్యాప్ స్టాక్స్‌కు 5-10 శాతం మధ్య కేటాయించుకోవచ్చని సూచించారు. ఫండ్స్ ద్వారా అయినా సరే ఇంతే మేర ఆయా విభాగాల ఫండ్స్‌కు కేటాయింపులు చేసుకోవచ్చు.



బాలాజీ అమైన్స్ | సీడీ ఈక్విసెర్చ్ | కొనొచ్చు



ప్రస్తుత ధర: రూ. 2,188 టార్గెట్: రూ. 2,653

ఎందుకంటే: గత ఆర్థిక సంవత్సరం(2023-24) మూడో త్రైమాసికంలో స్పెషాలిటీ కెమికల్స్, ఫార్మా సంబంధ ప్రొడక్టుల కంపెనీ బాలాజీ అమైన్స్ నిరుత్సాహకర ఫలితాలు ప్రకటించింది. అక్టోబర్-డిసెంబర్(క్యూ3)లో మొత్తం ఆదాయం 35 శాతం క్షీణించి రూ. 383 కోట్లకు పరిమితమైంది. ఇందుకు పలు కారణాలు ప్రభావం చూపాయి. చైనా సంస్థలు నిల్వలను తగ్గించుకోవడం(డీస్టాకింగ్), కంపెనీ ఉత్పత్తులను తుదిదశలో వినియోగించే పరిశ్రమలు సవాళ్లు ఎదుర్కోవడం, కీలక ఉత్పత్తుల ధరలు క్షీణించడం వంటి అంశాలు పనితీరును దెబ్బతీశాయి. అంతక్రితం అంటే 2022-23 క్యూ3లో రూ. 586 కోట్ల అమ్మకాలు సాధించింది. ఈ ప్రతికూలతలు డిమాండులోగల ప్రొడక్టుల విక్రయాలపైనా ప్రతికూల ప్రభావాన్ని చూపాయి. ఫలితంగా వీటి అమ్మకాలు 4.4 % నీరసించి 26,903 ఎంటీకి పరిమితమయ్యాయి. అంతక్రితం ఏడాది క్యూ3లో ఇవి 28,147 ఎంటీగా నమోదయ్యాయి. అయితే రానున్న త్రైమాసికాలలో అమ్మకాల పరిమాణం తిరిగి పుంజుకోనుంది. ఇందుకు ఫార్మా, ఏపీఐ పరిశ్రమ జోరందుకోవడం సహకరించనుంది. చైనా కంపెనీల భారీ చౌక దిగుమతుల(డంపింగ్)కుతోడు.. తుదిదశ పరిశ్రమలకు స్థూల ఆర్థిక సవాళ్లు, ముడిసరుకుల ధరల్లో హెచ్చుతగ్గులు తదితర ప్రతికూలతలు గతేడాది తొలి 9 నెలల(ఏప్రిల్-డిసెంబర్) ఫలితాలను దెబ్బకొట్టాయి. చైనా దిగుమతులు తగ్గడం, ముడిసరుకుల ధరల్లో నిలకడ నేపథ్యంలో ప్రస్తుత 2024-25 నుంచి మార్జిన్లు మెరుగుపడే అవకాశముంది.

బంధన్ బ్యాంక్ | జేఎం ఫైనాన్షియల్ | కొనొచ్చు



ప్రస్తుత ధర: రూ. 188 టార్గెట్: రూ. 263

ఎందుకంటే: ప్రయివేట్ రంగ సంస్థ బంధన్ బ్యాంక్ క్రమంగా అన్‌సెక్యూర్డ్ రుణాలను తగ్గించుకుంటోంది. ప్రస్తుతం ఇవి 55 శాతానికిపైగా వాటాను ఆక్రమిస్తుండగా.. సెక్యూర్డ్ రుణాలు 45 శాతాన్ని ఆక్రమిస్తున్నాయి. ఇందుకు అనుగుణమైన వ్యూహాల అమలు ద్వారా అన్‌సెక్యూర్డ్ రుణ విభాగ వాటాను 50 శాతానికి తీసుకురానుంది. దీంతో రానున్న రెండేళ్లలో సెక్యూర్డ్ రుణాల వాటా 50 శాతానికి చేరనున్నట్లు బ్యాంక్ యాజమాన్యం పేర్కొంటోంది. ఈ నేపథ్యంలో మధ్యకాలానికి నికర వడ్డీ మార్జిన్లు నెమ్మదిగా వెనకడుగు వేసే అవకాశముంది. అయితే మొండి రుణ ఒత్తిడి తగ్గడంతోపాటు.. ప్రస్తుతం రూ. 6,500 కోట్లమేర నమోదైన ఆర్ఐడీఎఫ్ పోర్ట్‌ఫోలియో విలువ క్షీణతకు అడ్డుకట్ట పడనుంది. బ్యాంక్ రుణ వ్యయాలు కొంతమేర సవాళ్లు విసురుతున్నప్పటికీ పోర్ట్‌ఫోలియో పర్యవేక్షణలో మార్పులు, వసూళ్లపై ప్రత్యేక దృష్టి కారణంగా స్లిప్పేజీలు తగ్గేందుకు అవకాశముంది. వెరసి కోవిడ్-19 తదుపరి కొనసాగుతున్న మొండి రుణ సవాళ్ల(స్ట్రెస్ సైకిల్)కు తెరపడనుంది. ఫలితంగా వృద్ధి, లాభదాయకత అంచనాలు, వీటిని సాధించగలిగే స్థాయికి బ్యాంక్ చేరనుంది. రుణ మిక్స్‌లో మార్పుల కారణంగా లాభదాయకత మందగించినప్పటికీ ఈ అంశంలో నిలకడకు వీలు చిక్కనుంది. క్లెయిములకు సంబంధించిన సీజీఎఫ్ఎంయూ పోర్ట్‌ఫోలియోపై ఆడిట్ ఫలితాల కోసం బ్యాంక్ ఎదురుచూస్తోంది. బ్యాంక్ బోర్డ్ ప్రస్తుత ఎండీ, సీఈవో ఘోష్ పదవీకాల పొడిగింపు(2024 జులై నుంచి మరో మూడేళ్లు) ప్రతిపాదనపై ఆర్‌బీఐ నిర్ణయం కోసం వేచి చూస్తోంది.

గమనిక: ఈ కాలమ్‌లో షేర్లపై ఇచ్చిన సలహాలు వివిధ బ్రోకరేజ్ సంస్థలు వ్యక్తం చేసిన అభిప్రాయాలు మాత్రమే

బరోడా బీఎన్‌పీ పారిబా నుంచి రిటైర్మెంట్ ఫండ్



పదవీ విరమణ తర్వాత ఆర్థిక అవసరాలకు ఉపయోగపడే నిధిని పోగు చేసుకోవడంలో తోడ్పడేందుకు బరోడా బీఎన్‌పీ పారిబా మ్యూచువల్ ఫండ్ తాజాగా రిటైర్మెంట్ ఫండ్‌ను ఆవిష్కరించింది. ఈ ఓపెన్ ఎండెడ్ ఫండ్, అయిదేళ్లు లేదా 58 ఏళ్ల రిటైర్మెంటు వయస్సు (ఏది ముందైతే అది) లాకిన్ పీరియడ్‌తో ఉంటుంది. ఈక్విటీ, ఈక్విటీ ఆధారిత సాధనాలు, ఫిక్స్‌డ్ ఇన్‌కం సాధనాల్లో ఇన్వెస్ట్ చేయడం ద్వారా రాబడి అందించడం, పెట్టుబడిని పెంచడం లక్ష్యంగా ఈ స్కీము పని చేస్తుంది. ఈ న్యూ ఫండ్ ఆఫర్ (ఎన్ఎఫ్‌వో) మే 22తో ముగుస్తుంది. దీనికి క్రిసిల్ హైబ్రిడ్ 35+65 అగ్రెసివ్ ఇండెక్స్ అనేది బెంచ్‌మార్క్‌గా ఉంటుంది. ఏకమొత్తంగా లేదా సిప్ విధానంలో ఇన్వెస్ట్ చేయొచ్చు.

కోడిగుడ్లు (హోల్‌సేల్-నెక్ / 100కు రూ.లలో)

13-5-2024 ఫామ్ ధర...

విశాఖ	550-00
చిత్తూరు	608-00
ఈస్ట్, వెస్ట్ గోదావరి	540-00
విజయవాడ	540-00
రిటైల్ ధర (డజను)	72.00
హైదరాబాద్	535-00
వరంగల్	537-00
రిటైల్ ధర	5.95

వేర్వేరు లక్ష్యాలకు పెట్టుబడులు ఎలా?



ధీరేంద్ర కుమార్
సీఈవో, వ్యాల్యూ రీసెర్చ్

ప్రతీ లక్ష్యానికి విడిగా ప్రత్యేకమైన పోర్ట్‌ఫోలియో అవసరమా? - జోసెఫ్

ముందుగా సమీప కాలంలోని లక్ష్యాలను నిర్ణయించుకోండి. అలాగే, మధ్య కాలం, దీర్ఘకాల లక్ష్యాలను వేరు చేయండి. ఇప్పుడు స్వల్పకాల, మధ్యకాల లక్ష్యాలలో.. రాజీ పడేవి, రాజీపడలేనివి అంటూ రెండు భాగాలు చేయండి. రాజీపడలేని అంటే రిస్క్ తీసుకోలేని పెట్టుబడులు. రిస్క్ తీసుకోలేని స్వల్ప, మధ్యకాల లక్ష్యాల కోసం ఫిక్స్‌డ్ ఇన్‌కమ్ (స్థిరాదాయ/డెట్) సాధనాల్లో ఇన్వెస్ట్ చేసుకోవాలి. వీటికోసం ఒక్కటే పోర్ట్‌ఫోలియో సరిపోతుంది. ఈ పెట్టుబడుల కోసం ఈక్విటీలపై ఆధారపడకూడదు. అవసరమైనప్పుడు వెంటనే తీసుకునేందుకు అనుకూలంగా ఉండాలి. ఇక దీర్ఘ కాలం కోసం ఉద్దేశించిన పెట్టుబడులను అంటే వచ్చే ఐదేళ్లలోపు అవసరం లేని పెట్టుబడులను ఈక్విటీలకు కేటాయించుకోవాలి. ప్రతీ లక్ష్యానికి విడిగా ఎంత కాలం ఉంది? ఎంత చొప్పున కావాలి? ఎంచుకునే సాధనాలు? వాటిల్లో రాబడి ఎంత? ఈ అంశాల ఆధారంగా ఎంత మొత్తం ఇన్వెస్ట్ చేసుకోవాలన్నది నిర్ణయించుకోవడం సాధ్యపడుతుంది. మీ లక్ష్యానికి కావాల్సిన నగదు మీరు కోరుకున్న సమయంలో లభించేలా ప్రణాళిక ఉండాలి. ఉదాహరణకు వచ్చే మూడేళ్ల కాలంలో రూ.5 లక్షలు కావాలి, ఐదేళ్లలో రూ.5 లక్షల కావాలనుకుంటే లేదా 25-30 ఏళ్లలో రూ.కోటి రూపాయలు (రిటైర్మెంట్) కావాలనుకుంటే అందుకు అనుగుణంగా ప్రణాళిక రూపొందించుకోవాలి. స్వల్పకాల లక్ష్యాల కోసం కేవలం బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్, డెట్ సాధానాల్లోనే ఇన్వెస్ట్ చేసుకోవాల్సి ఉంటుంది. ఐదేళ్లకు మించిన ఏ లక్ష్యానికైనా డైవర్సిఫైడ్ ఈక్విటీ ఫండ్‌ను ఎంపిక చేసుకోవచ్చు.

మంచి ఇండెక్స్ ఫండ్‌ను ఎంపిక చేసుకునేందుకు ఏ అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి? - వైదేహి

మ్యూచువల్ ఫండ్ ఎక్స్‌పెన్స్ రేషియోని చూడాలి. ఇండెక్స్‌తో పోలిస్తే, సదరు ఇండెక్స్ ఫండ్‌లో రాబడుల తీరు ఎలా ఉందన్నది పరిశీలించాలి. వ్యాల్యూ రీసెర్చ్ పోర్టల్‌లో అన్ని పథకాలకు సంబంధించిన పనితీరు, ఇతర డేటాను పరిశీలించుకోవచ్చు. ఇండెక్స్‌తో పోలిస్తే పథకం పనితీరు ఎలా ఉందన్న సమాచారం కూడా లభిస్తుంది. కొంత ట్రాకింగ్ లోపం ఉండే అవకాశం లేకపోలేదు. అంటే ఇండెక్స్ 2 శాతం పెరిగితే.. ఫండ్ పెట్టుబడుల విలువ అదే కాలంలో 2.01 శాతం, 1.99 శాతంగా చూపించొచ్చు. ముఖ్యంగా ఎక్స్‌పెన్స్ రేషియో కీలకం అవుతుంది. రెండు ఇండెక్స్ పథకాల్లో ఒకటి 10 బేసిస్ పాయింట్లు చార్జ్ చేస్తూ, మరో పథకం 25 బేసిస్ పాయింట్లు చార్జ్ తీసుకుంటుంటే.. అప్పుడు 10 బేసిస్ పాయింట్ల పథకంలో ఇన్వెస్ట్ చేసుకోవడమే సరైనది. దీనివల్ల దీర్ఘకాలంలో అదనపు రాబడి సొంతం అవుతుంది.

గోల్డ్ ఈటీఎఫ్‌లలో అమ్మకాలు..

ఏప్రిల్‌లో లాభాల స్వీకరణ



న్యూఢిల్లీ: గోల్డ్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ (ఈటీఎఫ్)లలో గత నెల (ఏప్రిల్) ఇన్వెస్టర్లు నికరంగా రూ. 396 కోట్ల మేర పెట్టుబడులను వెనక్కి తీసుకున్నారు. అయితే, గోల్డ్ ఫండ్స్ నిర్వహణలో ఉన్న ఆస్తుల పరిమాణం (ఏయూఎం) మార్చి నెలాఖరున ఉన్న రూ. 31,224 కోట్ల నుంచి 5 శాతం పెరిగి రూ. 32,789 కోట్లకు చేరింది. రూపాయి మారకంలో చూస్తే పసిడి గత ఏడాది వ్యవధిలో మెరుగైన పనితీరే కనపర్చినప్పటికీ ఈక్విటీలతో పోలిస్తే తక్కువేనని మార్నింగ్‌స్టార్ ఇన్వెస్ట్‌మెంట్ రీసెర్చ్ ఇండియా అనలిస్ట్ మెల్విన్ శాంటారీటా తెలిపారు. ఈ నేపథ్యంలోనే ఈటీఎఫ్‌లలో మదుపరులు కొంత లాభాలు స్వీకరించి ఉంటారని ఆయన పేర్కొన్నారు. దీంతో ధర పెరిగినా ఈటీఎఫ్‌ల నుంచి పెట్టుబడులు నికరంగా తరలిపోయి ఉంటాయని వివరించారు. 2023 మార్చి తర్వాత గోల్డ్ ఈటీఎఫ్‌ల నుంచి పెట్టుబడులను ఇన్వెస్టర్లు వెనక్కి తీసుకోవడం ఇదే ప్రథమం. మ్యుచువల్ ఫండ్స్ అసోసియేషన్ (యాంఫీ) డేటా ప్రకారం గతేడాది మార్చిలో నికరంగా రూ. 266 కోట్లు తరలిపోయాయి. తాజాగా మార్చిలో రూ. 373 కోట్లు వచ్చాయి. ఇక, గోల్డ్ ఈటీఎఫ్‌ల ఫోలియోల సంఖ్య మార్చిలో 50.61 లక్షలుగా ఉండగా.. ఏప్రిల్‌లో సుమారు 1 లక్ష పెరిగి రూ. 51.94 లక్షలకు చేరింది. 2022లో గోల్డ్ ఈటీఎఫ్‌ల్లోకి రూ. 459 కోట్లు రాగా, 2023లో దానికి అనేక రెట్లు అధికంగా రూ. 2,920 కోట్లు వచ్చాయి. గతేడాది నెలకొన్న పరిస్థితుల కారణంగా సురక్షితమైన పెట్టుబడి సాధనంగా, ద్రవ్యోల్బణానికి తగిన హెడ్జింగ్ సాధనంగా పసిడికి ప్రాధాన్యం గణనీయంగా పెరిగింది. ద్రవ్యోల్బణం, వడ్డీ రేట్లు పెరుగుతుండటం, భౌగోళిక రాజకీయ పరిస్థితులు ఆందోళనకరంగా మారడం తదితర అంశాల వల్ల ఇన్వెస్టర్లు బంగారం వైపు మొగ్గు చూపారు.